తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
epaper.vaartha.com
WWW.VAARTHA.COM విజయవాడ fb.com/vaartha
PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
7-2-2019 గురువారం సంపుటి : 25 సంచిక : 7 పేజీలు :16 వెల : 6.50

Lalithaa
లలితా జ్యువెల్లరి
మన విజయవాడలో





బుధవారం రాష్ట్రపతి భవన్‌లో కేంద్ర సంగీత నాటక అకాడెమీ అవార్డులు ప్రదానం చేస్తున్న రాష్ట్రపతి కోవింద్

త్వరలో ఉద్యోగులకు ఐఆర్ మంజూరు

సిఎం చంద్రబాబు

విజయవాడ, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్రం అభివృద్ధిపథంలో పయనించడానికి ప్రభుత్వానికి ఉద్యోగులందిస్తున్న భాగస్వామ్యంతోనే సాధ్యపడిందని వారు ఆశించిన రీతిలో త్వరలో మధ్యంతర భృతిని ప్రకటిస్తానని, దశల వారిగా వారి ఉద్యోగుల డిమాండ్లన్నింటిని పరిష్కరిస్తామని సిఎం చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారు. బుధవారం విజయవాడ జ్యోతి కన్వెన్షన్ సెంటర్లో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న సిఎం చంద్రబాబు మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ఉద్యోగులు, ప్రజా ప్రతినిథులు మధ్య స్నేహపూర్వక సంబంధాలుండాన్న నిశ్చయంతోనే తాము రాష్ట్రం ఎన్ని ఆర్థిక ఇబ్బందుల్లో వున్నప్పటికి ఉద్యోగుల డిమాండ్లన్నింటిని సానుకూల దృక్పథంతో పరిష్కరిస్తున్నామన్నారు.
పదవీ విరమణ చేసిన వారు ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశ్యంతో 70 సంవత్స రాలు దాటిన వారందరికి 10శాతం పెన్షన్‌ను పెంచామన్నారు. గతంలో తాను ఉద్యోగుల పట్ల కొంత కఠిన వైఖరితో వుండేవాడినని, ఇప్పుడు ఉద్యోగులతో మమేకమై పనిచేస్తూ వారి ఆదరాభిమానాలను చూరగొన్నానన్నారు.



బుధవారం రేణిగుంటలో జరిగిన జగన్ సమరశంఖారానికి హాజరైన జనసందోహం

కొత్త చరిత్ర

≫ లని నిర్ణయించగా అప్పటి తెలుగుదేశం నేతలు వ్యతిరేకించారు. పోర్టు నిర్మాణానికి 2వేల ఎకరాలే చాలు అని ఖరాఖండిగా చెప్పారు. కాని టిడిపి అధికారంలోకి వచ్చిన తరువాత వారు 33వేల ఎకరాల భూసేకరణకు నోటిఫికేషన్ ఇవ్వటం ప్రజల ఆగ్రహానికి కారణమైంది. పారిశ్రామిక కారిడార్, మెగాటౌన్‌షిప్ నిర్మాణం కోసం 33వేల ఎకరాలు కావాలని తెలుగుదేశం నాయకులు చెప్పినా ప్రజలు భూములు ఇచ్చేందుకు సిద్ధపడలేదు. దీనితో పోర్టు నిర్మాణం ముందుకు సాగలేదు. ప్రభుత్వం మచిలీపట్నం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ అనేసంస్థను ఏర్పాటు చేసి భూసేకరణ ప్రయత్నాలు ప్రారం భించింది. ఐదు నెలల క్రితం ముడ ఛైర్మన్‌గా బూరగడ్డ వేదవ్యాస్ వచ్చిన తరువాత కార్యక్రమాలు ఊపందుకున్నాయి. పోర్టునిర్మాణానికి ఇచ్చే భూముల్లో 3వేలఎకరాలు ప్రభుత్వ భూమి ఉండగా 700 ఎకరాలను రైతులు పూలింగ్ విధానంలో పోర్టుకు ఇచ్చారు. ప్రభుత్వం భూమి కొనుగోలు పథకం కూడా పచ్చజెండాఊపి నిధులు సమకూర్చటంతో 400 ఎకరాలను కొను గోలు చేయగలిగారు. తాజాగా 4000 ఎకరా లను నవయుగకు అప్పచెప్పనుండటంతో పోర్టు నిర్మాణం పట్టాలకెక్కింది. మరో 800 ఎకరా లను పోర్టు నిర్మాణం కోసమే సమకూర్చవలసి ఉంది.

'లోక్‌పాల్'కు అంతా సిద్ధం!

≫ గడువు విధించింది. సభ్యులను ఎంపికచేసుకునేందుకు అవసరమైన మౌలిక సదుపాయాలను సిబ్బందినిఏర్పాటుచేయాలని సుప్రీం చీఫ్‌జస్టిస్ రంజన్ గొగోయ్‌తోకూడిన ధర్మాసనం కేంద్రాన్ని ఆదేశించింది. ఇందుకు సంబంధించి తదుపరి విచారణను మార్చి ఏడవ తేదీకి వాయిదావేసింది. సుప్రీం కోర్టు తీర్పునేపథ్యంలో సమావేశమైన ఎంపిక కమిటీ దరఖాస్తులు ఆహ్వానించేందుకు నిర్ణయించింది. లోపాల్, లోకాయుక్త చట్టాలను 2014లోనే అమలుకు వచ్చినప్పటికీ ఇప్పటికీ నియామకాలు జరపకపోవడంపై సుప్రీం సీరియస్ అయింది. లోక్‌పాల్ చట్టం నిర్దేశించిన మార్గదర్శక సూత్రాలకు అనుగుణంగా సభ్యులు,ఛైర్మన్ ఎంపిక ఉంటుందని వెల్లడించారు. లోక్‌పాల్ ఎంపిక కమిటీకి ప్రధాని అధ్యక్షతన పనిచేస్తుంది. లోక్‌సభ ప్రతిపక్ష నేత మల్లిఖార్జున్‌ఖర్గేను ప్రత్యేక ఆహ్వానితునిగాచేర్చడంపై ఆయన నిరసన వ్యక్తంచేసిన సంగతి తెలిసిందే. దేశంలో అవినీతిని వ్యతిరేకంగా భారత యుద్ధం అన్న నినాదంతో సామాజిక ఉద్యమకారుడు అన్నాహజారే పోరాడినందువల్లనే 2013లో లోక్‌పాల్, లోకాయుక్త చట్టం వచ్చింది. యుపిఎ ప్రభుత్వం కూలిపోవడానికి అవినీతికి వ్యతిరేకంగా కఠిన చర్యలు తీసుకుంటామన్న నరేంద్రమోడీ నేతృత్వంలో బిజెపి అధికారంలోనికి రావడానికి అన్నాహజారే దీక్ష తోడ్పడిందనే చెప్పాలి. అవినీతి అంతుచూస్తానన్న నరేంద్రమోడీ నాలుగున్నరేళ్లపాలనలో కేంద్ర స్థాయిలో లోక్‌పాల్‌ను నియమించలేకపోయారు. గుజరాత్ సీఎంగా ఉన్న కాలంలో ఆరాష్ట్రంలో లోకాయుక్త నియామకానికి ససేమిరా అంగీకరించలేదు. ఇపుడు లోక్‌పాల్‌పై సాక్షాత్తూ సుప్రీం చురకలు వేయడంతో ఇపుడు మోడీ ప్రభుత్వానికి లోక్‌పాల్ నియామకం అనివార్యం అయింది.

గిఫ్ట్ ఇచ్చారు

≫ఎంతో లబ్దిపొందారని, అయితే ఈనిర్ణయం ద్వారా మరింతగా ఎంజిఎన్‌రేగాతో లబ్దిపొందుతారని వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ నిరుపేదలందరికీ ఐదారునెలలపాటు కనీసాదాయ పథకానికి రూపకల్పనచేస్తోందని వెల్లడించారు. ప్రధాన మంత్రి నరేంద్రమోడీ తానురోజుకు రైతు కుటుంబానికి రూ.17 మాత్రమే ఇస్తానని చెపుతున్నారని, అదే కాంగ్రెస్ పార్టీ ప్రతి కుటుంబానికి ప్రనతి నిరుపేద వ్యక్తికి భారత్‌లో కనీసాదాయం లభించేంటట్లు కృషిచేస్తుందని అన్నారు. ఈ ఆదాయాన్ని నేరుగా వారి బ్యాంకు ఖాతాలకే జమ అవుతాయని ఆయన అన్నారు. ఈ కనీస ఆదాయ హామీ అనేది తమ యుపిఎ ప్రభుత్వం గతంలో ప్రకటించిన ఎంజినరేగా పథకాన్ని పోలి ఉంటుందని అన్నారు.

వార్తాఫలం

మేషం: ఆర్థిక వ్యయాలు తగ్గుటకు ప్రణాళిక ఏర్పాటుచేసుకొనండి. భగవత్ చింతన.

వృషభం: కొత్త వస్త్రాల కొనుగోలు. బంధు మిత్రులతో సంతోషంగా గడుపుచూ ఆర్థిక లాభాలు పొందుతారు.

మిథునం: ఉద్యోగ వ్యాపారాదులలో సత్సంకల్పంతో ముందడుగు వేస్తారు. పనులు చురుగ్గా సాగును.

కర్కాటకం: ఆర్థిక వ్యయాలు తగ్గుటకు ప్రణాళిక ఏర్పాటుచేసుకొనుట మంచిది. భగవత్ చింతన.

సింహం: వ్యాధులు అధికం. దూర దేశ సంచారం. ప్రయాణంలో జాగ్రత్త అవసరం.

కన్య: ఆర్థిక వ్యయాలు తగ్గుటకు ప్రణాళిక ఏర్పాటుచేసుకొనుట మంచిది. భగవత్ చింతన.

తుల: పండుగ పనులు చేస్తారు. ఇంటి విషయాల్లో జాగ్రత్తను పొందుతారు.

వృశ్చిక: ఆర్థిక వ్యయాలు తగ్గుటకు ప్రణాళిక ఏర్పాటుచేసుకొనుట మంచిది. భగవత్ చింతన.

ధనస్సు: పండుగ పనులు పూర్తిచేస్తారు. ఇంటి విషయాల్లో జాగ్రత్తను పొందుతారు.

మకరం: ఆర్థిక వ్యయములు తగ్గుటకు ప్రణాళిక ఏర్పాటు చేసుకొనుట మంచిది.

కుంభం: పండుగ పనులు చేస్తారు. ఇంటి విషయాల్లో జాగ్రత్తను పొందుతారు.

మీనం: తల్లిదండ్రుల పట్ల మీ బాధ్యత నిర్వహిస్తారు. గృహమునందు శుభాలు చవిచూస్తారు.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

అండగా ఉంటా

≫ మీగుండెకు తగిలిన గాయాలు తనకు తగిలాయన్నారు. ప్రజలందరి చలువతో వైకాపా గెలిచిన మరుక్షణం సంక్షేమఫలాలన్నీ కుల, మత, ప్రాంతీయ తేడాలేకుండా పేదలందరికీ అందుతాయన్నారు. వైయస్సార్‌సీపీ అధికారంలోకి రావాలంటే భూత్‌కమిటీ కన్వీనర్‌లు, సభ్యులు సవ్యసాచుల్లా పనిచేయాలన్నారు. ప్రస్తుతం తామంతా మాయలుచేసే మారీచుల పాలనలో ఉన్నామన్నారు. ఓటరులిస్టులో తమకు వ్యతిరేకంగా ఉన్నవారి పేర్లు తొలగించే ప్రయత్నాలు చంద్రబాబు చేస్తున్నారన్నారు. వాటిని అడ్డుకోవాల్సిన భాద్యత భూత్‌కన్వీనర్లపై ఉందన్నారు. రానున్న ఎన్నికల పోరాటం ధర్మానికి, అధర్మానికి, న్యాయానికి, అన్యాయానికి, డబ్బుకు, ఆప్యాయతలకు మధ్య జరిగే పోరాటమన్నారు. చంద్రబాబునాయుడును కాపీరాయుడుగా అభివర్ణించారు. చంద్రబాబును నమ్మము గాక నమ్మమన్నారు. పోలీసులు వేదిస్తున్నారంటూ, దొంగకేసులు పెడుతున్నారంటూ ఓభూత్‌లెవెల్ కన్వీనర్ అడిగిన ప్రశ్నకు సమాధానంగా వైకాపా అధికారంలోకి వచ్చిన మరుక్షణం కేసులు ఎత్తివేస్తామన్నారు. ప్రత్యేకహోదా విషయమై మరోభూత్‌లెవెల్ కన్వినర్ అడిగిన ప్రశ్నకు సమాధానంగా 25మంది యంపీలను గెలిపించుకుని ఏపార్టీ అయితే ప్రత్యేకహోదాకు అనుకూలంగా సంతకంచేస్తుందో తమ యంపీలమద్దతు ఆపార్టీకి ఉంటుందని తెలపమన్నారు. వైకాపా గెలిచిన మరుక్షణం నవరత్నాలను అమలుచేస్తామన్నారు. తల్లితండ్రులు అప్పులపాలు కాకుండా వారిపిల్లలను ఇంజినీర్లను చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు పెద్దిరెడ్డిరామచంద్రారెడ్డి, చెవిరెడ్డిభాస్కర్‌రెడ్డి, నారాయణ స్వామి, ఆర్కేరోజా, మాజీయంపీలు మిధున్‌రెడ్డి, వరప్రసాద్, శ్రీకాళహస్తి నియోజకవర్గం సమన్వయకర్త బియ్యపుమధుసూదన్‌రెడ్డి, తలసిల రఘురాం, వైకాపానేతలు భూమనకరుణాకర్‌రెడ్డి, అంజూరుతారకశ్రీనివాస్, రేణిగుంట మండల వైకాపానేతలు, పాల్గొన్నారు.

క్రైస్తవులు

≫ తమ అభిమతమన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ, కేసీఆర్, జగన్‌లు కుట్రపన్ని రా ష్ట్రాభివృద్ధిని అడ్డుకొంటూ రాష్ట్రానికి పెట్టుబడి పెట్టకుండా కులమతాలను రెచ్చగొడుతున్నారని అయినా తాను వారి ఆరోపణలు పట్టించుకోకుండా పేదల సంక్షేమమే ధ్యేయంగా పెట్టుకొని పనిచేస్తున్నానని ప్రజల జీవన ప్రమాణాలు పెంచడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా ప్రాజెక్టులకు పెద్దపీటవేసి తద్వారా సాగునీరు, తాగునీరు అందిస్తూ కరువు నిర్మూలన కోసం అకుంఠదీక్షతో పనిచేస్తున్నానని ఆయన తెలిపారు. తాము ప్రవేశపెట్టేది ఎన్నికల బడ్జెట్ కాదని మేము ప్రతిపక్షపార్టీల మ్యానిఫెస్టోలను కాపి కొట్టాల్సిన పనిలేదని తాను అనుభవం ఉన్న ముఖ్యమంత్రినని నరేంద్ర మోదీకంటే తానే సీనియర్‌నని రాజకీయాల్లో ఓనమాలు రానివారు కూడా నాగురించి విమర్శించడమా... 2014-15లో తాము అధికారంలోనికి వచ్చిన తర్వాత జరిగిన అభివృద్ధి బేరీజు వేసుకుంటే ప్రతిపక్షాలు నాగురించి మాట్లాడే అర్హతలేదన్నారు. కేవలం అభివృద్ధిని చూసి ఓర్వలేక పనికట్టుకొని ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. తాము ప్రభుత్వం ఏర్పాటుచేసిన తర్వాత రెవెన్యూ ఆర్థికలోటుండగా ప్రస్తుతం రూ.2099.47కోట్ల మేరకు రెవెన్యూ మిగులుందని కేంద్రం సహకరించక గడిచిన నాలుగేళ్ళలో నిధులు విడుదల చేయక రూ.32,390.68కోట్ల మేరకు ఆర్థికలోటు రాష్ట్ర స్థూల ఉత్పత్తిలో 3.03శాతం ఉండగా రెవెన్యూ మిగులు రాష్ట్రస్థూల ఉత్పత్తిలో 0.20శాతం ఉందని బాబు స్పష్టంచేశారు. కేంద్రం రాష్ట్రాన్ని ఎన్ని ఇబ్బందులు పెట్టినా 2022నాటికి దేశంలోనే మూడు అగ్రగామి రాష్ట్రాల్లో ఒకటిగా ఏపిని తీసుకొస్తామని, 2029నాటికి దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా, 2050నాటికి ప్రపంచపెట్టుబడుల గమ్యస్థానంలో చేరుతుందని ఆయన స్పష్టంచేశారు. వ్యవసాయం, పరి శ్రమలు, ఐటీ, విద్య, వైద్యం, అందరికి గూడు, ఉపాధి, మౌలిక సదుపాయాలు కల్పించడమే ప్రభుత్వ ధ్యేయమని కసితో పనిచేసి రాష్ట్రాన్ని అభివృద్ధిచేశామని ప్రతిపక్ష విమర్శలకు అర్థంలేదని ఆయన స్పష్టంచేశారు. పెన్షన్ల విషయంలో పదిరెట్లు పెంచి అందరికి మూడుపూటలా తిండితినేవిధంగా పెంచామన్నారు. ఇక మహిళలను ఆదుకోవడానికి డ్వాక్రా మహిళలకు పసుపు-కుంకుమ క్రింద రూ.4వేలు అందిస్తున్నామని రైతులకు రుణమాఫీ చేశామని తాము ఎన్నికలకు పోయేం దుకు గత ఎన్నికల్లో ఇచ్చిన అన్నీ హామీలను అమలుచేసిన తర్వాతనే ఎన్నికలకు పోతామని ఎన్నికల ప్రచారంలో ప్రతిపక్షాలు తమపై విమర్శలకు తావులేకుండా చేస్తామని బాబు ఘంటాపథంగా తేల్చి చెప్పారు. ఈ సందర్భంగా మంత్రులు ప్రవేశపెట్టిన పదమూడు బిల్లులను ఆమోదించారు. వాటిలో ముఖ్యంగా ప్రవేటు విశ్వవిద్యాలయాలు, క్రమబద్ధీకరణ సవరణ, ప్రపంచస్థాయిలో డిజిటల్ విద్యాబోధన, కాపులకు బిసీకోటాలో 5శాతం విద్య, ఉద్యోగాలకు రిజర్వేషన్ వ్యాట సవరణ, అగ్రవర్ణాల్లో పేదలకు న్యాయం, పబ్లిక్ అకౌంట్స్ కమిటీ నివేదిక, తదితరాలనుఆమోదించారు. బాబు తన ప్రసంగంలో అన్ని విధాల బిల్లులపై ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను ప్రస్తావిస్తూనే గవర ్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రమంత్రులు చంద్రమోహన్‌రెడ్డి, గంటా శ్రీనివాసరావు, అచ్చెన్నాయుడు తదితరులు ప్రసంగించారు.

మహిళలకూ ప్రవేశం

≫ రిట్‌ఫిటిషన్లు సుప్రీంకోర్టు శతాబ్దాల కాలంగా వస్తున్న సాంప్రదాయంలో జోక్యంచేసుకునే అధికారాలను ప్రశ్నిం చాయి. శబరిమలై దేవుడు నైష్టిక బ్రహ్మాచారిఅని అందువల్లనే అన్ని వయసుల మహిళలను అనుమతించడంలేదని ఆలయ ధర్మకర్తలతోపాటు అయ్యప్పసంఘాలుసైతం వాదించాయి. పదినుంచి 50 ఏళ్లలోపునున్న రుతుక్రమం వచ్చేమహిళలకు 40 రోజుల దీక్షపరంగా ఇబ్బంది లుంటాయని అందువల్లనే అనేక సంవత్సరాలనుంచి 50 ఏళ్లకుపైబడిన మహిళలను మాత్రమే అర్చనకు ఆరాధనకు అనుమతిస్తున్నట్లు దేవస్వామ్‌బోర్డు వాదించింది. సీనియర్ న్యాయవాది ఇందిరాజైసింగ్ బిందు, కనకదుర్గలతరపున వాదిస్తూ ఈ ఇద్దరు మహిళలే శబరిమలై ఆవరణలో ఎదురవుతున్న ఆటంకాలను ధైర్యంగా ఎదుర్కొన్నారని అన్నారు. శాస్త్రీయదృక్పథం, మానవతా దృక్పథం, విచారణ స్ఫూర్తి, సంస్కరణలపరంగా రాజ్యాంగ స్ఫూర్తిని పరిరక్షించాలని కోరారు. బెంచ్‌పై జైసింగ్ వాదనలు వినిపిస్తూ నెలసరి మహిళల ప్రవేశంపై ఆంక్షలు మహిళాలోకాన్ని తీవ్రంగా అవమానించడమేనని, రాజ్యాంగస్ఫూర్తికి విఘాతం కలిగించడమేనని పేర్కొన్నారు. ఇదిలా ఉంటే బుధవారం నాయర్ సర్వీస్‌సొసైటీ తరపున వాదించిన సీనియర్ న్యాయవాది కె.పరాశరన్ తన వాదనలను వినిపిస్తూ తంలో ఇచ్చిన తీర్పుపై పునఃసమీక్ష జరగాలని కోరారు. శబరిమలై దేవాలయం లింగనిష్పత్తి ఆధారంగా ఏర్పడినది కాదని, కేవలం మతపరమైన విశ్వాసాలపైనేనని ఆ దేవుని నిష్టపైనా ఆధారపడి ఉందని అన్నారు. దేవాలయ ప్రధాన అర్చకుడు రాజీవారు కందరారు తన రివ్యూపిటిషన్‌లో ప్రతి ఒక్క భక్తునికి ప్రాథమిక హక్కులు ఉన్నాయని, అయితే ఆదేవుని ఆవిర్భావం స్వరూపస్వభావాలనుఅనుసరించి ఆరాధన ఉంటుందని పేర్కొన్నారు. తంత్రి తన వాదనలు వినిపిస్తూ శబరిమలైలో ఉన్న దేవుడు ఇతర అన్ని దేవాలయాల్లో ఉన్నట్లు కాకుండా నైష్టిక బ్రహ్మాచారి అని అందువల్లనే శబరిమల దేవునికి ప్రతిరోజూ పూజలు, అర్చనలు ప్రత్యేక రీతిలో జరుగుతాయని అన్నారు. కొన్ని వయసుల మహిళలపై ఆంక్షలు విధించడం ఎంతమాత్రం అనైతికత కాదని సీనియర్‌న్యాయవాది వి.గిరి వాదించారు. ట్రావన్కూర్‌దేవస్వామ్‌బోర్డు మాజీ ఛైర్మన్ తరపున సీనియర్ న్యాయవాది ఎఎం సింఘ్వి తన వాదనలు వినిపిస్తూ హిందూ మతంలో విభిన్నరకాలుగా ఆరాధనలు ఉంటాయని, ఆయాదేవుళ్లపరంగా అనుసరించే ఆచార సాంప్రదాయాలకు అనుగుణంగా మాత్రమే ఆరాధన, అర్చన ఉంటాయని పేర్కొన్నారు. ఈప్రపంచంలో హిందూత్వం అనేది విభిన్న మతాల విశ్వాసాల కలయిక అని న్యాయవాది శేఖర్ నాఫడే పేర్కొన్నారు. అయితే ఆచార సాంప్రదాయాలకు భిన ్నంగా గడచిన సెప్టెంబరులో ఇచ్చిన తీర్పును పునఃసమీక్షించాలని న్యాయవాది సింఘ్వి కోరారు. అయితే కేరళ ప్రభుత్వం మాత్రం రివ్యూపిటిషన్‌పై కౌంటర్ దాఖలుచేసింది. న్యాయస్థానాలు ఆధ్యాత్మిక ఆచారాలను అవసరమైతే పక్కన పెట్టవచ్చని, మహిళల హుందాతనాన్ని పరిరక్షించి వారి ప్రాథమిక హక్కుల పరిరక్షణకు ఇచ్చే తీర్పులు సమర్ధనీయమేనని పేర్కొన్నారు. అలాగే ట్రావన్‌కూర్ దేవస్థానం కూడా రాష్ట్ర ప్రభుత్వ అభిప్రాయంతో ఏకీభవించింది. శబరిమలపై ఇచ్చినతీర్పు మహిళలు, పురుషులకు సమాజంలో సమానహోదా ఉందనేది తేటతెల్లంచేస్తున్నదని వెల్లడించింది.

వారం - వర్జ్యం

7-2-2019 గురువారం
శ్రీ విళంబినామ సంవత్సరం, ఉత్తరాయణం,
మాఘమాసం, కృష్ణపక్షం, కార్తి పూర్వాషాఢ
శు విదియ ఉ.07.52
శతతార మ.12.10వ.రా7.19 ల 9.06వ
రాహు మ.1.30-3.00
యమ. ఉ.6.00-7.30

జిశాట్ 31 సక్సెస్

≫ ఎస్ పాండ్యన్ శాస్త్రవేత్తలను ఉద్దేశించి ప్రసంగించారు. భారతీయ అధునాతన సమాచార ఉపగ్రహం జిశాట్ 31 నిర్ణీత కక్ష్యకు చేరడం కాకుండా అది క్షేమంగా పనిచేస్తున్నట్లు భూకేంద్రాలకు సమాచారం అందిందని పాండ్యన్ ప్రకటించారు. ఈ ఉపగ్రహం సోలార్ ప్యానళ్లు సరిగ్గా విచ్చుకుని అంతరిక్షం నుంచి తన క్షేమ సమాచారాన్ని బెంగళూరు వద్దనున్న హసన్ మాస్టర్ కంట్రోల్ ఫెసిలిటికి సమాచారం అందించినట్లు శాస్త్రవేత్తలు తెలిపారు. హసన్ నుంచే ఈ ఉపగ్రహాన్ని నియంత్రించి భూమికి 36 వేల కిలోమీటర్ల అసలైన స్థితికి చేరుస్తారు.

ఇక భారత్‌కు బహుళ ప్రయోజనాలు :
2536 కిలోల బరువు ఉన్న జిశాట్ 31 ఉపగ్రహం ద్వారా భారత శాస్త్రవేత్తలు విస్తృతమైన సమాచార సేవలు ఆశిస్తున్నారు. ఇంతకుముందే ప్రయోగించిన ఇన్‌శాట్, జిశాట్ ఉపగ్రహాల శ్రేణిలో ప్రస్తుతం ప్రయోగించిన జిశాట్ 31 పనిచేస్తుంది. ఇన్‌శాట్ 4సిఆర్, ఇన్‌శాట్ 4ఏ ఉపగ్రహ సేవలు ముగిసిన తర్వాత వాటి స్థానాన్ని ఈ ఒక్క ఉపగ్రహమే భర్తీ చేస్తుంది. భారత సమాచార ఉపగ్రహాల్లో ఇది 40వదిగా శాస్త్రవేత్తలు తెలిపారు. ఏరియన్ అంతరిక్ష కేంద్రం నుంచి 23వ సారి మన భారత ఉపగ్రహాన్ని ప్రయోగించినట్లయింది.
ఎటిఎం సేవలు విస్తృతం చేయడానికి జిశాట్ 31 ఉపయోగపడుతుందని శాస్త్రవేత్తలు చెప్తున్నారు. ఒకేసారి ఎక్కువ ప్రాంతంలో కమ్యూనికేషన్ చురుగ్గా అందుబాటులోకి రావడానికి జిశాట్ 31 ఉపయోగపడుతుందని అంటున్నారు. భారత భూభాగంతో పాటు మారుమూల దీవులను సైతం ఈ ఉపగ్రహంలోని అత్యాధునిక కెమెరాలు జల్లెడ పట్టే అవకాశం ఉంది. అరేబియా సముద్రం, బంగాళాఖాతంలపై పరిశోధనలకు సాయపడుతుంది. ముఖ్యంగా ప్రకృతి వైపరీత్యాలు పసిగట్టడానికి ఈ-గవర్నెన్స్‌కు, డిటిహెచ్ ప్రసారాల ఆధునీకరణకు జిశాట్ 31లోని శక్తివంతమైన కెయు బ్యాండ్ ట్రాన్స్‌పాండర్లు సహాయపడతాయని శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. విశాట్ సర్వీసులు, బ్రాడ్‌కాస్టింగ్ సౌకర్యాలు, స్టాక్ ఎక్స్ఛేంజి వంటివాటిలోను జిశాట్ 31 మెరుగైన సేవలు అందించగలదని చెప్తున్నారు. ఇంత బహుళ ప్రయోజనకారి అయిన ఈ ఉపగ్రహ ప్రయోగ విజయంతో అటు ఇస్రో శాస్త్రవేత్తల్లోను, ఇటు భారత ప్రజల్లోను ఆనందం వ ్యక్తమవుతోంది. ఇస్రో శాస్త్రవేత్తలను భారత ప్రధానితో పాటు పలువురు అభినందించారు.

ఇస్రో ఛైర్మన్‌కు ట్రిపుల్ హ్యాట్రిక్ :
భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఛైర్మన్‌గా ఈ ఏడాది బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ కె శివన్ విభిన్న అంతరిక్ష ప్రయోగాల్లో తనకు తానే సాటి అనిపించుకుంటున్నారు. ఏడాది కాలంలోనే ఆయన ఏకంగా తొమ్మిది ప్రయోగాల విజయంలో పాలుపంచుకోవడం విశేషం. గత ఏడాది డిసెంబర్ 5న ఇదే ఫ్రెంచిగయానా నుంచి జిశాట్ 11 మహాబలి ఉపగ్రహ ప్రయోగాన్ని శివన్ ఆధ్వర్యంలో విజయవంతంగా జరిపారు. మళ్లీ బుధవారం జిశాట్ 31 ఉపగ్రహాన్ని ఫ్రెంచిగయానా నుంచి అంతరిక్ష కక్ష్యలో ప్రవేశపెట్టారు. శివన్ ఆధ్వర్యంలో ఇప్పటికి ఒక జిఎస్‌ఎల్‌వి మార్క్3 బాహుబలి ప్రయోగంతో పాటు మరో రెండు జిఎస్‌ఎల్‌వి రాకెట్లు, నాలుగు పిఎస్‌ఎల్‌వి రాకెట్లు శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ అంతరిక్ష కేంద్రం నుంచి విజయవంతంగా జరిపారు. కీలక పరిశోధనలకు, అత్యంత ప్రతిష్టాత్మక ప్రయోగాలకు 2019 వేదిక కానున్నట్లు ఇస్రో ఛైర్మన్ ఇదివరకే ప్రకటించి ఉన్నారు.

ఇది అద్భుత ప్రయోగం : పాండ్యన్
జిశాట్ 31 ఉపగ్రహ ప్రయోగ విజయం అద్భుతమైనదని సతీష్ ధవన్ స్పేస్ సెంటర్ డైరెక్టర్ ఎస్ పాండ్యన్ పేర్కొన్నారు. ఫ్రెంచిగయానాలోని అంతరిక్ష కేంద్రంలో బుధవారం తెల్లవారుఝామున ఏరియన్ 5 రాకెట్ విజయవంతమైన తర్వాత అక్కడి శాస్త్రవేత్తలతో పాటు షార్ డైరెక్టర్ తమ అనుభవాలు, ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఇస్రో ఛైర్మన్ డాక్టర్ కె శివన్ ఆధ్వర్యంలో తాము 28 రోజుల్లో జిశాట్ 31 ప్రయోగాన్ని పర్యవేక్షించామన్నారు. ఫ్రెంచి, భారత శాస్త్రవేత్తల సంబంధం ఈనాటిది కాదని ఆయన ఈ సందర్భంగా చెప్పారు. వచ్చే జూన్, జూలై నెలల్లో ఇక్కడి నుంచే జిశాట్ 30 ఉపగ్రహాన్ని ప్రయోగిస్తున్నట్లు పాండ్యన్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.

SINGAM KUIL RED WEDNESDAY : Draw No:191 DrawDate on:06/02/19

SINGAM SERIES
1st Prize Rs.50,000/- 143519
2nd Prize Rs.7,000/- 82679
3rd Prize Rs.3,500/-
13750 27378 36634 47277 49063
50914 51249 61114 69655 89074
4th Prize Rs.200/-
0536 0801 0944 1768 3810 5124 6265
6750 9149 9725
5th Prize Rs.100/-
3006 3507 3534 3815 5004 6749 8140
8692 8886 9377
6th Prize Rs.50/-
0212 1333 2376 4235 5686 7172 9002
0355 1599 2436 4320 5712 7394 9108
0358 1703 2441 4327 5766 7614 9112
0413 1711 2531 4333 6088 7727 9139
0420 1849 2564 4394 6095 7800 9305
0440 1870 2689 4573 6099 7859 9494
0532 1969 2945 4638 6160 7902 9680
0565 2033 3170 4991 6484 7906 9842
0566 2037 3429 5184 6700 8151 9929
0616 2042 3772 5231 6704 8159 9970
0628 2073 3922 5522 6747 8444
0679 2111 3963 5559 6789 8457
0880 2158 3970 5563 6835 8484
0928 2223 4135 5578 6905 8581
0991 2229 4164 5676 7168 8683

KUIL SERIES
1st Prize Rs.50,000/- 954255
2nd Prize Rs.7,000/- 32879
3rd Prize Rs.3,500/-
03526 07686 35595 43767 58063
60032 63628 71699 83091 94877
4th Prize Rs.200/-
0888 1580 2307 3272 4245 7321 7516
7565 7899 8686
5th Prize Rs.100/-
1212 1993 3004 3476 3532 4044 5554
6316 6546 7544
6th Prize Rs.50/-
0108 1772 3079 4562 6357 7883 9244
0347 1778 3095 4614 6370 7940 9391
0457 1818 3413 4799 6547 7945 9406
0534 1940 3541 4851 6588 8019 9466
0608 1992 3806 5081 6631 8084 9471
0658 2003 3981 5330 6781 8176 9585
0666 2175 4006 5335 6906 8249 9618
0720 2322 4036 5674 7295 8263 9699
0739 2346 4066 5756 7352 8433 9762
0835 2380 4175 5757 7410 8452 9877
1091 2384 4259 5826 7449 8608
1121 2451 4261 6063 7578 8654
1232 2641 4365 6248 7619 8940
1241 2839 4388 6328 7684 9034
1257 3053 4449 6352 7814 9202

ROSA DEER PEARL WEDNESDAY : Draw No:191 DrawDate on:06/02/19

ROSA SERIES
1st Prize Rs.50,000/- 545042
2nd Prize Rs.7,000/- 64751
3rd Prize Rs.3,500/-
05531 08274 10800 10902 25737
36834 39782 63879 92460 99816
4th Prize Rs.200/-
0449 0555 3256 5839 5883 7315 7557
8232 9137 9648
5th Prize Rs.100/-
2273 2536 3100 3177 4191 4248 5420
5494 7217 8309
6th Prize Rs.50/-
0001 0945 2678 4378 6235 7467 8816
0117 1228 2874 4383 6296 7488 8897
0161 1471 3060 4490 6305 7593 9059
0173 1542 3267 4557 6713 7694 9083
0232 1669 3315 4855 6729 7702 9360
0328 2062 3485 4908 6786 7768 9364
0372 2107 3736 5025 6791 7789 9366
0436 2120 3741 5242 6828 8072 9565
0491 2136 3851 5540 6843 8139 9773
0626 2243 3994 5564 7079 8208 9947
0762 2442 4085 6012 7195 8515
0789 2526 4088 6025 7337 8619
0793 2579 4268 6075 7362 8693
0898 2582 4326 6114 7393 8699
0943 2592 4331 6118 7438 8721

DEER SERIES
1st Prize Rs.50,000/- 943150
2nd Prize Rs.7,000/- 51052
3rd Prize Rs.3,500/-
10116 23680 29616 36511 46428
54106 55259 61984 85121 93369
4th Prize Rs.200/-
1898 2901 2983 5321 6257 7431 7941
8762 8936 9941
5th Prize Rs.100/-
0036 2397 3931 4492 5059 6336 6745
8253 8878 9601
6th Prize Rs.50/-
0034 2188 3674 4409 5922 7659 9021
0041 2252 3678 4453 6426 7843 9320
0263 2254 3740 4487 6504 7863 9350
0287 2267 3770 4795 6554 7995 9473
0402 2404 3781 4868 6707 8115 9502
0441 2473 3800 4902 6950 8329 9550
1045 2523 3830 4995 6977 8416 9704
1056 2636 3923 5143 7010 8439 9848
1191 2741 3989 5256 7076 8449 9878
1204 2891 4021 5303 7161 8466 9880
1301 2962 4051 5433 7381 8504
1310 3066 4150 5575 7454 8658
1473 3161 4174 5624 7549 8802
1794 3286 4212 5628 7585 8834
1837 3656 4397 5678 7609 8844

THANGAM NALLANERAM FORTUNE WEDNESDAY
Draw No:191 DrawDate on:06/02/19

THANGAM SERIES
1st Prize Rs.50,000/- 697415
2nd Prize Rs.7,000/- 77302
3rd Prize Rs.3,500/-
04474 05386 07966 17776 26400
49933 55301 64508 70046 85899
4th Prize Rs.200/-
0126 0213 1230 1747 1904 5363 5944
8908 9330 9883
5th Prize Rs.100/-
1162 2059 2600 3626 4302 4681 4992
5064 5287 9645
6th Prize Rs.50/-
0005 1294 3138 4184 5443 7361 9168
0033 1609 3169 4285 5512 7426 9192
0190 1635 3241 4306 5648 7604 9407
0238 1680 3280 4347 5715 7651 9436
0294 1685 3332 4500 5816 7681 9497
0333 2170 3499 4677 6110 7707 9592
0429 2303 3669 4801 6203 7793 9657
0577 2387 3705 4862 6288 7908 9707
0671 2552 3727 4956 6300 8006 9857
0832 2677 3747 5006 6331 8127 9966
0879 2682 3838 5214 6430 8705
0911 2733 3842 5346 6610 8866
0955 2767 3855 5355 6624 8901
1076 2883 4070 5370 6887 8952
1149 2939 4155 5429 7145 9158

NALLANERAM SERIES
1st Prize Rs.50,000/- 977013
2nd Prize Rs.7,000/- 87004
3rd Prize Rs.3,500/-
01039 14669 22527 31105 41247
70660 74393 83497 88502 94523
4th Prize Rs.200/-
2034 2844 3570 3766 4914 4941 5350
7283 7672 8235
5th Prize Rs.100/-
0168 0588 1024 2026 3383 4813 5951
6102 8875 9352
6th Prize Rs.50/-
0155 2022 3512 4691 6050 7401 8750
0330 2048 3523 4699 6052 7530 8845
0334 2172 3592 4897 6059 7636 8864
0404 2176 3868 4899 6272 7818 9008
0604 2237 4056 5166 6404 7864 9039
0854 2320 4075 5178 6433 8023 9086
0970 2347 4151 5239 6491 8070 9147
1130 2676 4153 5347 6524 8158 9153
1167 2841 4192 5385 6696 8269 9783
1325 2960 4214 5545 6939 8344 9805
1370 2976 4356 5635 6951 8365
1663 3048 4532 5644 7025 8387
1887 3085 4539 5668 7163 8527
1979 3290 4564 5685 7333 8558
2017 3486 4653 5849 7364 8610

KUMARAN VISHNU STAR WEDNESDAY
Draw No:191 DrawDate on:06/02/19

KUMARAN SERIES
1st Prize Rs.50,000/- 212369
2nd Prize Rs.7,000/- 69812
3rd Prize Rs.3,500/-
08833 24309 28561 29352 36841
46113 46536 65802 93324 96749
4th Prize Rs.200/-
1782 2474 3254 5035 5120 5329 6342
9043 9156 9682
5th Prize Rs.100/-
0439 1342 1537 3340 3364 5407 7271
7308 8372 9899
6th Prize Rs.50/-
0015 1026 2459 4322 5866 7387 8904
0076 1373 2550 4426 5914 7566 8977
0078 1465 2606 4525 5938 7670 9145
0394 1532 3031 4551 6022 7730 9150
0445 1704 3042 4637 6053 7918 9216
0582 1716 3043 4837 6225 7937 9399
0629 1724 3068 4916 6236 7998 9402
0632 1822 3204 5281 6485 8415 9777
0735 1841 3299 5352 6788 8572 9939
0851 1914 3342 5447 6810 8593 9999
0892 1974 3408 5455 6957 8676
0932 2233 3442 5549 7028 8819
0958 2294 3863 5643 7120 8835
1001 2394 4005 5834 7151 8859
1010 2408 4227 5843 7249 8885

VISHNU SERIES
1st Prize Rs.50,000/- 667421
2nd Prize Rs.7,000/- 99899
3rd Prize Rs.3,500/-
04578 15177 18238 23547 23793
32421 46070 55218 63426 88290
4th Prize Rs.200/-
0680 0788 1687 2907 3322 3587 6279
6721 7631 7695
5th Prize Rs.100/-
0259 0364 0737 0969 2024 2253 3415
3452 5495 5857
6th Prize Rs.50/-
0009 1598 3135 4922 6121 7342 8902
0095 1798 3154 4936 6150 7389 8907
0474 1852 3214 5034 6215 7436 8984
0504 1853 3622 5183 6535 7830 9073
0533 2058 3897 5238 6544 8020 9390
0581 2141 4118 5425 6864 8058 9493
0609 2213 4119 5474 6878 8175 9500
0758 2278 4204 5539 7077 8228 9769
0783 2313 4415 5653 7191 8326 9914
1041 2345 4429 5711 7209 8410 9977
1127 2382 4430 5846 7214 8464
1140 2505 4538 5917 7254 8486
1202 2845 4804 5918 7270 8554
1364 2846 4818 5981 7310 8632
1591 2999 4860 6001 7319 8640

SWARNALAXMI EMERALD WEDNESDAY
Draw No:191 DrawDate on:06/02/19

SWARNALAXMI SERIES
1st Prize Rs.50,000/- 357596
2nd Prize Rs.7,000/- 39620
3rd Prize Rs.3,500/-
05347 07853 20375 32665 36861
37218 40915 42105 65684 90596
4th Prize Rs.200/-
1918 2827 3468 7563 8088
8129 8743 9155 9516 9917
5th Prize Rs.100/-
0827 0891 2302 3451 3914
3982 5392 5579 6932 7416
6th Prize Rs.50/-
0050 0728 0946 1587 2250 3150 3913 5112 5560 6761 7446 7967 8887 9457 9758
0167 0785 0968 1588 2432 3295 4178 5156 5776 6918 7457 8001 9208 9485 9813
0169 0818 1156 1622 2691 3538 4332 5247 5974 7003 7586 8164 9215 9595
0262 0893 1181 1763 2752 3567 4424 5278 6323 7178 7621 8198 9239 9634
0310 0896 1221 2001 2766 3610 4550 5366 6431 7222 7778 8334 9318 9672
0541 0918 1278 2115 3067 3642 4894 5432 6563 7369 7878 8774 9347 9709
0636 0937 1340 2202 3149 3887 4895 5483 6728 7372 7905 8877 9358 9729

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM విజయవాడ fb.com/vaartha
PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
7-2-2019 గురువారం సంపుటి : 25 సంచిక : 7 పేజీలు :16 వెల : 6.50


బుధవారం రేణిగుంటలో జరిగిన సమరశంఖారావం సభలో మాట్లాడుతున్న వైఎస్సార్సీ అధినేత జగన్

అండగా ఉంటా

సిఎంగా దీవించండి : వైఎస్సార్సీ అధినేత జగన్

అన్ని కులాలకు రాజకీయ, ఆర్థిక, సామాజిక భద్రత కల్పిస్తా

రేణిగుంట 'సమర శంఖారావం' సభలో జగన్

రేణిగుంట ఫిబ్రవరి 6 ప్రభాతవార్త: మీకు అండగా ఉంటానని, సిఎంగా దీవించాలని ఆంధ్రప్రదేశ్ ప్రతిపక్ష నేత వైఎస్ఆర్సీ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు, ప్రతిపక్ష నేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి బూత్ స్థాయి కన్వీనర్లకు భరోసా ఇచ్చారు. అంతే అన్ని కులాలకు రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా ఆదుకుంటానని, భద్రత కల్పిస్తానని స్పష్టం చేశారు. చిత్తూరు జిల్లా రేణిగుంట మండలం మర్రిగుంట యోగానందకాలేజి సమీపంలో బుధవారం సమరశంఖారావం సభ జరిగింది. సభనుద్దేశించి ప్రతి పక్షనేత జగన్‌మోహన్‌రెడ్డి చంద్రబాబునాయుడుపై నిప్పులు చెరిగారు. ప్రభుత్వంపై, రాష్ట్ర ముఖ్యమంత్రిపై ఎడతెరిపిలేని విమర్శనాస్త్రాలు సందించారు. జగన్‌మోహన్‌రెడ్డి రాకముందు పలువురునేతలు జగన్‌మోహన్‌రెడ్డి గొప్పతనాన్ని వేదికపై వినిపించారు. దాదాపు 20వేలమంది సభకు హాజరయ్యారు. మండుటెండనుసైతం లెక్కచేయకుండా జనం జగన్‌కోసం ఎదురుచూశారు. జగన్‌మోహన్‌రెడ్డి దాదాపు మధ్యాహ్నం 3.30నిమిషాలకు సభాప్రాంగణం చేరుకున్నారు. జగన మోహన్‌రెడ్డి రాకను గమనించిన అభిమానులు కాబోయే సిఎం జగన్ అంటూ పెద్దపెట్టున నినాదాలు చేశారు. అంతవరకు మాట్లాడుతున్న నేతలు జగన్ రావడంతో మైకును జగన్‌చేతికి ఇచ్చారు. జగన్ మాట్లాడుతూ ఇంతజనాన్ని చూస్తుంటే కౌరవసామ్రాజ్యాన్ని ఓడించే పాండవ సైనికుల్లా కనిపిస్తున్నా రన్నారు. ఇప్పటివరకు పడిన బాధలు, కష్టాలు, లాఠీదెబ్బలు, కేసుల గురించి తనకు తెలుసన్నారు. ఎంతోమంది చంద్రబాబునాయుడు పాలనలో ఆస్తులు పోగుట్టుకున్నారనీ, కుటుంబసభ్యులను కోల్పోయారనీ ఆవేదన వ్యక్తం చేశారు. 5సంవత్సరాల పాలనలో ≫2

జిశాట్ 31 సక్సెస్

ఉపగ్రహ ప్రయోగం విజయవంతం

ఫ్రెంచిగయానా నుంచి 23వ భారత ఉపగ్రహం


భారత భూభాగంతో పాటు దీవులు, సముద్రాలపై ఖచ్చితమైన 'సమాచారం'

ఇస్రో చైర్మన్ డాక్టర్ కె శివన్‌కు ట్రిపుల్ హ్యాట్రిక్

శ్రీహరికోట (తడ), ఫిబ్రవరి 6 ప్రభాతవార్త: అంతరిక్ష పరిశోధనలో భారత శాస్త్రవేత్తలు మరో సమాచార ఉపగ్రహాన్ని సగర్వంగా రోదశిలోకి విడిచిపెట్టారు. ఫ్రెంచిగయానా నుంచి బుధవారం తెల్లవారుఝామున భారతీయ బహుళ ప్రయోజనకారి ఉపగ్రహం జిశాట్ 31ని విజయవంతంగా ప్రయోగించారు. ఇస్రో శాస్త్రవేత్తలు గత నెలరోజులుగా జిశాట్ 31 ప్రయోగ సన్నాహాల్లోనే ఉన్నారు. గత నెల శ్రీహరికోట నుంచి పిఎస్ఎల్వి సి-44 రాకెట్ ప్రయోగ విజయం తర్వాత ఈ ఏడాది ఇది రెండవ ఘన విజయం భారత కాలమానం ప్రకారం బుధవారం తెల్లవారుఝామున. 2.31 గంటలకు ఫ్రెంచిగయానాలోని కౌరు అంతరిక్ష కేంద్రం నుంచి ఏరియన్ 5 (విఎ 247) రాకెట్ మరో సౌదీ దేశపు ఉపగ్రహంతో పాటు జిశాట్ 31ని అంతరిక్షంలోకి మోసుకెళ్లింది. 42 నిమిషాల 27 సెకన్లలో భారత శాస్త్రవేత్తలు నిర్దేశించిన భూమికి దగ్గరదూరం 250 కిలోమీటర్లు పెరిజి, భూమికి ఎక్కువదూరం 35,850 కిలోమీటర్లు అపోజి భూస్థిరకక్ష్యలో ఈ ఉపగ్రహాన్ని ఏరియన్ రాకెట్ విడిచిపెట్టింది. ప్రయోగ విజయం తర్వాత కౌరు అంతరిక్ష కేంద్రంలోనే శ్రీహరికోట సతీష్‌ధవన్ అంతరిక్ష కేంద్రం డైరెక్టర్ ≫2


బుధవారం తెల్లవారుఝామున ఫ్రెంచిగయానా నుంచి జిశాట్ 31 ఉపగ్రహంతో అంతరిక్షంలోకి దూసుకెళ్లిన ఏరియన్ 5 రాకెట్

ఎస్సీల్లోకి దళిత క్రైస్తవులు



- తీర్మానం కేంద్రానికి పంపుతున్నాం
- అవార్డులతో రాష్ట్ర ప్రతిష్ట పెరిగింది
- రూ.80వేల కోట్లతో శాశ్వత గృహాలు
- ఎఫ్‌డిఐలో దేశంలోనే అత్యున్నత స్థానం
- ఏప్రిల్ నాటికి 5లక్షల ఆరోగ్యబీమా పథకం అమలు
- కాపులకు చదువు,ఉద్యోగాల్లో 5శాతం రిజర్వేషన్
- అగ్రవర్ణాల పేదలందరినీ ఆదుకుంటాం
- అసెంబ్లీలో పదమూడు బిల్లుల ఆమోదం
- గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానంలో సిఎం

అమరావతి,ఫిబ్రవరి6,ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి : దళిత క్రైస్తవులను బిసికులాల్లో చేర్చడంవల్ల వారికి అన్నివిధాల అన్యాయం జరుగుతుందని వారికి ఎస్సీలుగా రిజర్వేషన్ సౌకర్యం నిమిత్తం తీర్మానం చేస్తూ కేంద్రానికి పంపుతున్నట్లు సిఎం చంద్రబాబు పేర్కొన్నారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశ నేపథ్యంలో బుధవారం అసెంబ్లీలో బాబు ప్రసంగిస్తూ విభజన సమస్యలతో చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నామని తనతోపాటు మంత్రులు,అధికారులు సిబ్బంది బాగాపనిచేసి పేదలను ఆదుకోవడంలో ముందుండడానికి రాష్ట్రప్రభుత్వం చేపట్టిన అనేక పథకాలు సత్‌ఫలితాలు ఇవ్వడం వలనే అంతర్జాతీయ,జాతీయస్థాయిల్లో గుర్తింపు లభించి రాష్ట్రానికి అభివృద్ధిలో 670 అవార్డులు దక్కాయని దీంతో రాష్ట్రప్రతిష్టత పెరిగిందని ఆయన గుర్తుచేశారు.విభజన చట్టం హామీలు అమలుచేయకుండా,ప్రత్యేకహోదా ఇవ్వకుండా రాష్ట్రానికి కేంద్రం అన్యాయం చేసిందని బాబు గుర్తుచేశారు. అయినా రాష్ట్రం అన్నిరంగాల్లో 11శాతం అభివృద్ధి సాధించి 300శాతం ఎఫ్‌డిఐలో పెరిగి దేశంలోనే అత్యున్నత స్థానాన్ని తీసుకొచ్చామని బాబు పేర్కొన్నారు.తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే కిలో రూపాయి బియ్యం, చక్కెర పంపిణీ అమలు చేశామని ఆయన చెప్పారు.ఈజ్ ఆఫ్ డూయింగ్‌లో రాష్ట్రమే ముందంజలో ఉందని తెలుపుతూ విదేశ పారిశ్రామిక పెట్టుబడులను సాధించామని ఆయన పేర్కొన్నారు.బడ్జెట్‌లో అన్ని వర్గాలకు మేలు జరిగే విధంగా రూపొందించామని బాబు వివరించారు. అలాగే పేదలందర్ని సంపూర్ణ ఆరోగ్యవంతులను చేయడానికి ఏప్రిల్ చివరినాటికి 5లక్షల ఆరోగ్యబీమా అమలు చేస్తామని బాబు తెలిపారు. 33.3లక్షలమందికి ఉద్యోగ అవకాశాలు ఇవ్వడానికి 18శాఖల్లోనే 2633 ప్రాజెక్టులకు రూ.15.77లక్షల కోట్లతో ఎంఓయులుగా సంతకాలు చేసుకున్నామని 820పెద్ద,మెగా ప్రాజెక్టులు 1.82లక్షల కోట్లతో ఇప్పటికే ఉత్పత్తిని ప్రారంభించి 2.8లక్షలమందికి ఉపాధి కల్పించామన్నారు. 5.27లక్షల కోట్లతో 7.66లక్షలమందికి ఉపాధి కల్పిస్తూ 1,211 ప్రాజెక్టు సివిల్‌వర్కులు చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు.మానవ వనరుల అభివృద్ధిలో భాగంగా ఆరోగ్యం, విద్యలకు పెద్దపీట వేశా మని తెలిపారు. అలాగే వెనుకబడిన కులాలకోసం విదేశి విద్యను అందించే ఘనత టిడిపికేదక్కిందని అన్ని కులాలు, మతాల్లో పేదలను ఆదుకొనిరైతు, మహిళ, యువతలకు ఆదాయ వనరులు కల్పించడమే ≫2

'లోక్‌పాల్'కు అంతా సిద్ధం!

నెలాఖరులోగా సభ్యుల నియామకం

'సుప్రీం' ఆదేశాలతో కేంద్రం చర్యలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6: 'లోక్‌పాల్' నియామకంపై కేంద్రం మరో అడుగు ముందుకేసింది. ఈనెలాఖరు లోగా లోక్‌పాల్ సభ్యులను నియమించాలని కేంద్రం భావిస్తోంది. లోక్‌పాల్ ఛైర్మన్, సభ్యుల నియామకానికి సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ రంజనాప్రకాశ్ దేశాయ్ నేతృత్వంలోని ఎంపిక కమిటీ దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. ఛైర్మన్, సభ్యుల నియామకంకోసం గురువారంనుంచి 22 వరకూ ఈ కమిటీ దరఖాస్తులు స్వీకరిస్తుందని వెల్లడించింది అనంతరం వీటినిపరిశీలించి ఉన్నతస్థాయి కమిటీకి పంపిస్తుంది. లోక్‌పాల్ నియామకంపై ఎంపికకమిటీ అనుసరిస్తున్న ధోరణిపై ఇటీవలే సుప్రీంకోర్టు తీవ్ర అసంతృప్తిని వ్యక్తంచేసింది. ఫిబ్రవరినెలాఖరులోగా లోక్‌పాల్ ప్యానెల్ కమిటీ సభ్యుల పేర్లను సిఫారసు చేయాల్సిందిగా న్యాయస్థానం ఎంపిక కమిటీకి ≫2


బుధవారం ఒడిశా ప్రచార సభలో రాహుల్

మోడీ, పట్నాయక్ దేశానికి అవినీతిని గిఫ్ట్ ఇచ్చారు

ఒడిశా సభలో రాహుల్

భవానిపాట్నా(ఒడిశా) ఫిబ్రవరి 6: దేశంలోని ప్రతి ఒక్కరికితాము యుపిఎ హయాంలోప్రవేశపెట్టిన మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకానికి మించిఉపాధి హామీని అందించేందుకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని ఆపథకంతోపాటే ప్రతి ఒక్కరికీ ఉపాధి కల్పించేవిధంగా కాంగ్రెస్ కృషిచేస్తుందని ఎఐసిసి అధ్యక్షుడు రాహుల్ గాంధీపేర్కొన్నారు. ఎన్నికలకు వస్తున్న ఒడిశాలో రాహుల్‌గాంధీ రాష్ట్రంలో పర్యటించారు. ఒడిశా ముఖ్యమంత్రి నవీన్‌పట్నాయక్,ప్రధాని మోడీలు దేశానికి అవినీతిని బహుమతిగా ఇచ్చారని ఆరోపించారు. బుధవారం తన ఎన్నికల హామీని మరోసారి స్పష్టంచేస్తూ దేశంలోప్రతి నిరుపేద వ్యక్తికి కనీస ఆదాయం వచ్చేవిధంగా కృషి చేస్తామని, ఉపాధిహామీని మహాత్మాగాంధీ పథకం కింద కల్పిస్తామని వెల్లడించారు. ఎంజిఎన్‌రేగా ద్వారా ప్రజలు ≫2

కృష్ణా తీరంలో కొత్త చరిత్ర

బందరుపోర్టుకు శంకుస్థాపన నేడే

పోర్టు నిర్మాణంతో మారనున్న రూపురేఖలు


పోర్టు నిర్మాణానికి చిహ్నంగా రూపుదిద్దుకుంటున్న పైలాన్

మచిలీపట్నం, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త: కాలగర్భంలో కలసిపోయిన ప్రాముఖ్యత మళ్ళీ పురుడు పోసుకోనుంది. వలసబాట పట్టిన జనావాసం మళ్ళీ తీరం వైపు పరుగులు పెట్టనుంది. అభివృద్ధికి దూరంగా జనాభాను కోల్పోతూ ప్రతిష్టను దిగజార్చుకుంటూ వస్తున్న ప్రముఖ రేవు పట్టణంకు పూర్వవైభవం సంతరించేలా అడుగులు పడుతున్నాయి. కృష్ణాజిల్లా తీర ప్రాంత ప్రజలే కాక జిల్లా ప్రజలందరు ఆతృతతో ఎదురుచూస్తున్న బందరు పోర్టుకు ముఖ్యమం త్రి చంద్రబాబునాయుడు నేడు శంఖుస్థాపన చేయనున్నారు. పోర్టు శంఖుస్థాపనకే పరిమితం కాకుండా నేటి నుంచే నిర్మాణ కార్యక్రమాలు కూడా ప్రారంభం కావటం విశేషం.

16వ శతాబ్ధంలో దక్షిణ భారతదేశంలోనే కాక భారతదేశంలోనే ప్రముఖ రేవుపట్టణంగా విలసిల్లిన మచిలీపట్నం నేడు సమస్యలతో కునారిల్లుతుంది. పారిశ్రామిక అభివృద్ధి లేక, ఉపాధి దొరకక యువత దేశంలోని పలు నగరాలకు వలస పోతున్నారు. దేశంలోని 650 జిల్లా కేంద్రాలలో జనాభా తగ్గుతున్న ఏకైక జిల్లా కేంద్రంగా మచిలీపట్నం ఇప్పటికే రికార్డుల్లో చోటు సంపాదించుకుంది. చెన్నై పంచాయతీగా ఉన్న రోజుల్లో మచిలీపట్నం ప్రాభవం, వైభవం వర్ణించతరం కాకుండా ఉండేది. ప్రముఖ వాణిజ్య, వర్తక కేంద్రంగాను, విద్యాకేంద్రంగాను విలసిల్లింది. ప్రకృతి పగబట్టటంతో బ్రిటీష్ పాలకులు ఓడరేవును చెన్నైకు తరలించారు. తరచూ వచ్చే తుఫానుల కారణంగా ఓడరేవు పూడిపోతూ వచ్చేది. నిర్వహణ వ్యయం ఎక్కువ కావటంతో పోర్టును చెన్నై తరలించారు. నాటి నుంచి మచిలీపట్నం ప్రాభవం తగ్గుతూ వచ్చింది. మచిలీపట్నంకు పూర్వవైభవం మరల పోర్టు నిర్మాణంతోనే సాధ్యపడుతుందని భావించిన ప్రజలు గత మూడు దశబ్దాలుగా పోర్టు నిర్మాణం చేయాలని డిమాండ్ చేస్తున్నారు. రాజకీయ ప్రాధాన్యతలు, ఫీజిబిలిటీ వంటి కారణాలతో పోర్టు మంజూరు సాధ్యం కాలేదు. 2008లో ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి మచిలీపట్నం పోర్టుకు శంఖుస్థాపన చేసినా నిర్మాణ కార్యక్రమాలు ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు. అనంతరం ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డికూడా పోర్టు మంజూరు చేస్తున్నట్లు మచిలీపట్నం వచ్చి ప్రకటించినా పోర్టు నిర్మాణం కార్యరూపం దాల్చలేదు. ఎన్నికల హామీగా నిలుస్తూ వస్తున్న మచిలీపట్నం పోర్టు నిర్మాణం నేడు సాకారం కానుంది. 2009 ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు మచిలీపట్నంపోర్టును అధికారంలోకి వచ్చిన ఆరునెలల్లో నిర్మిస్తామని చెప్పారు. అది ఇప్పటికి కార్యరూపం దాల్చింది.

ప్రధాన అడ్డంకిగా మారిన భూసేకరణ

మచిలీపట్నం పోర్టు నిర్మాణానికి భూసేకరణ అడ్డంకిగా మారింది. కాంగ్రెస్ ప్రభుత్వహయాంలో 5200 ఎకరాల్లోపోర్టును నిర్మించా ≫2



శబరిమల ఆలయంలోకి

మహిళలకూ ప్రవేశం

'సుప్రీం' తీర్పును సమర్ధించిన కేరళ దేవస్వామ్ బోర్డు

'రివ్యూ' పిటిషన్లపై 'సుప్రీం' తీర్పు వాయిదా


న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6: శబరిమలైఆలయంలోనికి మహిళలప్రవేశంపై వివిధ అయ్యప్పభక్తుల సంఘాలు దాఖలుచేసిన రివ్యూపిటిషన్ విచారించిన సుప్రీంకోర్టు తన తీర్పును రిజర్వులో ఉంచింది. అన్నింటికంటే భిన్నంగా కేరళ ట్రావన్‌కూర్‌దేవస్వామ్‌బోర్డు అన్ని వయసుల మహిళలను అనుమతించాలన్న సుప్రీంతీర్పును అమలుచేస్తున్న రాష్ట్రప్రభుత్వ వాదనను సమర్ధించింది. కోర్టు ధర్మాసనానికి దాఖలైన రివ్యూపిటిషన్లను పరిశీలించిన సుప్రీంతీర్పును మాత్రం రిజర్వులో ఉంచింది. చీఫ్‌జస్టిస్ రంజన్‌గగోయ్ ఆధ్వర్యంలోని బెంచ్ రోజుమొత్తం విచారణజరిపి సెప్టెంబరు 28వతేదీ జారీచేసిన తీర్పుపై వాదనలనువిన్నది. మొత్తం 65 పిటిషన్లు, రివ్యూపిటిషన్లు, ≫2

12 మంది ఐఎఎస్‌లు, ముగ్గురు ఐపిఎస్‌ల బదలీ

సమర్థులైన అధికారులకే కీలక శాఖలు

కృష్ణా కలెక్టర్‌గా ఇంతియాజ్, శ్రీకాకుళానికి రామారావు

14లో



హైదరాబాద్‌లో బుల్లితెర నటి

ఝాన్సీ ఆత్మహత్య

ప్రేమ వైఫల్యమే కారణమంటున్న బంధువులు

14లో

జయరాం హత్యకేసు తెలంగాణకు బదలీ

అక్కడైనా అసలు విషయాలు నిగ్గుతేలేనా?

14లో

వార్త

పూర్వీకుల ఘనత మీద బతికే వారిని మృతవీరుల జాబితాలో చేర్చవచ్చు.

-లాసన్

ఇస్రో గ'ఘన'విహారం!


భారత అంతరిక్ష పరిశోధనలో విజయాలు కొత్తకాకపోయినప్పటికీ వరుస ఉపగ్రహ ప్రయోగాలు శాస్త్రవేత్తల పరిశోధనలకు మరింత ప్రోత్సాహాన్నిస్తున్నాయి. ఇప్పటివరకూ దేశీయంగానే ఉన్న సాంకేతికపరిజ్ఞానంతో రూపొందించిన లాంచ్‌ప్యాడ్‌లపై స్వదేశీ, విదేశీ ప్రయోగాలు చేపడుతున్న శాస్త్రవేత్తలు విదేశాలతోసైతం ఒప్పందాలుచేసుకుని నేరుగా ఆయా దేశాలనుంచే ఉపగ్రహ ప్రయోగాలు చేపడుతున్నారు. ఏకమొత్తంలో 100కుపైగా ఉపగ్రహాలు ప్రయోగించిన ఘనత మన ఇస్రో శాస్త్రవేత్తలదేనని చెప్పవచ్చు. విద్యార్థులురూపొందించిన ఉపగ్రహాలనుసైతం ఇస్రో శాస్త్రవేత్తలు మరింతప్రోత్సహించి అంతరిక్షంలోనికి ప్రయోగం చేసిన సందర్భాలున్నాయి. తమ విస్తృత పరిశోధనల్లో భాగంగానే ఇపుడు ఫ్రెంచిగయానాలోని కౌరు అంతరిక్ష కేంద్రం నుంచి కూడా మన ఉపగ్రహాలను అంతరిక్ష కక్ష్యలోకి చేరుస్తున్నారు. బుధవారం తెల్లవారుఝామున 2.21 గంటలకు ఫ్రెంచిగయానాలోని ఏరియన్ అంతరిక్ష పరిశోధన సంస్థకు చెందిన ఏరియన్ 5 (వివి 247) రాకెట్ ద్వారా మన దేశీయ ఉపగ్రహం జిశాట్ 31ని విజయవంతంగా ప్రయోగించి భారత అంతరిక్ష పరిశోధనలను విశ్వవ్యాప్తంచేయగలిగారు. ఫ్రెంచి శాస్త్రవేత్తలతో భారత అంతరిక్ష పరిశోధన సంస్థ అనుబంధం ఈనాటిది కాదని ఈ ప్రయోగాన్ని పర్యవేక్షించిన అధికారులు సైతం ఏకీభవించారంటే విదేశీ పరిజ్ఞానాన్ని సైతం అందిపుచ్చుకుని భారత అంతరిక్ష పరిశోధనల్లో మరింత ముందుకు పోతున్నట్లు తెలుస్తోంది. వాస్తవానికి గతంలోకూడా ఫ్రెంచ్‌లోని గయానా కేంద్రంనుంచి అంతరిక్షంలోనికి భారత ఉపగ్రహాలను పంపించిన సందర్భాలున్నాయి. 1981లోనే భారత శాస్త్రవేత్తలో ప్రయోగాత్మకంగా రూపొందించిన ఆపిల్ ఉపగ్రహాన్ని ఏరియన్ రాకెట్ల ద్వారానే ప్రయోగించారు. అప్పట్లో ఏరియన్ ఫ్లైట్ ఎల్03 రాకెట్ ద్వారా మన ఆపిల్ ఉపగ్రహాన్ని ఇస్రో ప్రయోగించింది. ఆతర్వాత ఏరియన్ అంతరిక్ష పరిశోధన సంస్థతో భారత అంతరిక్ష పరిశోధన సంస్థ 21 ఉపగ్రహాల ప్రయోగానికి ఒప్పందం చేసుకుంది. వీటిలోభాగంగానే బుధవారం తెల్లవారుఝామున ప్రయోగించిన జిశాట్ 31 భారత్‌పరంగా 23వ ఉపగ్రహంగా రికార్డులకెక్కింది. మరో ఉపగ్రహం జిశాట్ 30ని ఏరియన్ 5 రాకెట్ ద్వారా ఈ ఏడాది జూన్, జూలై నెలల్లో ప్రయోగించేందుకు అధికారులు కసరత్తులుచేస్తున్నారు. ఇస్రో ఉపగ్రహం జిశాట్ 31తో పాటు ఏరియన్ 5 రాకెట్ ద్వారా సౌదీ అంతరిక్ష పరిశోధన సంస్థకు చెందిన 6495 కిలోల బరువు ఉన్న హెల్లాస్ శాట్ 4 ఉపగ్రహాన్నికూడా వెనువెంటనే ప్రయోగించారు. తాజాగా ప్రయోగించిన ఉపగ్రహంతో సమాచారరంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకురావచ్చని అంచనా. రోదశిలోనికి వదిలిన ఈ ఉపగ్రహంతో విస్తృతప్రయోజనాలున్నాయనే చెప్పాలి. గత నెలలో శ్రీహరికోట నుంచి పిఎస్ఎల్వి సి-44 రాకెట్ ప్రయోగ విజయం తర్వాత ఈ ఏడాది ఇది రెండవ గగనవిజయంగా జిశాట్-31నే పేర్కొనవచ్చు. 42నిమిషాల 27 సెకన్లలో భారత శాస్త్రవేత్తలు నిర్దేశించిన భూమికి దగ్గంరదూరం 250 కిలోమీటర్లు పెరిజి, భూమికి ఎక్కువదూరం 35,850 కిలోమీటర్లు అపోజి భూస్థిర కక్ష్యలో ఈ ఉపగ్రహాన్ని ఏరియన్ రాకెట్ విడిచిపెట్టింది. 2536 కిలోల బరువు ఉన్న జిశాట్ 31 ఉపగ్రహం ద్వారా భారత శాస్త్రవేత్తలు విస్తృతమైన సమాచార సేవలు పొందవచ్చని ఇస్రో శాస్త్రవేత్తలు చెపుతున్నారు. ఇన్‌శాట్ 4సిఆర్, ఇన్‌శాట్ 4ఏ ఉపగ్రహ సేవలు ముగిసిన తర్వాత వాటిస్థానాన్ని ఈఒక్క ఉపగ్రహమే భర్తీ చేస్తుందని ఘంటాపథంగా వెల్లడించారు. భారత సమాచార ఉపగ్రహాల్లో ఇది 40వదిగా శాస్త్రవేత్తలు చెపుతున్న ఈఉపగ్రహం పనితీరులో కొన్ని ప్రత్యేకతలను సైతం సంతరించుకుంది. ఎటిఎం సేవలు విస్తృతం చేయడానికి జిశాట్ 31 ఉపయోగపడుతుందని శాస్త్రవేత్తలు చెపుతున్నారు. ఒకేసారి అనేక ప్రాంతాలకు కమ్యూనికేషన్ సౌకర్యాలు చురుగ్గా అందుబాటులోకి రావడానికి జిశాట్ 31 ఉపయోగపడుతుందని ఇస్రో పరిశోధనల్లో తేలింది. ముఖ్యంగా ప్రకృతి వైపరిత్యాలు పసిగట్టడానికి ఈ-గవర్నెన్స్‌కు, డిటిహెచ్ ప్రసారాల ఆధునీకరణకు జిశాట్ 31లోని శక్తివంతమైన కెయు బ్యాండ్ ట్రాన్స్‌పాండర్లు సహాయపడతాయి. విశాట్ సర్వీసులు, బ్రాడ్‌కాస్టింగ్ సౌకర్యాలు, స్టాక్ ఎక్స్ఛేంజి వంటివాటిలోను జిశాట్ 31 మెరుగైన సేవలు అందించగలదని చెప్తున్నారు. ఇంత బహుళ ప్రయోజనకారి అయిన ఈ ఉపగ్రహ ప్రయోగ విజయంతో అంతరిక్షపరిశోధనల్లో అగ్రరాజ్యాలకు తీసిపోని విధంగా భారత్ పరిశోధనలు ఉన్నాయని ప్రపంచానికి చాటిచెప్పినట్లయింది. అందులోనూ బాధ్యతలు స్వీకరించిన ఏడాదికాలంలోనే తొమ్మిదిప్రయోగాలను నిర్వహించి విజయవంతం అయిన ఛైర్మన్ డా.కె.శివన్‌కు ట్రిపుల్ హ్యాట్రిక్ అనే చెప్పాలి. గత ఏడాదిలో కూడా డిసెంబరు 5న ఫ్రెంచి గయానా నుంచి జిశాట్ 11 మహాబలి ఉపగ్రహప్రయోగాన్ని శివన్ ఆధ్వర్యంలోనే నిర్వహించారు. తిరిగి తాజాగా జిశాట్ 31 ఉపగ్రహాన్ని అదే కేంద్రంనుంచి అంతరిక్ష కక్ష్యలోనికి ప్రవేశపెట్టారు. శివన్ ఆధ్వర్యంలో జిశాట్ ఉపగ్రహాలతోపాటు రెండు జిఎస్ఎల్వి రాకెట్లు, నాలుగు పిఎస్ఎల్వి రాకెట్లు శ్రీహరికోట కేంద్రంనుంచే విజయవంతంగా ప్రయోగించారు. కేవలం 28 రోజుల్లోనే జిశాట్31 ఉపగ్రహాన్ని ప్రయోగించేందుకు సర్వం సిద్ధంచేసారంటే శివన్ నేతృత్వంలోని శాస్త్రవేత్తల బృందంకృషి అనిర్వచనీయం అని చెప్పకతప్పదు. రానున్న రోజుల్లో జిశాట్-30 ఉపగ్రహాన్నిసైతం ప్రయోగించేందుకు శాస్త్రవేత్తలు సన్నద్ధం అవుతున్నారంటే అంతరిక్ష పరిశోధనల్లో భారతశాస్త్రవేత్తల ప్రయోగాలు గగనవిహారం చేస్తున్నాయనే చెప్పవచ్చు. ●

సుప్రీంకోర్టు అక్షింతలు వేసినా తమదే నైతిక విజయమని వ్యాఖ్యానించడం మమతకే చెల్లింది.



స్మృతి ఇరానీ
కేంద్రమంత్రి

సిబిఐ వృత్తిపరంగా వ్యవహరించాలి. రాజకీయేతర పనికి పరిమితం కావాలి.



నవీన్ పట్నాయక్
ఒడిశా ముఖ్యమంత్రి

ప్రజావాక్కు



తగ్గుతున్న ప్లాస్టిక్ రీసైక్లింగ్

దేశంలో ఏటాకోటి ముప్పైలక్షల టన్నుల మేర ప్లాస్టిక్ వస్తుత్పాదనలు వినియోగిస్తుండగా అందులో రీసైక్లింగ్‌కు నోచుకున్నవి కేవలం 30శాతం మాత్రమే అన్న అంచనాలు ఆందోళన కలిగిస్తున్నాయి.తక్కిన వాటితోపాటు వెలుపలి నుండి వస్తున్న వ్యర్థాలు దేశం నలుమూలలా గాలి, నేల, జలాలను విషకలుషితంచేస్తున్నాయి.చెత్త నుండి 95 శాతం పునర్వినియోగార్హమైన వస్తువులను సృష్టించడంలో స్వీడన్ అగ్రస్థానంలో నిలవడం మనందరికీ స్ఫూర్తిదాయకం.పోలాండ్,జపాన్, ఐర్లాండ్ వంటి దేశాలలో వ్యర్థాల రీసైక్లింగ్ పరిశ్రమ వృద్ధిచెందుతూ దేశ జిడిపి వృద్ధికి దోహదం చేస్తోంది. ఇంగ్లాండ్‌లో ప్లాస్టిక్ రహదారుల నిర్మాణం సాగుతోంది. దేశీయంగా ప్లాస్టిక్ రోడ్ల నిర్మాణానికిఅవకాశాలు మెండుగా ఉన్న ప్రభుత్వ సహాయసహకారాలు లోపించడం వలన వ్యర్థాల రీసైక్లింగ్ లక్ష్యాలకు దూరంలో నిలిచిపోతోంది.దేశవ్యాప్తంగాప్లాస్టిక్ వినియోగం,తయారీలపై ప్రభుత్వ నిషేధాజ్ఞలు కాగితాలకే పరిమితమవడం బాధాకరం.

- సి.హెచ్.సాయిరుత్విక్, నల్గొండ

ఆంధ్ర శత్రుదేశమా?

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ 60 సంవత్సరాలు కలిసుండి తెలంగాణా, ఆంధ్రప్రదేశ్‌గా అనివార్యపరిస్థితుల్లో విడిపోయిన తర్వాత తనరాజకీయ ఉనికికోసం టి.ఆర్.ఎస్ పొరుగు రాష్ట్రం, ఆంధ్రప్రదేశ్‌ని శత్రుదేశంగా చూడటం జరుగుతోంది. ఈ భావన మితిమీరి తెలంగాణాలో ఆంధ్రా వార్తలెందుకు అనే విపరీత ధోరణికి దారితీసింది. కొందరు చేసిన ఈ వ్యాఖ్యలు చేయడం ప్రజాస్వామ్యసూత్రాలకు,దేశ సమగ్రతను రాజ్యాంగ స్ఫూర్తికి, ప్రాథమిక హక్కులకు విరుద్ధం, తెలంగాణా భారతదేశంలో 29వ రాష్ట్రం తప్పితే తాలిబన్‌లాగా ప్రత్యేక దేశంకాదని నేతలందరూ గుర్తుంచుకోవాలి.

-సాయిప్రభు, సికింద్రాబాద్

పల్లెల్లో వైద్యం కొరత

శ్రీకాకుళం జిల్లాలో డెంగ్యూ, స్వైన్‌ఫ్లూ, కలరా వంటి ప్రమాదకరమైన వ్యాధులను అరికట్టేందుకు జిల్లా యంత్రాంగం తక్షణం హెల్త్ ఎమర్జెన్సీని ప్రకటించాలి. గత కొద్ది వారాలుగా జిల్లాలో పలుమండలాలలో ప్రాణాంతక విషజ్వరాలు ప్రబలుతున్నాయి. వైద్య ఆరోగ్యశాఖ లెక్కల ప్రకారం ఇప్పటి వరకు 260 డెంగ్యూ కేసులు ఇక్కడ నమోదయ్యాయి. పల్లెల్లో పారిశుద్ధ్యం పడకవేయడం, వర్షాకాలంలో జిల్లా యంత్రాంగం ముందస్తు జాగ్రత్తలు తీసుకోకపోవడం ముఖ్య కారణాలు.

-ఎన్.రాంబాబు, శ్రీకాకుళం

మహిళల్లో పౌష్టికాహార లోపం

జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే ప్రకారం దేశంలో 53 శాతం మహిళలు తీవ్రపౌష్టికాహార లోపాలతో తీవ్రఅనారోగ్యాల బారినపడుతున్నారు.అందునా కేవలం 33 శాతం వారానికి ఒక్కసారి మాత్రమే పోషక ఆహారం తీసుకుంటున్నారు. 47 శాతం గర్భిణులుసరైన ఆహారం లేక ప్రసవసమయంలో తీవ్ర అనారోగ్యానికి గురవుతుండగా,నవజాతిశిశువులలో 31 శాతం పుట్టిన సంవత్సరం లోపలే మరణిస్తున్నారు. ఒకవైపు మహిళా సాధికారత పేరిట ప్రచారానికి ప్రభుత్వాలు పరిమితమైపోతుండటం వలన పౌష్టికాహార లోపాలపై ప్రాధాన్యత ఇవ్వడం లేదు. పౌష్టికాహార లోపాల వలన జరిగే అనారోగ్య సమస్యలపై మధ్యతరగతి, పేద ప్రజానీకానికి సరైన అవగాహన లేదు. అవగాహన సదస్సులతోపాటు మహిళలు, నవజాతశిశువులకు సరైన పోషణ అందేలా ప్రభుత్వాలు సమగ్ర కార్యాచరణ చేపట్టాలి.

-సి.ప్రతాప్, శ్రీకాకుళం

ఉపాధ్యాయులకు పదోన్నతులు!

ఏకీకృత సర్వీసు నిబంధనల కోసం రాష్ట్రపతి ఇచ్చిన ఉత్తర్వులు చెల్లవన్న హైకోర్టు తీర్పుపై తాజాగా సుప్రీంకోర్టు స్టే ఇవ్వడంతోఉపాధ్యాయుల పదోన్నతులకు మార్గం సుగమమైంది. రాష్ట్రంలో సుమారు పదిసంవత్సరాల నుండి ఉపాధ్యాయులకు పదోన్నతులు రాకుండానే వేలాది మంది పదవీ విరమణ పొందారు. అలాగే రాష్ట్రంలోని అన్ని మండలాలో మండల విద్యాధికారుల పోస్టుల భర్తీ ఉపవిద్యాధికారులు, డైట్ లెక్చరర్స్ డిప్యూటీఐ.వో.సి తదితర పోస్టులు శాశ్వతంగా భర్తీకానున్నాయి. గత 20 సంవత్సరాలుగా ఏకీకృత సర్వీసు నిబంధనల విషయంలోప్రభుత్వ,పంచాయతీరాజ్ ఉపాధ్యాయులవివాదం కారణంగా విద్యాశాఖలో పదోన్నతులు లేకుండాపోయాయి. ప్రభుత్వంతక్షణమే స్పందించి అర్హులైన ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాలి.మండల విద్యాధికారుల పోస్టులనుభర్తీచేయాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, జడలపేట, భూపాలపల్లిజిల్లా

ధ్వని కాలుష్యాన్ని నివారించాలి

ధ్వని కాలుష్యాన్ని నివారించే చట్టాలు, అధికారాల మాట ఎలా ఉన్నా చెవుల తుప్పు వదిలేలా ధ్వని కాలుష్యం పెరుగుతూనే ఉంది. సమయాలను కూడా పాటించకుండా మైకులను హోరెత్తించే వారు అనేకమంది. మతవిశ్వాసాలు, శుభకార్యాల పేరిట మైకులు రోద పెడుతున్నా పట్టించుకునే వారేరి? అత్యవసర పరిస్థితిలోమాత్రమే తక్కువధ్వనులు వెలువరించే సౌండ్ బాక్స్‌లను వాడుకునేలా కట్టుదిట్టమైన నిబంధనలు విధించాలి.

-ఎన్.రాజశేఖర్, నల్గొండ


ఎన్నికలవేళ గుర్తొస్తున్న రైతులు, పేదలు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2019-20 ఏడాదికిగానూ ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు శాసనసభలో ప్రవేశపెట్టారు. మొత్తం రూ. 2.26 లక్షల కోట్ల మేర బడ్జెట్‌ను రూపొందించారు. మొత్తం బడ్జెట్ 2.26 లక్షలు కాగా, ఇందులో రెవెన్యూ వ్యయం రూ.1.80 లక్షలు కాగా, మూలధనం వ్యయం రూ. 29,596 కోట్లుగా ఉంది. అయితే ఎన్నికల సందర్భంగా మధ్యంతర బడ్జెట్‌ని ప్రవేశపెట్టవలసిన అధికార పక్షం రాజ్యాంగానికి విరుద్ధంగా పూర్తిస్థాయి బడ్జెట్‌ని ప్రవేశపెట్టడం, ఆదాయవనరులు లేకపోయినా ఎన్నికల ముందు ఊహాజనిత గణాంకాలతో భారీ మొత్తం బడ్జెట్ కేటాయింపులు చేసేస్తామనే రీతిలో సర్కారు వ్యవహారశైలి పట్ల పలువురు రాజకీయ విశ్లేషకులు పెదవి విరుస్తున్నారు.



పులవర్తిప్రభు
జర్నలిస్టు

సార్వత్రిక ఎన్నికలు, శాసనసభ ఎన్నికలు దగ్గరపడుతున్న కొద్దీ అధికార పక్షాలకు మధ్యతరగతి జీవులు, రైతులు తెగ గుర్తొచ్చేస్తున్నారు. అవి మరి వారి ఆలోచనల ఫలితమో లేక ప్రతిపక్షాలు చెప్పుకొస్తున్నట్లు వారి ఐడియాలజీ కాపీలో తెలియదు కానీ ఎట్టకేలకు ఆంధ్రప్రదేశ్ బడ్జెట్‌లో కూడా దాదాపు రైతులపై వరాల జల్లు కురిపించేసారు యనమల రామకృష్ణుడు. ఇందులో భాగంగా రైతుల కోసం అన్నదాత సుఖీభవ అనే పథకాన్ని ప్రకటించిన మంత్రి ఈ పథకానికి రూ. ఐదువేల కోట్ల మొత్తాన్ని కేటాయించారు. అలాగే ప్రభుత్వం పలు కొత్త పథకాలకూ నిధులను మంజూరు చేసింది. ఎన్నికలవేళ ఎపి ప్రభుత్వం నూతన బడ్జెట్‌ను ఉభయసభల్లోనూ ప్రవేశపెట్టింది. ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ అయినా పూర్తిస్థాయి ప్రతిపాదనలతో బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. అందులో నాలుగు నెలల కాలానికి ఓట్ ఆన్ అకౌంట్‌ను సభ ఆమోదించనుంది. రాష్ట్రంలో మొత్తం సంక్షేమ పథకాల కోసం రూ. 65,486 కోట్లను ప్రభుత్వం ఖర్చు చేయనున్నట్లు ప్రకటించింది. ఎపి ప్రభుత్వం రైతుల కోసం, అన్నదాత సుఖీభవ పేరుతో నూతన పథకాన్ని ప్రవేశపెట్టింది. ఈ మేరకు ఈ పథకానికి రూ. 5వేల కోట్లు కేటాయిస్తున్నట్లు ఆర్థిక మంత్రి పేర్కొన్నారు. తెలంగాణాలో అమలవుతున్న 'రైతుబంధు' పథకంలాగానే రైతులకు నేరుగా పెట్టుబడిని అందించనున్నారు. 2019-20 ఆర్థిక సంవత్సరానికి గాను మొత్తం రూ. 2.26 లక్షల కోట్లతో ఎపి బడ్జెట్‌ను ప్రభుత్వం రూపొందించింది. గతేడాది కన్నా బడ్జెట్ 18.38 శాతం పెరిగింది. దీనిలో రెవెన్యూ వ్యయం రూ. 1.80 లక్షల కోట్లుగా ఉంది. ఆర్థికలోటు అంచనా రూ. 32,390.68 కోట్లు. క్యాపిటల్ వ్యయం రూ. 29,596.33 కోట్లు. రెవెన్యూ మిగులు రూ. 2099 కోట్లుగా ప్రభుత్వం అంచనా వేసింది. 2014-15 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రానికి రూ. 1,48,744 కోట్ల అప్పు ఉన్నట్లు ఆర్థిక మంత్రి తన బడ్జెట్ ప్రసంగంలో వెల్లడించారు. 2017-18 ఆర్థిక సంవత్సరంలో ఆ అప్పు రూ. 2,23,706 కోట్లకు చేరినట్లు చెప్పారు. ఎపి బడ్జెట్‌లో బిసిలు, ఆర్థికంగా వెనుకబడిన కులాలపై ప్రభుత్వం వరాల జల్లు కురిపించింది. వెనుకబడి వర్గాల కోసం ప్రత్యేకంగా కార్పొరేషన్లను ఏర్పాటు చేసినట్లు మంత్రి



ప్రకటించారు. గత నాలుగున్నరేళ్లుగా ప్రభుత్వం షెడ్యూల్ కులాల సంక్షేమానికి రూ. 32వేల843 కోట్లు, షెడ్యూల్ తెగల సంక్షేమానికి రూ. 8,950 కోట్లు, వెనుకబడిన తరగతుల సంక్షేమానికి రూ. 28,805 కోట్లు ఖర్చుపెట్టామన్నారు. వెనుకబడిన వర్గాల సంక్షేమాన్ని పెంపొందించాలనే ఉద్దేశ్యంతో వెనుకబడిన కార్పొరేషన్‌లకు రూ.మూడువేల కోట్లు కేటాయించేందుకు ప్రతిపాదించారు. కాపుల సంక్షేమానికి రూ. వెయ్యి కోట్లు, బ్రాహ్మణుల సంక్షేమానికి రూ.100 కోట్లు, ఆర్యవైశ్యుల సంక్షేమానికి రూ.50 కోట్లు,క్షత్రియుల సంక్షేమానికి రూ.50 కోట్లు ప్రత్యేకించారు. ఇక ఎస్సీ సబ్‌ప్లాన్ కింద రూ. 14,367 కోట్లు ఎస్టీ సబ్‌ప్లాన్ కింద రూ.5,385 కోట్లు. బిసి సబ్‌ప్లాన్ కింద రూ. 16,226 కోట్లు, మైనారిటీ సబ్‌ప్లాన్ కింద రూ. 1,304 కోట్లు కేటాయించారు. యువనేస్తం కింద రాష్ట్రంలోని నిరుద్యోగులకు ఇచ్చే నిరుద్యోగ భృతిని రూ.1000 నుంచి 2000లకు పెంచారు. తాజా పెంపుతో రాష్ట్రంలోని సుమారు 12 లక్షల మంది నిరుద్యోగ యువతకు ప్రయోజనం చేకూరనుంది. ఇక విద్యారంగానికి సంబంధించి ప్రాథమిక విద్యకు రూ. 22.783.37 కోట్లు కేటాయించగా ఉన్నత విద్యకు రూ. 3,171.63 కోట్ల మేర కేటాయింపులు జరిపారు.2014 ఎన్నికల సమయంలోనే టిడిపి మేనిఫెస్టోలో నిరుద్యోగులకు నిరుద్యోగ భృతిని అమలు చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రకటించారు. ఆ మేరకు నెలకు రూ. 1000ను నిరుద్యోగులకు అందిస్తూ వస్తోంది. అయితే ప్రస్తుతం ఇస్తున్న రూ. 1000కి అదనంగా మరో వెయ్యి రూపాయలను జోడించి రూ. 2000 ఇవ్వాలని ఇటీవల జరిగిన టిడిఎల్పీ సమావేశంలో చంద్రబాబునాయుడు నిర్ణయం తీసుకున్నారు. తాజా బడ్జెట్‌లో నిరుద్యోగ భృతిని రూ.2వేలకు పెంచారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2019-20 ఏడాదికిగానూ ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు శాసనసభలో ప్రవేశపెట్టారు. మొత్తం రూ. 2.26 లక్షల కోట్ల మేర బడ్జెట్‌ను రూపొందించారు. మొత్తం బడ్జెట్ 2.26 లక్షలు కాగా, ఇందులో రెవెన్యూ వ్యయం రూ.1.80 లక్షలు కాగా, మూలధనం వ్యయం రూ. 29,596 కోట్లుగా ఉంది. అయితే ఎన్నికల సందర్భంగా మధ్యంతర బడ్జెట్‌ని ప్రవేశపెట్టవలసిన అధికార పక్షం రాజ్యాంగానికి విరుద్ధంగా పూర్తిస్థాయి బడ్జెట్‌ని ప్రవేశపెట్టడం, ఆదాయవనరులు లేకపోయినా ఎన్నికల ముందు ఊహాజనిత గణాంకాలతో భారీ మొత్తం బడ్జెట్ కేటాయింపులు చేసేస్తామనే రీతిలో సర్కారు వ్యవహారశైలి పట్ల పలువురు రాజకీయ విశ్లేషకులు పెదవి విరుస్తున్నారు. ●

ప్రమాదంలో ప్రజాస్వామ్యం!



డా॥పి.సి. సాయిబాబు

ఆంగ్ల పాలకుల సందేహాలను పటాపంచలు చేస్తూ మన దేశంలో ప్రజాస్వామ్యం బలంగానే వేళ్లూనింది. కానీ ఈ ఏడు దశాబ్దాలలో వేళ్లూనిన మొక్క బలపడాల్సిందిపోయి, బలహీనపడటం ఆందోళన చెందవలసిన పరిణామం. ఎన్నికలకు పరిమితమైందిగా మన ప్రజాస్వామ్యం రూపుదిద్దుకొంటున్నది. పాలనా వ్యవస్థలో ప్రజలకు లోతైన ప్రాతినిధ్యం లభించడం లేదు. ఈ ఎన్నికలు కూడా అర్థరహితంగా తయారవుతున్నాయి. ఈ ఎన్నికలలో నిజమైన ప్రజాభీష్టం వ్యక్తం కావడం లేదు. డబ్బు, సారా, కులం, గుండాయిజం, ప్రాంతీయతల ప్రాతిపదికన జరిగే ఎన్నికలు ప్రజాస్వామ్య కర్తవ్యాన్ని నిర్వర్తించలేవు. వీటివల్ల ప్రజాస్వామ్యం అపహాస్య పాలవుతున్నది. దేశంలో ప్రజాస్వామ్య విజయానికి కావలసిన పరిస్థితులను డా॥ బి.ఆర్. అంబేద్కర్ తొలి రోజుల్లోనే ప్రస్తావించారు. ఆ పరిస్థితులు మనదేశంలో ఇప్పటికీ సాకారం కాలేదు. ప్రజాస్వామ్య విజయానికి మొట్టమొదట ఆర్థిక, సామాజిక అసమానతలు సమసిపోవాలని ఆయన స్పష్టం చేశారు. నేడు సామాన్యులెవరూ ఎన్నికల్లో పోటీ చేసే పరిస్థితి లేదు. ఎన్నికల్లో పోటీ చేయాలంటే కోట్ల రూపాయలు కావాలి. కోటీశ్వరులే ప్రజాప్రతినిధులుగా ఎన్నికవుతున్నారు. దీంతో ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన వర్గాల వారు ఎన్నికల్లో పాల్గొనే అవకాశాలు సన్నగిల్లుతున్నాయి. ఆయన చెప్పిన రెండవ కండిషన్- పాలకులు, ప్రజలు రాజ్యాంగపరమైన నీతిని పాటించాలన్నారు. అందరు రాజ్యాంగానికి బద్ధులై ఉండాలి. నేడు మనం రాజ్యాంగ లక్ష్యాలకు తిలోదకాలిస్తున్నాం. రాజకీయ నాయకులు చట్టం మీద, రాజ్యాంగం మీద సవారీ చేస్తున్నారు. సామాజిక సంపద కొద్దిమంది చేతిలో పోగుబడి, ఉమ్మడి ప్రయోజనాలు దెబ్బతినకుండా చూడాలని రాజ్యాంగంలోని 39(సి) అధికరణం స్పష్టంగా పేర్కొంటున్నది. దానిని మనం తుంగలో తొక్కాం. అంతరాలు నానాటికీ అధికమవుతున్నాయి. ఆక్స్‌ఫామ్ అనే స్వచ్ఛంద సంస్థ అంచనాల ప్రకారం దేశంలోని ఒక శాతం జనాభా వద్ద దాదాపు 73 శాతం సంపద పోగుబడి ఉంది. అలాగే లౌకిక భావన, సమసమాజ భావనలకు కూడా మనం పెద్దగా ప్రాధాన్యత నివ్వడం లేదు. రాజ్యాంగ నిర్మాతల ఆశయాలు కలలుగానే మిగిలిపోయాయి. ప్రజాస్వామ్య సాఫల్యానికి అంబేద్కర్ చెప్పిన మరొక అంశం నైతికత. మన రాజకీయ నాయకులు ఈ అంశాన్ని పరిగణనలోనికి తీసుకోవడం లేదు. ప్రజాస్వామ్యానికి నైతికత ఒక గీటురాయి అని లాస్కీ మహాశయుడు ఏనాడో చెప్పారు. నైతికత లేకపోతే ప్రజాస్వామ్యం ముక్కచెక్కలవుతుంది. రాజకీయాలలో ఉన్న వ్యక్తులు నిరాడంబరంగా జీవిస్తూ, ప్రజలకు సేవ చేయాలి. ప్రజల కోసం వారి కోరికలను త్యాగం చేయగలగాలి. అయితే ఈ పరిస్థితి నేడు లేదు. అధికారం కోసం, అందలాల కోసమే అందరూ రాజకీయాల్లోకి ప్రవేశిస్తున్నారు. ప్రజాస్వామ్య సూత్రాల ప్రకారం చట్ట సభలు, అవి చేసే చట్టాలు ప్రజల ఆకాంక్షలకు జవాబుదారీగా ఉండాలి. పాలనా యంత్రాంగం ఆ చట్టాలకు జవాబుదారీగా ఉండాలి. చట్టాలకు, రాజ్యాంగానికి పాలనా వ్యవస్థ జవాబుదారీతనాన్ని న్యాయవ్యవస్థ నిలబెట్టాలి. మనదేశంలో ఈ వ్యవస్థల మధ్య ఉన్న విభజన రేఖ క్రమేపి కనుమరుగవుతున్నది. అన్ని వ్యవస్థలలో ప్రజాప్రతినిధుల జోక్యం పెరిగిపోతున్నది. చట్టసభలకే పరిమితవ్వాల్సిన ప్రజాప్రతినిధులు అంతటాతామై వ్యవహరిస్తున్నారు. మంత్రులు కూడా పాలనా యంత్రాంగం మీద పెత్తనం చెలాయిస్తున్నారు. మంత్రుల జోక్యానికి ఆస్కారం లేకుండా పరిపాలన ప్రజలందరికి సమానంగా అందించబడాలి. అధికారుల యోగ్యత, యోగ్యతల నిర్ధారణ రాజకీయ నాయకుల ఇష్టాయిష్టాల మీద ఆధారపడకూడదు. దీనివల్ల అధికారులు మంత్రుల అడుగులకు మడుగులొత్తాల్సివస్తున్నది. ఉద్యోగుల బదిలీలు, నియామకాలు స్వతంత్ర ప్రతిపత్తి గల సంస్థలు చేపట్టాలి. చట్టం ముందు అందరు సమానంగానే పరిగణించబడుతున్నా పరిపాలన అందరినీ సమానంగా చూడటం లేదు. రాజకీయ నాయకుల పక్షాన పరిపాలన మొగ్గుచూపుతున్నది. దీనివల్ల న్యాయం అందరికీ సమానంగా అందడం లేదు. అలాగే రాజకీయ నాయకులు పోలీసులపై కూడా నియంత్రణ చేస్తున్నారు. దీనివల్ల పోలీసు వ్యవస్థ పక్షపాతరహితంగా వ్యవహరించడానికి ఆస్కారం ఉండదు. స్వతంత్ర ప్రతిపత్తిగల వ్యవస్థలను కూడా రాజకీయ నాయకులు తమ అవసరాలకు అనుగుణంగా కీలుబొమ్మలుగా మార్చుకొంటున్నారు. ఈ పరిస్థితి మారాలి. రాజకీయ నాయకుల మితిమీరిన జోక్యానికి అడ్డుకట్ట వేయాలి. అధికారం వ్యక్తుల చేతిలో కాకుండా సంస్థల చేతిలో ఉండాలి. మనదేశ ప్రజలు అలసత్వంతో కూరుకుపోతున్నారు. ప్రజాస్వామ్య విజయం పౌరుల అప్రమత్తతపై ఆధారపడి ఉంటుంది. అధికారం దుర్వినియోగం అవుతున్నప్పుడు దానిని అందరు అడ్డుకోగలగాలి. రాజనీతిజ్ఞులు మేధావులు కూడా పరిష్కారాలు ఆలోచించాలి. ప్రజలను సరైన మార్గంలో నడిపించాలి. లేకపోతే మన ప్రజాస్వామ్యం కాగితాలకే పరిమితమవుతుంది. భవిష్యత్తులో పరిస్థితి మరింత దుర్భరంగా తయారవుతుంది. ●

నిరుపేదలకు వైద్యం అందని ద్రాక్షేనా?

అలేఖ్య

నేటికీ గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న వారిలో 70 శాతం మందికి సరైన వైద్యసదుపాయాలు అందుబాటులో లేక ప్రాణాంతక వ్యాధుల వల్ల మరణిస్తున్న వారి సంఖ్య నానాటికీ పెరుగుతూనే ఉంది. ప్రభుత్వ వైద్యశాలల్లో కాని, ప్రైవేట్ ఆస్పత్రుల్లో కాని గ్రామీణ ప్రజలకు లభిస్తున్న సేవలు అత్యంత అధమ స్థాయిలో ఉన్నాయని చెప్పవచ్చు. సరైన పోషకాహారం, పారిశుద్ధ్యం, వ్యాధినిరోధకం, టీకామందులు, ప్రాథమిక వైద్య సహాయం వంటి కనీస ఆరోగ్య అవసరాలను కూడా కల్పించలేక ప్రభుత్వాలు నిస్సహాయంగా మిగిలిపోతున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్యపరిరక్షణ పట్ల అవగాహన చాలా తక్కువ. అశాస్త్రీయ పద్ధతులలో తమకు అందుబాటులోఉన్న నాటువైద్యా నికే ఎక్కువ మొగ్గుచూపుతుంటారు. దీనికి కారణం గ్రామాల్లో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్యులు, మందుల సదుపాయాలు లేకపోబట్టే. అంతర్జాల యుగంలో కూడా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో నేటికీ వైద్యులు ఉండటానికి వసతి, రక్షితనీరు, విద్యుత్ వంటి సదుపాయాలు కల్పించలేకపోవడం, ప్రభుత్వాల నిర్లక్ష్యానికి నిలువటద్దం. మౌలిక వసతులు లేక అనేక ప్రాథమిక కేంద్రాలు పశువుల కొట్టాలుగా మారుతున్నాయి. దీనితో ఎక్కువ శాతం గ్రామీణ ప్రజలు ఏ చదువులేని నాటు వైద్యులు, ఆర్.ఎమ్.పిలమని చెప్పుకునే నకిలీ డాక్టర్లను ఆశ్రయిస్తున్నారు. ప్రపంచ ఆరోగ్యసంస్థ ప్రమాణాల ప్రకారం ప్రతి వెయ్యి మందికి ఒక డాక్టరు ఉండాలి. కాని మన దేశంలో ప్రతి 11వేల మందికి ఒక డాక్టరున్నాడు. గ్రామీణ ప్రాంతాల్లో ఈ సంఖ్య ఇంకా ఎక్కువగా ఉంది. ఈ నకిలీ డాక్టర్ ప్రభావం వల్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆశ్రయించేవారి సంఖ్య కూడా రోజురోజుకూ తగ్గుతోంది. ప్రాథమిక కేంద్రాల్లో అర్హతగల వైద్యులు లేకపోవడం, ఉన్నా ఒకరిద్దరూ విధులకు గైర్హాజరవటం, నర్సులు, కాంపౌండర్ల వంటి సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించడం, మందులు, మౌలిక వసతులు లేకపోవడం వంటి అనేక సమస్యలతో సతమతమవుతు న్నాయి. ఇదే అదనుగా చేసుకుని నకిలీ వైద్యులు మిడిమిడిజ్ఞానం తో ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. ఉత్తుత్తి ఇంజక్షన్లు, నకిలీ మందులు, అవసరం లేకున్నా శస్త్రచికిత్సలు వంటి వాటితో అనైతిక వ్యాపారం కొనసాగిస్తున్నారు. వీరి ఆగడాలను అరికట్టడానికి వైద్యవిధాన మండలి వంటి నియంత్రణా సంస్థలు ఏమాత్రం చర్యలు చేపట్టడం లేదు. చట్టాలు కూడా వీరి అనైతిక వ్యాపారానికి అడ్డుకట్ట వేయలేకపోతుంది. కార్పొరేట్ ఆస్పత్రుల్లో ఖరీదైన వైద్యాన్ని భరించలేని గ్రామీణ ప్రజల నిస్సహాయత వీరికి వరంగా మారుతోంది. 1946లో నియమింపబడిన భోర్ కమిటీ నివేదిక ప్రకారం వ్యాధి నిరోధక, నివారణ సేవలను సమ్మిళితం చేసి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను పటిష్టం చేయాలని తెలిపింది. కాని ఈ దిశగా ఏ అభివృద్ధి జరగలేదనే చెప్పవచ్చు. 2017లో జాతీయ ఆరోగ్య విధానం ప్రకారం గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్యపరిరక్షణ కోసం పెట్టే ఖర్చు నానాటికీ పెరుగుతోందని తెలిపింది. ప్రజారోగ్య పరిరక్షణకు తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించింది. కేవలం ప్రణాళికలన్నీ కాగితాలకే పరిమితమవుతున్నాయి.కాని ఆచరణలో మాత్రం శూన్యం. అభివృద్ధి చెందిన దేశాలలో ప్రజారోగ్యంపై పెద్ద ఎత్తున నిధులు ఖర్చుపెడుతున్నాయి. అమెరికా తన జిడిపిలో 17శాతం నిధులు ప్రజారోగ్యంపై ఖర్చుపెడుతున్నాయి. మనదేశం కేవలం జిడిపిలో మూడు శాతం నిధులు మాత్రమే ఖర్చుచేస్తోంది. కనీసం ఐదు శాతం నిధులు కేటాయిస్తే తప్ప ప్రభుత్వ వైద్యశాలల్లో మౌలికసదుపాయాలను కల్పించలేం. ఇప్పటికే ఎన్నో ప్రభుత్వవైద్యశాలల్లో రోగులకు మంచాలు లేక, ఒకే మంచాన్ని ఇద్దరు, ముగ్గురు రోగులు పంచుకుంటున్నారు. ఈ మధ్యమంచం మీద నుండి కిందపడి ఒక బాలింత మరణించిన ఉదంతం అందరికీ గుర్తుండే ఉంటుంది. వైద్యశాలలో వరండాల్లో ఎంతో మంది రోగులు ఆశ్రయం పొందుతున్నారు. సరైన అంబులెన్స్, స్ట్రెచర్లు, వీల్‌చైర్లు లేక రోగులు ఇబ్బందులకు లోనవుతున్నారు. ప్రతి రాష్ట్రంలో 'ఎయిమ్స్' అఖిలభారత వైద్యసంస్థలను నెలకొల్పాలని ప్రభుత్వం చూస్తోంది. కానీ గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య కేంద్రాలను మాత్రం విస్మరిస్తోంది. 2019-20 బడ్జెట్లో ఎయిమ్స్ కోసం 3,599 కోట్లు కేటాయించగా, జాతీయ గ్రామీణ ఆరోగ్య మిషన్ కింద ఆరోగ్య కేంద్రాల ఏర్పాటుకు 1350 కోట్లు మాత్రమే కేటాయించారు. ఈ పథకం కింద 2022 నాటికి దేశవ్యాప్తంగా 1.5 లక్షల ఉప ఆరోగ్య కేంద్రాలను, ఆరోగ్యం ఆనంద కేంద్రాలుగా తీర్చిదిద్దనున్నారు. జాతీయ ఆరోగ్య మిషన్ పథకానికి మరో 31,750 కోట్లు కేటాయించారు. బడ్జెట్లో అంకెలగారడీలు కనబడుతున్నాయి తప్ప ఆచరణలో ఒక్క అడుగుకూడా ముందుకు వెళ్లట్లేదు. దేశంలోని ప్రతి ఒక్కరికి వర్తించేలా పెద్దఎత్తున ప్రారంభించిన పథకం ఆయుష్మాన్ భారత్. ఇప్పటిదాకా ఈ పథకం ద్వారా పదిలక్షల మంది లబ్ధిపొందారు. వీరి కోసం మూడువేల కోట్లు ఖర్చుపెట్టినట్లు లెక్కలు చెపుతున్నాయి. అంటే ఇప్పుడు బడ్జెట్లో కేటాయించిన ఆరువేల కోట్ల వల్ల కేవలం 20 లక్షల మందికే లబ్ధి చేకూరనున్నది. భారత్ నేటి పథకం కింద అనుసంధానించే 2.5 లక్షల గ్రామాల్లో కనీసం లక్ష గ్రామాలను, డిజిటల్ గ్రామాలుగా రూపొందిస్తామని చెప్తోంది కేంద్ర ప్రభుత్వం. ఇదే నిజమైతే ఈ లక్ష గ్రామాల్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను అనుసంధానం చేసి రోగులకు సత్వర సేవలు అందించవచ్చు. ఈ డిజిటల్ గ్రామాల్లో కామన్ సర్వీస్ సెంటర్లను ప్రారంభించి, గ్రామీణులకు ప్రభుత్వ సేవలను అందుబాటులోకి తెస్తాం అంటున్న ప్రభుత్వం ఈ లక్ష గ్రామాల్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించడంలో మాత్రం అలక్ష్యం ప్రదర్శిస్తోంది. గ్రామీణ ప్రాంతాల్లో ముఖ్యంగా ఎక్కువ మంది మహిళలు పోషకాహార లోపంతో, ప్రోటీన్లు, కాల్షియం వంటివి తగినంత తీసుకోకపోవడం వల్ల ఎనిమియాతో బాధపడుతున్నారు. వ్యాధి నిరోధక శక్తిలేక 58 శాతం మంది పౌష్టికాహారం కరువై 45 శాతం మంది పిల్లలు బాధపడుతున్నారు.ఇప్పటికే 69 శాతం గ్రామీణ ప్రజలకు తాగునీరు అందుబాటులో లేదు. 99 శాతం మందికి కనీస పారిశుద్ధ్య సౌకర్యాలు లేక అంటువ్యాధుల బారినపడుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని 20 శాతం మంది మానసిక వ్యాధులతో బాధపడుతున్నారు. పెద్దపెద్ద పట్టణాల్లోని కార్పొరేట్ హాస్పిటల్ అత్యాధునిక వైద్యసదుపాయాలు, పేరొందిన వైద్యులు, రోగులకు కావలసిన అన్ని వసతులు లభిస్తున్నాయి. కానీ ఈ సేవలన్నీ డబ్బున్న వారికేననేది అందరికీ తెలిసిందే. గ్రామీణ పేదలకు ఈ ఆస్పత్రులు అందని ద్రాక్షనే. ప్రమాదవశాత్తు గాయపడితే కనీసం వీటి గడపకూడా తాకనివ్వని ఆరోగ్య శ్రీ వంటి పథకాలు ఉన్నా, సకాలంలో ప్రభుత్వాల నుండి నిధులు రాక ఇవి నిష్ప్రయోజనంగా మిగిలిపోతున్నాయి. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు లేని ప్రాంతాల్లో వైద్యసహాయం కోసం ప్రారంభించిన 104 అంబులెన్సులకే జబ్బు చేసి పడకేశాయి. 108, 104 అంబులెన్సుల సిబ్బందికి జీతాల కోసం సమ్మెకు దిగటం పరిపాటిగా మారింది. ఇటువంటి ప్రభుత్వ ఆస్పత్రులను బలోపేతం చేయకుండా అటు ఆరోగ్యశ్రీ వంటి పథకాలను నిర్వీర్యం చేస్తుంటే పేద ప్రజలు ఎవరి దగ్గరకెళ్తారో అర్థంకాక మృత్యువుకు బలవుతున్నారు. కార్పొరేట్ ఆస్పత్రుల్లో జరిగే వైద్యం ఎంతో ఖరీదైందో అందరికీ తెలిసిందే. వాళ్లు చేసే పరీక్షలు చదువుకున్న వారికే అర్థంకావు. ఇంకా గ్రామీణ నిరుపేదకేం అర్థమవుతాయి. ●

మంచి స్నేహితులు మీరే..



పిల్లలున్న ఇంటిని ఓ స్కూలు అనుకుంటే, అక్కడ అసలు గురువు అమ్మే. పిల్లలు చాలా విషయాలు ఇతరులను చూసి నేర్చుకున్నా, జీవితంలోని ముఖ్యమైన అంశాలను తల్లిదండ్రుల నుంచే అనుకరిస్తారు. మన ప్రేమకు, అనుబంధానికి గుర్తులు పిల్లలు. వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత తల్లిదండ్రులది. పిల్లల పెంపకం అనేది దేవుడు మనకు ఇచ్చిన బాధ్యతగా భావించి, త్రికరణశుద్ధిగా మన కర్తవ్యాన్నీ నిర్వర్తించాలి. పిల్లల ఆలోచనలను, అభిప్రాయాలను ఇష్టాలను మన్నించడం ఎంతైనా అవసరం. చదువు అనేది పిల్లల భవిష్యత్తును ఉన్నతశిఖరాలకు చేర్చేనిచ్చెనలా ఉండాలి. కానీ వారి కలలను భవిష్యత్తును నాశనం చేసే 'అడ్డుగోడ' కాకూడదు. పెద్దవారు తమ మాటలు, చేష్టల ద్వారా తమకు తెలియకుండా పిల్లల మనసుపై ఎన్నెన్నో ముద్రలు వేస్తారు. పెద్దల ప్రవర్తనా తీరును బట్టి వారి పిల్లల్లో వ్యక్తిత్వం జీవం పోసుకుంటుంది. పెద్దలు తమ ప్రతి చర్య పిల్లల్ని దృష్టిలో వుంచుకోని చేపట్టాలి.

పిల్లలకు లక్ష్యం నేర్పడం దాని సాధన దిశలో కృషి చేయమని ప్రోత్సహించడం చేయాలి. పిల్లల్ని మరోకరితో పోల్చిమాట్లాడకూడదు. పిల్లలు హుషారుగా, సంతోషంగా ఉండే విధంగా వారి మనసులను రంజింపచేస్తూ ఉండాలి. సమస్యలు ఎదురైనపుడు పారిపోకుండా ధైర్యంగా స్వతంత్రంగా వాటిని ఎదుర్కోగల ఆత్మవిశ్వాసాన్ని పెద్దలు పిల్లలో్ల కలుగజేయాలి. ఏ పనైనా పిల్లవాడు చేయగలడనే ధైర్యాన్ని కలుగజేస్తూవుండాలి.

తప్పుచేస్తే పిల్లల్ని దండించకూడదు. తప్పు అని చెప్పి జీవితంలో తపుచేయడం అనేది నేర్చుకోవడంలలో ఒక భాగముగా చెప్పాలి. ఇతరులు చేసిన తపులు గమనించి పిల్లలు అటువంటి తపులు చేయకూడదు అని నేర్చుకునే శిక్షణ వారికి ఇవ్వాలి. పిల్లలు బడికి వెళ్లే దశనుంచి వారికి డబ్బు ప్రాధాన్యాన్ని విలువను, కిడ్డీ బ్యాంకులో డబ్బును పొదుపు చేయకుంటే కలిగే లాభాలను డబ్బు సద్వినియోగం,దుర్వినియోగం మధ్య తేడాలను వారికి అర్థమయ్యే రీతిలో తెలియజేయాలి.

♣ పిల్లల్ని ప్రోత్సహించడం వల్లవారు పనులు ఉత్సాహంగా చేయగలుగుతారు. పిల్లలు చేసే పనులకు గుర్తింపు ఇస్తూ ఉంటే వారిలో లక్ష్యాలు ఏర్పడటం వారి వాటి సాధన కోసం కృషి చేయడం మొదలవుతుంది.

♣ కుటుంబ విషయాలు పిల్లలకు తెలియజేస్తూ వుండాలి. వారి అభిప్రాయాలు తెలుసుకుంటూ వుంటే తమ మాటలకు విలువ వుందని పిల్లలు జాగ్రత్తగా ఆలోచించి అభిప్రాయాలు చెబుతూ వుంటారు.

♣ పిల్లల్ని దండించాల్సి వస్తే పదిమందిలో కాకుండా వారిని ఒంటరిగా పిలిచి, దగ్గర కూర్చోపెట్టుకుని వారు చేసిన తప్పుల్ని వాళ్లకి అర్థం అయ్యేటట్లు అనుగునంగా చెప్పాలి. పిల్లల్లో తప్పకుండా మార్పు వస్తుంది.

♣ పిల్లలు ఎక్కువ సంతోషంగా వుండేది తల్లిద ండ్రుల సాన్నిహిత్యంలోనే కన్నవారితో వీలైనంత ఎక్కువ సమయాన్ని గడపడానికి ప్రయత్నించండి. వారితో కలిసి బోజనం చేయడం, ఆటలాడడం, కబుర్లాడటం, కథలు చెప్పడం వారికెంతో ఉత్సాహాన్నిస్తుంది.

♣ పిల్లలకు నేర్పే అంశాల్లో ఆత్మగౌరవం అత్యంత ముఖ్యమైనది. వాళ్లకు తగిన సమయం కేటాయిస్తూ వారి మాటలను శ్రద్ధగా వింటూ మెచ్చదగిన విషయాల్లో

♣ మెచ్చుకుంటూ తమంట తాముగా ఒక ప్రత్యేకతను సాధించుకునేందుకు తోడ్పడాలి.

♣ పిల్లలతో వర్తమాన పరిస్థితులు, దేశరాజకీయ ఆర్థిక పరిస్థితులు వంటిని స్నేహపూరిత వాతావరణంలో చర్చిస్తూ వుండాలి. వారిలో దేశభక్తి, ఉత్తమ పౌర లక్షణాలు వంటివి అభివృద్ధిచెందుతాయి.

♣ పిల్లలకు ఇష్టమైన ఆటల గురించి వారితో చర్చిస్తూ ఉండాలి. ఆవిధంగా వారికి ఇష్టమైన ఆటల పట్ల విముఖత ఏర్పడకుండా వాటిని ఆడటానికి పిల్లలు ముందుకు వేళ్లేటట్లు చూడాలి.

♣ పిల్లల్ని వారి తోటి పిల్లల్ని చిరునవ్వుతో పలకరించడం వారి అవసరాలను తెలుసుకుని సహాయపడడం, ఎవరైనా ఎదురుతిరిగితె వారిని ఎలా మలచుకోవాలో నేర్యకోవడం వంటివి పిల్లలకు అలవడాలి. తోటి పిల్లలతో స్నేహసంబంధాలు పెంచుకోవడం ద్వారా భవిష్యత్తులో వారు, సమాజంలో అందరితో కలిసిమెలసి ఉండడం అలవర్చుకుంటారు. ఏ రకమైన స్నేహితులుండాలి, స్నేహంలోని హద్దులను తల్లిద ండ్రులు తెలియజేయాలి.

♣ పిల్లల్లో ఆత్మవిశ్వాసం,నీతి నిజాయితీ, పట్టుదల, తపన, దీక్ష, వంటివి అభివృద్ధి చెందాలని తల్లిదండ్రులు మరచిపోకూడదు. పిల్లల్లో మంచి అనుబంధం ఏర్పరచుకోవాలి.

♣ 'కాలం' దాని విలువను పిల్లలకు చిన్నతనంలోనే నేర్పాలి. ఎందుకంటే పోగోట్టుకున్న డబ్బు నైనా తిరిగి సంపాదించగలం కానీ, పోగోట్టుకున్న కాలాన్ని తిరిగి సంపాదించలేము. సమయపాలన, సమయాన్ని వృధా చెయ్యకుండే విధంగా వారికి శిక్షణనివ్వండి.

♣ మీ పిల్లల అవసరాలను తెలుసుకునే ప్రయత్నం ఎప్పటికపుడూ చేయాలి. పిల్లలు భావవ్యక్తీకరణ చేయడానికి వారిని ప్రోత్సహించడటం చాలా అవసరం. పిల్లలతో మాట్లాడేటపుడు ఎపుడు వారి కళ్ళల్లో కళ్లుపెట్టి సూటిగా మాట్లాడండి. పిల్లలు క్రమ శిక్షణ నేర్చుకోవాలంటే ముందుగా వారి కుండవలసిన సుగుణం వినయం, విధేయత వీటి వల్ల చేకూరే లాభాలు పెద్దవారు ఏదిచెబితే అది వినాలి చెప్పినపని చెప్పినట్లుగా చెసేటట్లు మీ పిల్లలకు చక్కగా శిక్షణనివ్వండి. తల్లిదండ్రులు వారి పిల్లలను ప్రేమతో హత్తుకుని ఉండాలి. మీ సాన్నిహిత్యంలో పిల్లలు మానసికంగానూ, శారీరంకంగానూ భావోద్వేగాల పరంగా చక్కని ఆరోగ్యవంతమైన పరిపూర్ణత సంపాదించాలి. **- సత్యం**


అది స్నేహం కాదు ఆకర్షణ



కూతురు చిత్త చాపల్యం, భర్త మొండితనం మధ్య నలిగిపోతున్నాను. మా అమ్మాయి పలువురు అబ్బాయిలతో సన్నిహితంగా ఉంటుంది. వారితోనే తిరుగుతుంది. చాటింగ్ చేస్తుంటుంది. ఇప్పటికే నలుగురు అబ్బాయిలతో ప్రేమ వ్యవహారాలు రాణించింది. నిలదీసి అడిగితే మాట మార్చి, స్నేహం చేస్తే తప్పా అంటూ ఎదురు ప్రశ్నవేస్తుంది. కూతుర్ని కట్టడి చేయాలంటే పెళ్లి చేయడం ఒక్కటే మార్గం అన్నది మావారి వాదన. అందుకే తన అక్క కుమారునితో పెళ్లి చేద్దామని పట్టుబడుతున్నారు. అబ్బాయి అమ్మాయి కంటే పదేళ్లు పెద్దవాడు, పైగా మేనరికం మంచిది కాదంటే వినడం లేదు. తన మాట సమర్థించుకోవడం కోసం రకరకాల వాదనలు చేస్తారు. దీంతో వారం వారం మా ఇంట్లో వాదప్రతివాదనలు, అరుపులు, కేకలు, బూతుపురాణాలు తారాస్థాయికి చేరుకుంటాయి. ఒక్కోసారి ఆయన పాపను కొట్టడం, ఆమె బ్లేడుతో కోసుకోవడం లాంటి సంఘటనలు జరుగుతున్నాయి. వీరిద్దరిలో వివేకం కల్పించి మార్పు తీసుకొచ్చే మార్గ తెలియడం లేదు. నా వయస్సు 40, మా వారి వయస్సు 42 సంవత్సరాలు. ఇద్దరం పోస్టుగ్రాడ్యుయేషన్ పూర్తి చేశాం. ఆయన ఓ ప్రైవేటు సంస్థలో ఉద్యోగం చేస్తున్నారు. మాకు ఒక పాప, బాబు ఉన్నారు. అమ్మాయి బి.టెక్ రెండవ సంవత్సరం, అబ్బాయి ఇంటర్ చదువుతున్నాడు. నేను పిల్లల కోసం ఉద్యోగ ప్రయత్నాలు మానేసి గృహిణిగానే ఉన్నాను. మా అమ్మాయి అందరితో స్నేహంగా, కలుపుగోలుగా ఉంటుంది. పాఠశాల స్థాయి నుంచే ఆమె అబ్బాయిలతో ఎక్కువగా స్నేహం చేయడం అలవాటు చేసుకున్నది. ఈ నేపథ్యంలో తొమ్మిదవ తరగతిలోనే ఒక అబ్బాయిని ప్రేమించింది. అతనితో సినిమాలకు వెళ్లింది. విషయం తెలిసి గట్టిగా మందలించి, స్కూలు మార్చేశాం. తరువాత ఆమె తీరుమారలేదు. అయినా ఎలానో పది, ఇంటర్ పాసై బి.టెక్‌లోకి వచ్చింది. ఆ మధ్య ఒక అబ్బాయిని ప్రేమిస్తున్నాని, పెళ్లి చేసుకుంటానని స్నేహితులతో చెప్పింది. ఈ అబ్బాయికి ముందు కూడా ఇద్దరితో తిరిగినట్టు స్నేహితుల ద్వారా తెలిసింది. కొన్నాళ్లు మా వారికి తెలియకుండా నేనే అమ్మాయి మనసు మార్చడానికి ప్రయత్నించాను. వీలు కాకపోవడంతో ఆయనకు చెప్పవలసి వచ్చింది. ఆయన పట్నంలో ఉద్యోగం చేస్తున్నందున వారానికి ఒకసారి ఇంటికి వస్తారు. విషయం తెలియడంతో అసహనానికి గురై మొదట నాపై చిందులేశారు. పిల్లల్ని పెంచడం చాతకాదా? అంటూ చాలా తిట్టారు. తరువాత ఆమెను బూతులు తిట్టారు. వెంటనే తన అక్క కుమారునికి ఇచ్చి పెళ్లి చేస్తానన్నారు. వయస్సులో 10 ఏళ్లు పెద్దవాడు, పైగా మేనమామ కాబట్టి ఎట్టి పరిస్థితుల్లోను పెళ్లి చేసుకోనని అమ్మాయి తెగేసి చెప్పింది. ఆరోజుకు నేను ఇద్దరికి సర్ధి చెప్పాను. అప్పటి నుంచి దాదాపు ఆరు నెలలుగా వారం వారం ఇదే విషయంపై మా ఇంట్లో గొడవలు జరుగుతున్నాయి. మా వారు చిన్నప్పుడే అక్కకు మాట ఇచ్చాను అంటారు. మేనరికాలు, వయస్సులో తేడాలు తప్పు కావంటారు. అమ్మాయి మాత్రం ఒప్పుకోవడం లేదు. ఇప్పటికే రెండుసార్లు బ్లేడుతో చేతులపై గాట్లు పెట్టుకుని ఆత్మహత్య చేసుకుంటానని బెదిరించింది. మాట వినని బిడ్డ ఉన్నా ఒకటే, చనిపోయినా ఒకటే అంటూ ఆయన మరింత రెచ్చగొడుతున్నారు. ఈ పరిస్థితులను చక్కదిద్దుకునే మార్గం చెప్పండి. - కరుణశ్రీ, కదిరి

అమ్మా, మీ అమ్మాయిలో ఉద్వేగలోపాలు ఉన్నాయి. అలాగే మీ వారిలో మొండి పట్టుదల ఉంది. మీరు కూతురిపై ఉన్న మమకారం, భర్త అంటే ఉన్న భయం వల్ల సమస్యను సానుకూలంగా పరిష్కరించలేకపోతున్నారు. మీ అమ్మాయిలో కలివిడితనం, స్నేహస్వభావం ఉంటే మంచిదే. అయితే అది పరిధులు దాటడం మంచిది కాదు. వయసు వచ్చిన అబ్బాయి, అమ్మాయి స్నేహం చేయడాన్ని పెద్దగా తప్పు పట్ట వలసిన అవసరం లేదు. అయితే సమాజంలో లేనిపోని పుకార్లు, అపోహలు సృష్టించబడతాయి. కాబట్టి స్నేహానికి పరిధులు ఉంటే మంచింది. కాగా మీ అమ్మాయిలో స్నేహస్వభావం కంటే, వ్యామోహ లక్షణాలు ఎక్కువగా ఉన్నట్టు భావించాలి. అబ్బాయిలతో ఒంటరిగా షికార్లకు, సినిమాలకు తిరగడం స్నేహంగా భావించలేం. ఇందులో ఆకర్షణ, కోర్కెలు, కాంక్షలు, ప్రేమా లాంటివి ఉంటాయి.

ఇప్పటి యువతలో కొందరు ఆధునిక భావాలు, మానవ సంబంధాల పేరు చెప్పి, జల్సాలు చేయటానికి అలవాటు పడుతున్నారు. ఇది తప్పని చెబితే వినిపించుకోవడం లేదు. మీ అమ్మాయి ఇప్పటికే నలుగురు అబ్బాయిలతో చనువుగా తిరిగిందంటే ఆమెలో ఉద్వేగ లోపాలు, హార్మోన్ల అసమతుల్యత ఉందని భావించాలి. ఈ లోపాలు ఉన్న వారిలో క్రీడాత్మక ప్రేమ లక్షణాలు ఉంటాయి. కాబట్టి ఆమెను సైకియాట్రిస్టు వద్దకు తీసుకువెళ్లి చికిత్స చేయించడం మంచిది. ఆమె బ్లేడుతో కోసుకోవడాన్ని కూడా లోపంగా భావించాలి. ఇలాంటి వారికి ఎన్ని హితోపదేశాలు చేసినా పని చేయవన్నది నా అనుభవం. కాగా మేనమామతో పెళ్లి చేసినంత మాత్రానా ఆమెలో మార్పు వస్తుందని చెప్పలేం. పెళ్లయిన తరువాత వివాహేతర సంబంధాలు పెట్టుకోవచ్చు. అప్పుడు మరిన్ని సమస్యలు తలెత్తుతాయి. అలాగే మీ వారికి సైకాలజిస్ట్ ద్వారా కౌన్సిలింగ్ చేయించండి. ఈ రోజుల్లో పదేళ్ల వయస్సు తేడా ఉన్న వారిని ఏ అమ్మాయి పెళ్లి చేసుకోదన్న వాస్తవం గ్రహించేలా సైకాలజిస్టు కృషి చేస్తారు. అలాగే మేనరికాల వల్ల తలెత్తే మానసిక, జన్యుపర మైన సమస్యలని మీ వారికి అర్థమయ్యేలా చెబు తారు. మీ వారిలోని మొండి స్వభావం, వితండవా దాన్ని తగ్గించి సానుకూలంగా ఆలోచింపజేయడం లో కౌన్సిలింగ్ తోడ్పడుతుంది. మీ అమ్మాయికి చికిత్స, మీ వారికి కౌన్సిలింగ్ విడివిడిగా చేయించిన తరువాత అందరూ కలిసి ఫ్యామిలీ కౌన్సిలింగ్ చేయించుకోండి. ఈ ప్రక్రియలన్నీ సఫలం కావా లంటే ఐదారుసార్లైనా నిపుణులను కలవాల్సి ఉంటుంది. కాబట్టి ఇద్దరిని ఒప్పించి మార్పుకు శ్రీకారం చుట్టండి. ❑



డాక్టర్ ఎన్.బి.సుధాకర్‌రెడ్డి,
సైకాలజిస్టు



అడవిలో వికసించిన 'పద్మం'

అడవి అంటే ఆమెకెంతో ఇష్టం. పర్యావరణ పరిరక్షణ అంటే మరింత ఇష్టం. కలుషితమైపోతున్న వాతావరణమే నేటి మానవుడి మనుగడకు ప్రశ్నార్థకంగా మారింది. పెరిగిపోతున్న వాహనాల సంఖ్య, జనాభాసంఖ్యతో వనరుల కొరత ఏర్పడి, ప్రకృతిపై దాడికి పూనుకుంటున్నాడు మానవుడు. ప్రకృతిని మనం కాపాడుకుంటే అది మనల్ని కాపాడుతుంది. కానీ మనం దాన్ని నిర్లక్ష్యం చేస్తే, అదే రేపు మనల్ని కబలిస్తుంది. పర్యావరణ పరిరక్షణ అనేది ప్రభుత్వం బాధ్యతను అనుకుంటారు చాలామంది. కానీ ఇది మనందరి బాధ్యత అని జమున తుడు అనే వనిత భావించినట్లుగా మనం ఎప్పుడు భావించగలం? అందుకే ఆమెను 'పద్మశ్రీ' అవార్డు వరించింది. ఈ సంవత్సరం జరిగిన గణతంత్ర దినోత్సవం నాడు కేంద్ర ప్రభుత్వం 2019 సంవత్సరపు పద్మశ్రీ అవార్డులను ప్రకటించింది. అడవుల పరిరక్షణ కోసం కృషి చేసిన ఆదివాసీ పర్యావరణ ఉద్యమకారిణి జమున తుడుకు 'పద్మశ్రీ' వరించింది. పద్మపురస్కాలు పొందిన 13 మంది మహిళలలో ఆదివాసికి చెందిన జమున తుడు ఒకరు. ప్రకృతిని ప్రేమించే ఆమెకు అడవి అంటే ఆరోప్రాణం. 'జార్ఖండ్ లేడి టార్జాన్'గా పేరొందిన జమున అడవులను అక్రమంగా నరికి రవాణా చేసే ముఠాలు, దుండగులపై దాడిచేసి, అడవులను నరకుండా అడ్డుపడి పర్యావరణాన్ని పరిరక్షించే ఆమె సాహసం గొప్పది. ఆమె ఒంటరిగా పోరాడకుండా రక్షణ దళాలను ఏర్పాటు చేసి సామూహిక ఉద్యమాన్ని నడిపించింది. టింబర్ మాఫియాను అడ్డుకున్నందుకు దేశంలోనే నాలుగవ అత్యున్నత పౌరసన్మాన అవార్డును అందుకున్నారు. జమున పుట్టింది ఒడిషాలోనైనా పెళ్లైన తర్వాత జార్ఖండ్ రాష్ట్రంలోని ఈస్ట్‌సింగ్భమ్ జిల్లా ముతుర్‌ఖామ్ గ్రామంలో స్థిరపడింది. అడవులను రక్షించడం, పర్యావరణంలో ఒక భాగమని గ్రహించిన ఆమె సుమారు 300దాకా మహిళా గ్రూపులను తయారుచేసి అడవులను సంరక్షిస్తోంది. ఒక్కొగ్రూపులో 30 మంది చొప్పున మహిళలుంటారు. ఆ టీములన్నీ మూడు విభాగాలుగా ఏర్పడే బాధ్యతలను నిర్వహిస్తున్నారు. ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం వేళలలో వారు బాణాలు, కర్రలు, పట్టుకొని అడవిని కాపాలాకాస్తున్నారు. ఆ మహిళల్లోని ధైర్యసాహసాలను గుర్తించిన టింబర్ మాఫియా దొంగలు తోకమడవాల్సిన పరిస్థితి ఏర్పడింది. జమున పుట్టింది గిరిజన ఏజెన్సీగ్రామమైన అడవుల వలన కలిగే లాభాలేమిటో తెలుసుకుంది. ముతుర్‌ఖామ్ గ్రామ పరిసర అడవుల్లో కలపను అక్రమంగా తరలించే దారుణాలను కళ్లారా చూసిన ఆమె అడవులను అంతరించిపోకుండా చూడాల్సిన బాధ్యతను తను భుజాలపై వేసుకున్నాడు. ఆడపిల్ల పుడితే పద్దెనిమిది చెట్టు, పెళ్లయిన నాటికి పది చెట్లను నాటాలనే పద్ధతిని అమలులోకి తీసుకువచ్చింది. ఇలా పర్యావరణ ఉద్యమాన్ని మొదలుపెట్టి రెండు దశాబ్దాల కాలమవుతుంది. దీనికోసమే ఆమె 'వన సురక్షాసమితి'ని 1998లో ఐదుగురు మహిళలతో ప్రారంభించింది.

ఆమె చేపట్టిన ఈ పనికి ఎన్నో బెదిరింపులు వచ్చాయి. అయినా వాటికి భయపడలేదు. టింబర్ మాఫియా దుండగులూ ఇంటిని దోచుకున్నారు. ఒకసారి జరిగిన దాడిలో ఆమె ప్రాణాలు కూడా కోల్పోవాల్సిన పరిస్థితి ఎదురైంది. ఇలాంటి పరిస్థితుల్లో కూడా ఆమె చెట్ల సంరక్షణా బాధ్యతను వీడలేదు. నా చివరి శ్వాసవరకు చెట్ల రక్షణ కోసం పనిచేస్తానని మనోధైర్యంతో ముందుకెళుతున్న జమున అభినందనీయురాలే.

– గుమ్మడి లక్ష్మీనారాయణ



జమున తుడు

ప్రమాదం లేకుండా..



☛ అడుగుభాగం విశాలంగా ఉండి, ఎలాంటి ఎత్తు ఒంపులు లేకుండా ఉండాలి. పై భాగం కూడా స్మూత్‌గా ఉండాలి. దీనివల్ల పిల్లలను పడుకోబెడుతున్నపుడు, ఊయలలోనుండి తీస్తున్నపుడు పిల్లలకు గీరుకోవడం, కుచ్చుకుపోవడం లాంటివి జరగ కుండా ఉంటాయి.

☛ మడతపెట్టే రకం ఊయలలయితే పాపను పడుకోబెట్టిన సమయంలో హఠాత్తుగా ముడుచుకుపోకుండా జాయింట్స్ గట్టిగా ఉండేలా చూసుకోండి.

☛ ఊయలకు కట్టే బొమ్మలు మధ్యలో తెగిపోయి వారిమీద పడకుండా వారికి అందకుండా ఉండేలా కట్టండి.

☛ అలాగే ఈ మధ్యకాలంలో ఎక్కువగా వాడుతున్నది 'బ్యాక్ క్యారీస్'. పిల్లల్ని ఎత్తుకోవడానికి అనువుగా ఉండే కొత్తరకం బ్యాగు లాంటిది. దీనిని పిల్లలకి తగిలించి బ్యాగులాగా వెనక్కికానీ ముందుకు కానీ వేసు కోవచ్చు.

☛ పిల్లల్ని తగిలించుకున్నపుడు మధ్యలో పడిపోకుండా స్ట్రాప్ గట్టిగా ఉండేలా చూసుకోవాలి. పిల్లల కాళ్లు బయటికి వచ్చే (లెగ్ ఓపనింగ్స్)భాగాలు పిల్లల కాళ్లు ఫ్రీగా బయటికి వచ్చేలా ఉంటే చాలు ఆ రంధ్రాల వెడల్పు ఎక్కువగా ఉన్నట్లయితే పిల్లలు అందులో నుండి జారిపోయే ప్రమాదం ఉంది.

☛ బ్యాక్‌క్యారీస్‌లో పిల్లల్ని వేసినపుడు మడతల్లో చర్మం ఇరుక్కుని వారి శరీరానికి ఎలాంటి హానీ జరగకుండా చూసుకోవాలి.

☛ పిల్లలు ఆడుకునే రాటిల్స్, టీథర్స్ వీలయినంత పెద్దవిగా ఉండేలా చూసుకోండి. పెద్దగా ఉండడం వల్ల పిల్లల గొంతులోపడే ప్రమాదం ఉండదు.

☛ పిల్లల బొమ్మల్లో విడిగా ఊడివచ్చే చిన్న చిన్న భాగాలు ఉండకుండా చూసుకోవడమే మంచిది.

☛ ఆట వస్తువులు విసిరివేయ గానే పగిలిపోయేలా ఉండకూడదు.

☛ వాకర్స్ కొనేటపుడు కింది చక్రం ఎక్కువ వెడల్పుగా ఉండేలా చూసుకోవాలి.

☛ రెండు చక్రాల మధ్యలో ఉండే స్ప్రింగ్‌లు కనిపించకుండా మంచిగా కవర్‌చేసి ఉండాలి. పిల్లలు కూర్చునే భాగం వాకర్ ఫ్రేమ్‌కు గట్టిగా అతికించి ఉండాలి. ❑

అనుమతి



సాయిబాబాను దర్శించేవారిని కేవలం యిబాబా దర్శనం కోసం వచ్చినవారని, అటోఎటోపోతూ షిరిడికి వచ్చేవారని విభజించటం తగదు. 'నా ఆజ్ఞలేకుండా ఎవరూ షిరిడీవారు' అంటారు సాయి. మనంతట మనం షిరిడీపోలేం. షిరిడీ నుండి రాలేం. సాయి ఆజ్ఞమీదే జరగాలి. కనీ అలా అనిపించదు. దాదాసాహెబ్ కరండేకర్ ఏదో పనిమీద అహమ్మద్‌నగర్ వచ్చాడు. అక్కడ శ్యామాను కలుసుకున్నాడు. అప్పటికప్పుడు దాదాసాహెబ్ నిర్ణయం తీసుకుని షిరిడీకి వచ్చినట్లుపిస్తుంది చూచేవారి. అసలు వారు షిరిడీకి రావటం సాయి సంకల్పం వలననే కలిగింది. అన్ని అవకాశాలుండి సాయిని దర్శించలేకపోయినా వారనేకులున్నారు. ఏ అవకాశం లేనివారు షిరిడీలోని సాయి అభీష్టంతో, ప్రయాణం చేసి సాయిని దర్శించినవారనేకులు ఉన్నారు. చోళ్కారు అనే వ్యక్తికి సాయిపై భక్తి ఉన్నది. భక్తికి మించిన పేదరికం కూడా ఉన్నది. సాయిని దర్శిద్దామనుకున్నాడు. మనసుకు సంతోషమే. అయితే ఆర్థిక పరిస్థితి కనుకూలంగా లేనేలేదు. సాయి సందర్శన కాంక్ష తనను వీడకుండా ఒక ఏర్పాటు చేసుకున్నాడు. సాయిని చూచేవరకు తీపి పదార్థాలను తినటం మానుకుందామనుకున్నాడు. అలాగే మానేశాడు తినటం. తీపిపదార్థాలుంటే మిఠాయిలు మాత్రమేకాదు. పంచదార ఉన్న ఏ పదార్థమైనా తీపి పదార్థం కింద జమ అవుతుంది. ఇతడు అందుకు కట్టుబట్టాడు. టీ కూడా మానేశాడు. పైగా అతడు చింతించేవాడు కాదు ఇందుకు. ఇది నిజంగా మాత్రమే. దీక్షయే, సాధనయే కానివేరుకాదు. అయితే అతడు ఇలా ఎంతకాలం గడపాలో తెలియదు. ఇంటాబయటా పంచదార గాలి సోకకుండా నెగ్గుకురావటం సామాన్య మానవులకు దినదినగండం కాదు, క్షణక్షణగండం అని కూడా అనవచ్చు. చోళ్కార్ ఎంతో సంతోషంతో చక్కెరను స్వీకరించటం లేదనే బాధలేకుండా, సాయిపై భక్తిని పెట్టుకుని కాలాన్ని గడపసాగాడు. అసలు మొక్కును తీర్చటం కంటే, మొక్కును ఏవిధంగా తీర్చటం జరుగుతుందో అనేది కూడా ప్రత్యేకత సంతరించుకుంటుంది. చివరగా జమ అయింది. ఎంతోకాలం బట్టి నిరీక్షిస్తున్న చోళ్కారు ఆనందపడ్డాడు. ఇక షిరిడీ ప్రయాణం చేసి సాయిబాబాను దర్శించవచ్చని. అతడు బాపుసాహెబ్‌జోగ్ ఇంట్లో దిగాడు. బహుశ, అతని చుట్టమై ఉండవచ్చును. ఇంకా మొక్కును తీర్చటానికి వచ్చానని చోళ్కారు చెప్పలేదు బాబు సాహెబ్ జోగ్‌క అలా చెప్పాలని అనిపించినట్లు లేదు చోళ్కారుకు. మొక్కును గూర్చి చెప్పనివాడు తాను చక్కెరను మానివేసినట్లు ఎలా చెబుతాడు. అది కూడా చెప్పలేదు. సాయిని దర్శించాడు చోళ్కారు. 'ఈరోజు నా కోర్కెలు తీరి సఫలుడయ్యాను' అని సంతోషపడ్డాడు చోళ్కార్. సాయిబాబాకు చోళ్కర్ తన మొక్కును గూర్చి, ప్రాయశ్చిత్తాన్ని గూర్చి చెప్పలేదు. చెప్పాల్సిన అవసరం లేదు కూడా. సకలం తెలిసిన అంతర్యామికి వివరించే పని ఎప్పుడూ ఉండదు. సాయిజోగ్‌తో 'నీ అతిథికి టీ కప్పులతో విరివిగా చక్కెరలేని ఇమ్ము' అన్నారు. అంతేసాయి అంతా గ్రహించాడు. సాయిని దర్శిద్దామనే తలంపుతో ఎంతటి ఆకాంక్ష ఉండాలో చోళ్కర్‌గాథ తెలుపుతుంది.

- యం.పి.సాయినాథ్



ప్రఖ్యాత లాక్మే ఫ్యాషన్ వీక్‌లో అందాలొలికించిన మన్నారా చోప్రా

ఓ సాంకేతిక అద్భుతం 'సువర్ణసుందరి'



జయప్రద, పూర్ణ సాక్షిచౌదరి ప్రధాన పాత్రల్లో తెరకెక్కుతున్న చిత్రం సువర్ణ సుందరి.. ఈసినిమాను సూపర్ నేచురల్ థ్రిల్లర్‌గా దర్శకుడు సూర్య ఎంఎస్ఎన్ తెరమీదుకు తెస్తున్నారు.. చరిత్ర భవిష్యత్తును వెంటాడుతున్న ఇంట్రస్టింగ్ క్యాప్షన్‌తో భారీ బడ్జెట్ చిత్రాలకు ఏమాత్రం తీసిపోని విధంగా ఓ సాంకేతిక అద్భుతంగా ఎస్.టీమ్ పిక్చర్స్ పతాకంపై ఎంఎల్ లక్ష్మి నిర్మిస్తున్న ఈచిత్రం అతి త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. ఈసందర్భంగా ప్రముఖ దర్శకుడు బి.గోపాల్ మీదుగా థ్రియేట్రికల్ ట్రైలర్‌ను ఆవిష్కరించారు.. డైరెక్టర్ సూర్య మాట్లాడుతూ, ఈసినిమాను చాలా ప్రత్యేకంగా తీశామన్నారు ఈచిత్రంలో నటీనటులు చాలా సహకరిం చారన్నారు..విఎఫ్ఎక్స్ విజువల్స్ ఉండటం వల్ల లేట్ అయ్యిందన్నారు.. కార్యక్రమంలో తమ్మారెడ్డి, స్టంట్ మాస్టర్ రామ్ సుంకర, రైటర్‌ప్రదీప్, డైరెక్టర్ సాగర్, హీరోయిన్ సాక్షి చౌదరి, హీరో ఇంద్రా, పూర్ణ, హీరో రామ్ మాట్లాడారు.


అంజలి సిబిఐ ఆఫీసర్...



లేడీ సూపర్‌స్టార్ నయనతార నటించిన బ్లాక్‌బస్టర్ సినిమా ఇమైక్క నోడిగల్.. ఈచిత్రాన్ని తెలుగులో అంజలి సిబిఐ ఆఫీసర్ పేరుతో అనువదిస్తున్నారు.. ఆర్ అజయ్ జ్ఞానముత్తం ఈ క్రైమ్ థ్రిల్లర్ తెరకెక్కించారు. నయనతార సిబిఐ ఆఫీసర్‌గా టైటిల్ రోల్‌లో నటించింది. ఈచిత్రంలో అధర్వ, రాశీఖన్నా, కీలకపాత్రల్లో నటించగా, బాలీవుడ్ దర్శకుడు అనురాగ్ కశ్యప్ ప్రతినాయకుడిగా నటించారు. ప్రముఖ హీరో విజయ్ సేతుపతి విక్రమాదిత్య అనే అతిథిపాత్రలో నటించారు. నయనతార భర్త పాత్ర ఇది.. ఈచిత్రాన్ని క్యామియో ఫిల్మ్స్ బ్యానర్ సంస్థలో సిజే అజయ్ కుమార్ నిర్మించారు.. హిప్ హిప్ తమిళన్ ఈచిత్రానికి సంగీతం అందించారు. తెలుగు అనువాద కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయి.. విశ్వశాంతి క్రియేషన్స్ బ్యానర్‌పై తెలుగు హక్కులను దక్కించు కున్నారు. నిర్మాతలు సిహెచ్ రాంబాబు, ఆచంట గోపీనాధ్ ఈనెల22వ అంజలి ఆఫీసర్ విడుదల కాబోతోంది.



హైదరాబాద్‌కు రానున్న మహేష్‌బాబు మైనపు బొమ్మ



ప్రఖ్యాత మైనపు బొమ్మల మ్యూజియమ్ మేడమ్ టుస్సాడ్స్ (లండన్)లో సూపర్ స్టార్ మహేష్‌బాబు మైనపు బొమ్మను చాలా రోజుల క్రితమే ఏర్పాటు చేశారు. ప్రస్తుతం సింగపూర్‌లో ఉన్న ఈ వ్యాక్స్ స్టాచ్యూను త్వరలో భాగ్య నగరానికి ఒకరోజు సందర్శనార్థం [illegible] నున్నారని తెలిసింది. మహేష్‌బాబుకు భాగస్వామ్యం ఉన్న ఎంబీ సినిమాస్ మల్టిప్లెక్స్‌లో ఈ మైనపు బొమ్మను ఒక రోజు పాటు ఉంచాలని ప్లాన్ చేస్తున్నారు. అయితే సింగపూర్ నుంచి ప్రస్తుతం ఆ మైనపు బొమమను ఎలా జాగ్రత్తగా ఇక్కడకు తీసుకురావాలి మళ్లీ బొమ్మకు ఏమాత్రం డ్యామేజ్‌కాకుండా తిరిగి సింగపూర్‌కు తీసుకెళ్లి యథాస్థానంలో ఉంచాలి అనే దిశగా ప్లాన్ చేస్తున్నారు.. వాళ్ల షెడ్యూల్ కనుక ఫైనల్ అయితే సూపర్‌స్టార్ మైనపుబొమ్మను ఏతేదీన ఇక్కడ సంద్శనార్థం ఉంచుతారనే విషయం వెల్లడిస్తారట.. అభిమానులకు ఇదినిజంగానే గొప్ప వార్త.. సందర్శన పూర్తయిన తర్వాత మైనపు బొమ్మను తొలుత సింగపూర్‌కు తీసుకెళ్తారని, అక్కడనుంచి మేడమ్ టుస్సాడ్స్ మ్యూజియం ప్రధాన కార్యాలయం ఉన్న లండన్‌కు తరలిస్తారని తెలిసింది.


'ఉన్మాది' రిలీజ్‌కు రెడీ




పోలీస్ అంటే రక్షణ, ఆపదలో ఉన్నవారికి అభయహస్తం అందించి రక్షణ అందించే పోలీసులు కర్కశంగా ఉన్మాదిగా మారాడు? అలా మారటానికి దారి తీసిన పరిస్థితులు ఏంటి? అనే విషయాలను తెలుసు కోవాలంటే ఉన్మాదిచిత్రం చూడా ల్సిందే అంటున్నారు దర్శకుడు ఎస్ఆర్‌రెడ్డి.. ప్రవీణ క్రియేషన్స్ ప్రై.లి. పతాకంపై ప్రొడన్ నెం2గా ఎన్.కరణ్‌రెడ్డి సమర్పణలో రూపొందుతోంది ఈచిత్రం.. సెన్సార్‌తో పాటు అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకున్న ఈచిత్రం ఈనెల 8న విడుదలకానుంది.. చిత్ర దర్శక, నిర్మాత ఎన్ఆర్‌రెడ్డి మాట్లాడుతూ, ఇది ఒక గ్రామీణ నేపథ్యంలో జరిగే కథ అన్నారు.. సినిమా పూర్తి కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా ఉంటుందన్నారు. డేవిడ్ సంగీతం అందించారని తెలిపారు.. ట్రైలర్‌కు మంచి స్పందన వచ్చిందన్నారు..ఈనెల 8న చిత్రాన్ని విడుదల చేయనున్నామని తెలిపారు. టైటిల్ పాత్రలో ఎన్ఆర్‌రెడ్డి నటిస్తూ దర్శకత్వం వహించారు.. అల్లు రమేశ్, శివ,శిరీష. నాగిరెడ్డి, రమ్య, ప్రమీల పుష్పలత , సోను,రాజేశ్వరి , తదితరులు నటించారు.

థ్రిల్లింగ్ హారర్ 'ఎంతవారలైనా'

రామదూత ఆర్ట్స్ పతాకంపై గురు చిందేపల్లి దర్శకత్వంలో జి.సీతారెడ్డి నిర్మిస్తున్న థ్రిల్లింగ్ హారర్ మూవీ 'ఎంతవారలైనా'.. ఈచిత్రంలో అద్వైత్, జహీదా శ్యామ్, ఆలోక్‌జైన్, సీతారెడ్డి ముఖ్యపాత్రలు పోషిస్తున్నారు.. ఈ చిత్రానికి సంబంధించిన షూటింగ్ తుదిదశకు చేరుకుంది.. ఈసం దర్భంగా దర్శకుడు గురు చిందేపల్లి మాట్లాడారు.. ఎంతవారలైనా కాంత దాసులు కావచ్చు.. కనకదాసులుకావచ్చు. కానీ తప్పుచేసినపుడు ఎంతవారలైనా కూడ కచ్చితంగా శిక్షార్హులే అనే పాయింట్‌పై చేస్తున హారర్ మూవీ అనానరు. షూటింగ్ పూర్తయిందని తెలిపారు. నిర్మాత జీ.సీతారెడ్డి మాట్లాడుతూ, దర్శకుడు తన క్లాస్‌మేట్‌అని, చిరకాల మిత్రుడని అన్నారు. సినిమాపై ఉన్న ప్యాషన్‌తో నిర్మాతనయ్యానని తెలిపారు. అలాగే నటనపై ఆసక్తితోనే డైరెక్టర్ ప్రోత్సాహంతో ఈసినిమాలో ఒక క్యారెక్టర్ చేశానని తెలిపారు. గురు చిందేపల్లిచెప్పిన కథ ఎంతో నచ్చి ఈసినిమాను చేశామ న్నారు. బెంగళూరు, హైదరాబాద్ , మైసూర్, చిక్‌మంగ ళూరుల్లో దాదాపు 60 రోజుల పాటు షూట్ చేశా మన్నా రు.. షూటింగ్ పూర్తికా వచ్చిం దని, త్వరలోనే ఫస్ట్‌లుక్‌ను విడుదల చేస్తా మన్నారు..








'మనంసైతం' మరో సాయం

ప్రముఖ సేవా సంస్థ 'మనంసైతం' తనవంతు సహాయ సహకారాలను పేదలకు అందిస్తోంది ప్రముఖ నటుడు కాదంబరి కిరణ్ ఆధ్వర్యలో కార్యక్రమాలు జరుగుతున్నాయి.. తాజాగా ఫిలించాంబర్‌లోజరిగిన కార్యక్రమంలో పది మంది పేదలకు ఆర్థిక అందించారు..



మాజీ మంత్రి లక్ష్మారెడ్డి సతీమణి శ్వేతా లక్ష్మారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.. తెలంగాణ ఎస్‌డిసి చైర్మన్ రామ్మోహన్‌రావు, దర్శకుడు దశరథ్, న్యూస్‌రీడర్ దీప్తివాజ్‌పేయి, పాత్రకేయుడు సాయి, మనం సైతం సభ్యులు బందరుబాబీ, అనిల్‌కుమార్, వినోద్‌బాల, సురేష్, కవిత తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా పేదలకు చెక్కులు అందజేశారు..

శ్రీ విష్ణు 'తిప్పరా మీసం'



శ్రీ విష్ణు హీరోగా నటిస్తున్న 'తిప్పరా మీసం' సినిమా ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు. శ్రీవిష్ణు లుక్ చాలా కొత్తగా ఉంది. ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది.. పగిలిన అద్దాలు అతని క్యారెక్టరైజేషన్ చూపిస్తున్నాయి.. అసుర సినిమాతో విమర్శకుల ప్రశంసలు అందుకున్న దర్శకుడు కృష్ణవిజయ్ ఎల్ ఈచిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. హీరో శ్రీ విష్ణుతో ఈయనకు ఇదే తొలి సినిమా యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతోంది.. నిక్కి తంబోలీ, రోహిణి హీరోయిన్లుగా నటిస్తున్నారు.. అచ్యుత్‌రామారావు, బెనర్జీ, రవిప్రకాష్, రవి వర్మ, నవీన్ నేని, ప్రవీణ్, నేహాదేశ్‌పాండే తదితరులు ముఖ్యపాత్రలో్ల నటిస్తున్నారు.. సురేష్‌బొబ్బిలి సంగీతం అందిస్తున్నారు.



వయసును బట్టి ఆహారం

నిత్యజీవితంలో నచ్చింది తినడం ఎక్కువ మంది చేసే పని. తినే పరిమాణం విషయంలోనూ వారికి ఎలాంటి తూకాలు ఉండవు. అసలు దాని గురించి ఆలోచించడం కూడా వారికి నచ్చదు. నోటికి నచ్చినది తినాలి అంతే. అయితే, ఆహారమే ఆరోగ్యానికి కీలకం అన్న విషయాన్ని ఆధునిక వైద్య శాస్త్రం పుట్టకముందే వేదాల్లో చెప్పారు. దాన్ని వైద్యశాస్త్రం కూడా సమర్థిస్తున్నది. అందుకే నచ్చినదల్లా తినడం కాకుండా ఆరోగ్యంగా నిండు నూరేళ్ల జీవించాలంటే హెల్దీడైట్ కీలకమని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. ప్రస్తుతం ప్రాసెస్డ్ ఫుడ్ వినియోగం చాలా పెరిగిపోతోంది. ఇంట్లో పెద్దగా కష్టపడానికి ఇష్టం లేక ఈ ఆహారాన్ని ఆశ్రయిస్తున్నారు. ఎక్కువ కేలరీలు, ఫ్యాట్స్, షుగర్, సాల్ట్ అధికంగా ఉండే ఆహారాన్ని తీసుకుంటున్నారు. వీటి పట్ల ఉన్న మక్కువ రోజుకో పండు తినడంపై, కూరగాయల వినియోగంపై అంతగా ఉండడం లేదు. పైగా శారీరక వ్యాయామం కూడా తగ్గిపోయింది. ఆరోగ్యకరమైన ఆహారాన్ని ఎలా తీసుకోవాలనే విషయంలో అంతగా అవగాహన లేకపోవడం కూడా ఒక కారణంగా చెప్పుకోవచ్చు. ఈ విషయంలో అందరికీ ఒకే ఆహార నియమావళి వర్తించదు. వయసు, జీవన విధానం,



శారీరక శ్రమ ఆధారంగా తీసుకోవాల్సిన ఆహారం ఆధారపడి ఉంటుంది. ఈ విషయంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ ఏం చెబుతుందంటే.. పెద్దలకు పండ్లు, కూరగాయలు, చిక్కుళ్లు, నట్స్, తృణధాన్యాలు తప్పకుండా ఆహారంలో భాగం కావాలి. రోజులో 400 గ్రాముల వరకు పండ్లు, కూరగాయలు తీసుకోవాలి. వీటిని రోజులో ఐదు భాగాలుగా ఐదు సమయాల్లో తీసుకోవడం మంచిది. ఇందువల్ల శరీరానికి కావాల్సినంత ఫైబర్ లభిస్తుంది. పైగా పలు రకాల వ్యాధుల నుంచి రక్షణ కల్పిస్తుంది. కూరగాయలను స్నాక్స్‌కు బదులు తీసుకోవాలి. సీజనల్ ఫ్రూట్స్‌ను కూడా తప్పక తినాలి. ఆరోగ్యకరమైన బరువుతో ఉన్నవారు రోజులో 2 వేల కేలరీలను తీసుకుంటుంటారు. ఫ్రీ షుగర్స్ అంటే ఆహార పదార్థాలు, డ్రింక్స్‌లో కలిపే తీపి పదార్థం. తేనె, పండ్ల రసాల్లో సహజంగానే ఇది ఉంటుంది. ఫ్యాట్స్ నుండి అందే కేలరీలు 30 శాతం లోపు ఉండాలి. ఈ ఫ్యాట్స్‌లో శాచురేటెడ్ ఫ్యాట్స్ కంటే అన్ శాచురేటెడ్ ఫ్యాట్స్ మంచివి. ట్రాన్స్‌ఫ్యాట్స్‌కు దూరంగా ఉండాలి. లేదంటే ఒక శాతం లోపునకే పరిమితం చేయాలి. ఉప్పు రోజు మొత్తం మీద 5 గ్రాముల కంటే మించకుండా చూసుకోవాలి. ఉప్పులోనూ అయోడైజ్డ్ ఉప్పు వాడకం మంచిది. చిన్నారులకు మొదటి రెండు సంవత్సరాలు ఆరోగ్యం విషయంలో చాలా కీలక సమయం. సరైన పోషకాహారం అందిస్తే వారిలో ఆరోగ్యకరమైన ఎదుగుదల పుష్కలంగా ఉంటుంది. స్త్రీలు గర్భవతిగా ఉన్న సమయంలో, తర్వాత శిశువులకు పాలు అందించే సమయంలో క్యాల్షియం తగినంతగా తీసుకోవాలి. ముడిధాన్యాలు, పప్పులు, కూరగాయలు, తాజా పండ్లు, మొలకెత్తించిన ధాన్యాన్ని కూడా తీసుకోవాలి. ఊబకాయం సమస్యకు ఆహారం లేదా జీన్స్ కూడా కారణం కావచ్చు. హార్మోన్ల అసమతుల్యత వల్ల కూడా ఈ సమస్య ఎదురవుతుంది. అందుకని ఊబకాయంతో బాధపడుతున్న వారు ఫ్యాటీ ఫుడ్స్‌ను చాలా తక్కువగా తీసుకుంటూ, తేలిగ్గా జీర్ణమయ్యే ఆహారాన్ని తీసుకోవాలి. ఆహారపదార్థాల్లో విడిగా ఉప్పు కలుపుకునే అలవాటును విడిచిపెట్టాలి. ఉప్పు అధికంగా ఉండే చిప్స్, స్నాక్స్ వంటి వాటిని తగ్గించాలి. పప్పులు, నట్స్, ఆయిల్ సీడ్స్ వీటిలో బి కాంప్లెక్స్ విటమిన్లు, ఇన్విసిబుల్ ఫ్యాట్, ఫైబర్‌లు శరీర సౌష్టవాన్ని పెంచే ఆహారం. విటమిన్లు, మినరల్స్, ఆకుపచ్చని కూరగాయాల్లో యాంటీ ఆక్సిడెంట్లు, ఫైబర్, కెరటోనాయిడ్స్ ఉంటాయి. ఇవన్నీ కూడా శరీరానికి రక్షణనిచ్చే ఆహార పదార్థాలు. అమైనో ఆమ్లాలను



శరీరం ఉత్పత్తి చేయలేదు. ఆహారం ద్వారా వీటిని భర్తీ చేసుకోవాల్సి ఉంటుంది. పాలు, మాంసం, జున్ను, చేపలు, గుడ్లలో అమైనో ఆమ్లాలు ఉంటాయి. ఒక గ్రాము ప్రొటీన్ నాలుగు కేలరీల శక్తిని అందిస్తుంది. తీసుకునే ఆహారంలో 35 శాతం ప్రొటీన్లతో ఉండాలి. పప్పులు, పాలు, ఆకుపచ్చని కూరలు, గుడ్లు వంటివి తినాలి. ఫ్యాట్స్ కూడా ఎనర్జీలో భాగమే. ఆహారంలో 20 శాతం ఫ్యాట్స్ ఉండాలి. అవి పాలీ అనుశాచురేటెడ్, మోనో అన్ శాచురేటెడ్, ఒమెగా ఫ్యాటీ -3 యాసిడ్స్ రూపంలో ఉండాలి. సాధారణంగా వంట నూనెల ద్వారా ఇవి మనకు అందుతుంటాయి. పండ్లు శరీరంలోని నుంచి మలినాలను తొలగించే కార్యక్రమంలో కీలక పాత్ర పోషిస్తాయని వైద్య నిపుణులు చెపుతున్నారు. ఏదైనా ఆహారాన్ని తీసుకుని తర్వాత పండు తింటే తిన్న పండు నేరుగా కడుపులోకి వెళ్లి అక్కడి నుంచి పేగుల్లోకి వెళుతుంది. కానీ పండు తినడానికి ముందు తీసుకున్న ఆహారం పండును పేగుల్లోకి వెళ్లకుండా అడ్డుకుంటుంది. ఇక జీర్ణరసాల విడుదలతో ఆహారం, పండు అన్నీ కలసి యాసిడ్స్‌గా మారతాయి. ఇది గ్యాస్‌గా మారుతుంది. పండ్లను ఖాళీ కడుపుతో ఉన్నప్పుడు తీసుకోవడం వల్ల కేశాల రంగు వెలసిపోవడం, జుట్టురాలిపోవడం, కళ్లచుట్టూ నల్లటి చారికలు, ఒత్తిడి ఉండదని వైద్యులు అంటున్నారు.

చన్నీటి స్నానం మంచిదే!

చల్లటి నీటితో స్నానం చేశాక మళ్లీ శరీరం వేడెక్కుతుంది. ఫలితంగా శరీరంలోని కొవ్వు కరిగి వేడి



పుడుతుంది. అందుకే రోజూ చన్నీళ్ల స్నానం చేస్తే ఏడాదికి నాలుగు కిలోల బరువు తగ్గుతారు. చల్లని నీళ్ల వల్ల శరీరం వణుకుతుంది. అంటే కండరాల్లో కదలిక ఉంటుంది. ఫలితంగా అవన్నీ మళ్లీ సాధారణ స్థితికి రావడానికి ఇంకొన్ని క్యాలరీలు ఖర్చవుతాయి. అందుకే పాశ్చాత్య దేశాల్లో బరువు తగ్గడానికి ఐస్‌బాత్‌లకు వెళుతుంటారు. చన్నీటి స్నానంతో లింఫటిక్ వ్యవస్థ చురుగ్గా పనిచేస్తుంది. చల్లని నీరు నేరుగా లింఫ్ రక్తనాళాలను ప్రభావితం చేస్తుంది. దాంతో అవి చురుగ్గా మారతాయి. చల్లదనానికి ఆ రక్తనాళాలు సంకోచించి మళ్లీ వ్యాకోచిస్తుంటాయి. ఈ ప్రక్రియ కారణంగా శరీరంలో పేరుకున్న ఇన్ఫెక్షన్లు టాక్సిన్లూ రసాయనాలూ అన్నీ బయటకు పోతాయి. ఈ లింఫటిక్ వ్యవస్థ సరిగ్గా పనిచేయకపోవడం వల్లే చాలా మంది తరచూ జలుబుబారిన పడుతుంటారు. చన్నీటి స్నానం వల్ల ఒత్తిడికి కారణమైన హార్మోన్ల విడుదల తగ్గుతుంది. దాంతో ఒత్తిడి, ఆందోళనలు తగ్గుతాయి. పైగా చర్మమూ జుట్టూ ఆరోగ్యంగా మృదువుగా ఉంటాయి. చల్లనినీళ్లు స్వేదరంధ్రాల పరిమాణాన్ని తగ్గిస్తాయి. దాంతో చర్మం బిగుతుగా మారి, నూనె విడుదల చేయకుండా ఉంటుంది. ఫలితంగా చర్మం జిడ్డు కారకుండా ఆరోగ్యంగానూ ఉంటుంది. పొడిచర్మం వాళ్లకి ఇది మంచిదే. రక్తప్రసరణ వేగంతోబాటు ఊపిరి తీసుకునే వేగం పెరుగుతుంది. ఫలితంగా శరీరంలో చురుకు పుడుతుంది. గుండెవేగం పెరగడంతో శరీరంలోని అన్ని అవయవాలు ఎక్కువ ఆక్సిన్ పీల్చుకుంటాయి. దాంతో మొత్తంగా ఆరోగ్యం మెరుగవుతుంది. భావోద్వేగాలు నియంత్రణలో ఉంటాయి. దేన్నయినా తట్టుకునే మానసిక దృఢత్వం కూడా చన్నీటి స్నానం చేసేవాళ్లలో ఎక్కువ. అయితే అలవటులేని వాళ్లకి అస్సలు పడకపోవచ్చు కూడా. అలాంటప్పుడు ఎవరి శరరతత్వాన్ని బట్టి వాళ్లు నడుచుకోవడం మంచిది.



ఆరోగ్యసిరి చెరకు రసం

చెరకురసం ఆరోగ్యానికి ఎంతో మంచిది. ఈ రసం తియ్యగా ఉంటుంది కాబట్టి తాగేందుకు అనుకూలంగా ఉంటుంది. ఎండాకాలంలో చెరకురసాన్ని చల్లగా తాగితే హాయిగా ఉంటుంది. ఈ రసంలో కొద్దిగా నిమ్మరసం, అల్లం రసం కలిపితే దాని రుచి మరింత బాగుంటుంది. చెరకురసం ఎదిగే పిల్లలు అనారోగ్యం బారిన పడకుండా కాపాడుతుంది. జ్వరంతో బాధపడేవారికి టెంపరేచర్ పెరగకుండా కాపాడుతుంది. మూర్ఛ వ్యాధికి కూడా బాగా పనిచేస్తుంది. శరీరంలో అంతర్గతంగా ఉండే అనారోగ్యకారకాలను చెరకు రసం చాలా వరకు తగ్గిస్తుంది. 5 నుండి 6 ఏళ్ల వయసు పిల్లల్లో సాధారణంగా ప్రొటీన్ల లోపం ఉంటుంది. అటువంటి వారికి చెరకురసం తాగిస్తే శరీరంలో ప్రొటీన్లను భర్తీ చేస్తుంది. మూత్రసంబంధ వ్యాధులకు బాగా పనిచేస్తుంది. ఈ రసం తాగితే మూత్రం సాఫీగా జారీ అయ్యి మూత్రపిండాల పనితీరును మెరుగుపరుస్తుంది. మూత్రవిసర్జనలో మంట, ఆసిడిటితో ప్రొస్టేట్ విస్తరించిన వారికి చెరకురసం మంచి ఔషధంగా ఉపకరిస్తుంది. ఈ రసంలో నిమ్మరసం, అల్లంరసం, కొబ్బరినీళ్లు కలిపి తీసుకుంటే ఫలితం ఉంటుంది. నిమ్మరసం కలిపిన చెరకురసం జాండిస్‌కు కూడా పనిచేస్తుంది. దీన్ని ఇంట్లో కూడా తయారుచేసుకోవచ్చు. రోగనిరోధక శక్తి తక్కువై జాండిస్, హెపటైటిస్ వ్యాధులతో బాధపడేవారికి రోగనిరోధకశక్తి పెరిగేలా ఉపకరిస్తుంది. అంతేకాక నోటి దుర్వాసన కూడా చెరకు ఎంతో మంచిది. పళ్లు పుచ్చిపోవడం, నోటి దుర్వాసన నివారణకు ఇంట్లోనే చెరకు రసాన్ని తయారు చేసుకుని వాడొచ్చు. చెరకు రసంలో ఉండే మినరల్స్, కాల్షియం, ఫాస్ఫరస్‌లు దంతాలపై ఉండే ఎనామిల్‌ను కాపాడతాయి. ఈ రసంలో ఉండే పోషకాలు దంతక్షయం నుండి కాపాడతాయి. దాంతో దంతాలు ఆరోగ్యంగా ఉండి నోటి దుర్వాసన ఉండదు. దంతాల పటిష్టతతో పాటు ఎముకలను దృఢంగా ఉంచుతుంది. ఎదిగే పిల్లలు ప్రతిరోజు ఒక గ్లాసు చెరకురసం తాగితే దంతాలు, ఎముకల సమస్యల నుండి దూరంగా ఉంచుతుంది. అంతేగాక ఈ రసం మంచి జీర్ణకారిగా కూడా పనిచేస్తుంది. ఒత్తిడిని తగ్గించి ఆరోగ్యంగా ఉండేందుకు సహాయపడుతుంది. ఇంకా ఈ రసం మంచి శక్తినిచ్చే పానీయం. గర్భిణీ స్త్రీలకు కూడా ఈ రసం ఎంతో మంచిది. దీనిలో ఉండే ఫోలిక్ ఆసిడ్, విటమిన్ బి9లు పుట్టకతో వచ్చే నాడీ సంబంధిత వెన్నెముక లోపాలకు అద్భుతంగా పనిచేస్తుంది. డయాబెటిస్ ఉన్న వారికి ఈ రసం ఎంతో ఉపయోగకారి. ఇందులో తక్కువగా ఉండే గ్లైకామిక్, సుక్రోజ్‌లు తక్కువ మోతాదులో ఉంటాయి. పొట్టలో సాధారణంగా తయారయే ఆల్కలీన్ ద్రవాలతో కడుపులో మంటగా ఉంటుంది. అటువంటి సందర్భంలో ఈ రసం తీసుకుంటే జీర్ణాశయం ప్రేగుల్లోని ద్రవాలను నిలకడగా ఉంచుంది.





పూలలో వైద్యగుణాలు

కంటికి హాయినీ, మనసుకు ఆనందాన్ని పంచే పుష్పాలలో వైద్యగుణాలు దాగున్నాయంటే ఆశ్చర్యంగా ఉంటుంది. పూవుల సువాసనలు మానసిక, శారీరక సమస్యలను దూరం చేస్తాయి. గులాబీలో ఎన్ని రకాలున్నా అన్ని ఔషధగుణాలు కలిగినవే. ప్రేమైకభావన కలిగించడంలో ఈ పూలు ముందుంటాయి. అంతేగాక ఒత్తిడిని తగ్గించి నిద్రలేమిని దూరం చేస్తాయి. ఆ సువాసన ఈటింగ డిజార్డర్స్‌ను సరిచేస్తుంది. మల్లెపూవు తీగల నిండి విరిసిన పూలు ఆ సువాసనల్ని గుండెల నిండా పీల్చితే చాలు, మనసు నిండా ఆత్మవిశ్వాసం నిండుతుంది. డిప్రెషన్ రమ్మన్నా రాదు. చర్మసమస్యలను నిరోధించడంలో మల్లెపూవు ముందుంటుంది. ఒళ్లునొప్పులు, తిమ్మిర్లను కూడా మల్లె తగ్గిస్తుంది. గెరానియం తీవ్రమైన పని ఒత్తిడి కారణంగా అప్పుడప్పుడూ మనసుకు చికాకుగా అనిపిస్తుంది. ఆ మానసిక స్థితిని గెరానియం పూలు చిటికెలో తగ్గిస్తాయి. నరాల్లో పెరిగే ఉద్రిక్తతను అదుపు చేసే శక్తి కూడా వాటికి ఉంటుంది. చుట్టుపక్కల గెరానియం పూల మొక్కలు ఉన్నాయంటే మనలో మానసిక ఆందోళన లేనట్లే. కాలిన గాయాలు, మొటిమలు, తామర వంటి సమస్యలకు గెరానియం చక్కని ఔషధంగా పనిచేస్తుంది. పేరు కొత్తగా ఉన్నా ఇవి నర్సరీల్లో దొరుకుతాయి. లావెండర్ మనల్ని మనం ప్రేమించగలిగితేనే జీవితాన్ని ప్రేమించగలం. ఆ ప్రయత్నంలో లావెండర్ పూలు సహకరిస్తాయి. ఆ పుష్పాలు పరిసరాల్లో ఉన్నాయంటే, గాలికి గంధం పూసినట్లే. మనిషిలోని చెడు తలపుల్ని తొలగిస్తాయి. చూడటానికి కూడా బాగుంటాయి. స్నాప్‌డ్రాగన్ ఈ పూలు బొకేల్లో ఎక్కువగా కనిపిస్తాయి. నిలువుగా ఉన్న కాండానికి చిన్నచిన్న పూలు గుత్తులుగా పూస్తాయి. ఇవి కోపం తగ్గించడంలో ముందుంటాయి. కండరాల నొప్పిని, ఒత్తిడిని అదుపు చేస్తాయి. లిల్లీ ఆఫ్ ది వ్యాలీ ప్రతి నర్సరీలో దొరికే మొక్కలే ఇవి. తలకిందులుగా వేలాడుతూ పూస్తాయి. మళ్లీ మళ్లీ చూడాలనిపించే అందం వీటి సొంతం. అందులోను విషాదం నుంచి కోలుకుంటున్నప్పుడు ఈ పూలు ఆత్మీయ నేస్తాల్లా అనిపిస్తాయి. వీటి నూనెల్ని అధిక రక్తపోటు చికిత్సలోనూ వాడతారు. పరోక్షంగా గుండెకూ బలమే. వయొలెట్ చిన్న కుండీల్లో పెంచుకోగల అందమైన మొక్క ఇది. ఆ సువాసన నొప్పి నుంచి ఉపశమనం కలిగించడంతో పాటూ జలుబు, దగ్గు నుంచి కాపాడుతుంది. మానసిక స్థిరత్వాన్ని అందిస్తుంది. ఫాషన్ ఫ్లవర్ రాఖీ ఆకారంలో ఉండే ఈ పూలు తీగలా అల్లుకుపోయి అందంగా పూస్తాయి. వీటి పరిమళం పాజిటివ్ ఆలోచనలను పెంచిపోషిస్తుంది. ఇన్సులిన్ స్థాయిలను తగ్గిస్తుంది. పాషన్ పూలు, చామంతి పూలు కలిపి టీ చేసుకుని తాగితే ఎంతటి ఆందోళన అయినా చిటికెలో మాయమవుతుంది. బంతిపూవు రోజూ చూసే పువ్వే అయినా ఇందులోని ఔషధ గుణాల గురించి ఎంత చెప్పినా తక్కువే. బుట్టెడు తాజా బంతిపూలను గదిలో పెట్టుకుంటే చాలు మనలో పాజిటివ్ ఎనర్జీ పెరుగుతుంది. బంతిపూల సువానలకు కవిత్వాన్ని ప్రేరేపించే శక్తి కూడా ఉందంటారు. చర్మ సమస్యలకు ఇది చక్కని పరిష్కారం.








ఏడాదిలో కాసులు కురిపించే స్టాక్స్ ఇవిగో!



ముంబై, ఫిబ్రవరి 6: కేంద్రం మధ్యంతర బడ్జెట్ ప్రవేశపెట్టింది. రానున్న కొద్ది నెలల్లో సార్వత్రిక ఎన్నికలు కూడా ఉన్నాయి. రిజర్వ్‌బ్యాంకు ఆఫ్ ఇండియా పాలసీలు కూడా ప్రకటించబడుతున్నాయి. మరి ఈ నేపథ్యంలో ఇన్వెస్టర్లు ఏఏ స్టాక్స్ మీద ఇన్వెస్ట్ చేయాలి? ఏ రంగాలు లాభదాయకంగా ఉండనున్నాయి. ఇదే విషయంలో ప్రముఖ బ్రోకరేజ్ సంస్థ ఎడిల్వీజ్ సెక్యూరిటీస్ ఇన్వెస్టర్లకు పలు సూచనలు చేసింది. రానున్న సంవత్సర కాలంలో ఏ స్టాక్స్ ప్రభావం చూపనున్నాయో ఎడిల్వీజ్ సెక్యూరిటీస్ ఇన్వెస్టర్లకు పలు సూచనలు చేసింది. రానున్న ఏడాది కాలంలో ఏ షేర్లు ప్రభావం చూపనున్నాయో ఎడిల్వీజ్ ఓ గైడ్‌ను తయారుచేసింది. టైటాన్ కంపెనీ: టైటాన్ కంపెనీ తన మూడవ త్రైమాసికంలో గణనీయ ఫలితాలను తెలిపింది. టైటాన్ జ్యుయెల్లరీ విభాగం అత్యధిక వృద్ధిని కనబరిచింది. 2020 ఆర్థిక సంవత్సరం పెళ్లిళ్ల సీజన్‌తో నిండి ఉండడంతో జ్యుయెల్లరీ విభాగంలో విక్రయాలు పెరగొచ్చు. రిటైల్ రంగంలో వ్యాపార విస్తరణ, ముడి సరకు ధరల తగ్గుదల, వంటి కారణాలతో టైటాన్ షేర్లు భారీ లాభాలను కనదుతున్నాయి. స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా: గత త్రైమాసిక ఫలితాల్లో రూ.3950కోట్లుగా నమోదు చేసింది. ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో గరిష్ట లాభాలను చవిచూసింది ఎస్‌బిఐ మాత్రమే. నాన్ బ్యాంకింగ్ రాయితీలు కూడా ఎస్‌బిఐకి కలిసొచ్చే అంశాలుగా ఎనలిస్టులు భావిస్తున్నారు. స్థిరమైన వృద్ధి, ఎన్‌పిఎల తగ్గుదల బ్యాంకు గ్రోత్‌కు దోహదపడుతున్నాయి. డాబర్ ఇండియా: డాబర్ తన మూడవ త్రైమాసికంలో ఎబిటా, ఆఫ్టర్ టాక్స్ ప్రాఫిట్ వరుసగా 11.8శాతం, 10.4శాతం వృద్ధిని సాధించింది. రూరల్ గ్రోత్ 400 బేసిస్ పాయింట్లు పెరిగింది. హెర్బల్ మార్కెట్ల విస్తరణ, ప్రీమియం, ఇన్నోవేటివ్ ఆవిష్కరణలు, గ్రామీణ ప్రాంతాలకు వ్యాపార విస్తరణ వంటి అంశాలు డాబర్‌ను అగ్రపథంలో నిలబెట్టాయి. డాక్టర్ రెడ్డీస్: డాక్టర్ రెడ్డీస్ లాబ్స్ తన మూడవ త్రైమాసికంలో బలమైన ఫలితాలను వెల్లడించింది. దేశీయ వ్యాపారంలోనే కాకుండా గ్లోబల్ మారెట్లలో కూడా తన ఉత్పత్తుల మార్కెట్ పెరిగింది. కొత్త మందుల ఆవిష్కరణ, కాంప్లెక్స్ జనరిక్స్ పైప్ లైన్, స్ట్రాంగ్ ఎర్నింగ్స్ వంటి అంశాలు డాక్టర్ రెడ్డీస్ షేరును ఆకర్షణీయంగా మార్చాయి. భారతీ ఎయిర్‌టెల్: దలాల్ స్ట్రీట్ అంచనాల మేరకు భారతీ ఎయిర్‌టెల్ తన మూడవ త్రైమాసిక ఫలితాలను వెల్లడించింది. 4జి చందా దారులు పెరగడం, మార్కెట్ రెవిన్యూ పెరగడం, ఎఆర్‌పియు రూ.121కు చేరుకోవడం వంటివి భారతీ ఎయిర్‌టెల్‌ను తిరిగి బరిలోకి నిలిపాయి. రానున్న సంవత్సర కాలంలో జియోకి ధీటుగా ఎదిగే ఏకైక టెలికాం ఆపరేటర్ ఎయిర్‌టెల్ మాత్రమేనని ఎనలిస్టులు భావిస్తున్నారు.



జిడిపి వృద్ధిరేటు 7.5% అంచనా?

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6: ఆర్థికవృద్ధిరేటు 2019-20 నాటికి 7.5శాతానికి చేరుకుంటుందని ఆర్థిక మంత్రిత్వశాఖ అంచనా వేసింది. ఈ ఆర్థిక సంవత్సరానికి 7.2శాతంగా అంచనా వేసింది. ఈ పెరుగుదల 2016-17లో 8.2శాతంగా ఉంది. ఆ సంవత్సరంలో



ప్రభుత్వం అధిక విలువ కలిగిన కరెన్సీ నోట్లు 500రూపాయలు, వెయ్యి రూపాయలను రద్దు చేసింది. తాము నామమాత్ర వృద్ధి 11.5శాతం అంచనా వేస్తున్నాము. మా అంచనా ప్రకారం 7.5శాతం వాస్తవ వృద్ధి, 4 శాతం ద్రవ్యోల్బణం ఉంటుందని అంచనా వేసామని ఆర్థిక వ్యవహారాల కార్యదర్శి సుభాష్ చంద్ర గార్గ్ పిటిఐకి తెలిపారు. బడ్జెట్ ప్రసంగంలో ఆర్థిక మంత్రి పీయూష్ గోయల్ మాట్లాడుతూ భారత దేశం పటిష్టంగా ఉందని, వృద్ధి, శ్రేయస్సు వైపు మొగ్గుచూపడం జరుగుతోందని అన్నారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు ప్రకాశవంతమైన ప్రదేశంగా భారతదేశం గత ఐదు సంవత్సరాలుగా గుర్తింపు పొందిందని ఆయన అన్నారు. ఈ కాలంలో స్థూల ఆర్థిక స్థిరత్వాన్ని దేశమంతటా చవిచూసింది. 1991లో ఆర్థిక సంస్కరణలు ప్రారంభమైన నాటి నుంచి ఏ ప్రభుత్వం సాధించిన పెరుగుదల గత ఐదేళ్లలో వార్షిక సగటు జిడిపి వృద్ధిరేటుతో ప్రపంచంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా ఉన్నామని ఆయన వెల్లడించారు. ద్రవ్యోల్బణం, ప్రైవేట్ పెట్టుబడులను ఆకర్షించడం, ద్రవ్యోల్బణం పెరగడం, ఉదాహరణకు గ్రామీణ అనుసంధానం, గ్రామీణ విద్యుద్దీకరణ, గృహాల పెంపుదల వంటి కార్యక్రమాలు శరవేగంగా వృద్ధి చెందాయని కూడా ఆయన పేర్కొన్నారు.

లాభాలు / నష్టాలు

రూ.లలో రూ.లలో

కంపెనీ పేరు	ప్రస్తుత ధర రూ.లలో	మార్పు శాతం
టెక్ మహీంద్రా	798.80	6.36
బంధన్ బ్యాంకు	434.80	4.36
టాటాస్టీల్	483.00	3.94
గ్రాసిమ్	728.40	3.47
కోల్ఇండియా	219.45	1.41
ఎంఅండ్ఎం	694.45	1.39
టిసిఎస్	2074.50	1.46
భెల్	60.00	1.95
ఐసిఐసిఐబ్యాంకు	359.70	2.00
బజాజ్ఆటో	2768.15	2.12
ఒఎన్‌జిసి	145.85	2.03

మార్కెట్ నష్టాలు (బిఎస్ఇ)

అదానీపవర్	36.30	-3.84
బయోకాన్	630.20	-2.94
అపోలోటైర్స్	196.55	-2.94
డాక్టర్‌రెడ్డీస్	2772.90	-1.72
ఎన్‌టిపిసి	136.30	-1.27
యాక్సిస్‌బ్యాంకు	718.90	-1.45
వేదాంతా	162.25	-0.22
బాటాఇండియా	1172.25	-0.48
గ్లెన్‌మార్క్	635.00	-0.07
ఎసిసి	1387.70	-0.08
డిఎల్ఎఫ్	158.25	-0.94

లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

ముంబై, ఫిబ్రవరి 6: దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం కూడా లాభాల్లోనే ముగిసాయి. దేశీయ బెంచ్‌మార్క్ సూచీలు నిఫ్టీ కీలకమైన 11050పాయింట్ల వద్ద ముగిసింది. నిఫ్టీ 128.10పాయింట్లు పుంజుకొని 11,062.45వద్ద పాజిటివ్‌గా ముగియగా, సెన్సెక్స్ 358.42 పాయింట్లు పెరిగి 36,975.23వద్ద ముగిసింది.



సెన్సెక్స్ 0.98 శాతం లాభపడితే, నిఫ్టీ 1.17శాతం పెరిగింది. మరోవైపు బ్యాంకు నిఫ్టీ కూడా 0.48శాతం లాభపడింది. సెక్టార్‌పరంగా అన్ని సెక్టార్ల నుంచి మంచి కొనుగోళ్ల మద్దతు లభించింది. ముఖ్యంగా ఐటి,మెటల్స్ మంచి భారీ లాభాలను సాధించాయి. ఆటో షేర్లలో కూడా ర్యాలీ తీశాయి. ఐటి షేర్లలో టెక్ మహీంద్రా గరిష్టంగా 8 శాతం పెరిగింది. అలాగే విప్రో 1.02శాతం, హెచ్‌సిఎల్ 0.71శాతం, ఇన్ఫోసిస్ 1.12శాతం, టిసిఎస్ 1.48శాతం లాభపడ్డాయి. అలాగే మైండ్‌ట్రీ, టాటా ఎలెక్సీ లాంటి షేర్లు కూడా ఒక శాతం మేర పుంజుకున్నాయి. ఫార్మా స్టాక్‌సలో కూడా సందడి నెలకొంది. ప్రధానంగా అరబిందో ఫార్మా రెండు శాతం లాభపడితే, సిప్లా గరిష్టంగా 5.31శాతం పెరిగింది. అలాగే దివీస్ లాబ్స్ 2.30శాతం, సన్‌ఫార్మా 1.63శాతం లాభపడ్డాయి. మీడియా షేర్లు ఈ రోజు భారీగా పుంజుకున్నాయి. నిఫ్టీ మీడియా ఇండెక్స్ 4.07శాతం లాభపడింది. జీ ఎంటర్‌టైన్‌మెంట్ 6.20శాతం, జీ మీడియా గ్రూప్4.60, సన్‌టివి నెట్‌వర్క్ 4.13శాతం, టివి 18 బ్రాడ్‌కాస్ట్ 2.07శాతం పెరిగాయి. అలాగే ఇదే సెక్టార్‌కు చెందిన డిష్‌టివి ఇండియాషేర్లు 18.87శాతం లాభపడ్డాయి. నిఫ్టీ ఎనర్జీ సూచి కూడా మంచి పనితీరును సాధించింది. రిలయన్స్ ఇండస్ట్రీస్1.45 శాతం లాభపడి సూచీలకు మద్దతుగా నిలిచింది. ఇదే సూచీలోని రిలయన్స్ ఇన్‌ఫ్రా షేరు మాత్రం 32.10శాతం క్షీణించింది. అలాగే ఆయిల్ మార్కెటింగ్ షేర్లు మాత్రం లాభాలు నమోదు చేశాయి. హిందుస్థాన్‌పెట్రోలియం 3.89శాతం, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ 3.07శాతం, భారత్ పెట్రోలియం 0.40శాతం మేర లాభపడ్డాయి.

4 శాతం తగ్గిన డిఎల్ఎఫ్ ఫలితాలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6: డిఎల్ఎఫ్ షేర్లు ఈ ఆర్థిక సంవత్సరం మూడవ త్రైమాసిక ఫలితాలను వెల్లడించాయి. కంపెనీ కన్సాలిడేటెడ్ నెట్ ప్రాఫిట్ 92శాతం క్షీణించగా రూ.335.15కోట్లుగా నమోదైంది. రియల్ ఎస్టేట్ రంగంలో దిగ్గజ కంపెనీగా పేరున్న డిఎల్ఎఫ్ 2018 మూడవ త్రైమాసికంలో నికర లాభం రూ.4,091.27కోట్లుగా నమోదైనట్లు రెగ్యులేటరీలో ఫైల్ చేసింది. డిఎల్ఎఫ్ మొత్తం కన్సాలిడేటెడ్ రెవెన్యూలు 2019 మూడవ త్రైమాసికంలో రూ.2406కోట్లుగా నమోదవగా 2019లో రూ.2305కోట్లుగా నమోదైంది. అలాగే ఎబిటా రూ.827కోట్లుగా నమోదైంది. 2019లో ఎబిటా రూ.825కోట్లుగా ప్రకటించింది. నెట్ కన్సాలిడేటెడ్ ప్రాఫిట్ రూ.345కోట్లుగా నమోదు కాగా గత త్రైమాసికంలో రూ.376కోట్లుగా నమోదయ్యింది.

వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

(రూ. కిలోకు)		(Rs. Per Kg)
ఫామ్‌గేట్	(Farmgate)	70
డ్రెస్స్‌డ్	(Dressed)	92
విత్ స్కిన్	(with skin)	133
స్కిన్‌లెస్	(Skinless)	152

బులియన్ ధరలు

	6 న ముగింపు	క్రితం ముగింపు
ఢిల్లీ		
24 క్యారెట్లు (10గ్రా)99.9	32930	32320
22 క్యారెట్లు (10గ్రా)99.5	31050	30440
వెండి .999 (కేజి)	42668	41528
ముంబయి		
24 క్యారెట్లు (10గ్రా)99.9	32910	32300
22 క్యారెట్లు (10గ్రా)99.5	31030	30420
వెండి .999 (కేజి)	42679	41534
చెన్నయ్		
24 క్యారెట్లు10(గ్రా)	32900	32330
22 క్యారెట్లు	31020	30450
వెండి బార్ (కేజి)	42685	41522
హైదరాబాద్		
24 క్యారెట్లు (10గ్రా)	32940	32340
22 క్యారెట్లు (10గ్రా)	31060	30460
వెండి (కేజి)	42675	41537
విజయవాడ		
24 క్యారెట్లు (10గ్రా)99.9	31980	32330
22 క్యారెట్లు (10గ్రా)99.5	30100	30450
వెండి .999 (కేజి)	42668	41528
విశాఖపట్నం		
24 క్యారెట్లు10(గ్రా)	32900	32330
22 క్యారెట్లు	31020	30450
వెండి బార్ (కేజి)	42668	41528

హైటెక్ కార్ప్, స్పైస్‌జెట్ పైపైకి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6: రిజిడ్ ప్లాస్టిక్ కంటెయినర్ల ఉత్పత్తికి అనుకూలంగా ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖ పట్టణం వద్ద సరికొత్త యూనిట్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు హైటెక్ కార్పొరేషన్ పేర్కొంది. నిర్మాణ కార్యక్రమాలు జరుగుతున్నట్లు తెలియ చేసింది. డిసెంబరునాటికల్లా దాదాపు రూ.23 కోట్లను ఇందుకు ఖర్చుచేసినట్లు తెలిపింది. యూనిట్ ఏర్పాటుకు అనుకూలంగా గతంలోనే ఎపి ప్రభుత్వం భూమిని కేటాయించినట్లు తెలియచేసింది. దీంతో ఈ షేరు ప్రస్తుతం బిఎస్‌ఇలో 7శాతం పెరిగి రూ.111వద్ద ట్రేడవుతోంది. మొదట రూ.120వరకూ పెరిగింది. పెయింట్స్, వ్యక్తిగత సంరక్షణ, కాస్మెటిక్స్ తదితర పరిశ్రమలు ప్యాకేజింగ్‌కు వినియోగించే పాలిమర్ ప్రొడక్టుల ఉత్పత్తి కంపెనీలో ప్రమోటర్లకు 74.43శాతం వాటా ఉంది. అదేవిధంగా స్పైస్‌జెట్ లిమిటెడ్ కూడా నాలుగు రోజుల పాటు డిస్కౌంట్ ధరల్లో విమానయాన టికెట్ల విక్రయాన్ని ప్రారంభించినట్లు స్పైస్‌జెట్ లిమిటెడ్ తాజాగా పేర్కొంది. దేశీయ రూట్లలో తక్కువ సమయం గల టికెట్ల ప్రారంభ కనీస ధర రూ.899నుంచి నిర్ణయించినట్లు తెలియచేసింది. దీనివల్ల గంటకు మించిన ప్రయాణ సమయం గత దేశీయ రూట్లలో కిలోమీటర్‌కు రూ.1.75 కనీస ధరలో టికెట్లను ఆఫర్ చేస్తున్నట్లు తెలియచేసింది. 2019 సెప్టెంబర్ వరకూ ప్రయాణ తేదీలకు అనుకూలంగా ఉంటుందని వెల్లడించింది. దీంతో ఈ షేరు ప్రస్తుతం ఎన్ ఎస్ఇలో 2.3శాతం పెరిగి రూ.82వద్ద ట్రేడవు తోంది. కంపెనీలో ప్రమోటర్లకు 60.03శాతం వాటా ఉంది.

గుడ్ల ధరలు

Ph:040-23234068

వందకు, రూ.లలో		Rs.per 100 eggs
హైదరాబాద్	403	Hyderabad
నెక్ రేట్లు (7 - 2 - 2019)		NECC RATES
(రిటైల్ ధర రూ4.65		(Retail Price Rs.4.65)
విజయవాడ	401	Vijayawada
గోదావరి	401	Godavari
విశాఖపట్నం	406	Visakha
వరంగల్	405	Warangal
చిత్తూరు	438	Chittoor
చెన్నై	445	Chennai
ముంబయి	456	Mumbai
న్యూఢిల్లీ	427	New Delhi
కోల్‌కతా	430	Kolkata
బెంగళూరు	435	Bangalore
నమక్కల్	430	Namakkal

3-15శాతం రిటర్న్స్ కావాలా?

అయితే ఈ 10 ఐడియాలు మీకోసమే.!

ముంబై, ఫిబ్రవరి 6: బెంచ్ మార్క్ ఇండెక్స్‌లు అస్థిరంగా కనిపిస్తున్నప్పటికీ, మార్కెట్లో ర్యాలీ తీసే విధంగా కనిపిస్తుంది. ఎఫ్అండ్ఓ సిరీస్ జనవరి 31న ముగిసింది. నిఫ్టీలో 0.7శాతం పెరుగుదల కనబడుతుంది. మిడ్‌క్యాప్, స్మాల్ క్యాప్ రంగాలు ఇప్పటికీ కోలుకోలేదు. నిఫ్టీ ఆటో ఇండెక్స్ 10 శాతం పతనమయ్యింది. మరో వైపు నిఫ్టీ ఐటి ఇండెక్స్ 8శాతం పెరిగింది. దీంతో కొన్ని ప్రముఖ బ్రోకరేజ్ సంస్థలు, ఎనలిస్టులు ఈ ఫిబ్రవరి సిరీస్ కోసం కొన్ని ట్రేడింగ్ సూచనలను చేస్తున్నారు. అవి వీగార్డ్ ఇండస్ట్రీస్: అమ్మకం ధర రూ.194, టార్గెట్ ధర రూ.191, స్టాప్ లాస్ రూ.830, వృద్ధి 4 శాతం. ఏసియన్ పెయింట్స్: యాక్సిస్ సెక్యూరిటీస్ కొనుగోలు ప్రస్తుత ధర రూ.1,447, టార్గెట్ ధర రూ.1,535, స్టాప్‌లాస్ రూ.1,405, వృద్ధి ఆరు శాతం. టైటాన్: యాక్సిస్ సెక్యూరిటీస్ రేటింగ్ కొనుగోలు ధర రూ.1,025, టార్గెట్ ధర రూ.1040, స్టాప్ లాస్ రూ.968, వృద్ధి ఒక శాతం. డాక్టర్ రెడ్డీస్: యాక్సిస్ సెక్యూరిటీస్ రేటింగ్ కొనుగోలు ధర రూ.2,742, టార్గెట్ ధర రూ.2,910, స్టాప్‌లాస్ రూ.2,700, వృద్ధి ఆరు శాతం. గాడ్‌ఫ్రే ఫిలిప్స్: ఏంజిల్ బ్రోకింగ్ రేటింగ్ కొనుగోలు ధర రూ.947, టార్గెట్ ధర రూ.1020, స్టాప్ లాస్ రూ.903, వృద్ధి ఏడు శాతం. జూబిలెంట్ ఫుడ్‌వర్క్స్: ఏంజిల్ బ్రోకింగ్ రేటింగ్ కొనుగోలు ధర 1,393, టార్గెట్ ధర రూ.1,565, స్టాప్‌లాస్ రూ.1,212, వృద్ధి 12శాతం. డాబర్ ఇండియా: ఎస్ఎంసి గ్లోబల్



సెక్యూరిటీస్ రేటింగ్ కొనుగోలు ధరరూ.447, టార్గెట్ ధర రూ.495, స్టాప్‌లాస్ రూ.425, వృద్ధి 10శాతం. హెచ్‌సిఎల్ టెక్నాలజీస్: ఎస్ఎంసి గ్లోబల్ సెక్యూరిటీస్ రేటింగ్ కొనుగోలు ధర రూ.1,040, టార్గెట్ ధర రూ.1,110, స్టాప్‌లాస్ రూ.990వృద్ధి ఆరు శాతం.

టెక్ మహీంద్రా అప్, టాటా కెమ్ డల్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6: ఈ ఆర్థిక సంవత్సరం త్రైమాసికంలో టెక్ మహీంద్రా నికర లాభం 13శాతం పెరిగి రూ.1203 కోట్లకు చేరింది. త్రైమాసిక ప్రాతిపదికన మొత్తం ఆదాయం 4 శాతం పుంజుకొని రూ.8944కోట్లకు చేరింది. నిర్వహణ లాభం ఆరు శాతం అధికంగా రూ.1723 కోట్లు అయింది. ఇబిటా మార్జిన్లు మూడు శాతం పెరిగి 19.3శాతానికి చేరాయి. కాగా డాలర్ల రూపేణా ఆదాయం 3.5శాతం పెరిగి 126.1కోట్లకు చేరింది. కంపెనీలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగుల సంఖ్య 3451పెరిగి 1,21,842కు చేరినట్లు టెక్ మహీంద్రా తెలియ చేసింది. అదేవిధంగా టాటా కెమికల్స్ కూడా ఈ ఏడాది మూడవ త్రైమాసికంలో టాటా కెమికల్స్ నికర లాభం 71శాతం క్షీణించి రూ.220కోట్లకు చేరింది. మొత్తం ఆదాయం మాత్రం 10శాతం పెరిగి రూ.2832కోట్లకు చేరింది. నిర్వహణ లాభం మూడు శాతం అధికంగా రూ.966కోట్లకు చేరింది. ఇబిటా మార్జిన్లు 38.8శాతం నుంచి 34.1శాతానికి క్షీణించాయి. కాగా గత



త్రైమాసికంలో డిఫర్డ్ టాక్స్ రివర్సల్ రూ.250కోట్లు, అనూహ్య లాభం రూ.60కోట్లు కలిసి ఉన్నట్లు కంపెనీ తెలిపింది. ఫలితాల నేపథ్యంలో టాటా కెమికల్స్ షేరు ప్రస్తుతం ఎన్ఎస్ఇలో 6.2శాతం క్షీణించింది. మొదట రూ.598వద్ద ఏడాది కనిష్టానికి చేరింది.

డిహెచ్ఎఫ్ఎల్‌లో రికవరీ సాధ్యమేనా..?



ముంబై, ఫిబ్రవరి 6: 2018లో మార్కెట్లో ఇన్వెస్టర్లను నిలువునా ముంచేసిన షేర్లలో ముందుగా గుర్తొచ్చే షేరు డిహెచ్ఎఫ్ఎల్. నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీ అయిన దివాన్ హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ గత 5 నెలలకాలంలో సుమారు 80శాతం క్షీణించింది. ఫిబ్రవరి 1 నాటికి డిహెచ్ఎఫ్ఎల్ ఏడాది కనిష్టానికి చేరింది. అయితే ఈ పతనానికి ఎనలిస్టులు, అడ్వైజర్లు డిహెచ్ఎఫ్ఎల్‌ను వదిలేయమని సలహా ఇస్తున్నాయి. కానీ హిస్టారికల్ డేటా ప్రకారం 20 సంవత్సరాల షేరు కదలికలను పరిశీలిస్తే మాత్రం కంపెనీ షేర్లు గతంలో 80శాతం క్షీణతను రికవరీ సాధించాయి. 1998 ఫిబ్రవరి 2న డిహెచ్ఎఫ్ఎల్ షేరు విలువ 5.50 రూపాయల స్థాయి నుంచి 2008, జనవరి 11 నాటికి షేరు విలువ రూ.120కి చేరింది. అయితే సరిగ్గా ఏడాది కాలంలో 2009, మార్చి 30 నాటికి షేరు విలువ 78శాతం క్షీణించి రూ.27కు పడిపోయింది. అక్కడి నుంచి రికవరీ బాట పట్టిన డిహెచ్ఎఫ్ఎల్ షేరు విలువ 2018 సెప్టెంబరు 3 నాటికి 2415శాతం పుంజుకొని రూ.678కి చేరింది. ప్రస్తుతం ఈ షేరు ఫిబ్రవరి 1, 2019 నాటికి రూ.111.45కి క్షీణించాయి. అంటే ఐదు నెలల వ్యవధిలో డిహెచ్ఎఫ్ఎల్ 84శాతం క్షీణించాయి. గతవారం ప్రముఖ ఇన్వెస్టిగేటివ్ న్యూస్ పోర్టల్ కోబ్రాపోస్ట్ కంపెనీ ప్రమోటర్లు రూ.31,000కోట్ల నిధులను దుర్వినియోగపరచినట్లు ప్రచురించింది. అంతేకాకుండా ప్రముఖ రేటింగ్ ఏజెన్సీ కేర్ కూడా పరపతిని కుదించింది. అలాగే డిహెచ్ఎఫ్ఎల్ జారీచేసిన బాండ్లు క్షీణించగా, పలు మ్యూచువల్ ఫండ్ మేనేజర్లు డిపాజిట్స్, ఇన్సూరర్స్ కూడా సంస్థకు డౌన్‌గ్రేడ్ ఇచ్చాయి. రేటింగ్ ఏజెన్సీ కేర్ అంచనా వేస్తూ, డిహెచ్ఎఫ్ఎల్ క్షీణిస్తున్నా, షేరు విలువకు కంపెనీ రుణాల కోసం పెంచుతున్న వడ్డీరేట్లు ప్రతిబింబిస్తున్నాయని తెలిపింది. అలాగే సంజీవ్ భాసిన్, ఐఐఎఫ్ఎల్, ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్, మార్కెట్లు ఇప్పటికే ఎన్‌బిఎఫ్‌సి సెక్టార్‌లో డిహెచ్ఎఫ్ఎల్‌ను ఎంపిక చేసుకోవద్దని సలహా ఇస్తున్నామని, వీలైతే బజాజ్ ఫైనాన్స్, ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్ తీసుకోవచ్చని తెలిపారు. ఇదిలా ఉండే డిహెచ్ఎఫ్ఎల్ కంపెనీ డిసెంబరు త్రైమాసికంలో నికర లాబం 36.7శాతం క్షీణించి రూ.313.60కోట్ల వద్ద నిలిచింది. గత ఆర్థిక సంవత్సరం ఇదే సమయంలో రూ.495.44కోట్ల నికర లాభం నమోదుచేసింది.

స్మార్ట్ ఫీచర్లతో జియో స్మార్ట్‌ఫోన్ 3

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6: ముఖేష్ అంబానీ నేతృత్వంలోని రిలయన్స్ జియో ప్రవేశం టెలికం మార్కెట్లో విధ్వంసక మార్పులకు తెరతీసింది. అలాగే జియో ఫోన్ పేరుతో ఫీచర్ల ఫోన్ మార్కెట్లోకి వచ్చి, బడ్జెట్ ధరలో సామాన్యులను మొబైల్ సేవలకు అందుబాటులోకి తీసుకొచ్చి ఫీచర్‌ఫోన్ మార్కెట్‌ను కొల్లగొట్టింది. ఇప్పుడు స్మార్ట్‌ఫీచర్లతో అందుబాటులో ధరలో స్మార్ట్‌ఫోన్ తీసుకు వచ్చేందుకు రెడీ అవుతోంది. ఈ క్రమంలో జియో ఫోన్ 3పై అంచనాలు మార్కెట్లో హాట్ టాపిక్‌గా నిలిచాయి. మరికొన్ని నెలల్లో రిలయన్స్ వార్షిక సమావేశం జరగనున్న నేపథ్యంలో జియోఫోన్ 3 ఆవిష్కరణపై పలు ఊహాగానాలు హల్‌చల్ చేస్తున్నాయి. 5 అంగుళాల టచ్ స్క్రీన్‌తో, పవర్‌ఫుల్ సాఫ్ట్‌వేర్ సహాయంతో చాలా స్మార్ట్‌గా జియో ఫోన్3ని ఆవిష్కరించనుంది. ఆండ్రాయిడ్ గో ఆధారితంగా 2 జిబి ర్యామ్, 64 స్టోరేజ్ సామర్థ్యంతో ఈ స్మార్ట్‌ఫోన్‌ను తీసుకురానుందట. అంతేకాకుండా 5 ఎంపి రియర్ కెమేరా, 2 ఎంపి ముందు కెమేరాను పొందుపరచినట్లు తెలుస్తోంది. ఇక జియో ఫోన్3 ధర విషయానికి వస్తే రూ.4500 అందించనుందని అంచనా. ఈ ఏడాది 2019 జూన్‌లో జరిగే రిలయన్స్ జియో వార్షిక సమావేశంలో జియోఫోన్ 3 స్మార్ట్‌గా కస్టమర్లను పలకరించనుంది.



మరో రూ.3.5లక్షల కోట్ల రుణాలు



సమస్యాత్మకమే..!

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6: బ్యాంకులు రానున్న కాలంలో కొత్తగా మరో 3.5 లక్షలకోట్ల రూపాయలు సమస్యాత్మక కార్పొరేట్ రుణాలను ప్రకటించాల్సి ఉంది. వీటన్నింటినీ ఎన్‌పిఎలు గానే నిర్ధారిస్తుందని అంచనా. మొత్తం 13.5 నుంచి 14 లక్షల కోట్ల సమస్యాత్మక కార్పొరేట్ రుణాల్లో బ్యాంకులు ఇప్పటికే రూ.10 లక్షల కోట్లను సెప్టెంబరునాటికి ఎన్‌పిఎలుగా నిర్ధారించాయి. మొత్తం కార్పొరేట్ సమస్యాత్మక రుణాల్లో 3.9శాతం లేదా 3.5లక్షల కోట్లు ఎన్‌పిఎలుగా ప్రకటించేందుకు బ్యాంకులు సిద్ధం అవుతున్నాయి. వాటిలో 40శాతం ఇప్పటికే వృధా ఆస్తులుగా 2020 నాటికి మారిపోతాయని బ్యాంకర్లు అంచనావేసారు. మొత్తం 19.3శాతం సమస్యాత్మక ఆస్తుల్లో 3.9శాతం బకాయిలు ఇప్పటికీ గుర్తించాల్సి ఉంది. బ్యాంకు రికార్డుల్లో ఇప్పటి వరకూ 1.5 నుంచి 2లక్షల కోట్లు మాత్రమే గుర్తించినట్లు అంచనా. 2020 రెండో అర్ధసంవత్సరానికిగాను ఇవికూడా ఎన్‌పిఎలుగా మారిపోతాయని ఇండియా రేటింగ్స్ అంచనావేసింది. మొత్తం 13.5 నుంచి 14 లక్షల కోట్ల సమస్యాత్మక కార్పొరేట్ రుణాల్లో బ్యాంకులు ఇప్పటికే పదిలక్షల కోట్ల రుణాలను సమస్యాత్మకమైనవిగా గుర్తించింది. బ్యాంకులు అదనంగా రూ.40వేల కోట్లు వీటికోసం కేటాయింపులు చేసుకోవాల్సిన అవసరం ఉందని అంచనా. ప్రైవేటురంగ బ్యాంకుల పరంగాచూస్తే స్థిరమైన ఔట్‌లుక్ ఉందని మొత్తం 19 బ్యాంకుల్లో కేవలం రెండు బ్యాంకులు మాత్రమే అంటే భారతీయ స్టేట్ బ్యాంకు, బ్యాంక్ ఆఫ్ బరోడాలు ప్రతికూల రేటింగ్‌తో నడుస్తున్నట్లు అంచనావేసింది. ఎన్‌సిఎల్‌టి వద్ద 40 టాప్ కేసులు నడుస్తున్నాయి. వీటి విలువ 4.50 లక్షలకోట్లుగా ఉంటుందని, వీటికోసం బ్యాంకులు ఇప్పటికే 70-75శాతం కేటాయింపులు జరిపినట్లు ఇండియా రేటింగ్స్ వెల్లడించింది. 2019, 2020 సంవత్సరాల పరంగాచూస్తే సమస్యాత్మక కార్పొరేట్ రుణాల రుణవ్యయాలు కూడా పెరుగుతాయి. వాటి కాలపరిమితి, పరిష్కారం, దివాలా వంటి వాటి ఆధారంగానే ఉంటుందని రుణవ్యయాలు ఈ రెండేళ్లలో 4.4శాతంగా ఉండవచ్చని అంచనావేసింది. ఇక ప్రభుత్వం ఈ బ్యాంకులకు మూలధన చేకూర్పు 1.94 లక్షల కోట్లుగా ఉంటుంది. 2018, 2019 సంవత్సరాల్లో మొత్తం ప్రభుత్వరంగ బ్యాంకుల మొదటి అర్ధసంవత్సరంలో 33శాతం అందుకోవాల్సి ఉంటుందని తేలింది. బ్యాంకులు కనీస బేసెల్3 నిబంధనలను 2020 మార్చినాటికి పూర్తిచేసుకోవాల్సిన ఆవశ్యకతను సూచిస్తోంది. ప్రభుత్వ రంగ బ్యాంకులకు క్రమానుగత మూలధన వనరులు నాలుగో త్రైమాసికంలో 66 వేల కోట్లు అవసరం అవుతాయని ఇక రుణాల విస్తరణసైతం 2019, 2020లలో 10-11శాతంగా పెరుగుతుందని అంచనా వేసింది. అదేవిధంగా నాన్‌బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీలు కూడా 2020లో మార్జిన్లపై ఒత్తిడి ఎదుర్కొంటాయని అంచనా. ఈ రంగం 2020లో స్వల్ప వృద్ధి ఉంటుందని, ఆటో, రియల్‌ఎస్టేట్ రంగాల్లో కొంత మేర మందగమనంతోనే ఉంటుందని అంచనా వేసింది. ఇక పూచీకత్తు ఆధారిత ఎంఎస్‌ఎంఇ రుణాలు మరింతగా తగ్గే అవకాశం ఉంది. స్థిరమైన రేటింగ్‌నుంచి ప్రతికూల రేటింగ్‌కు రావచ్చని అంచనా. బిజినెస్ నగదు నిల్వల కంటే పూచీకత్తు రుణాలపైనే బ్యాంకర్లు ఎక్కువ ఆసక్తి చూపిస్తున్నారు. పెద్దనోట్ల రద్దు, జిఎస్‌టి అమలు తర్వాత పునరేకీకరణ వంటివి కొంత మెరుగుపడే సూచనలు కల్పించాయని రేటింగ్స్ అభిప్రాయపడింది. ఇక ట్రాక్టర్ రుణాలపరంగాచూస్తే సమీప భవిష్యత్తులో అంతగా పెరగకపోవచ్చు. సాధారణ స్థాయి కంటే తక ఉక్కవ రుతుపవనాలు వ్యవసాయ ఉత్పత్తుల ధరలు పడిపోవడం వంటివి కొంత ఈ రుణాలను ప్రభావితంచేస్తాయని అంచనా వేసింది.

అసోం బడ్జెట్‌లో బంగారం, ఇ-బైక్‌లు

ఎన్నికల వేళ ప్రభుత్వం తాయిలాలు

గౌహతి, ఫిబ్రవరి 6: ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ అటు కేంద్ర ప్రభుత్వంతోపాటు రాష్ట్రాలుసైతం ప్రజలకు వరాలు కురిపిస్తున్నాయి. రైతులు, చిన్న మధ్యతరగతి అల్పాదాయ వర్గాలపైనే ప్రేమ ఎక్కువైపోతున్నది. రైతుబంధు తరహాలో కిసాన్‌సమ్మాన్‌నిధి ఇప్పటికే అమలుకాగా రాష్ట్రాల్లో మహిళా ఓటుబ్యాంకును కైవసం చేసుకునేందుకు ఎన్నో కసరత్తులుచేస్తున్నారు. తాజాగా ఈశాన్యరాష్ట్రం అస్సాం కూడా అందుకేమీ తీసిపోలేదు. బిజెపి పాలనలోనికి వచ్చిన అస్సాం ప్రభుత్వం తన బడ్జెట్‌లో పెళ్లిచేసుకుంటున్న వధువుకు తులం బంగారం ఇస్తామని ప్రకటించింది. విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, అలాగే యువకులకు ఇ-బైకులు వంటి వరాలు కురిపించింది. అస్సాం ఆర్థిక మంత్రి హిమంత బిస్వాశర్మ నాలుగో బడ్జెట్‌ను అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. రాబడులు 20శాతం పెరిగాయి, మొత్తం వ్యయం కూడా రూ.70వేల కోట్లను అధిగమించిందని రాష్ట్రంలో ఇదొక మంచి పరిణామంగా చెప్పుకొచ్చారు. 45 ఏళ్లలోపున్న వితంతువులతకు రూ.25వేల తక్షణసాయం అందిస్తున్నారు. ఇంటర్మీడియేట్ పాస్ అయి మొదటి తరగతిలో ఉన్నవారికి ఇ-బైక్ అందిస్తామని వెల్లడించారు. సాలుసరి రూ.2 లక్షల



ఆదాయం లోపున్న కుటుంబాల్లోని పిల్లలకు ఉచిత పాఠ్యపుస్తకాలు వర్సిటీ విద్యవరకూ అందిస్తారు. అలాగే రాష్ట్రంలోని 53లక్షల కుటుంబాలకు మేలుజరిగే విధంగా కిలో ఒకరూపాయికే బియ్యం అందిస్తామని వెల్లడించారు. ఇక పెళ్లి నిశ్చయం అయిన వధువుకు అస్సాం ప్రభుత్వం నుంచి సాంప్రదాయంగా పెళ్లిసమయంలోనే తులం బంగారం అందిస్తామని సుమారు రూ.38వేల విలువకలిగిన బంగారాన్ని వధువుకు అందిస్తామన్నారు. అస్సాంలోని 1954 ప్రత్యేక వివాహ చట్టం కింద రిజిస్ట్రేషన్ చేసుకున్న వివాహ దంపతులకు అరుంధతి పథకం కింద 300 కోట్లు కేటాయించింది. ఈ పథకం కేవలం ఆర్థికంగా వెనుకబడిన తరగతులు వారి వార్షిక ఆదాయం ఐదులక్షలలో పున్నవారికి మాత్రమే వర్తిస్తుంది. ఇక తేయాకు తోటల కుటుంబాలకు చెందిన కళాశాల విద్యార్థులకు నెలవారీగా రూ.10వేల పింఛన్ అందిస్తామని, మొత్తం 108 మతపరమైన ప్రార్ధనా మందిరాలకు వందేళ్లకుపైబడిన ఆధ్యాత్మిక కేంద్రాలకు రూప.10 లక్షల సాయం అందించడం జరుగుతుందని వెల్లడించారు.

నష్టాల ఊబిలో ఐడిబిఐ బ్యాంకు

ముంబై, ఫిబ్రవరి 6: ఈ ఆర్థిక సంవత్సరం మూడవ త్రైమాసిక ఫలితాల్లో ఐడిబిఐ బ్యాంకు నిరుత్సాహకర ఫలితాలను సాధించింది. రూ.4,185 కోట్ల నష్టాన్ని మూటగట్టుకుంది. గత సంవత్సరం ఇదే సమయంలో రూ.1,524 కోట్లుగా ఉన్న నికర నష్టాన్ని ఈ త్రైమాసికంలో రూ.4,185 కోట్లకు పెరిగాయని ఐడిబిఐ బాంకు తెలిపింది. బిఎస్‌ఇలో దాని వాటా నాలుగు శాతం తక్కువగా



రూ.50వద్ద ముగిసింది. గత ఆర్థిక సంవత్సరం మూడవ త్రైమాసికానికి రూ.1,666 కోట్ల నుంచిరూ.1,357 కోట్లకు తగ్గిందని పేర్కొంటూ నికర వడ్డీ ఆదాయం 19శాతం పతనమయింది. అంతకుముందు ఆర్థిక సంవత్సరం ఇదే సమయంలో కంపెనీ ఆదాయం 47శాతం తగ్గి రూ.698 కోట్లకు చేరింది. బ్యాంకు పగ్గాలు కేంద్రం నుంచి ఎల్ఐసి చేతుల్లోకి వచ్చి నట్లు ఐడిబిఐ బ్యాంకు పేర్కొంది. తమ బ్యాంకులో 51శాతం వాటాను ఎల్ఐసి కొనుగోలు చేసిందని, ఈ వాటా కొనుగోలు గత నెల 21న పూర్తయిందని పేర్కొంది. ఎల్ఐసి నుంచి మొత్తం మీద రూ.21,624కోట్ల పెట్టుబడులు వచ్చాయని వివరించింది.

మూడు బ్యాంకులపై ఆర్‌బిఐ రూ.5కోట్ల జరిమానా

ముంబయి, ఫిబ్రవరి 6: ప్రభుత్వరంగంలోని రెండుబ్యాంకులు, ఒక ప్రైవేటు బ్యాంకుపై నిబందనలు అమలుచేయని కారణంగా రిజర్వుబ్యాంకు ఐదుకోట్ల రూపాయలు జరిమానాలు వడ్డించింది. ప్రైవేటురంగంలోని యాక్సిస్‌బ్యాంకు పై రూ.2 కోట్లు, యుకోబ్యాంకుపై రెండుకోట్లు, సిండికేట్ బ్యాంకుపై కోటి రూపాయలు జరిమానాలు విధించింది. అకౌంట్ పేయీ చెక్కులపై ఆర్‌బిఐ జారీచేసిన సర్క్యులర్‌ను పాటించక పోవడం, థర్డ్‌పార్టీ ఖాతాకు వచ్చే లబ్ధిని జమచేయడంపై ఉన్న నిషేధాలను పాటించ లేదని అంచనా. అంతేకాకుండా మోసాల వర్గీకరణపై వాణిజ్య బ్యాంకులకు నిర్దేశించిన మార్గదర్శక సూత్రాలను పాటించక పోవడం కూడా ఒక కారణంగా వెల్లడించింది. ఇక సిండికేట్ బ్యాంకుపరంగా జరిమానాను మోసాలపై జారీచేసిన మాస్టర్ సర్క్యులర్‌ను పాటించలేదని, రిస్క్‌మేనేజ్‌మెంట్ వ్యవస్థను పటిష్టంచేయలేదని ఆర్‌బిఐ వెల్లడించింది. యాక్సిస్‌బ్యాంకుపరంగా తప్పనిసరి జరిమానాను రూ.20 లక్షలుగా విధించింది. మాస్టర్ సర్క్యులర్‌లో నిర్దేశించిన విధంగా చెల్లనినోట్ల గుర్తింపుపై జారీచేసిన నిబంధనలు అమలుచేయడంలేదని, ఇక నోట్ల గుర్తింపు, నోట్ల లెక్కింపు యంత్రాలను ఏర్పాటు చేయకపోవడం వంటివాటిపై ఈ జరిమానా విధించింది. ఈ మూడు బ్యాంకులపైనా



బ్యాంకింగ్ క్రమబద్ధీకరణ చట్టం 1949 ప్రకారం ఆర్‌బిఐకి ఉన్న అధికారాలను ఉపయోగించి జరిమానా విదించినట్లు వెల్లడించింది. అంతేకాకుండా ఆర్‌బిఐ జారీచేసిన నిబంధనలను ఉల్లంఘించినట్లు నిర్ధారణ అయిందని జరిమానా విధించక తప్పలేదని వెల్లడించింది.

నష్టాల నుంచి పిఎన్‌బి రికవరీ!

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6: 13వేల కోట్ల కుంభకోణం నుంచి తేరుకుంటున్న పంజాబ్ నేషనల్ బ్యాంకు మూడో త్రైమాసికంలో నికరలాభం రూ.246.51 కోట్లను ప్రకటించింది. అంతకుముందు ఇదే ఏడాది రెండో త్రైమాసికంలోఈ ప్రభుత్వరంగ బ్యాంకు 4532.35కోట్లు నష్టం చవిచూసిన సంగతి తెలిసిందే. గత ఏడాది మూడో త్రైమాసికంలో బ్యాంకు 230.11 కోట్ల లాభాలను చవిచూసింది. పంజాబ్ నేషనల్ బ్యాంకుపరంగా చూస్తే 5225.86 కోట్లు తొమ్మిదినెలల నికరనష్టంగా వెల్లడించింది. అంతకుముందు ఏడాది తొమ్మిదినెలల కాలంలో 1134.09 కోట్ల నికరలాభాలు ఆర్జించింది. బ్యాంకు ఎండిసిఇఒ సునీల్‌మెహతా మాట్లాడుతూ ఈ ఆర్థికసంవత్సరంలతో



రికవరీలను భారీ ఎత్తున చేపట్టడంవల్లనే కొంత నష్టాలను తగ్గించగలిగామన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో మూడు త్రైమాసికాల్లో పంజాబ్ నేషనల్ బ్యాంకు రూ.16,608 కోట్లు రికవరీచేసింది. గత ఏడాది మొత్తంగా చూసినా రికవరీలకు మూడురెట్లు అధికం గా ఈ ఏడాది రికవరీలున్నాయి. బ్యాంకు ప్రాథమిక ఆర్థిక పరిపుష్టి పటిష్టంగా ఉందని, నీరవ్‌మోడీ కుంభకోనం తర్వాత 100శాతం జరిపిన కేటాయింపులు గత ఏడాది ఫిబ్రవరిలో బ్యాంకును కుదిపేసాయి. ఈ కుంభకోణం నిమిత్తం రానిబాకీల కేటాయింపుల కింద రూ.7200 కోట్లు కేటాయించాల్సి వచ్చింది. అలాగే ఈ మొత్తం లేకుండా ఉంటే తొమ్మిదినెలల కాలంలో రూ.2వేల కోట్ల నికరలాభం ఆర్జించి ఉండేవారమని బ్యాంకు వెల్లడించింది. నీరవ్ మోడీ, మెహుల్‌చోక్సీల ఉదంతం పంజాబ్‌నేషనల్ బ్యాంకును కుదిపేసిన సంగతి తెలిసిందే.

ఎస్‌బిఐ నుంచి రూ.5లక్షల ప్రైజ్ మనీ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6: దేశంలోని అతిపెద్ద బ్యాంకు అయిన స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా ప్రెడిక్ట్ ఫర్ బ్యాంకు 2019 పేరుతో ఓ పోటీ నిర్వహిస్తోంది. గెలిచిన వారికి రూ.5లక్షల వరకు బహుమతులు ఇవ్వనుంది. రుణాలు ఎగ్గొట్టే కార్పొరేట్ వినియోగదారులను గుర్తించడానికి ప్రెడిక్టివ్ అనలిటిక్స్ మోడల్‌ను రూపొందించమే ఈ పోటీ. రుణాలను ఎగవేసే కార్పొరేట్ కంపెనీలు ఒక్క స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియాకు మాత్రమే కాదు, అన్ని బ్యాంకులకూ సమస్యగా మారాయి. ఇలాంటి ఎగవేతలు తగ్గించే దిశగా ఎస్‌బిఐ ఈ



పోటీ నిర్వహిస్తోంది. వార్తలు, బ్లాగ్స్, వెబ్‌సైట్లు, ఫోరమ్స్, కోర్టు కేసులు, ఆర్బిట్రేషన్, తీర్పులు, సోషల్ మీడియా, స్టాక్ ఎక్ఛేంజ్, సెబి, రేటింగ్ ఏజెన్సీల నుంచి సమాచారాన్ని సేకరించి రుణ ఎగవేతదారులను అంచనావేయాల్సి ఉంటుంది.

భారీ ఎత్తున క్షీణించిన అడాగ్ షేర్లు!

ముంబయి, ఫిబ్రవరి 6: అనిల్ ధీరూభాయ్ అంబానీ గ్రూప్ కంపెనీల షేర్లు బుధవారం భారీ ఎత్తున క్షీణించాయి. రిల్ ఇన్‌ఫ్రా 27శాతం క్షీణిస్తే ఆర్‌కామ్‌షేర్లు ముఖ విలువలు రూ.5 కంటే దిగజారాయి. బిఎస్‌ఇ ఇంట్రాడే ట్రేడింగ్‌లో అడాగ్‌గ్రూప్‌కు అంతటా ప్రతికూలతలే కనిపించాయి. రిల్ ఇన్‌ఫ్రా 27శాతం క్షీణించి 162కి చేరాయి. బిఎస్‌ఇలో సుమారు ఐదురెట్లు



క్షీణించింతదని అంచనా. మొత్తం 32.55 మిలియన్ల ఈక్విటీ వాటాలు 12.6శాతంగా మొత్తం రిల్‌ఇన్‌ఫ్రా కౌంటర్లలో చేతులు మారాయి. ఎన్‌ఎస్‌ఇ, బిఎస్‌ఇల్లో కూడా ఇదే తీరు కనిపించింది. ఆర్ ఇన్‌ఫ్రా 83.59 శాతం మప్రమోటర్ హోల్డింగ్ వాటాను తనఖాపెట్టింది. ఇక ఆర్‌కామ్ పరంగాచూస్తే మొత్తం 4.85 రూపాయలకు దిగజారిపోయింది. బిఎస్‌ఇలో 11శాతం ఇంట్రాడేలో క్షీణించింది. కంపెనీ స్టాక్ 58శాతం గడచిన మూడేళ్లలో దిగజారింది. ఆర్‌కామ్ మార్కెట్‌లు ముగిసిన తర్వాత తాము ఎన్‌సిఎల్‌టిలో పిటిషన్ దాఖలు చేస్తామని చెపుతోంది. ఆదివారమే ఎక్ఛేంజీలకుసైతం అదేతరహాలో రుణపునర్వ్యవస్థీకరణ ప్రణాళికను రుణదాతలతో పరిష్కరించుకోనున్నట్లు వెల్లడించింది. ఆర్‌కామ్‌తోపాటు రిలయన్స్ పవర్ 14శాతం 10.30కి చేరింది. రిలయన్స్ హోంఫైనాన్స్ 12శాతం దిగజారి 31.55కి చేరితే రిలయన్స్ నేవల్ అండ్ ఇంజినీరింగ్ 11వాతం క్షీణించి 7.75కి క్షీణించింది. బిఎస్‌ఇ ఇంట్రాడేలో అత్యంత కనిష్టంగా ట్రేడింగ్ జరుగుతున్నట్లు అంచనావేసాయి. గడచిన మూడు ట్రేడింగ్‌లలో రిలయన్స్ నిప్పన్‌లైఫ్ అసెట్ మేనేజ్‌మెంట్ మినహా మిగిల్చినారు జాబితా అయిన ఇంట్రాడేలో 25శాతం నుంచి 61శాతం వరకూ క్షీణించాయి. మొత్తం గ్రూప్ మార్కెట్ విలువలు ఇంచుమించుగా 30శాతం క్షీణించాయి. కరెన్సీ విలువల్లో చూస్తే 10,116 కోట్లు తగ్గినట్లు నిపుణులు వెల్లడించారు. రిల్ ఇన్‌ఫ్రా మూడురోజుల్లో 39.4శాతం క్షీణిస్తే రిలయన్స్ పవర్ 60.9శాతం, రిలయన్స్ హోం 24.7శాతం, రిలయన్స్ నేవల్ ఇంజినీరింగ్ 34.4శాతం, రిలయన్స్ కమ్యూనికేషన్స్ 58.2శాతం, రిలయన్స్ కేపిటల్ 28.1శాతం, రిలయన్స్ నిప్పన్ 1.3శాతం చొప్పున క్షీణించాయి.

24 గంటల్లోనే ఐటిఆర్ రిఫండ్స్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6: పన్ను చెల్లింపుదారులకు గుడ్‌న్యూస్. ఐటిఆర్ ఫైల్ చేసిన తర్వాత రోజుల తరబడి రీఫండ్ కోసం ఎదురుచూడాల్సిన అవసరం లేదు. కేవలం 24 గంటల్లో ప్రాసెస్ మొత్తం పూర్తై మీ రీఫండ్ మీకు వచే్చస్తుంది. ఐటిఆర్ ఫైలింగ్, రీఫండ్ ప్రక్రియను వేగవంతం చేసే వ్యవస్థను సిద్ధం చేస్తున్నట్లు ఆదాయపు పన్ను శాఖ అధికారులు తెలిపారు. ఐటి రిటర్న్, రీఫండ్స్, స్క్రుటినీ, వెరిఫికేషన్ ఐటి మౌలిక వసతుల కోసం సెంట్రల్ బోర్డు ఆఫ్ డైరెక్ట్ ట్యాక్సెస్‌కు కేంద్ర ప్రభుత్వం



రూ.4200కోట్లు కేటాయించింది. ఈ సిస్టమ్ అప్‌గ్రేడ్ చేసిన తర్వాత 24 గంటల్లో వెరిఫికేషన్, రీఫండ్ సాధ్యమవుతుంది. 24 గంటల్లో ఐటిఆర్ రీఫండ్స్ అందించే వ్యవస్థను రెండేళ్లలో అమలులోకి తీసుకొస్తామని రెవెన్యూ సెక్రటరీ అజయ్ భూషణ్ పాండే తెలిపారు. ఇదే విషయాన్ని బడ్జెట్ ప్రవేశపెట్టిన రోజున ఆర్థిక మంత్రి పీయూష్ గోయల్ కూడా ప్రకటించారు. గతేడాది 99.54శాతం ఐటి రిటర్న్ యాక్సెప్ట్ చేశామని, టెక్నాలజీ సాయంతోఅన్ని రిటర్న్‌ని ఏకకాలంలో ప్రాసెస్ చేయడం, రీఫండ్ ఇవ్వడం 24 గంటల్లో పూర్తిచేస్తామని పీయూష్ గోయల్ ప్రకటించారు.

బిఎస్-6 ప్రామాణికాల ఝలక్!



సుమారు 15 మోడళ్ల ఉత్పత్తి నిలిపివేత?

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6: ఆటోమొబైల్ కంపెనీల్లో సుమారు 15 రకాల మోడళ్ల వాహనాలు జులైకల్లా కనుమరుగు కానున్నాయి. టాటామోటార్స్, మహీంద్ర, మారుతిసుజుకి కంపెనీలు బిఎస్-6 నిబంధనల పరిధిలోనికి ఇంకా మారలేదు. ఈ కంపెనీలు ప్రస్తుతం తమవద్ద ఉన్న బిఎస్-4 నిబంధనల ఆధారిత వాహనాల స్టాక్ ముగిసేంత వరకూ వచ్చే అవకాశాలు కూడా లేవు. అయితే ఈ మోడళ్లకు రానురాను డిమాండ్ తగ్గిపోతుండటంతో జులై నెలకల్లా అంతరించిపోవచ్చని చెపుతున్నారు. ఉద్గారాలు,భద్రతా నిబంధనలు మారుతున్నందున అనేక మోడళ్లు నిలిచిపోయే పరిస్థితి వస్తోంది. టాటామోటార్స్ తమ సఫారి ఎస్‌యువిల ఉత్పత్తిని, సుమో, చిన్న వాహనం నానోను నిలిపివేయాలన్న నిర్ణయానికి వచ్చింది. ఇక మహీంద్ర కూడా తన సెడాన్ వెరిటోను కూడా ఉత్పత్తి నిలిపివేసేందుకు యోచిస్తోంది. ఇక ఇవాహనం ఇ20, ఎస్‌యువిగ్జైలో, నువోస్పోర్ట్ వంటి వాటిని ఇప్పటికే నిలిపివేసింది. కొత్త భద్రతా నిబంధనలప్రకారంచూస్తే ఎయిర్‌బ్యాగ్‌లు తప్పనిసరి, యాంటి లాక్ బ్రేకింగ్ వ్యవస్థను కూడా అమర్చాలి. 2019 ఏప్రిల్ నాటికి కొత్త ఉద్గారాల నిబంధనలు అంటే బిఎస్-6 అమలుకు రావాల్సి ఉంటుంది. 2020 ఏప్రిల్‌నుంచే వీటిని అమలుచేయాల్సి ఉంది. టాటామోటార్స్ సఫారి, సుమో గ్రాండీ మొత్తంగాచూస్తే నెలకు 500 యూనిట్లకు మించి లేవు. ఇక నానో పరంగాచూస్తే కేవలం ఏప్రిల్ డిసెంబరు మధ్యకాలంలో గత ఏడాది 375 యూనిట్లను విక్రయించింది. కంపెనీ జనవరి నుంచి సింగిల్‌మోడల్‌ను సైతం ఉత్పత్తిచేయలేదు. ఇక ఎంఅండ్‌ఎం పరంగాచూస్తే ఇ20 వాహనాన్ని కేవలం 542 యూనిట్లు మాత్రమే ఏప్రిల్ డిసెంబరుమధ్యకాలంలో విక్రయించింది. వెరిటో విక్రయాలు 1050 యూనిట్లుగా ఉన్నాయని కంపెనీ వెల్లడించింది. బిఎస్-06 ప్రామాణికాలను అన్ని ఉత్పత్తులకు అమలు చేయాల్సి ఉన్నందున కొన్ని వెర్షన్‌లను ఉపసంహారించుకోవాల్సిన పరిస్థితి తలెత్తిందని, బిఎస్-6కు వెళ్లాలంటే బిఎస్-4లోని కొన్నింటిని నిలిపివేయకతప్పదని అన్నారు. కొన్ని చిన్న రకాల వెర్షన్లు ఎట్టిపరిస్థితుల్లోను బిఎస్-6కి వెళ్లకపోవచ్చని వెల్లడించారు. ఇక మారుతిసుజుకి పరంగాచూస్తే జిప్సి ఉత్పత్తిని, మినివ్యాన్ ఒమ్మిలను ఉత్పత్తి నిలిపివేయాలని చూస్తోంది. వీటికి అప్‌గ్రేడేషన్‌లేనందున కొత్త క్రాస్ పరీక్షల నిబందనలు భర్తీచేయాల్సి కూడా ఉంది. ఒమ్నిని 1984లో ప్రారంభించింది. రెండుసార్లు ఆధునీకిరంచింది. అయితే నెలకు 6500 యూనిట్లకు మించి విక్రయించలేకపోతోంది. కంపెనీ ఛైర్మన్ ఆర్‌సి భార్గవ మాట్లాడుతూ కొన్ని మోడళ్లు సేఫ్టీ నిబంధనల పరిధిలోకి రావని వాటిలో ఒమ్ని కూడా ఒకటని అన్నారు. ఇక మారుతి అప్‌డేట్‌చేసిన ఆల్టో వేరియంట్, ఈకోను ఈ ఏడాది ప్రారంభిస్తుందని, కొత్త నిబంధనల ఆధారంగా మార్కెట్‌కు వస్తాయన్నారు. ఇక ఫియట్‌క్రిస్లర్ ఆటో ఇండియా కూడా పుంటో, లినియాలను కొనసాగించే పరిస్థితిలేదు. నెలకు వంద యూనిట్లు మాత్రమే విక్రయిస్తోంది. కంపెనీ ఫియట్‌బ్రాండ్‌ను ఈ ఏడాదిచివరి నాటికి నిలిపివేసే పరిస్థితి కూడా కనిపిస్తున్నట్లు మార్కెట్ నిపుణులు చెపుతున్నారు. మారుతిసుజుకి, హుండై ఇండియాల స్పష్టంగా వివరణ ఇవ్వకపోయినప్పటికీ కొన్ని మోడళ్ల పరిస్థితి సందిగ్ధంగా ఉంది. ఇక హోండా కార్స్ ఇప్పటికే హ్యాచ్‌బ్యాక్ బ్రియోను నిలిపివేసింది. హుండై ఇండియా తన చిన్నకారు ఇయాన్‌ను కూడా తగ్గించేందుకు యోచిస్తున్నట్లు సర్వేలు చెపుతున్నాయి.

ఉత్తరకొరియా అధినేత కిమ్‌తో ట్రంప్ భేటీ !



వాషింగ్టన్ ,ఫిబ్రవరి 6: ఉత్తరకోరియా అధినేత కిమ్ జోంగ్‌ఉన్‌తో ఈ నెలలో భేటి కానున్నట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అధికారికంగా ప్రకటించారు. నేడు ఆయన యుఎన్ కాంగ్రెస్‌లో జరిగిన స్టేట్ ఆఫ్ ది యూనియన్ స్పీచ్ కార్యక్రమంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఉత్తరకోరియాతో చర్చల విష యాన్ని వెల్లడించారు. సరిహద్దుల్లో గోడ నిర్మిస్తానని ఆయన పునరుద్ఘా టించారు. గుడ్డకు ఈకలు పీకే ధోరణితో అమెరికాలో శాంతిని డెమోక్రాట్లు దెబ్బతీస్తున్నారని మండిపడ్డారు. వారు గోడ నిర్మాణానికి నిధుల మంజూరు పై వ్యతిరేకతను వీడాలన్నారు. ఈ గోడ నిర్మా ణంతో అమెరికాలోకి అక్రమ వలసలు, స్మగ్లింగ్‌ను నిరోధించ వచ్చని పేర్కొన్నారు. దేశంలోకి అక్రమ వలసలను ఆయన అత్యవసరంగా పరి ష్కరించాల్సి న సమస్యగా అభివర్ణిం చారు. గతంలో ఈ సభలో ఉన్న చాలా మంది గోడ నిర్మాణానికి అను కూలంగా ఓటు వేశారని, కానీ గోడ నిర్మాణం మాత్రం జరగలేదన్నారు. తానూ దానిని కచ్చితంగా నిర్మి స్తానని విశ్వాసం వ్యక్తం చేశారు. ఫిబ్రవరి 27న వియత్నాంలో ఉత్తరకోరియా అధినేత కిమ్‌తో ఫిబ్రవరి 27న వియత్నాంలో భేటీ కానున్నట్లు ట్రంప్ వెల్లడించారు. ఈ భేటీ రెండు రోజుల పాటు జరుగు తుం దన్నారు. ఉత్తరకోరియా అణ్వాయుధాలను త్యజించేలా తన కృషి కొన సాగుతుందన్నారు. గతంలో సింగ పూర్‌లో జరిగిన భేటీతో సుహృద్భావ వాతావరణం నెల కొందని తెలిపారు. కోరియా ద్వీప కల్పంలో శాంతిని స్థాపించేందుకు తమ ప్రయత్నాలు కొనసాగిస్తామన్నారు.

మన నాయకుల్ని ఆనాలి..చైనాను కాదు అమెరికాను అలుసుగా తీసుకోన్నం దుకు చైనాను నిందిం చకూడదని ట్రంప్ చేప్పారు. దీనికి తమ దేశనాయకు లదే తప్పని తేల్చారు. వారే చైనాకు ఆ అవకాశం ఇచ్చారని తెలిపారు. డ్రాగన్‌పై 250 బిలియన్ డాలర్ల మేరకు పన్నులు విధించడంతో ఖజానాకు బిలి యన్ల కోద్ది నిధులు సమకూరుతున్నాయన్నారు. అమెరికాలో ఉద్యోగాలను మేధోసంపత్తిని చైనా దొం గిలిస్తోందని మండిపడ్డారు. తాము దూకుడుగా వ్యవహరిస్తూ, దీనికి అడ్డుకట్ట వేస్తున్నామని చెపు కొన్నా రు. అమెరికాను దోచుకోవడం ఇక కుదరని పని అని చైనాకు తేల్చి చెప్పమన్నారు. వాస్తవ పరి స్థితిలో మార్పులు ఉంటేనే ఆ దేశంతో ఒప్పందం చేసుకోంటా మన్నారు. ఆర్థిక వ్యవస్థలో అద్భుతాలు. తాను అధికారం చేపట్టాక ఆర్థిక వ్యవస్థ బాగా కోలుకోందని ట్రంప్ వెల్లడించారు. నిరుద్యోగం ఐదు దశాబ్దాల్లో ఎన్నడూ లేనంత తక్కువగా ఉందని చెప్పారు. తమ దేశ ఉద్యోగుల్లో మహిళలు కూడా అత్యధికంగా ఉన్నారని పేర్కొన్నారు. దేశ కాంగ్రెస్‌లో కూడా వారి శాతం ఎక్కువగానే ఉందని గుర్తు చేశారు.

రాజకీయ ఐక్యత అవసరం: అమెరికా శత్రువులను ఓడించాలంటే రాజ కీయ ఐక్యత ముఖ్యమని ట్రంప్ హితవు పలికారు. అత్యున్నతమైన ఎం పిక ఉండాలని ఆయన సూచించారు. కొన్ని దశాబ్ధలుగా ఉన్న రాజ కీయ వైషమ్యా లను వీడి కలిసి పనిచేద్దామని పిలుపునిచ్చారు. కోట్ల మంది ప్రజలు మనల్ని గమనిస్తూన్నారంటూ ఆయన డెమోక్రాట్ల్లకు గుర్తుచేశారు. రెండు పార్టీల వలే కాకుండా ఒక దేశం వలే పాలిద్దామని చెప్పారు.

తాలిబన్లతో చర్చలు: ఆఫ్ఘనిస్థాన్‌లో అన్ని వర్గాలతో నిర్మాణాత్మక చర్చలు కొనసాగిస్తామన్నారు. ఈ వర్గాల్లో తాలిబన్లు కూడా ఉంటారన్నారు. ఈ నిర్ణయం వల్ల దళాల ఉపసంహారణ సులభమై ఉగ్రవాద వ్యతిరేక కార్యకలా పాలపై దృష్టిపెట్టే అవకాశం లభిస్తుందన్నారు. ఈ క్రమంలో ఒప్పందం కుదురు తుందో లేదో చెప్పలేనన్నారు. కానీ శాంతి స్థాపన తుది ప్రయత్నానికి సమయం ఆసన్నమైందన్నారు. అవినీతిపరులైన పాలకుల వద్ద అణ్వాయుధాలు ఉండకూడదని తాము ఇరాన్‌తో అణు ఒప్పందాన్ని రద్దు చేసుకొన్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు అమెరికా ఏ దేశంపై విధించనంత కఠినమైన ఆంక్షలను విధించామన్నారు. అమెరికా ఇరాన్ వ్యూహంలో దీనిని విప్లవాత్మక మార్పుగా అభివర్ణించారు.

విద్యాసాగర్‌రావుపై విరుచుకుపడ్డ కశ్మీర్ సిఎం మెహబుబా ముఫ్తీ,


జమ్మూకాశ్మీర్, ఫిబ్రవరి 6: మహారాష్ట్ర గవర్నర్ సిహెచ్ విద్యాసాగర్ రావుపై జమ్ము కశ్మీర్ సిఎం మెహబూబా ముఫ్తీ విరుచుకుపడ్డారు. హిందుత్వ సంస్థ రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్‌ఎస్ఎస్) అత్యంత లైకికవాద సంస్థ అని విద్యాసాగర్ రావు చెప్పడాన్ని తప్పు బట్టారు. అర్ఎస్ఎస్ అన్ని మతాల వారిని



గౌర విస్తుందని ఆయన చెప్పడంపై ముఫ్తీ నేడు ట్విట్టర్‌లో స్పందిస్తూ.. 'నేను ఇంగ్లాండ్ రాణి ని, ఇప్పుడు చంద్రమండలం పైనుంచి ట్వీట్ చేస్తున్నా.. ఇదంతా నిజమైతే అర్ఎస్ఎస్ కూ డా గొప్ప లౌకికవాద సంస్థే' అని వ్యంగ్యంగా ట్వీట్ చేశారు.కాగా, ముఫ్తీ చేసిన సెటైరికల్ ట్వీట్‌పై మిశ్రమ స్పందన వస్తోంది. చాలా బాగా చెప్పారంటూ కొందరు నెటిజన్లు ఆమెను ప్రశంసిస్తూ ఉంటే, ఇన్నాళ్లు అర్ఎస్ఎస్‌కు అనుబంధంగా ఉన్న బిజెపితో కశ్మీర్‌లో ముఫ్తీ అధికారాన్ని పంచుకున్న విషయాన్ని మరికొం దరు గుర్తుచేస్తూ దెప్పిపొడుస్తున్నారు.

లోక్‌సభకు 40 సీట్లలో ఒంటరి పోటీ

హీరో కమల్ హాసన్ సంచలన నిర్ణయం



చెన్నై,ఫిబ్రవరి 6: బహుభాష నటుడు దర్శక నిర్మాత మక్కల్ నీది మయ్యం పార్టీ వ్యవస్థాపకుడు కమల్ హాసన్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. 2019 లోక్‌సభ ఎన్నికల్లో ఏ పార్టీతో పొత్తు పెట్టుకుని పోటీ చేయ్యకుడదని ఒంటరిగా పోటీ చేయ్యాలని నిర్ణయం తీసుకున్నారు.హీరో కమల్ హాసన్ మీడియాతో మాట్లాడుతూ తమిళనాడులోని 40లోక్‌సభ నియోజకవర్గాల్లో మక్కల్ నీది మయ్యం పార్టీకి చెందిన నాయకులు ఒంటరిగా పోటీ చేస్తారన అన్నారు. పార్టీ నాయకులు, అభిమానులు, కార్యకర్తల, అభిప్రాయం మేరకు ఈ నిర్ణయం తీసుకున్నానని కమల్ హాసన్ తెలిపారు. పార్టీల నాయకులు: హీరో కమల్ హాసన్ పలు పార్టీల నేతలతో సన్నిహితంగా ఉంటున్నారు. తమిళనాడులోని అన్నాడిఎంకే ప్రభుత్వం మీద పదేపదే విమర్శలు చేస్తున్న కమల్‌హాసన్ ఆ రాష్ట్రం లోని ప్రధాన ప్రతిపక్ష పార్టీ అయిన డిఎంకేతో కలిసి లోకసభ ఎన్నికల్లో పోటీ చేస్తారని కోంత కాలం ప్రచారం జరిగింది. ఢిల్లీ సిఎం కేజ్రీవాల్ ఢిల్లీ ముఖ్య మంత్రి ఆమ్ ఆద్మీ పార్టీ వ్యవస్థాపకుడు అరవింద్ కేజ్రీవాల్ గత సంవత్సరం స్వయంగా కమల్‌హాసన్ ఇంటికి చేరుకుని చర్చలు జరిపారు. అమ్ ఆద్మీతో కలిసి మక్కల్ నీధీ మ య్యం పార్టీ ఎన్నికల బరిలో ఉంటుందని పలు పార్టీల నాయకులు భావించారు.మొదటి ఎన్నికలు: రాజకీయ పార్టీ స్థాపించిన తరువాత మొదటి సారి లోక్‌సభ ఎన్ని కల బరిలో దిగుతున్న సందర్భంగా ఏ రాజకీయ పార్టీతో పోత్తు పెట్టుకోకూడదని కమల్ నిర్ణయించారు. పార్టీ నాయకులు అభిమాన సంఘాల నాయకులతో సుదీర్ఘంగా చర్చలు జరిపిన తరువాత కమల్ ఈ నిర్ణయం తీసు కున్నారని అయన సన్నిహితులు అంటున్నారు. బిజెపి, అన్నా డిఎంకే పోత్తు! ఇక తమిళనాడులో అధికారంలో ఉన్న అన్నా డిఎంకే పార్టీ బిజెపితో పోత్తు పెట్టుకుని లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయ్యాలని నిర్ణయించింది, ఇప్పటికే బిజెపి నాయకులతో తమిళనాడు ముఖ్య మంత్రి ఎడప్పాడి పళనిస్వామి ఉపముఖ్యమంత్రి పన్నీర్ సెల్వం చర్చలు జరిపారని తెలిసింది

డిఎంకె,కాంగ్రెస్ పోటీ: తమిళనాడులో ప్రధాన ప్రతిపక్ష పార్టీ డిఎంకే తన మిత్రపక్ష పార్టీ అయిన కాంగ్రెస్‌తో కలిసి లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయ్యడానికి సిద్దం అయ్యింది. తమిళనాడులోని మిగిలిన పార్టీలు ఏకం అవుతాయా? విజయ్‌కాంత్ సైతం తన అభ్యర్థులను ఒంటరిగా ఎన్నికల బరిలో దింపుతారా అనే విషయంపై క్లారిటీ రావలసి ఉంది.

కేరళలో బిజెపి ఇప్పట్లో అధికారంలోకి రాదు: సొంత పార్టీకి షాకిచ్చిన బిజెపి ఎమ్మెల్యే!



కేరళ, ఫిబ్రవరి 6: కేరళలో ఈ సారి ఎలాగైనా అధికారంలోకి రావాలని బిజెపి తీవ్రంగా ప్రయత్నిస్తోంది. ఈ నేపథ్యంలో ఆ పార్టీకి సొంత నేత ఒకరు షాక్ ఇచ్చారు. రాబోయే ఎన్నికల్లోనే కాదు.. సమీప భవిష్యత్‌లోనూ బిజెపి కేరళలో అధికారంలోకి రాబోదని తేల్చి చెప్పారు. కేరళ అసెంబ్లీలో బిజెపి ఏకైక ఎమ్మెల్యేగా ఉన్న ఓ రాజగోపాల్ ఈ వ్యాఖ్యలు చేశారు.కేరళలో నిరుద్యోగంపై అసెంబ్లిలో చర్చ సందర్భంగా రాజ గోపాల్ మాట్లాడుతూ.. 'కేరళను బిజెపి పాలించడం లేదు. ఈ రాష్ట్రంలో బిజెపి ఎప్పుడూ అధికారంలో లేదు. సమీప భవిష్యత్తులో కూడా కేరళలో బిజెపి అధికారంలోకి వచ్చే పరిస్థితి కనిపించడం లేదు. మన రాష్ట్రంలో జాతీయ సగటు కంటే నిరుద్యోగిత చాలా ఎక్కువగా ఉంది. దీంతో ఉపాధి కోసం యువతీయువకులు వలస వెళుతున్నారు. ఇది వాస్తవం' అని తెలిపారు. కాగా, ఈ విషయమై మీడియా కేరళ బిజెపి చీఫ్ శ్రీధరణ్ పిళ్లైను సంప్రదించగా తమకు ఎలాంటి సమాచారం లేదని తప్పించుకున్నారు. 2015 గణాంకాల ప్రకారం దేశంలో సగటు నిరుద్యోగిత 5 శాతం కాగా, కేరళ 12 శాతంగా నమోదైంది

'తల్వార్'తో బర్త్ డే కేకు కోసిన బిజెపి నేత అరెస్టు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6: ప్రముఖ న్యాయవాది, యాక్టివిస్ట్ ప్రశాంత్ భూషణ్‌కు కోర్టు ధిక్కార నోటీసులను సుప్రీంకోర్టు పంపింది. సిబిఐ తాత్కాలిక డైరెక్టర్‌గా ఎం. నాగేశ్వరరావును నియమించడంపై ట్విట్టర్ ద్వారా అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారంటూ.. సుప్రీంలో అటార్నీ జనరల్ కేకే వేణుగోపాల్ వేసిన పిటిషన్‌ను విచారించిన సుప్రీంకోర్టు ఈ మేరకు నోటీసులను జారీ చేసింది. మూడు వారాల్లోగా నోటీసులకు వివరణ ఇవ్వాలని జస్టిస్ అరుణ్ మిశ్రా, జస్టిస్ నవీన్ సిన్హాలతో కూడిన ద్విసభ్య బెంచ్ ఆదేశించారు.కోర్టు ఆదేశాల మేరకు జరిగిన అంశాలపై లాయర్లు కానీ, ఇతరులు కానీ బహిరంగంగా విమర్శలు గుప్పించడం.. ప్రజలపై ప్రభావం చూపుతుందని ఈ సందర్భంగా ధర్మాసనం వ్యాఖ్యానించింది. కోర్టు ఆదేశాలను విమర్శించడం.. న్యాయవ్యవస్థలో తలదూర్చడమే అవుతుందని ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ అంశంపై పూర్తి స్థాయిలోవాదనలను వింటామని తెలిపింది. మార్చి 7వ తేదీకి తదుపరి విచారణను వాయిదా వేసింది.

తమిళనాడు కాంగ్రెస్ ఇన్‌చార్జ్‌గా ప్రియాంకకు మరో బాధ్యత?



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6: 'పార్టీ ప్రధాన కార్యదర్శిగా నా సోదరి ప్రియాంక వాద్రాపై దేశం లోని బీహార్,ప శ్చిమబెంగాల్, త మిళనాడు రాష్ట్రా ల్లో కాంగ్రెస్ పార్టీ ని పటిష్టం చేసే బాధ్య త ఉంది'.. ఇటీవల ఢిల్లీలో మాట్లాడుతూ ఎఐసిసి అధ్యక్షుడు రాహుల్ గాంధీ అన్న మాటలు త్వరలో అమల్లోకి రానున్నాయని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. మరికొన్ని రోజుల్లోనే తమి ళనాడు పార్టీ పగ్గాలు ప్రియాంక చేతుల్లో పెట్టే అవకాశం కల్పిస్తోంది. ప్రస్తుతం ఈ బాధ్యతలు నిర్వహిస్తున్న ముకుల్ వాస్నిక్‌ను తప్పించి ప్రియాంకను నిర్మిస్తారని రాజకీయ వర్గాలు చెబుతున్నాయి. జయలలిత మృతి తర్వాత అన్నా డిఎంకెను గుప్పిట్లో పెట్టుకుని బిజెపి ఆ రాష్ట్రంలో బలపడాలని చూస్తుండడంతో కాంగ్రెస్ అప్రమత్తమైంది.త్వరలో సార్వత్రిక ఎన్నికలు జంగనున్న తరుణంలో ఇది ముఖ్యమైన సమయంగా భావించిన రాహుల్ ఇటీవలె టిపిసిసి అధ్యక్షునిగా కె.ఎస్ అళగిరిని నియమించారు. రాష్ట్రంలో సీనియర్ నేతలు చిదంబరం, ఇలంగోవన్, తిరునావు క్కర సర్ వర్గాల మధ్య విభేదాలు తారాస్థాయికి చేరిన నేపథ్యంలో అందరినీ కట్టడి చేసి ఒక తాటిపై నడిపించేందుకు తన సోదరి ప్రియాంక అజమాయిషీ అక్కరకు వస్తుం దన్నది రాహుల్ గాంధీ యోచనగా చెబు తున్నారు. మరోవైపు రాష్ట్ర అధ్యక్ష బాధ్యతల నుంచి తనను తప్పించడంతో తిరునావుక్కరసర్ తిరుగుబాటు ఎగురవేసే అవకాశం ఉందన్న వార్తల నేపథ్యంలోనూ ప్రియాంక నియా మకాన్ని సత్వరం చేపట్టాలన్న ఆలోచనలో కాంగ్రెస్ అధిష్ఠానం ఉం దని తెలుస్తోంది. ప్రియాంకకు పార్టీ బాధ్యతలు అప్పగించడం ద్వారా ముందు రాష్ట్రంలోని పార్టీ శ్రేణులన్నిటినీ ఒక్క తాటిపైకి తేవొచ్చని, ఆ తర్వాత డిఎంకెతో సయోధ్య నెరపి ఎన్నికలకు వెళ్లడం ద్వారా సత్ఫలితాలు సాధించవచ్చునన్నది రాహుల్ వ్యూహాంగా పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

గాంధీ బొమ్మను తుపాకీతో కాల్చిన నేతలను అరెస్ట్ చేసిన పోలీసులు!

ఉత్తరప్రదేశ్, ఫిబ్రవరి 6: భారత జాతీపిత మహాత్మా గాంధీని 1948, జనవరి 30న నాథూరాంగాడ్సే కాల్చి చంపిన సంగతి తెలి



సిందే. తాజాగా ఉత్తర ప్రదేశ్‌లోని హిం దూ మహాసభకు చెందిన పూజా పాండే.. మహాత్మా గాంధీ బొమ్మను తుపాకీతో కాల్చి కలకలం రేపారు. గాంధీ బొమ్మను కాల్చగానే, రక్తం కారుతున్నట్టు సీన్ కూడా సృష్టించారు. అనంతరం వీరంతా కలిసి సంబరాలు చేసుకున్నారు.ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారడంతో ప్రజల నుంచి తీవ్ర ఆగ్రహం వ్యక్తమైంది. దీంతో రంగంలోకి దిగిన ఉత్తరప్రదేశ్ పోలీసులు పూజా పాండే, ఆమె భర్త అశోక్ పాండేను ఈరోజు అరెస్ట్ చేశారు. వీరిద్దరినీ కోర్టు ముందు హాజరుపర్చనున్నారు.

రాజీవ్‌కుమార్ పై మమతా బెనర్జీ ద్వంద్వ ప్రమాణాలు

కోల్‌కత్తా, ఫిబ్రవరి 6: రాజకీయ నాయకులకు నీతి,నిబద్ధత ఉండవని అంటుంటారు. అది నిజమే అని నిరూపిస్తుంటారు కొన్నిసార్లు మన నేతలు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా చర్చ జరుగుతున్న తృణముల్ అధినేత్రి మమతా బెనర్జీ విషయంలో అది నిజమే అనిపిస్తోంది బెంగాల్‌లో లెఫ్ట్ పార్టీలు అధికారంలో ఉన్నపుడు ప్రతిపక్షనేతగా ఉన్న దీదీ ఇదే రాజీవ్ కుమార్‌ను తిట్టిపోశారు. తమ ఫోన్లను ట్యాపింగ్ చేస్తున్నారనీ విమర్శనాఅస్త్రాలు సందించారు. అప్పట్లో లెఫ్ట్ ప్రభుత్వం ఆ ఆరోపణలను తప్పుపట్టింది. అయినప్పటికీ మమత తన పంథాను మార్చుకోకుండా చాలా



సందార్భాల్లో ఆయనపై విమర్షలు చేశారు. తద్వారా రాజకీయ ప్రయోజనాలు పోందేందుకు ప్రయత్నించారు. 1989 ఐపిఎస్ బ్యాచ్‌కి చెందిన రాజీవ్ కుమార్ ప్రస్తుతం కోల్‌కత్తా పోలీస్ కమిషనర్‌గా ఉన్నారు. శారదా చిట్ ఫండ్ స్కాంలో ఆయనపై ఆరోపణలు రావడంతో ఆయన్ని ప్రశ్నించేందుకు సిబిఐ అధికారులు ఆయన ఇంటికి రాగా అడ్డుకున్న మమతా బెనర్జి ఏకంగా మూడు రోజుల పాటూ నిరాహార దీక్ష చేశారు. రాజీవ్ కుమార్‌ను వెనకేసుకోచ్చారు. రాజీవ్ కుమార్ ఐఐటి రూర్కీ ఇంజనీరింగ్ కాలేజీ లో కం ప్యూటర్ సైన్స్ చేశారు. ఉత్తరప్రదేశ్‌కి చెందిన ఈయన ఇ ది వరకు స్పెషల్ టాస్క్‌ఫోర్స్‌లో జాయింట్ కమిషనర్ సిఐ డి డిజిగా పనిచేశారు. మావో యిస్టుల అణచివేత ఆపరేష న్లలో పాల్గొన్నారు. తద్వారా సాహసాలు చేసే అధికారిగా పేరు తెచ్చుకున్నారు. 2013లో 10వేల కోట్ల రూపాయల శారదా చిట్‌ఫండ్ స్కాం వెలుగులోకి వచ్చాక మమతా బెనర్జీ ప్రభుత్వం రాజీవ్ కుమార్ నేత ృత్వంలో సిట్‌ని ఏర్పాటు చేసింది. ఐతే దర్యాప్తులో తృణముల్‌కి వ్యతిరేకంగా ఉండే ఆధారాల్ని రాజీవ్ నాశనం చేస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తాయి. దాంతో 2014లో సుప్రీం కోర్టు ఆదేశాలతో సిబిఐ దార్యప్తు మొదలైంది. ఈ దర్యాప్తులో బాగంగానే రాజీవ్‌ను ప్రశ్నించేందుకు సిబిఐ అధికారులు ప్రయత్నించగా మమత అడ్డుకున్నారు. ప్రభుత్వ నిర్ణయాన్ని తప్పుపట్టిన సుప్రీం కోర్టు సిబిఐ దర్యాప్తుకి రాజీవ్ సహకరించాలని ఆదేశించింది.

సరైన సమయంలో ఎన్‌డిఎను వీడుతా: ఎన్‌పిపి అధినేత సంగ్మా

షిల్లాంగ్, ఫిబ్రవరి 6: లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఈశాన్య భారతంలో ఎన్‌డిఎ కూటమికి ఎదురు దెబ్బ తగిలే అవకాశం ఉంది. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన వివాదాస్పద పౌరసత్వ బిల్లు -2016ను ఈశాన్య ప్రాంతంలోని పార్టీలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. దీంతో ప్రస్తుతం ఎన్‌డిఎ కూటమిలో కొనసాగుతున్న పార్టీలు బిల్లుకు నిరసనగా బయటకు రావాలని యోచిస్తున్నాయి.ఈ నేపథ్యంలో మేఘాలయ ముఖ్యమంత్రి, నేషనల్స్ పీపుల్స్ పార్టీ(ఎన్‌పిపి) అధినేత కాన్రాడ్ సంగ్మా వ్యాఖ్యలు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి.ఎన్‌డిఎతో సంబంధాలు తెంచుకునేందుకు తగిన సమయం కోసం ఎదురుచూస్తున్నామని సంగ్మా అన్నారు. పౌరసత్వ బిల్లుకు రాజ్య సభలో తమ పార్టీ సభ్యులు వ్యతిరేకంగా ఓటు వేస్తారని ఆయన స ్పష్టం చేశారు. మేఘాలయ అసెంబ్లీలో ఇద్దరు శాసన సభ్యులున్న బిజెపి, ఇతర పార్టీల మద్దతుతో గత ఏడాది సంగ్మా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. మేఘాలయతో పాటు మణిపూర్ , అరుణాచల్ ప్రదేశ్‌లో ఎన్‌పిపి, బిజెపి సంకీర్ణ ప్రభుత్వాలే నడుస్తున్నాయి. మణిపూర్, అరుణాచల్ ప్రదేశ్‌లో బిజెపికి సంగ్మా మద్దతు ప్రకటించడంతో అక్కడ బిజెపి ప్రభుత్వాలను ఏర్పాటు చేసింది. ఎన్‌డిఎ కూటమి నుంచి ఎన్‌పిపి బయటకు వచ్చినట్లైతే ఆ రాష్ట్రాల్లో బిజెపి ప్రభుత్వాలు పడిపోయే అవకాశం ఉంది. మేఘాలయలో కాంగ్రెస్ 21 సీట్లు గెలిచి అతి పెద్ద పార్టీగా నిలిచినా.. రెండే సీట్లు గెలిచిన బిజెపి ఇతరుల మద్దతు కూడగట్టి ఎన్‌పిపి అధికారంలోకి వచ్చేలా చక్రం తిప్పింది. బిజెపి నుంచి విడిపోతే మేఘాలయ తమకు ఇతర ప్రాంతీయ పార్టీల మద్దతు ఉందని సంగ్మా ఇది వరకు ప్రకటించింది. మరికొన్ని పార్టీలు కూడా బిజెపిని వీడేందుకు ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. దీంతో ఈశాన్యంలో రాజకీయ సమీకరణాలు వేగంగా మారనున్నాయి. కాగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పౌరసత్వ బిల్లుపై ఈశాన్య రాష్ట్రాలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం లోక్‌సభలో ఆమోదం పొందిన బిల్లును త్వరలోనే రాజ్యసభ ప్రవేపెట్టనున్నారు.

గత లోక్ సభ ఎన్నికల్లో మిస్ అయింది.. ఈ సారి బరిలోకి దిగుతున్న: హార్దిక్ పటేల్!



గుజరాత్, ఫిబ్రవరి 6: త్వరలో జరగనున్న లోక్‌సభ ఎన్నికలో బరిలోకి దిగను న్నానని గుజరాత్ పటీదార్ అనామత్ ఆందోళన్ సమితి నేత హార్దిక్ పటేల్ ప్రకటించారు. లక్నోలో ఈ రోజు జరిగిన ఓ ర్యాలీలో ఆయన ప్రసంగిస్తూ, ఎన్నికల్లో పోటీ చేస్తానని తెలి పారు. 2014లోనే లోక్‌సభ ఎన్నికల్లో పో టీ చేయాలని భావించినా, సాధ్యప డలేదని చెప్పారు. ఎన్నికల్లో పోటీ చేసేందుకు తన వయసు సరిపోలేదని తెలిపారు. మరో వైపు, గుజరా త్‌లోని అమ్రేలీ ప్రాంతం నుంచి హార్ది క్ బరిలోకి దిగే అవకాశం ఉంద ని సమాచారం. ఆయనపై తమ అభ్యర్థి ని పోటీకి నిలబెట్ట కూడదని కాంగ్రెస్ భావిస్తున్నట్టు తెలుస్తోంది. బిజెపికి వ్యతిరేకంగా హార్దిక్ పోరాడు తున్న సంగతి తెలిసిందే. గత నెలలో పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమత బెనర్జి నిర్వ హించిన ప్రతిపక్షాల ఐక్య తార్యాలీకి కూడా హార్దిక్ హాజరయ్యారు. ఈ ర్యాలీలో తొలి ప్రసంగం చేసింది హార్దిక్ పటేలే.

గోవధపై కాంగ్రెస్ సర్కార్ సీరియస్, ముగ్గురి అరెస్ట్


భూపాల్, ఫిబ్రవరి 6: మధ్యప్రదేశ్ గోవధ చేస్తున్న ముగ్గురిని పోలీసులు ఆరెస్ట్ చేశారు. మంగళవారం ఖండ్వా జిల్లాకు 271 కిలోమీటర్ల దూరంలో ఉన్న భూపాల్‌లో ఈ ఘటన చోటు చేసుకుంది. ఆవుల్ని వధిస్తున్నారన్న సమాచారం అందుకున్న పోలీసులు అక్కడకు చేరుకున్నారు. దీంతో పోలీసుల్ని చూసిన నిందితులు అక్కడ్నుంచి పరారయ్యేందుకు ప్రయత్నించారు. దీంతో పోలీసులు ఇద్దర్ని అదుపులోకి తీసుకున్నారు. ఘటన జరిగిన ప్రాంతంలో పోలీసులు ఆవు మృతదేహాన్ని గుర్తించారు. దీంతో అదేరోజు నదీమ్,షకీల్ అనే ఇద్దరు వ్యక్తుల్ని పోలీసులు అరెస్ట్ చేశారు. సోమవారం అజామ్ అనే మరో వ్యక్తిని కూడా అదుపులోకి తీసుకున్నారు. గోవధ చట్టం కింద ముగ్గురిపై కేసులు నమోదు చేశారు. గత ఏడాది డిసెంబరు కాంగ్రెస్ మధ్యప్రదేశ్‌లో అధికారంలోకి వచ్చినప్పటి నుంచి జాతీయ భద్రత చట్టం కింత కేసు నమోదు చేయడం ఇదే మొదటి సారి. ప్రజా చట్టం మరియు జాతీయ భద్రతకు ముప్పుగా ఉన్నట్లు అనుమానాలు ఉన్నట్లయితే ప్రభుత్వాలు ఒక సంవత్సరం వరకు ప్రజలను నిర్భందించటానికి అనుమతిస్తుంది. మరో వైపు పోలీసులు



జాతీయ భద్రతకు ముప్పు వాటిల్లే ఇలాంటి ఘటనలు తీవ్రంతా ఖండిస్తున్నామన్నారు. ఎవరైనా సరే చట్టాలను ఉల్లంఘిస్తే తీవ్ర చర్యలు తీసుకుంటామన్నారు. సిఎం కమల్ నాథ్‌లా అండ్ ఆర్డర్ అమలు చేసేందుకు అన్ని చర్యలు తీసుకున్నారని చెబుతున్నారు. ఎంపీ కా ంగ్రెస్ నేతలు, భవిష్యత్తులో కూడా ఎవరైనా గోవధ లాంటి పనులకు పాల్పడితే అలాంటివారిపై ప్రభుత్వం సిరియస్ యాక్షన్ తీసుకుంటామంటున్నారు. మరోవైపు బీజెపి నేతలు మాత్రం తమ పార్టీ విధానాల్ని కాంగ్రెస్ అమలు చేస్తుందన్నారు. లోక్‌సభ ఎన్నికలను దృష్టిలో పెట్టుకోని గతంలో బిజెపి ప్రభుత్వం అనుసరించిన విధానాల్ని పాటిస్తుందంటున్నారు.

ప్రశాంత్ భూషణ్‌కు సుప్రీంకోర్టు ధిక్కార నోటీసులు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6: ప్రముఖ న్యాయవాది, యాక్టివిస్ట్ ప్రశాంత్ భూషణ్‌కు కోర్టు ధిక్కార నోటీసులను సుప్రీంకోర్టు పంపింది. సిబిఐ తాత్కాలిక డైరెక్టర్‌గా ఎం.నాగేశ్వరరావును



నియమించడంపై ట్విట్టర్ ద్వారా అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారంటూ.. సుప్రీంలో అటార్నీ జనరల్ కేకే వేణుగోపాల్ వేసిన పిటిషన్‌ను విచారించిన సుప్రీంకోర్టు ఈ మేరకు నోటీసులను జారీ చేసింది. మూడు వారాల్లోగా నోటీసులకు వివరణ ఇవ్వాలని జస్టిస్ అరుణ్ మిశ్రా, జస్టిస్ నవీన్ సిన్హాలతో కూడిన ద్విసభ్య బెంచ్ ఆదేశించారు.కోర్టు ఆదేశాల మేరకు జరిగిన అంశాలపై లాయర్లు కానీ, ఇతరులు కానీ బహిరంగంగా విమర్శలు గుప్పించడం.. ప్రజలపై ప్రభావం చూపుతుందని ఈ సందర్భంగా ధర్మాసనం వ్యాఖ్యానించింది. కోర్టు ఆదేశాలను విమర్శించడం.. న్యాయవ్యవస్థలో తలదూర్చడమే అవుతుందని ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ అంశంపై పూర్తి స్థాయిలోవాదనలను వింటామని తెలిపింది. మార్చి 7వ తేదీకి తదుపరి విచారణను వాయిదా వేసింది.

'కావాలనే విద్యార్థులను తప్పుదోవ పట్టించారు'



వాషింగ్టన్, ఫిబ్రవరి 6: అమెరికాలో అరెస్టయిన భారత విద్యార్థులను ఉద్దేశిస్తూ. నకిలి విశ్వ విద్యాలయం ఏర్పాటు చేసి విదేశీ విద్యార్థులను అమెరికా ప్రభుత్వం కావాలనే తప్పుదోవ పట్టిం చిందని కాలిఫోర్నియాలో ఉన్న భారత ఇమిగ్రేషన్ అటార్ని అనూ పెషవారియా తెలిపారు. భార త విదా ్యర్థులు తప్పుచేయలేదని అనడం లేదు. వాళ్ల కావాలనే నేరం చేస్తే వారిని శిక్షించాలి. కానీ వలపన్ని వారిని తప్పుదోవ పట్టించారు. నేరం చేసేలా ప్రోత్సహించారు. కావున వారిని రక్షించాల్సి న అవసరం ఉంది." అని పెషవారియా తెలిపారు. అనేక మంది విద్యార్థులు తనకు ఫోన్ చేశారని అరెస్టుల ద్వారా తమ విద్యా భవిష్యత్తుపై వారు ఆవేదన వ్యక్తం చేసినట్లు తెలిపారు. విద్యార్థులకు ఐ-20లు జారీ చేసే విద్యా విభాగంలోనూ యూనివర్శిటీ పేరు నమోదు చేసి ఉందని అలాగే ఇది హోమ్‌లాండ్ సెక్యూరిటీ విభాగం వారు సైతం ధ్రువీకరించారని వివరించారు. ఈ ఐ-20 ఆధారంగా విద్యార్థులు డ్రైవింగ్ లైసెన్స్‌లు సైతం పోందారని తెలిపారు. దీన్న బట్టి చూస్తే కావాలనే హోమ్‌లాండ్ సెక్యూరిటీ విభాగం విద్యార్థులతో ఈ పని చేయించినట్లు అర్థమవు తోందన్నారు. అనేక సార్లు వర్శిటీకి చెందిన డీన్‌ను విద్యార్థులు కలిశారని తరగతుల నిర్వహణ కోసం డిమాండ్ చేశారని పెషవారియా తెలిపారు. వారి నుంచి పన్నులను సైతం వసూలు చేసిన అమెరికా ప్రభుత్వం ఇపుడు హఠాత్తుగా పిల్ల లను అరెస్టు చేయడం సమంజసం కాదని అభిప్రాయపడ్డారు. విద్యార్థుల విడుదల కోసం అక్కడి భారత యంత్రాంగం తీవ్రంగా ప్రయత్నిస్తోందన్నారు. అయితే అమెరికా మాత్రం వారిని వెంటనేఊ భారత్‌కు తిరిగి వెళ్లాలని బలవంతాఎడుతున్నట్లు విద్యార్థులు తెలిపారన్నారు. తమకు జరిగిన నష్టానికి తగిన పరిష్కారం చూపాలని విద్యార్థులు డిమాండ్ చేస్తున్నట్లు సమాచారం. అరెస్టయిన వారిలో చాలా మంది భారీ లోన్లు తీసుకున్నట్లు వాటిని తీర్చడం కోసం వారు పనిచేస్తూ కోంత సొమ్ము ఇంటికి పంపాలనే ఆలోచనలో ఉన్నట్లు ఆమె వివరించారు.





Career
విద్య-ఉపాధి-వికాసం

అందరికీ అందుబాటులో ఉన్న ఆన్‌లైన్, దూరవిద్య



సాధారణంగా చాలా మందికి ఉన్నత చదువులు చదవాలని ఉన్నా అది కలగానే మిగిలిపోతుంది. మరికొంత మందికి ఇష్టమైన కోర్సుల్లో చేరే పరిస్థితి లేక ఏదో దొరికిన కోర్సుతో సరిపెట్టుకోవలసి వస్తుంది. దీనికి అనేక కారణాలు ఉండొచ్చు. కాని ప్రస్తుతం వీటికి చాలా అవకాశాలున్నాయి.

డిస్టెన్స్ ఎడ్యుకేషన్:

ఉన్నతవిద్యకు దూరమైన వారు తమ కలను ఎడ్యుకేషన్ విధానం ద్వారా ఉన్నత చదువుల కోరికను నెరవేర్చుకోవచ్చు. జాతీయస్థాయిలో ఇగ్నోదూర విద్యా విధానంలో బ్యాచిలర్, పిజి, డిప్లొమా, పిజి డిప్లొమా కోర్సులు అందిస్తోంది. రాష్ట్రస్థాయి ఓపెన్ యూనివర్సిటీల డిస్టెన్స్ ఎడ్యుకేషన్ సెంటర్లు దూర విద్యా విధానంలో కోర్సులు అందిస్తున్నాయి.

ప్రయోజనాలు..

➢ రెగ్యులర్ విధానంలో ఉన్నతవిద్యకు దూరమైన వారికి మంచి ప్రత్యామ్నాయం.

➢ ఆర్థిక వెసులుబాటులేని వారు తక్కువ ఖర్చుతో ఉన్నత విద్యను పూర్తిచేసుకోవచ్చు.

➢, ఉద్యోగం చేస్తూనే ఉన్నత విద్యను పూర్తిచేసి. పదోన్నతులు పొందొచ్చు.

➢ సెలవులు, వారాంతాల్లో మాత్రమే తరగతులు నిర్వహిస్తారు కాబట్టి సమయం పరంగా కలిసొస్తుంది.

➢ రెగ్యులర్ విధానంతో పోల్చితే కోర్సులో ప్రవేశానికి అర్హతల్లో వెసులుబాటు ఉంటుంది

➢ వయోపరిమితి నిబంధనలు ఉండవు.

ప్రతికూలతలు.:

♥ రెగ్యులర్ విధానంతో పోల్చితే తక్కువ స్పెషలైజేషన్లు అవదుబాటులో ఉంటాయి.

♥ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ కరిక్కులం. ప్రధానంగా బేసిక్స్ పైనే దృష్టిసారిస్తుంది.

♥. ఇంటర్న్ షిప్స్, ఇండస్ట్రీ విజిట్స్ లేక పోవడంతో రియల్ టైం ఎక్స్‌పోజర్ తక్కువ.

♥, వర్క్, స్టడీని బ్యాలెన్స్ చేస్తూ చదవడం కొంత ఇబ్బందికరంగా ఉంటుంది.

♥ ప్లేస్‌మెంట్ అవకాశాలు ఉండవు.

మెటీరియల్ ప్రత్యేకంగా..

ఇగ్నో బిఎ, ఎంపి,ఎంబిఎ వంటి డిగ్రీ, మాస్టర్ డిగ్రీ కోర్సులతోపాటు వినూత్న సర్టిఫికెట్ కోర్సులు అందిస్తోంది. ఇగ్నో కోర్సుల్లో చేరిన వారికి అందించే మెటీరియల్ ప్రత్యేకంగా రూపొందించాయి. కాబట్టి ప్రిపరేషన్ పరంగా అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బంది ఉండదు. ఒక వేళ సందేహాలు ఉంటే వారంతాల్లో స్టడీ సెంటర్లలో నిర్వహించే కౌన్సెలింగ్ సెషన్స్‌లో నివృత్తి చేసుకోవచ్చు.

ఆన్‌లైన్ ఎడ్యుకేషన్

అదొక ప్రముఖ ఇన్‌స్టిట్యూట్.. ఒక కోర్సుకు సంబంధించి అందుబాటులో ఉన్న సీట్లు 60, కానీ వచ్చిన దరఖాస్తులు 6,000కు పైనే అంటే 5,940 మందికి నిరాశ తప్పదు. అదే ఆన్‌లైన్ ఎడ్యుకేషన్ అయితే సీట్ల సంఖ్యకు ఎలాంటి పరిమితి ఉండదు. ఎందరు నమోదు చేసుకున్నా అవకాశం దక్కుతుంది. టెక్నాలజీ అభివృద్ధితో భారత్ ఇ-ఎడ్యుకేషన్ రంగంలో వేగంగా ముందకెళ్తోందా. స్కిల్స్‌నే పెంపొందించుకునేందుకు విద్యార్థులు, వర్కింగ్ ప్రొఫెషనల్స్ పెద్ద సంఖ్యలో ఆన్‌లైన్‌కోర్సులను ఆశ్రయిస్తున్నారు. ఈ సంఖ్య భవిష్యత్‌లో మరింతగా పెరగనున్న ట్లు సర్వేలు చెబుతున్నాయి. కేపిఎంజి నివేదిక ప్రకారం భారత్‌లో ఆన్‌లైన్ ఎడ్యుకేషన్ ఇంకా ప్రారంభ దశలోనే ఉంది. ప్రధానంగా ప్రైవేటు విశ్వవిద్యాలయాలు యుజి, పిజి ఇ-లెర్నింగ్ కోర్సులను ఆఫర్‌చేస్తున్నాయి. యుజి, డిప్లొమా కోర్సులతో పోల్చితే ఎంబిఎ. ఎంసిఎ వంటి పిజి ఆన్‌లైన్ కోర్సుల ఆదరణ ఎక్కవగా ఉంటోంది. అంతేకాకుండా మెట్రో, టైర్ 1 నగరాల్లో 36 శాతం మంది ఆన్‌లైన్ ఎంబిఎ, పిజిడిఎం, 19 శాతం మంది ఎంసిఎ, 18 శాతం మంది ఎంటెక్,14 శాతం బిఒడి ఎంఇడి కోర్సులను ఎంపిక చేసుకుంటున్నారు. 2021 నాటికి భారత్ ఆన్‌లైన్ ఎడ్యుకేషన్ మార్కెట్ విలువ 1,96 బిలియన్ డాలర్లకు, ఆన్‌లైన్ కోర్సులు చేసే వారి సంఖ్య 96 లక్షలకు పైగా ఉంటుందని అంచనా.

ఆన్‌లైన్‌లో ప్రిపరేషన్.. :

రాబోయే రోజుల్లో వివిధ పరీక్షలకు ప్రిపరేషన్, మాక్‌టెస్ట్‌ల పరంగా ఆన్‌లైన్ ఎడ్యుకేషన్‌పై ఆధారపడే విద్యార్థుల సంఖ్య మరింతగా పెరగనుంది జెఇఇమెయిన్, నీట్, క్యాట్, బ్యాంక్ పిఒ, క్లాట్, యూపిఎస్సి, ఎస్ఎస్‌సి పోటీ పరీక్షలు ప్రస్తుతం ఆన్‌లైన్ కోర్సులు ఎక్కువగా థియరికి పరిమితమవుతున్నాయి. భవిషత్తులో వర్చువల్ క్లాస్‌రూమ్ కాన్సెప్ట్‌ని మరింతగా అభివృద్ధి చేసి, ప్రాక్టకల్స్ కోణంలోనూ ముందుకెళ్లే అవకాశ మింది.

విస్తృతికి కారణాలు.

♦ సంప్రదాయ విధానాలతో పోల్చితే తక్కువ ఖర్చు

♦ నాణ్యమైన విద్య లభించడం

♦ ఆన్‌లైన్ సర్టిఫికెట్ కోర్సులతో ఉపాధి అవకాశాలు పెరగడం.

♦ సమయం పరంగా వెసులుబాటు ఉండటం.

♦ స్వయం, డిజిటల్ ఇండియా, ఎన్‌పిటిఇఎల్ వంటి కార్యక్రమాలపై అవగాహన పెరగడం.

సారారం చేసుకోవడానికి ఇప్పుడు మార్గాలు అనేకం, డిస్టెన్స్



బిఎస్ఎఫ్‌లో 1763 ఖాళీలు

బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లోఖాళీగాఉన్న ట్రేడ్ కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థులనుంచిదరఖాస్తులను కోరుతుంది. **పోస్టు:** ట్రేడ్‌కానిస్టేబుల్ **ఖాళీలసంఖ్య:**1763ఇందులోపురుషులు-1761, మహిళలు-2. **విభాగాలవారీగా ఖాళీలు:** కాబ్లర్ కానిస్టేబుల్-32, టైలర్ కానిస్టేబుల్-36, కార్పెంటర్‌కానిస్టేబుల్-13, కుక్ కానిసేబుల్-561,డ్రాఫ్ట్స్‌మెన్ కానిస్టేబుల్-1 పెయింటర్ కానిస్టేబుల్-1, వెయిటర్ కానిస్టేబుల్-9, స్వీపర్ కానిస్టేబుల్-389, డబ్ల్యూసి కానిస్టేబుల్-320, డబ్ల్యూ/ఎం కానిస్టేబుల్-253. ఈ పోస్టులన్నీ పురుషులకు మాత్రమే.టైలర్ మహిళా కానిస్టేబుల్ -2 ఉన్నాయి.



అర్హత: పదోతరగతితో పాటు రెండేండ్లపాటు సంబంధితట్రేడ్ రంగంలో అనుభవం ఉండాలి. లేదా ఇండస్ట్రియల్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ నుంచి సంబంధిత ట్రేడ్‌లో రెండేండ్ల డిప్లొమా ఉత్తీర్ణత.

వయోపరిమితి: ఆగస్టు 1నాటికి 18-23 ఏండ్ల మధ్య ఉండాలి. ఎస్సి/ఎస్టిలకు ఐదేండ్లు, ఒబిసిలకు మూడేండ్లు వయోపరిమితిలో సడలింపు ఉంటుంది. **పేస్కేల్ :** రూ. 21,700-69,100. **శారీరక ప్రమాణాలు:** ఎత్తు : పురుషులు-162 సెం.మీ, **ఛాతీ:** 76సెం.మీ. గాలి పీల్చినప్పుడు కనీసం 5సెం.మీ వ్యాకోచి ంచాలి.మహిళలు-150సెం.మీ ఎత్తు ఉండాలి.

బరువు: వైద్య ప్రమాణాల ప్రకారం ఎత్తు, వయస్సుకు దామాషాగా ఉండాలి. **ఎంపికవిధానం:** రాతపరీక్ష, పిఎస్‌టి/ పిఇటి, ట్రేడ్‌టెస్ట్ ద్వారా, ఎంపిక రెండు దఫాల్లో జరుగుతుంది. రాతపరీక్షలో జనరల్ అవేర్‌నెస్/ జనరల్ నాలెడ్జ్,నాలెడ్జ్ ఆఫ్ ఎలిమెంటరీ మాథమెటిక్స్, బేసిక్ నాలెడ్జ్ ఆఫ్ ఇంగ్లీష్/హిందీ, అనలిటికల్ ఆప్టిట్యూడ్ సబ్జెక్టుల నుంచి ప్రశ్నలను అడుగుతారు. రెండోదశ-పిఎస్‌టి/ పిఇటి , ట్రేడ్‌టెస్ట్, ఫైనల్ మెడికల్

పరీక్షల ఒత్తిడిని దూరం చేసుకోండిలా...

పరీక్షల కాలంలో కొందరు విద్యార్థులు ఒత్తిడికి గురవుతుంటారు. పరీక్ష అనగానే విద్యార్థుల ఆలోచనలు గుర్రాల్లాగా పరుగులు తీస్తుంటాయి. మంచి మార్కులు సాధించగలనా తల్లిదండ్రులు నాపై పెట్టుకున్న ఆశలు నెరవేర్చుకోగలుగుతానా సరైన సమాధానాలు రాయగలుగుతానా ఆశించిన మార్కులు రాకపోతే పరిస్థితి ఏమిటి బంధువులు, స్నేహితుల, ఉపాధ్యాయుల వద్ద పాఠశాలల్లో తోటి వారి వద్ద పరిస్థితి ఎలా ఉండబోతోంది. ఇలాంటి ఆందోళన వారి మెదళ్లలో మెదులుతుంటుంది. ఇలాంటి ఒత్తిడి, ఆందోళనలు పక్కన పెట్టిపరీక్ష రాయండి. విజయం మీ కాళ్లదగ్గరకు వచ్చి నిలుచుంటుంది.

మీకు మీరే బాస్: మీ ఆలోచనా విధానం, మీ నిర్ణయాలు, పరీక్షలో ఏం చేయాలి అనే దృఢ నిశ్చయంతో పరీక్షకు సన్నద్ధంకండి.పరీక్షలో మీరు తీసుకునే నిర్ణయానికి మీరే బాస్ అనే పాజిటివ్ దృక్పథంతో ఉండాలి.

ప్రణాళిక: పరీక్షలో సమానికంటే ముందుగానే పరీక్షాకేంద్రం చేరేలా ప్రణాళిక రూపొందించుకోవాలి. పరీక్షకు కావల్సిన హాల్‌టికెట్, పెన్సిల్, రబ్బరు, పెన్ను, పరీక్షా ప్యాడ్ ముందుగా సిద్ధంచేసుకోవాలి.

పరీక్షకు వెళ్లేముందు: పరీక్ష రాసేరోజున పరీక్ష సమయానికి కనీసం రెండు గంటల ముందుగానే చదవటం ఆపేయాలి. పరీక్షకు వెల్లే ముందు ఒత్తిడితో చదివితే కాన్ఫిడెన్స్ లెవల్స్ తగ్గిపోయే అవకాశం ఉంది.పరీక్షకు వెళ్లేటప్పుడు దారిలో ఆటోలో బస్సులో కారులో బైక్ వెనకాల కూర్చొని చదవకూడదు.

కంగారు పడొద్దు: పరీక్షకు వెళ్లేముందు చదవని



అంశాలు గుర్తొచ్చి కంగారు పడుతుంటారు.మనం పరీక్షకు వెళ్లేది నేర్చుకునేందుకు కాదు రాయడానికి మాత్రమేనని మనకు మనం మనస్సుకు సూచించుకోవాలి.

ఉల్లాసంగా ఉండాలి: పరీక్షహాలు వద్దకు వెళ్లాక మనకు నచ్చిన మిత్రులతో, పాజిటివ్ దృక్పథంతో ఉన్న వారితో మాత్రమే మాట్లాడాలి. ఏదైనా జోక్‌తోగాని గతంలో జరిగిన మంచి సంఘటనను మననం చేసుకోవాలి.

బ్రీత్‌ఎక్సర్‌సైజ్ : గదిలో ఒత్తిడి ఎక్కువైతే కళ్లు మూసుకొని ముక్కుద్వారా గట్టిగా శ్వాస పీలు ్చకొని నోటితో వదలాలి. ఐదు లేదా ఆరుసార్లు చేయడం వల్ల సాధారణ స్థితికి వస్తారు. అలాగే గతంలో బాగా రాసిని పరీక్ష సంఘటనలు గుర్తుకు తెచ్చుకోవడం చేయాలి.

దుస్తులు: ఒంటికి ధరించే దుస్తుల విషయంలో జాగ్రత్త తీసుకోవాలి. ఎండలు, ఎక్కువగా ఉంటే వదులుగా ఉండే దుస్తులు, కాటన్‌దుస్తులకు ప్రాధాన్యతను ఇవ్వాలి.

నమ్మకం: జవాబులు గుర్తుకు వస్తాయోలేదోనని ఆందోళన నుంచి బయట పడేందుకు ఇలాంటి పరీక్షలు ఎన్నో రాశాను నా జ్ఞాపకశక్తి నాకు సహకరించింది. మంచి మార్కులు తెచ్చుకోవడానికి నా మెదడు ఉపయోగపడింది. కాబట్టి నామీద నాకు నా మెదడు శక్తి పైన నమ్మకం విశ్వాసం ఉంది.

-డా. అట్ల శ్రీనివాస్‌రెడ్డి.

ఎన్ఐఆర్‌టిలో పోస్టులు

NATIONAL INSTITUTE FOR RESEARCH IN TUBERCULOSIS

NIRT

చెన్నైలోని ఐసిఎంఆర్-నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ రిసెర్చ్ ఇన్ ట్యూబర్‌క్యులోసిస్ వివిధ విభాగాల్లో ఖాళీగా ఉన్న ప్రాజెక్టు టెక్నీషియన్/ అసిస్టెంట తదితరపోస్టుల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తుంది.

ఖాళీలసంఖ్య: 575, **విభాగాలవారీగా ఖాళీలు:** సైంటిస్ట్‌సి-23, ప్రాజెక్టు టెక్నికల్ ఆఫీసర్-69, ప్రాజెక్టు అసిస్టెంట్-46,గ్రేడ్3 ప్రాజెక్టు టెక్నీషియన్-161, డ్రైవర్‌కమ్ మెకానిక్-23, మల్టీటాస్కింగ్ స్టాఫ్-46,గ్రేడ్2 ప్రాజెక్టు టెక్నీషియన్-161, సీనియర్ ప్రాజెక్టు అసిసెంట్-23. **అర్హతలు:** సైంటిస్ట్ సి పోస్టులకు ఎంబిబిఎస్, ఎండి/ డిఎన్‌బి/ ఎంపిహెచ్/ ఎంఎఇ లేదా ఎంబిబిఎస్‌తో పాటుపిజి డిప్లొమా, ప్రాజెక్టు టెక్నికల్ ఆఫీసర్/ అసిస్టెంట్‌లకు సంబంధింత విభాగంలో డిగ్రీ / పిజి,గ్రేడ్2, గ్రేడ్3 ప్రాజెక్టు టెక్నీషియన్ పోస్టులకు పదోతరగతిలేదా ఇంటర్, డిఎంఎల్‌టి, బిఎస్సి, డాటా ఎంట్రీ ఆపరేటర్,సీనియర్ ప్రాజెక్టు అసిస్టెంట్ పోస్టులకుఇంటర్‌తో పాటు టైపింగ్ నాలెడ్జ్. డ్రైవర్ కం మెకానిక్ పోస్టులకుపదోతరగతితోపాటుడ్రైవింగ్ లైసెన్స్, మల్టీ టాస్కింగ్‌స్టాఫ్ పోస్టులకు పదోతరగతి ఉత్తీర్ణత. **వయోపరిమితి:** గ్రేడ్2 ప్రాజెక్టు టెక్నీషియన్, డాటా ఎంట్రీ ఆపరేటర్ పోస్టులకు 28 ఏండ్లు , డ్రైవర్ / ఎంటిఎస్ పోస్టులకు 25ఏండ్లు, మిగితాపోస్టులకు 30 ఏండ్లుమించరాదు. **ఎంపికవిధానం:** రాతపరీక్ష, ఇంటర్వ్యూద్వారా, **ఇంటర్వ్యూతేదీ:** ఫిబ్రవరి13 నుంచి 27వరకు.

వెబ్‌సైట్: www.nirt.res.in

నాన్ ఎగ్జిక్యూటివ్‌లు

న్యూఢిల్లీలోని ఎన్ఎఫ్ఎల్-రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్ లిమిటెడ్ నాన్ ఎగ్జిక్యూటివ్ విభాగంలో ఖాళీగా ఉన్న ఇంజినీరింగ్ అసిస్టెంట్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. **పోస్టు** : జూనియర్ ఇంజినీరింగ్ అసిస్టెంట్, **ఖాళీలసంఖ్య:** 53,ఇందులో జనరల్-28, ఒబిసి-14,ఎస్సి-8,ఎస్టి-3, **అర్హత:** ఫిజిక్స్, కెమిస్ట్రీ, మాథమెటిక్స్ సబ్జెక్టులతో బిఎస్సి లేదా కెమికల్, ఇంజినీరింగ్‌లో మూడేండ్ల డిప్లొమా ఉత్తీర్ణత. సంబంధిత బ్రాంచిలో గేట్ స్కోర్-2016లో అర్హతసాధించాలి. సంబంధిత రంగంలో ఏడాది అనుభవం ఉండాలి.

వయోపరిమితి: 2018 డిసెంబర్ 31 నాటికి 18నుంచి 30 ఏండ్ల మధ్య ఉండాలి. **పేస్కేల్ :** రూ. 9,000-16,400/-డిఎ, హెచ్‌ఆర్ఎ, మెడికల్, తదితర సౌకర్యాలు కల్పిస్తారు. కల్పిస్తారు. దరఖాస్తు ఫీజు: రూ. 200/-ఎస్సి , ఎస్టి, పిహెచ్‌సి, ఎక్స్ సర్వీస్‌మెన్‌లకు ఫీజులేదు. **పరీక్షకేంద్రాలు:** హైదరాబాద్, రామగుండం, కరీంనగర్, మంచిర్యాల, పెద్దపల్లితో కలిపి దేశవ్యాప్తంగా మొత్తం 17 కేంద్రాల్లో పరీక్ష నిర్వహిస్తారు.

ఎంపికవిధానం: ఆన్‌లైన్ రాతపరీక్ష, **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా,

దరఖాస్తులప్రారంభతేదీ: ఫిబ్రవరి 15,

దరఖాస్తు ఆఖరుతేదీ: మార్చి14,

వెబ్‌సైట్:www.nationalfertilizers.com

పాఠకులకు సూచన :

ఈ శీర్షికపై మీ అభిప్రాయాలను, సూచనలను తెలియజేయవలసిందిగా కోరుతున్నాం.వివిధ స్థాయిల్లోని కోర్సులు, వృత్తి విద్యలు, ఆయా రంగాలలోని ఉపాధి అవకాశాలు, విద్యార్థుల అధ్యయన ప్రణాళికలు, కొత్త విద్యావిధానాలు, దేశ విదేశాల్లో అందుబాటులో ఉన్న ఉపాధిఅవకాశాలు, వ్యక్తిత్వ వికాసం, సంబంధిత అంశాలపై రచనలు 'కెరీర్' శీర్షికకు పంపండి.

చిరునామా:

ఎడిటర్, వార్త దినపత్రిక 396, లోయర్ ట్యాంక్‌బండ్ హైదరాబాద్-500080.

Email: vaarthacareer@gmail.co

ఐఐఆర్‌ఆర్‌లో..



హైదరాబాద్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రైస్ రిసెర్చ్(ఐఐఆర్ఆర్) లో ఖాళీగాఉన్న వివిధ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదలచేసింది.

విభాగాల వారీగా ఖాళీలు: సీనియర్ రిసెర్చ్ ఫెలో-4, జూనియర్ రిసెర్చ్‌ఫెలో-4, గ్రేడ్2 యంగ్ ప్రొఫెషనల్-3, టెక్నికల్ అసిస్టెంట్ -5, టెక్నికల్ హెల్పర్-2, రిసెర్చ్ అసోసియేట్-1, ఫీల్డ్ అసిస్టెంట్-2, **అర్హత:** సంబంధిత విభాగంలో డిగ్రీ, మాస్టర్ డిగ్రీ లేదా డిప్లొమా ఉత్తీర్ణులై ఉండాలి. **ఎంపికవిధానం:** ఇంటర్వ్యూ ద్వారా,దరఖాస్తు **విధానం:** ఆఫ్‌లైన్ ద్వారా, **ఇంటర్వ్యూ తేదీ:** ఫిబ్రవరి 14, 15,16,18,19. **వెబ్‌సైట్:** www.iirr.org.in

యూనియన్ బ్యాంకులో ఖాళీలు

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో సబార్డినేట్ స్టాఫ్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదలైంది. **పోస్టు:** ఆర్మ్‌డ్ గార్డ్ **అర్హతలు:** పదోతరగతి ఉత్తీర్ణత. ఇంటర్ లేదా ఆపై తరగతులు చదివిన వారు దరఖాస్తు చేసుకోకూడదు. రాష్ట్రభాష తప్పనిసరిగా వచ్చి ఉండాలి. **వయోపరిమితి:** 18నుంచి 25 ఏండ్ల మధ్య ఉండాలి. గరిష్టంగా 45 ఏండ్లు మించరాదు. **ఎంపిక విధానం:** ఆన్‌లైన్ పరీక్ష ఫిజికల్ ఫిట్‌నెస్‌పరీక్ష ద్వారా,**ఆఖరుతేదీ:** ఫిబ్రవరి18 ,

వెబ్‌సైట్: www.unionbankofindia.co.in

ఆర్మీలో జాగ్ ఎంట్రీ స్కీం

ఆర్మీషార్ట్ సర్వీస్ కమిషన్ ద్వారా జాగ్ ఎంట్రీ స్కీమ్ లో ప్రవేశాల కోసం లా గ్రాడ్యుయేట్ల నుంచి దరఖాస్తులను కోరుతుంది. జాగ్ ఎంట్రీ స్కీం-అక్టోబర్ 2019, **ఖాళీలసంఖ్య:** 14, పురుషులు-7,మహిళలు-7, **అర్హత:** 55% మార్కులతో మూడేండ్ల లేదా ఐదేండ్ల ఎల్ఎల్‌బి ఉత్తీర్ణత. బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాలో సభ్య త్వం ఉండాలి.సంస్థ నిబంధనల ప్రకారం నిర్దేశిత శారీరక ప్రమాణాలు ఉండాలి. **వయో పరిమితి:** జులై 1 నాటికి 21 నుంచి 27 ఏండ్ల మధ్య ఉండాలి. **శిక్షణా కాలం:** ఆరునెలలు, **ఎంపికవిధానం** : రాతపరీక్ష, పిఎఫ్‌టి, **దరఖా స్తు విధానం:** ఆన్‌లైన్‌లో **దరఖాస్తు ఆఖరుతేదీ:** ఫిబ్రవరి 14, **వెబ్‌సైట్:** www.indanarmy.nic.in

మహబూబాబాద్ పార్లమెంట్ సీటుపై ఆశావహుల కన్ను

- అవకాశం కోసం ప్రయత్నాలు
- సిట్టింగ్ ఎంపికి పోటీగా మరోఇద్దరు..
- చాపకిందనీరులా పావులు కదుపుతున్న మాజీ ఐఏఎస్
- పోటీలోకి నేను సైతం అంటున్న మాజీ ఎంఎల్ఏ

ప్రభాతవార్త ప్రతినిధి-జయశంకర్ భూపాలపల్లి: పార్లమెంటు ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో రాజకీయాలు ఆసక్తికరంగా మారుతున్నాయి. ఎంపిగా బరిలోకి దిగేందుకు పలువురు ఆసక్తి చూపుతున్న నేపద్యంలో సిట్టింగ్ సభ్యులకు కొంత తలనొప్పి మొదలైందనే చెప్పాలి. ఈసారి ఎలాగైనా బరిలో ఉండాలనే తలంపుతో ఆశావాహులు చాపక్రిందనీరులా చేస్తున్న ప్రయత్నాలు రాజకీయసమీకరణాల మార్పులకు దోహద పడుతున్నాయి. ఎంపి సీటు ఆశిస్తున్న వారు తమ మద్దతుదారులద్వారా విషయాన్ని బహిర్గతం చేసేలా చేస్తున్న ప్రయత్నాలు రాజకీయ ఆధిపత్యాన్ని నిరూపించేదిశగా పయనిస్తున్నాయి.

తెలంగాణలో ఏడు అసెంబ్లీనియోజకవర్గాలతో మిళితమైన ఉన్న మహబూబాబాద్ పార్లమెంట్ స్దానంపై ఈ సారి పలువురు ఆశావహులు కన్నే సారు. ప్రస్తుతం తెరాసా సిట్టింగ్ ఎంపిగా ఉన్న సీతారాం నాయక్‌తో పాటు తెలంగాణరాష్ట్ర డిల్లీ అధికార ప్రతినిధిగా ఉన్నరామచంద్రనాయక్‌లు ఈ సీటుకోసం కాసుకుకూర్చున్నారు. అయితే దాదాపు సిట్టింగ్ ఎంపికే అవకాశం ఉందనే ప్రచారం జరుగుతున్నా ఆయన ఎంపిగా ప్రజా సంబందాలకు దూరంగా ఉంన్నారనే అపవాదును మోస్తున్నారు. ముఖ్యంగా భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గంలో సిట్టింగ్ ఎంపిపై ప్రజల్లో సదాభిప్రాయం లేదనే అభిప్రాయాలు వ్యక్తమౌతున్నాయి. ఈ నేపద్యంలోనే భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గంనుండే ఇటీవలె సిట్టింగ్ ఎంపికి కాకుండా డిల్లీ ప్రతినిధిగా వ్యవహరిస్తున్న రామచంద్రునాయక్‌కు మహబూబాబాద్ ఎంపి టిక్కెట్ ఇవ్వాలనే డిమాండ్‌ను తెరపైకి తెస్తున్నారు. తెలంగాణ ఉధ్యమసమయంలో పని చేసిన నాయకులు ఈతరహా డిమాండ్‌తో ముందుకు రావడం చూస్తే ఎంపి టిక్కెట్‌పై ఇరువురు ముఖ్యనేతలు పోటీపడే పరిస్దితే ఉంటోందనే ప్రచారం జరుగుతోంది. ఎంపిగా సీతారాంనాయక్ భద్రాచలం నియోజకవర్గంపై శీతకన్ను వేసారని ప్రధానంగా ఇక్కడ పార్టీతోగానీ ప్రజలతోగానీ ఆయన పెద్దగా సంబందాలు నెలకొల్పుకోలేకపోయారనే ప్రచారం ఇక్కడ తీవ్రవతరమౌతున్న దశలో ఎంపి సీటుపై మాజీ ఐఏఎస్ అధికారి కూడా దృష్టిసారించడంతో రాజకీయాలు రసవత్తరమైన సన్నివేశానికి చేరుకునేలా కనిపిస్తోంది. ఇప్పటికే రామచంద్రునాయక్ సైతం తన సొంతప్రాంతంతో పాటు భద్రాచలం ములుగు అసెంబ్లీ నియోజకవర్గాలో అభిమానులతో మంతనాలు చేస్తున్నట్లుగా తెలుస్తోంది. భారతదేశంలో మొట్ట మొదటి బంజారా ఐఏఎస్ అధికారి అయిన రామచంద్రునాయక్ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియలో ప్రధానమైన పాత్రను పోషించారు. డిల్లీ ప్రతినిధిగా ఉన్నప్పటికీ ఏజెన్సీ సమస్యలపై ఎవరైనా ఆయన దృష్ఠికి తెస్తే వెంటనే సంబందిత అధికారులతో మాట్లాడి వాటి పరిష్కారం కోసం కృషిచేస్తుంటారు. సమస్య చెప్పగానే వెంకటనే స్పందించే గుణం ఉన్న వ్యక్తిగా ఆయనకు సంబందించి ఇప్పటికే ప్రచారం జరుగుతోంది. డిల్లీ స్దాయిలో ఉన్నప్పట్టికీ అవకాశం ఉన్నప్పుడల్లా భద్రాచలం, భూపాలపల్లి ఏజెన్సీల్లో పర్యటిస్తూ అక్కడ సమస్యలపై, ప్రభుత్వ పథకాల అమలుపై ఆరాతీస్తూ అందుకు అనుగుణంగా వ్యవహారించే ఆయనకు ఈ సారి ఎంపిగా అవకాశం ఇవ్వాలనే డిమాండ్ భూపాలపల్లి జిల్లాలోని వెంకటాపురం వాజేడు మండలాలనుండే ఊపిరిపోసుకుంటున్న పరిస్దితి ఉంది. మరోవైపు రామచంద్రు నాయక్‌సైతం డోర్నకల్ ఇతరత్రా నియో జకవర్గాలో తరచూ పర్యటనలు చేస్తున్న పరిస్ది తులు చూస్తే మహబూబాబాద్ ఎంపి సీటుకు పోటీ ఉందనేది అర్దంఅవుతోంది. అయితే ఈసారి ఆసీటు ఖచ్చితంగా సీతారంనాయక్‌కే అనే సంకేతాలు ఆయన వర్గీయులు ఇస్తూపో తున్నారు. కాగా ఇటీవలె ములుగు మాజీ ఎంఎల్ఏ తానుకూడా ఎంపిగా మహబూబాబాద్ నుండి బరిలోకి దిగేఅవకాశం ఉందనే అభిప్రాయం వ్యక్తపర్చడంతో ఈ సీటుపై ఆశావా హులకన్ను రోజు రోజుకీ పెరుగుతోందనేది స్పష్టమౌతోం ది. అయితే ఈ పరిణామాలు వల్ల త్వరలో జరగ బోయే పార్లమెంట్ ఎన్నికల్లో మహబాబాద్ ఎంపి నియోజకవర్గంలో పార్టీ ప్రముఖులు మద్య భేదాభిప్రాయలు తలెత్తే అవకాశాలు కనిపిస్తున్నాయి. తెలంగాణ ఉధ్యమ సెంటిమెంట్ నేపధ్యంలో ఈ సీటును కైవసం చేసుకున్న తెరాసా ప్రస్తుతం సీటుకోసం పలువురు పోటీ పడుతున్న నేపధ్యంలో అభ్యర్ది ఖరారుపై ఆచితూచి అడుగేయాల్సి న పరిస్దితి నెలకొంది. ఇప్పటికే సిఎం కెసిఆర్ రాష్ట్ర రాజకీయాలను తగ్గించుకొని కేంద్రరాజకీయల్లో చక్రంతిప్పాలనే దిశగా వేస్తున్న అడుగులకు ప్రతీ ఎంపీ సీటు కీలకమే. సాధ్యమైనంత ఎక్కువగా ఎంపిసీట్లు సాధించి కేంద్రంలో బలమైన వాణిని వినిపించడమే కాకుండా ప్రభుత్వఏర్పాటులో సైతం కీలకంగా మారాలనే తలంపు కెసిఆర్‌లో ఉన్న నేపధ్యంలో సీట్ల పంచాయితీలపై ముందుగానే దృష్ఠిపెట్టి వివాదాలు లేకుండా చూడకపోతే భవిష్యత్‌లో కొంత ఇబ్బందికరమైన పరిస్దితలే ఉంటాయనేది నిజం.

గోదావరినది పవిత్రతకు మోక్షమెప్పుడో?

- నదిలోకి మురుగు నీరు కలుస్తున్న వైనం
- ఇబ్బందులు పడుతున్న భక్తులు

ధర్మపురి, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త: దక్షిణ కాశీగా పిలువబడుతున్న ధర్మపురి క్షేత్రంలోని గోదావరి నదిలో మురుగు నీటి కాలువ కలుస్తు ఒడడంతో నదిలో భక్తులు స్నానం ఆచరిం చడంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ధర్మపురి పట్టణం క్షేత్రంతోపాటు తీర్థంగా ఎంతో ప్రసిద్ది గాంచింది. కొద్ది సంవత్సరాల క్రితం నిర్వహించిన పుష్కరాల్లో ధర్మపురి గోదావరినదిలో సుమారు 70 నుండి 80 లక్షల వరకు భక్తులు గోదావరి నదిలో స్నానమాచరించారు. అలాంటి గోదావరినదిలో కొద్ది సంవత్సరాల నుండి మురుగు నీరు కాలువ భక్తులు స్నానమాచరించే స్థలంలోనే కలుస్తుండడంతో నది నీరంతా కలుషితం అవుతుంది. ఎల్లంపెల్లి ప్రాజెక్టు నిర్మాణం వల్ల బ్యాక్ వాటర్ చేరడంతో నీరు పుష్కలంగా ఉంటూ ప్రభావాం లేక స్థిరంగా ఉంటున్నాయి.



గోదావరి నదిలో డ్రైనేజ్ నీరు కలుస్తున్న దృశ్యం

ఒకవైపు నది తీరాన పందుల స్వైర విహారం మరోవైపు డ్రైనేజ్ నీరు గోదావరిలో కలువడం భక్తులకు అసౌకర్యంగా ఉంటుంది. స్థానికంగా గతంలో ప్రతి రోజు స్నానం ఆచరించే వేదబ్రాహ్మణులు, ఇతర భక్తులు గోదావరినదిలో స్నానమా మచరించడం మానేసారు. అలాగే వివిధ ప్రాంతాల నుండి క్షేత్రానికి వచ్చే భక్తులు గోదావరినదికి చేరుకొని కొందరు అతికష్టంమీద స్నానమాచరిస్తుండగా మరికొందరు మొక్కుబడిగా తలపై నీళ్లు చల్లుకొని తిరిగి వెళ్తున్నారు. అలాగే స్థానికుల్లో వెరైనా మరణిస్తే గోదావరి తీరాణ అంత్యక్రియలు నర్వహించిన అనంతరం స్నానమా చరించడం పరీక్షగా మారుతుంది. దేశవిదేశాల్లో ధర్మపురి క్షేత్రానికి ఒక గుర్తింపు ఉండగా కనీసం గోదావరి నదిలో స్నానం ఆచరించే అవకాశం లేకపోవడం బాధాకరం అని స్థానికులతోపాటు క్షేత్రానికి వచ్చే సందర్శకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి రోజు భక్తులు వస్తుండగా గోదావరి తీరాణ, పందుల స్వైర విహారంతో భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. స్థానికులు, ప్రతిపక్ష నాయకులు గోదావరినదిలో మురుగు నీరు చేరే సమస్యను పరిక్షరించాలని కోరుతుండగా ఎట్టకేలకు స్థానిక మున్సిపల్ ద్వారా ప్రతిపాధనలు పంపగా నిధులు మంజూరు అయినప్పటికి టెండర్ ప్రక్రియ కాలయాపనతో పనులు ప్రారంభానికి ఇంకా మోక్షం లభించడం లేదు. ధర్మపురి పట్టణంలో అంతర్గత డ్రైనేజీలు సెంటర్ లైటింగ్ ఏర్పాటు కోసం 25 కోట్లతో ప్రతిపాదనలు పంపగా మున్సిపల్ శాఖ ద్వారా మంజూరు అయ్యాయి. వీటిలో గోదావరి నది డ్రైనేజ్ పరిష్కారం కోసం 3.70 కోట్లు నిధులను కేటాయిస్తుండగా టెండర్ నిర్వహించేందుకు ఆలస్యం కావడంతో పనులు ప్రారంభం కావడం లేదు. ఏదేమైనా పాలకులు, అధికారులు స్పందించి గోదావరినదిలో మురుగు నీటి కాలువ కలవకుండా సమస్యను పరిష్కరించే విధంగా త్వరగా పనులు ప్రారంభించాలని స్థానికులు, క్షేత్రానికి వచ్చే భక్తులు కోరుతున్నారు.

చుక్కలంటుతున్న కలింగర ధర

తాడిపత్రి, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త: మండు వేసవిలో దాహార్తిని తాత్కాలికంగా దూరం చేస్తూ ప్రజలకు కాసింత ఊరటను ఇస్తాయి కలింగరకాయలు. వేసవి వచ్చిందంటే చాలు కలింగరకాయల దుకాణాలు వెలుస్తాయి. ఎటువంటివారినైనా ఆకర్షిస్తాయి. కాని ఈ ఏడాది కలింగరకాయలు వేసవి కంటే ముందుగానే వచ్చాయి. వచ్చిన కాయల ధర సామాన్యునికి అందుబాటులేకుండా పోతోం ది.



విక్రయానికి సిద్ధంగా ఉన్న కలింగ కరకాయలు

తోపుడుబండ్లపై ఎర్రని ఒప్పులు నోరూరిస్తూ చూపరులను ఇట్టే ఆకట్టుకుంటున్నాయి. కలింగర ఒప్పులను చూసిన ప్రతి ఒక్కరు తప్పనిసరిగా తినడానికి సిద్దమవుతారు. కాని దగ్గరకు వెళ్లి కాయలను కొనుగోలు చేద్దామనుకుంటే వాటి ధరలను చూసి జంకుతున్నారు. ఎన్నడూ లేని విధంగా కాయల ధరలు అమాంతంగా పెరిగిపోయాయి. ఎంతో పోషక విలువలు వుండి వేసవిలో కాసింత ఉపశమనాన్ని కలిగిస్తాయనుకున్న కలింగర కాయలను కొనుగోలు చేయలని పరిస్థితి నెలకొంది. ఆయా వ్యాపారుస్తులు కలింగరకాయలను కర్నాటకలోని చింతామణి, మన రాష్ట్రంలో చిత్తూరు జిల్లాలోని మదనపల్లి, కడప జిల్లాలోని కోడూరు, బద్వేలు, రాజంపేట, అనంతపురం జిల్లా పెద్దపప్పూరు మండలంలోని గార్లదిన్నె, కొత్తపల్లి, పుట్లూరు మండలం అర్కటివేములు, ఎ.కొండాపురం తదితర ప్రాంతాల నుండి దిగుమతి చేసుకుంటున్నారు. ఇవి రకాల వారిగా టన్ను 3 వేల నుండి 8 వేల రూపాయల వరకు ధర పలుకుతున్నాయి. వాటిని వ్యాపారస్తులు ఒక్కొక్క కాయ 40 నుండి 100 రూపాయల వరకు విక్రయిస్తున్నారు. మండుటెండలో వెళ్లే పాదచారులు, వాహనదారులు కలింగర బండ్ల వద్ద వాహనాలను నిలిపి వాటిని భుజించి కాస్త సేదతీరుదామనుకున్న వారికి ఒక్కొక్క ఒప్పు 3 రూపాయల నుండి 5 రూపాయల వరకు విక్రయిస్తుండడంతో నివ్వెరపోతున్నారు. కలింగరలో ఎక్కువ నీటి శాతం వుండడంతో తాత్కాలిక ఉపశమనం పొందేందుకు వీలుగా వుంటుంది. అయితే వాటి ధరలు ఆకాశాన్ని అంటుతుండడంతో సామాన్యులు కొనుగోలు చేయలేని పరిస్థితి నెలకొంది.

ఉరవకొండ డ్రైవింగ్ లైసెన్సు మేళా చరిత్ర సృష్టించబోతోంది..

ఉరవకొండ, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త : దేశంలో ఇప్పటివరకు ఎప్పుడూ, ఎక్కడా ఇంత భారీస్థాయి డ్రైవింగ్ లైసెన్సు మేళా జరుగలేదని ఉరవకొండ ఈ విషయంలో చరిత్ర సృష్టించబోతోందని రవాణాశాఖ ఉప కమీషనర్ సుందర్ వడ్డీ పేర్కొన్నారు. రాష్ట్ర శాసన మండలి విప్ పయ్యావుల కేశవ్ ప్రత్యేక చొరవతో పయ్యావుల సేవా సమతి, రవాణాశాఖ సంయుక్తంగా గత ఏడాది నిర్వహించిన మేళాలో ఎల్ఎల్ఆర్‌లు పొందిన వారికి టెస్టులు నిర్వహించి డ్రైవింగ్ లైసెన్సులు జారీ చేయడానికిగాను అనంతపురం జిల్లా ఉరవకొండ పట్టణ శివారు జాతీయ రహదారి పక్కన స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డు చెక్‌పోస్టు సమీపంలో ఏర్పాటు చేసిన భారీ ట్రాక్‌లను మంగళవారం ఆయన గుంతకల్లు ఎంవీఐ మాధవరెడ్డితో కలిసి పరిశీలించారు. విశాలమైన మైదానంలో ద్విచక్రవాహనాలు, నాలుగు చక్రాల వాహనాలు, ఆటోలు, ట్రాక్టర్లతో డ్రైవింగ్ టెస్టులు జరుపడానికి 3 భారీ ట్రాక్‌లను ఏర్పాటు చేయడంపై నిర్వాహకులను అభినందించారు. ఈ సందర్బంగా ఆయన విలేఖరులతో మాట్లాడుతూ గత ఏడాది పయ్యావుల సేవా సమితితో కలిసి రవాణాశాఖ నిర్వహించిన మేళాలో 10,038 మందికి ఎల్ఎల్ఆర్‌లు జారీ చేయడం జరిగిందని వారందరికీ 6వ తేది నుండి డ్రైవింగ్ టెస్టులు పెట్టి లైసెన్సులు జారీ చేయడం జరుగుతుందన్నారు.

జాతీయస్థాయి సైన్స్‌ఫేర్‌కు ఎంపిక

గరిడేపల్లి, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త : సూర్యాపేట జిల్లా, గరిడేపల్లి మండలం వెలిదండ గ్రామంలో గల జడ్‌పిహెచ్‌ఎస్ పాఠశాలకు చెందిన విద్యార్థినీ సైన్స్ ఫేర్‌లోభాగంగా నిర్వహించిన పోటీలో ప్రతిభ కనబరిచినందుకుగాను జాతీయ స్థాయికి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సి.వి.రావు మంగళవారం విలేకర్లకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీనేజ్‌లో బాల, బాలికలకు వచ్చే మొటిమలు, చర్మ సంబంధిత వ్యాధులను నియంత్రించేందుకు సైన్స్ ఉపాధ్యాయులు కళావతి, బుచ్చిరాములు ఆధ్వర్యంలో గుండు సుస్మిత రూపొందించిన సహజ సిద్దమైన హెర్బల్ సోప్‌ను సైన్స్ ఫేర్‌లో ప్రదర్శించినందుకు గాను జాతీయ స్థాయికి ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు.



తాను తయారు చేసిన సబ్బుతో విద్యార్థిని సుస్మిత

జాతీయ స్థాయిలో ఎంపికైనటు వంటి ప్రాజెక్టును ఈ నెల 14,15 తేదీలలో ఢీల్లీలోని ఐఐటి స్కూల్‌లో ప్రదర్శించనున్నట్లు తెలిపారు. జాతీయ స్థాయిలో ఎంపికైనటువంటి వెలిదండ జడ్‌పిహెచ్‌ఎస్ స్కూల్‌ను పాఠశాల ఉపాధ్యా యులు, గ్రామస్థులుప్రత్యేక అభినందలు తెలిపారు.

విధి వంచిస్తే.. పాలకులు నిర్లక్ష్యం చేస్తున్నారు

- ప్రమాదంలో నడుము దెబ్బతినగా మంచానికే పరిమితమైన భర్త
- భార్య నాలుగేళ్లుగా తిరుగుతున్నా మంజూరుకాని రేషన్‌కార్డు
- 1100కు ఫోన్‌చేస్తే లేని ఆస్తులున్నట్లు చెబుతున్న దుస్థితి

ఉరవకొండ, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త: ఊహించని ప్రమాదం ఆ కుటుంబాన్ని వంచించగా జాలి చూపి ఆదుకొంటుందిలే అనుకు న్న ప్రభుత్వం, అధికారులు కాస్త లేనిపోని నిబంధనలతో కనీసం రేషన్‌కార్డు సైతం మంజూరు చేయకుండా నిరుపేద కుటుంబం పట్ల కనికరం చూపకపోవడం విమర్శలకు తావిస్తోం ది. అనంతపురం జిల్లా ఉరవకొండ పట్టణంలోని 1వ వార్డు శాంతినగర్ కొలిమి ప్రాంతంలో నివశిస్తే వడ్డే నాగరాజు దీన గాధను వింటే ఎటువంటి కఠినాత్ముల మనసైనా కరుగకమానదు. వివరాల్లోకి వెళితే.. తాపీ మేస్త్రీ పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకొంటున్న వడ్డే నాగరాజు నాలుగున్నరేళ్ల క్రితం పొట్టచేతబట్టుకొని కర్నాటక రాష్ట్రం బళ్లారికి వెళ్లి అక్కడ ఒక ఇంట్లో సిమెంటు పనిచేస్తూ ప్రమదవశాత్తు మేడపై నుండి కింద పడగా వెన్నుముకకు దెబ్బలు తగిలి నడుంభాగం చొచ్చుబడిపోయింది. దీంతో అతను మంచానికే పరిమితమై ట్రై సైకిల్ సాయంతో జీవన పోరాటం చేస్తున్నాడు.

రెక్కాడితేగాని డొక్కాడని పేద కుటుంబం కావవంతో ప్రధాన పోషకుడు ఇలా కదలలేని స్థితికి చేరుకోగా కట్టుకున్న భార్య లక్ష్మితోపాటు తోడబుట్టిన అన్న ఆంజినేయులు, తల్లి సుంకమ్మలు కూలిపని చేస్తూ కుటుంబాన్ని పోషించుకొంటున్నారు. ఈక్రమంలోనే రేషన్‌కార్డు మంజూరైతే నెలకు 15 కేజీల బియ్యం ఇతరత్రా నిత్యవసరాలు వస్తే కుటుంబానికి కొంత ఊరట కలుగుతుందని వడ్డే నాగరాజు భార్య లక్ష్మి గడిచిన నాలుగేళ్లుగా రేషన్‌కార్డు మంజూరు చేయమని దరఖాస్తు చేసుకొంటుండగా నేటికి కూడా ఆ కుటుంబానికి కార్డు మంజూరు కాలేదు. ఇటీవల 1100కు ఫోన్ చేస్తే రేషన్‌కార్డు మంజూరవుతుందని అధికారుల సూచనలతో ఫోన్ చేస్తే మీకు నాలుగు చక్రాల వాహనం ఉందని నిబంధనల ప్రకారం మీకు రేషన్‌కార్డు మంజూరు కాదని చెప్పడంతో ఆ కుటుంబం ఖంగుతింది. లేని వాహనం ఉందని చెబుతున్నారని మాకు న్యాయం చేయాలని రెవిన్యూ అధికారుల ముందు ఆవేదన వెలిబుచ్చినా వారు తామేమీ చేయలేమని చేతులెత్తేశారు. దీంతో లక్ష్మి గుంతకల్లుకు వెళ్లి తన పరిస్థితిని మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ (ఎంవీఐ)కు వివరించగా వడ్డే నాగరాజు కుటుంబంలో ఎవరికీ నాలుగు చక్రాల వాహనం లేదని నిర్ధారిస్తూ గత నెల 24న ఉత్తర్వులు వెలువరించారు. దీంతో ఆ సర్టిఫికేట్‌ను తీసుకొచ్చి మరొకమారు 1100కు ఫోన్ చేస్తే మీకు ఇంటి స్థలం ఉందని చెబుతూ కార్డు మంజూరు చేయకుండా కష్టాలపాలు చేస్తున్నారు. దివ్యాంగులకు ఇచ్చే సామాజిక భద్రత పింఛన్‌కై దరఖాస్తు చేసుకుంటే రేషన్‌కార్డు లేదన్న కారణంగా పింఛన్ సైతం మంజూరుకాక ఆ కుటుంబం నరకయాతన అనుభవిస్తోంది.

రూ.8 లక్షలు ఖర్చుచేస్తే నాగరాజు నడవగలడు: నడుము భాగం దెబ్బతిని నాలుగేళ్లుగా మంచానికే పరిమితమైన వడ్డే నాగరాజు తిరిగి నడవగలగాలంటే దాదాపు 8 లక్షల రూపాయల మేర ఖర్చు అవుతుందని వైద్యులు చెబుతు న్నారని ఆ కుటుంబం అంటోంది. ప్రమాదం జరిగిన నాటి నుండి ఇప్పటి వరకు దాదాపు 8 లక్షల రూపాయల దాకా అప్పులుచేసి చికిత్సకు ఖర్చు పెట్టామన్నారు. తిరుపతిలోని స్విమ్స్‌లో 3 నెలలకు ఒకసారి ఫిజియోథెరఫీ చికిత్సకు వెళ్లి మూడు నెలలపాటు అక్కడే ఉండి చికిత్స పొందడానికి ఒకసారిగా 80వేల రూపాయల దాకా ఖర్చు అవుతోందని అంటున్నారు. రేషన్‌కార్డు లేకపోవడంతో ఎన్టీఆర్ ఆరోగ్యశ్రీ ద్వారా ఉచిత చికిత్స సైతం పొందలేకపోతున్నామని ప్రభుత్వమో లేక దాతలో ముందుకొచ్చి ఆదుకుంటే మా కుటుంబం వారిని జీవితాంతం గుర్తుంచ ుకొంటుందని అంటున్నారు. ఇప్పటికైనా పాలకుల్లో చలనం వస్తుందో లేదో తెలియదుగాని స్వచ్ఛంధ సంస్థలైనా ఆ కుటుంబంపై కనికరం చూపాల్సి ఉంది.

రాజకీయాల్లోకి 'రాముడు'

న్యూఢిల్లీ: ప్రభాతవార్త: ఫిబ్రవరి 6 రామాయణం సీరియల్‌లో రాముడిగా కోట్లాది మంది ప్రజల మనసును దోచుకున్న అరుణ్ గోవింద్ రాజకీయలోకి రానున్నారు. తర్వాలో ఆయన కాంగ్రెస్‌లో చేరె అవకాశం ఉంది. కాంగ్రెస్‌లో చేరిన తరువాత ఆయన మధ్యప్రదేశ్ లోని ఇన్‌డోర్ లోక్ సభ స్థానానికి ఎంపిగా పోటీ చేయలని భావిస్తూన్నారు. అరుణ్ గోవింద గతంలో రామనాంద్ సాగర్ నిర్మించిన రామాయణంలో శ్రీ రాముడి పాత్రను దరించారు. ఆ పాత్రలో ఆయన ఎంతగానో రాణించారు. దేశం మొత్తం ఆ సీరియల్ కోసం ఎదురు చూసేది.



ఇండోర్‌లోక్ సభ స్థానంలో పట్టు కోసం కాంగ్రెస్ పార్టీకూడా శతవిధాలా ప్రయత్నిస్తోంది. ఇండోర్ లోక్ సభ స్థానం బిజెపికి ఒక కంచుకోట అక్కడ బిజెపి ఎంపి లోక్ సభ స్పీకర్ సుమిత్రా మహా జన్ ఆమ్‌కు ఇంత వరకు ఎదురు లేదు. ఇక్కడి నుంచి కాంగ్రెస్ దాదాపు8 సార్లు పోటీ చేసి ఓడిపోయింది. ఈ సారి గట్టి పోటీ ఇవ్వలన్ని హస్తం చేతలు భవిస్తూన్నారు. ఈ క్రమంలో వారికి రామభాణంలా అరుణ్ గోవిల్ కనిపిస్తూన్నారు. ఎన్నికలో పోటీ చేసే అభ్యర్ధులపై కసరత్తు చేస్తున్నా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అరణ్ గోవిల్ అభ్యర్ధిత్వన్ని కూడా పరిగణలోకి తీసుకుంటున్నట్లు తెలుస్తూంది. అరుణ్ గోవిల్ భార్య ఇండోర్ కు చెందినవారు

తెహ్రీక్ ఉల్ ముజాహిదీన్‌పై ఉన్న చట్టాన్ని సవరించిన కేంద్ర ప్రభుత్వం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6: కాశ్మీర్ విముక్తికోసం పోరాడిన తెహ్రీక్ ఉల్ ముజాహిదీన్ సంస్థ భారత్‌లో ఉగ్రవాదులు నిర్వహిస్తున్నా కార్యకలాపాల్లో పాల్గొంటున్నదని, వీరి సభ్యులు విదేశాల నుండి ఆర్థిక సహాయాన్ని పొందుతున్నారని కేంద్రమంత్రివర్గం జారీ చేసిన నోటిఫికేషన్‌లో పేర్కొంది. కాశ్మీర్ విముక్తి లక్ష్యంగా 1990లో ఏర్పడిన తెహ్రీక్ ఉల్ ముజాహిదీన్ సంస్థ ఉగ్రవాద చర్యలను కొనసాగిస్తున్నదని మంత్రివర్గం చెప్పింది. సంస్థపై 1967లో విధించిన క్లాజ్ (ఎ) సబ్ సెక్షన్ (1) సెక్షన్ 35 చట్టాన్ని సంస్థ చట్టవిరుద్ధంగా నిర్వహిస్తున కార్యకలాపాలను దృష్టిలో పెట్టుకుని కేంద్ర ప్రభుత్వం ఆ చట్టాన్ని సవరిస్తున్నట్లు చెప్పింది. చట్టం మొదటి షెడ్యూల్ చెప్పిన ప్రకారం వరుస క్రమంలో ఉన్న 40 నెంబర్‌ను



41గా తెహ్రీక్ ఉల్ ముజాహిదీన్‌ను మారుస్తున్నట్లు మంత్రివర్గం చెప్పింది. హిజ్బుల్ ఉల్ ముజాహిదీన్, లష్కరే తోయిబాలు చేస్తున్న గ్రేనేడ్ దాడులు, ఆయుధాలతో చేస్తున్న ఆకస్మిక దాడులకు తెహ్రీక్ ఉల్ ముజాహిదీన్ సంస్థ ఇస్తున్న మద్దతుకు సవరించి చట్టప్రకారం ఇచ్చిన నెంబర్‌తో అడ్డుకట్టపడుతుందన్నారు. గతంలో జరిగిన ఆర్థిక, రవాణాల మద్దతును కూడా నిలువరిస్తుందని నోటిఫికేషన్ పేర్కొంది. ఉగ్రవాద సంస్థలతో చేరి ఉగ్రవాదాన్ని ప్రోత్సహించిందన్నారు. అంతేగాక భారత్‌లో యువకులను టెర్రరిస్టు గ్రూపుల్లో చేర్పించి వారిని తప్పుదోవ పట్టించిందన్నారు. ఉగ్రవాద చర్యల్లో ప్రధాన పాత్ర పోషించిన తెహ్రీక్ ఉల్ ముజాహిదీన్ సంస్థపై గతంలో జమ్మూకాశ్మీర్ పోలీసులు చాలా కేసులు నమోదు చేశారని, ఈ కేడర్‌కు సంబంధించిన వారిని చాలా మందిని అరెస్టు చేశారని నోటిఫికేషన్ వివరించింది.

కుంభమేళాలో చెత్త వేస్తే గరమ్ చాయ్ ఫ్రీ!

ప్రయాగ ఫిబ్రవరి 6 కుంభమేళాలో కూడా జోరుగా స్వచ్ఛభారత్ కొనసాగుతుంది. నిత్యం వేలాది భక్తులు ఈ ఉత్సవానికి తరలి వస్తున్నారు. ఇంత మంది రావటం వల్ల అక్కడ పేద్ద ఎత్తున ఎక్కడి అక్కడ చేత్త పేర్కుపోత్తుంది. ఆ సమస్యను పరిష్కరించడానికి అధికారులు ఒక వెరైటి స్టాల్ ఎర్పటుచేశారు. ఆ స్టాల్‌లో అందరికి టీ ఫ్రీగా. టీఫ్రీగా కావలంటే అక్కడ ఎర్పటుచేసిన ఒక పెద్ద చేత్త మిషన్‌లో ఏరుకోచ్చా వెయాలి. అలా వెసిన తరువాత టీ మిషన్ లో నుంచి ఫ్రీ టీ వస్తుంది. ఈ విధంగా చేత్త శుభ్రముఅవుతుంది. టీ కూడా ఫ్రీగా దొరుకుతుంది. ఈ స్టాల్‌కి ప్రతి రోజు 1500 మంది చేత్తను తీసుకోచి ఫ్రీ టీ పొందుతున్నారు. కుంభమేలాల్లో పెర్కుపొత్తున్న చేత్తనే కాకుండా రోడ్లుమీద పడివున్న చేత్త కూడా స్వేకరించి శుభ్రము చేస్తున్నారు. ఈ కొత్త ప్రయోగం వల్ల చుట్టు పక్కల ప్రాంతం అంతా ఎలాటి చేత్త చేధారం లేక ఎంతో పరిశుభ్రముగా మారిపోత్తుంది. ఇది ఇల ఉండగా యుపిసియం యోగి ఆదిత్యనాథ్ తన కేబినెట్ సభ్యులతో కలసి వచ్చి కుంభామేలాలో పవిత్ర స్నానం ఆచరించారు.



కుంభమేళాలో పవిత్ర స్నాన్నం చేస్తున్న యుపి ముఖ్య మంత్రి, ఆయన సహచరులు

ధచెయ్యని నేరం ఒప్పు కుంటే చిక్కులే!

న్యూజేర్జి ఫిబ్రవరి 6 అక్క వ్యభిచారం చేస్తోందని .. చెల్లెలివి కూడా వ్యభిచారిణిగా గుర్తించి.. శిక్షించిన విచిత్ర సంఘటన ఇది. మనదగ్గర అయితే అక్క పడుపు వ ృత్తిని ఎంచుకుంటే, ఆమె చెల్లెల్లిని కూడా. అనుమానించి, అవమానించడం పెద్ద విషయమేమీ కాదు. అయితే ఈ సంఘటన జరిగింది ఇక్కడ కాదు. అమెరికాలో, అమెరికాలోని న్యూజెర్సీ పాటర్సన్‌లో జాక్లీన్ హ్యుమినీ అనే యువతికి ఆ ఏరియా మున్సిపల్ ఆఫీస్ నుంచి నోటీసులు వచ్చాయి. ఫ్లోరిడాలో టీచింగ్ కోర్సు చదువుతున్న ఆమె,, వ్యభిచారం చేస్తోందంటూ.. అందుకు గాను 330 డాలర్లు(దాదాపు 24 వేల రూపాయలు) చెల్లించాలని వాటి ఉద్ధేశం, టీచింగ్ కోర్సు చేస్తున్న తనకు ఇలాంటి నోటీసులు రివడంతో షాక్‌కు గురైన ఆమె.. వెంటనే సంబంధిత అధిరారులకు ఫోన్ చేసింది.

అయితే అధికారులు, జరిగిన తప్పుకు క్షమించమని కోరుతూనే ఈ సారికి జరిమానా చెల్టించేయండంటూ కోరారు. దాంతో ఏం చేయాలో తెలియని అయోమయంలో చిక్కులు ఎందుకు కొనితెచ్చుకోవడమని ఆ జరామానా కట్టింది. సదరు యువతి, అయితే అదే ఆమె చేసిన పొరపాటుగా మారింది. అప్పటి నుంచి ఆమెను వ్యభిచారిణిగా రికార్డుల్లో పేరు నమోదుచేసిన పోలీసులు.. ఆమెకు నోటీసులు పంపడం మొదలెట్టారు. దాంతో అవాక్కయింది. జాక్లీన్ అక్క వ్యభిచారం చేస్తోంది. న్యూజెర్సిలోని చాలా ఏరియాల్లో వ్యభిచారిణిగా పట్టుబడింది కూడా రాంతో ఆమె చెల్లెల్లిని కూడా వ్యభిచారిణిగా గుర్తించి.. నోటీసులు జారీ చేశారు. అధికారులు, వాటిని సీరియస్‌గా తీసుకుని, మున్సిపల్ ఆఫీసుకు ఫిర్యాదు చేసి ఉంటే పరిస్థితి వేరుగా ఉండేది. కానీ జరిమానా కట్టడంతో వ్యభిచారిణి ముద్ర వేసేశారు. అధికారులు. జాక్లీన్ న్యాయస్థానాన్ని ఆశ్రయించడంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది.

జిశాట్ 31 ప్రయోగ విజయంతో ఇస్రోలో ఇనుమడించిన ఉత్సాహం

❖ షార్‌లోనూ ఆనందోత్సాహాలు

❖ ఫ్రెంచిగయానాలో ఆకట్టుకున్న షార్ డైరక్టర్ ప్రసంగం



భారతీయ సమాచార ఉపగ్రహం జిశాట్ 31 -(ఇన్‌సెట్) ఫ్రెంచి గయానా అంతరిక్ష కేంద్రం నుంచి మాట్లాడుతున్న షార్ డైరెక్టర్ ఎస్ పాండ్యన్

శ్రీహరికోట (తడ), ఫిబ్రవరి 6, ప్రభాతవార్త: భారత అంతరిక్ష పరిశోధనలో విజయాలు కొత్తకాకపోయినప్పటికీ వరుస ఉపగ్రహ ప్రయోగాలు శాస్త్రవేత్తల ఆనందాన్ని రెట్టింపు చేస్తున్నాయి. శ్రీహరికోట అంతరిక్ష కేంద్రం నుంచి పదేపదే రాకెట్ ప్రయోగాలతో స్వదేశీ, విదేశీ ప్రయోగాలు చేపడుతున్న ఇస్రో శాస్త్రవేత్తలు ప్రస్తుతం ఫ్రెంచిగయానాలోని కౌరు అంతరిక్షకేంద్రంనుంచికూడా మన ఉపగ్రహాలను అంతరిక్ష కక్ష్యలోకి చేరుస్తున్నారు. బుధవారం తెల్లవారుఝామున 2.21 గంటలకు ఫ్రెంచిగయానాలోని ఏరియన్ అంతరిక్ష పరిశోధన సంస్థకు చెందిన ఏరియన్ 5 (విఎ 247) రాకెట్ ద్వారా మన దేశీయ ఉపగ్రహం జిశాట్ 31ని విజయవంతంగా ప్రయోగించారు. ఫ్రెంచి శాస్త్రవేత్తలతో భారత అంతరిక్ష పరిశోధన సంస్థ అనుబంధం ఆనాటిది కాదని ఈ ప్రయోగాన్ని పర్యవేక్షించిన షార్ డైరెక్టర్ ఎస్ పాండ్యన్ పేర్కొన్నారు. 1981లోనే భారత శాస్త్రవేత్తలో ప్రయోగాత్మకంగా రూపొందించిన ఆపిల్ ఉపగ్రహాన్ని ఏరియన్ రాకెట్లద్వారానే ప్రయోగించామని గుర్తు చేశారు. అప్పట్లో ఏరియన్ ఫ్లైట్ ఎల్03 రాకెట్ ద్వారా మన ఆపిల్ ఉపగ్రహాన్ని ఇస్రో ప్రయోగించింది. అనంతరం ఏరియన్ అంతరిక్ష పరిశోధన సంస్థతో భారత అంతరిక్ష పరిశోధన సంస్థ 21 ఉపగ్రహాల ప్రయోగానికి ఒప్పందం కుదుర్చుకుంది. ఇందులో భాగంగా బుధవారం తెల్లవారుఝామున ప్రయోగించిన జిశాట్ 31 ఉపగ్రహం 23వదిగా శాస్త్రవేత్తలు తెలిపారు. మరో ఉపగ్రహం జిశాట్ 30ని ఏరియన్ 5 రాకెట్‌ద్వారా ఈ ఏడాది జూన్, జూలై నెలల్లో ప్రయోగించే అవకాశం ఉన్నట్లు షార్ డైరెక్టర్ ఎస్ పాండ్యన్ పేర్కొన్నారు. ఇదిలావుంటే ఇస్రో ఉపగ్రహం జిశాట్ 31తో పాటు ఏరియన్ 5 రాకెట్ ద్వారా సౌదీ అంతరిక్ష పరిశోధన సంస్థకు చెందిన 6495 కిలోల బరువు ఉన్న హెల్లాస్ శాట్ 4 ఉపగ్రహాన్ని కూడా ప్రయోగించారు. దీనితో కౌరు అంతరిక్ష కేంద్రంలో ఫ్రెంచ్, సౌదీ, భారత శాస్త్రవేత్తల కలయిక విజయం, తర్వాత కరతాళ ధ్వనులు మిన్నంటాయి. ఈ దృశ్యాలను దూరదర్శన్ ప్రసారం చేసింది. మూడు దేశాల అంతరిక్ష శాస్త్రవేత్తలు రాకెట్ ప్రయోగ విజయం తర్వాత కౌరు అంతరిక్ష కేంద్రంలో సందడి చేశారు. కళాశాల విద్యార్థుల్లాగా ఒకరినొకరు అభినందనలతో ముంచెత్తారు. షార్ డైరెక్టర్ ఎస్ పాండ్యన్ ఈ సందర్భంగా సహచర ఇస్రో శాస్త్రవేత్తలతో ఆనందాన్ని పంచుకోవడంతో పాటు ఈ ఏడాది సక్సెస్‌ఫుల్‌గా భారత మూడవ ఉపగ్రహాన్ని కక్ష్యలోకి ప్రవేశపెట్టినట్లు చెప్పారు. గత నెల 24న షార్ నుంచి పిఎస్‌ఎల్‌వి సి-44 రాకెట్ ద్వారా రెండు ఉపగ్రహాలను అంతరిక్షంలోకి ప్రవేశపెట్టిన ఘటన ఆయన గుర్తు చేశారు. సౌదీ జియోస్టేషనరి శాటిలైట్ ప్రయోగంలో పాలుపంచుకున్న సౌదీ శాస్త్రవేత్తలను కూడా ఆయన ఈ సందర్భంగా అభినందించారు. 50 ఏళ్లపాటు ఫ్రెంచి శాస్త్రవేత్తలతో భారత శాస్త్రవేత్తలకు అనుబంధం ఉందని పాండ్యన్ పేర్కొన్నారు. ఇదిలావుంటే ఫ్రెంచిగయానా నుంచి ఏరియన్ 5 రాకెట్లు ప్రయోగించడం 103వ సారిగా అక్కడి శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. యుఆర్‌రావు శాటిలైట్ సెంటర్ డైరెక్టర్ పి కున్హికృష్ణన్ ఆధ్వర్యంలో జిశాట్ 31 ఉపగ్రహం నిర్మించగా, వి రామనాథన్ ప్రాజెక్టు డైరెక్టర్‌గా వ్యవహరించారు. షార్ డైరెక్టర్ ఎస్ పాండ్యన్‌తో పాటు పలువురు ఇస్రో శాస్త్రవేత్తలు కౌరు అంతరిక్ష కేంద్రానికి వెళ్లి ఉపగ్రహ సన్నాహాల్లో పాల్గొన్నారు.

రేపటి నుంచి 11 ప్రాంతాల్లో శ్రీనివాస కల్యాణాలు



తిరుమల, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త ప్రతినిధి: నిత్యకల్యాణం పచ్చతోరణంగా విరాజిల్లుతున్న ఏడు కొండల శ్రీవేంకటేశ్వరునికి తిరుమలలో నిత్యం నిర్వహించే కల్యాణోత్సవం తరహాలో టిటిడి శ్రీనివాసకల్యాణం ప్రాజెక్టు ఆధ్వర్యంలో 2019 ఫిబ్రవరి 8వతేదీ నుంచి 20వతేదీ వరకు మొత్తం 11ప్రాంతాల్లో పశ్చిమగోదావరి, తూర్పు గోదావరి,నెల్లూరుజిల్లాలోని అనేక ప్రాంతాల్లో శ్రీనివాసకల్యాణాలు నిర్వహిస్తోంది. ఈ మేరకు ఆయా ప్రాంతాల్లో స్థానికుల సహకారంతో టిటిడి శ్రీనివాసునికల్యాణాలను అంగరంగవైభవంగా నిర్వహించనున్నట్లు కల్యాణోత్సవం ప్రాజెక్టు తెలిపింది.

పశ్చిమ గోదావరి జిల్లాలో

ఫిబ్రవరి 8వ తేదీ శుక్రవారం కుక్కునూరు మండలం బనగాలగూడెం గ్రామంలోని శ్రీ సీతారామ చంద్రస్వామివారి ఆలయ ప్రాంగణంలో సాయంత్రం 6 గంటలకు శ్రీనివాసకల్యాణం జరుగుతుంది. 9వ తేదీ బుట్టయ్యగూడెం గుర్రప్పగూడెం గ్రామంలో గల శ్రీకోదండ రామాలయంలో సాయంత్రం 6 గంటలకు కల్యాణం ప్రారంభమవుతుంది. 10వ తేదీ జంగారెడ్డిగూడెం మండలం పెద్దకప్పగూడెం గ్రామంలో శ్రీకోదండ రామాలయంలో శ్రీనివాసకల్యాణం జరుగుతుంది. 11న టి.నరసాపురం మండలం రుద్రరాజుకోట గూడెంగ్రామంలో శ్రీకోదండ రామాలయంలో, 12న కామవరపుకోట మండలం శ్రీకోదండరామనగర్ గ్రామంలో శ్రీకోదండ రామాలయంలో సాయంత్రం 6 గంటలకు శ్రీనివాసకల్యాణాలు జరుగుతాయి.

తూర్పు గోదావరి జిల్లాలో

ఫిబ్రవరి 15న రాజవోమంగా మండలం రేవటిపాళ్యం గ్రామంలోని శ్రీగంగాలమ్మ తల్లి ఆలయ పరిసరాల్లో సాయంత్రం 6 గంటలకు శ్రీనివాసకల్యాణం జరుగుతుంది. 16న అడ్డతీగల మండలం వేటమమ్మిడి గ్రామంలోని శ్రీరేణుక ఎల్లమ్మ తల్లి ఆలయంలో, 17న దేవీపట్నం మండలం రాయవరం గ్రామంలోని శ్రీరామాలయంలో, 18న కూనవరం మండలం టెక్కలబోరు గ్రామంలోని శ్రీ అయ్యప్పస్వామి వారి ఆలయంలో సాయంత్రం 6 గంటలకు శ్రీనివాసకల్యాణం జరుగుతుంది. 19న యాటపాక మండలం లక్ష్మీపురం గ్రామంలోని శ్రీ అభయాంజనేయస్వామి ఆలయంలో సాయంత్రం 6 గంటలకు స్వామివారి కల్యాణం ప్రారంభం కానుంది.

నెల్లూరు జిల్లాలో

ఫిబ్రవరి 20న కొడవలూరు మండలం కమ్మపాళ్యం గ్రామంలోని శ్రీమహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో సాయంత్రం 6 గంటలకు శ్రీవారి కల్యాణం నిర్వహించనున్నారు. శ్రీవారి వైభవాన్ని నలుదిశలా వ్యాప్తిచేసేందుకు టిటిడి దేశ, విదేశాలతోపాటు రాష్ట్రంలోని పలుప్రాంతాల్లో స్వామివారి కల్యాణోత్సవాలు నిర్వహిస్తోంది.

నేటినుండి కాంగ్రెస్ పార్టీ దరఖాస్తుల స్వీకరణ

ప్రారంభించనున్న పిసిసి అధ్యక్షుడు రఘువీరా

విజయవాడ, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్రంలో ఎన్నికల కోలాహలం మొదలైంది. ఇప్పటివరకు ప్రత్యేక హోదాకోసం రగిలిన ఉద్యమాలతో వేడెక్కిన రాష్ట్రంలో ఇక పార్టీటికెట్లకోసం దరఖాస్తులను కాంగ్రెస్ పార్టీ గురువారం ప్రారంభించనుంది. ఏపి కాంగ్రెస్ పార్టీ నుండి శాసనసభ, లోక్‌సభలకు 2019లో పోటీ చేయాలనుకునే ఆశావహుల నుండి ఈనెల 7నుండి 10వరకు దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం కానుంది. మొదటిరోజైన గురువారం ఏపిసిసి అధ్యక్షులు డా ఎన్ రఘువీరారెడ్డి అనంతపురం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఉదయం కళ్యాణదుర్గం శాసనసభ నుండి పార్టీ టికెట్ కోరుతూ తన తొలి దరఖాస్తును సమర్పించనున్నారు. గతంలో 2009 నుండి 2014 వరకు కళ్యాణదుర్గం నుండి శాసనసభకు ప్రాతినిధ్యం వహించిన రఘువీరా 2014లో పెనుగొండనుండి పోటీచేశారు. పార్టీశ్రేణుల కోరికమేరకు రఘువీరా కళ్యాణదుర్గంనుండే పోటీచేయనున్నారు.

రథసప్తమికి ఏడుకొండలు ముస్తాబు



తిరుమలలో తనిఖీలు నిర్వహిస్తున్న జెఇవో శ్రీనివాసరాజు

తిరుమల, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త ప్రతినిధి: తిరుమలలో 12వ తేదీ మంగళవారం సూర్యజయంతిని పురస్కరించుకుని ఒకేరోజు ఏడు వాహనాలపై మలయప్పస్వామి భక్తులకు దర్శనమివ్వనున్నారు. 12వ తేదీ తెల్లవారుజామున 5.30గంటల నుంచి రాత్రి 7గంటలవరకు వివిధ వాహనాలపై శ్రీవేంకటేశ్వరుడు భక్తులను కటాక్షించనున్నారు. ఇందుకోసం కలియుగవైకుంఠంగా తిరుమలకొండలు విరాజిల్లుతున్నాయి. ఎటుచూసినా రంగురంగుల పందిళ్ళు, భక్తులకు గ్యాలరీలు, షెడ్డులు నిర్మాణం జరిగాయి. తిరుమలకు విచ్చేసే లక్షలాదిమంది భక్తులకు సంతృప్తికర సేవలందించేందుకు టిటిడి పటిష్ట ఏర్పాట్లుచేసింది. ఎక్కడా చిన్నపాటి లోటుపాటు లేకుండా ఆలయ మాఢవీధులు ప్రాంతాల్లో ప్రత్యేకషెడ్లు ఏర్పాటుచేసి, వానకు,చలికి భక్తులు ఇబ్బంది పడకుండా చుట్టూ పరదాలతో నిర్మించారు. దీనివల్ల చలికి కూడా భక్తులు ఇబ్బందిపడకుండా చర్యలు తీసుకున్నారు. గత ఏడాది ఎదురైన అనుభవాలను దృష్టిలో వుంచుకుని టిటిడి ఈ ఏడాది అదనపు సౌకర్యాలు కల్పించింది. కొండకు వచ్చిన సామాన్యభక్తులు సంతోషంగా శ్రీవారి దర్శనంతోబాటు వాహనసేవల వీక్షణకు అన్ని ఏర్పాట్లుచేశారు. ఈ ఏర్పాట్లను తిరుమల జెఇవో కెఎస్ శ్రీనివాసరాజు స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. 12వతేదీ నిరంతరాయంగా ఉదయం నుంచి రాత్రి వరకు భక్తులకు అన్నప్రసాదాలు, టీ, మజ్జిగ, పాలు పంపిణీచేస్తారు. ఈ సందర్భంగా రథసప్తమిన అన్ని ఆర్జితసేవలు, ప్రత్యేక దర్శనాలు రద్దుచేశారు. అదనంగా భక్తులకు సేవలందించేందుకు 300మంది సిబ్బందిని అదనంగా డిప్యూటేషన్‌పై తీసుకువస్తున్నారు. ఈ ఏర్పాట్లను బుధవారం తిరుమల జెఇవో కెఎస్ శ్రీనివాసరాజు పరిశీలించారు.

రాష్ట్ర ప్రభుత్వం సాధించిన అవార్డుల గ్యాలరీని ప్రారంభించిన సిఎం

సచివాలయం, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త: ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో అమలుచేసినందుకుగాను పలుశాఖలకు కేంద్ర ప్రభుత్వం నుంచి అవార్డులు లభించాయి. ఈ అవార్డులను సందర్శన నిమిత్తం శాసనసభ ఆవరణలో బుధవారం అధికారులు ప్రదర్శనశాలలను ఏర్పాటుచేశారు. ప్రదర్శన శాలను శాసన సభ విరామ సమయంలో సిఎం చంద్రబాబు సభాపతి కోడెల శివప్రాద్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఎం మ్లాటాడుతూ ప్రభుత్వం వివిధ ాఖలలో మెరుగైన సేవలు అందించినందుకుగానూ 650కిపైగా కేంద ప్రభుత్వంతోపాటు వివిధ సంస్థలు అవార్డులు అందించాయని వివరించారు. అవార్డులు సాధించిన వివిధశాఖల అధికారులను సిఎం అభినందించారు. ముఖ్యంగా పంచాయితీరాజ్ గ్రామీణశాఖలకు పెద్దమెత్తంలో అవార్డులు అందడం గర్వకారణమన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలతోపాటుఏపి ప్రభుత్వం పేదల సంక్షేమానికి వినూత్న పథకాలు ప్రవేశపెట్టి మెరుగైన సేవలు అందించడంలో దేశంలో ప్రథమ స్థానంలో ఉందని చెప్పారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని అనుసంధానం చేస్తూ పథకాల అమలును ఎప్పటికప్పుడు తెలుకుంటున్నట్టు తెలిపారు. వైద్య ఆరోగ్యశాఖద్వారా మెరుగైన వైద్యసేవలు అందిస్తూ గ్రామీణ ప్రాంతాలలో వైద్యులు పేదలకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నట్టు తెలిపారు.

11, 12న ప్రొటోకాల్ ప్రముఖులకే విఐపి దర్శనం

తిరుమల శ్రీవారి ఆలయంలో ఈనెల 12వతేదీ రథసప్తమి పర్వదినం సందర భంగా 11,12తేదీల్లో రెండురోజులు ప్రొటోకాల్ పరిధిలోని ప్రముఖులకే విఐపి బ్రేక్‌దర్శనం కల్పిస్తున ్నట్లు టిటిడి ప్రకటించింది. ప్రత్యేక ప్రవేశదర్శనాలను టిటిడి రద్దుచేసింది. 12వతేదీ ఆలయంలో నిర్వహించే ఆర్జితసేవలను రద్దుచేసింది. సుప్రభాతం, తోమాల,అర్చన ఏకాంతంగా నిర్వహిస్తారు.

శ్రీవారి సర్వదర్శనానికి 10 గంటలు

తిరుమలలో భక్తులు మోస్తరుగా వుండటంతో శ్రీవారి సర్వదర్శనానికి 10గంటలు సమయం కేటాయిస్తున్నారు. బుధవారం ఉదయం నుంచి తిరుమలలో కేవలం క్యాకాంప్లెక్స్‌కు భక్తులు పరిమితమయ్యారు. సాయంత్రానికి వైకుంఠం-2లో 12 కంపార్టుమెంట్‌లో భక్తులు వున్నారు. సాయంత్రం వరకు 41వేల మంది భక్తులు మహాలఘులో స్వామివారిని దర్శించుకున్నారు.

కౌలు రైతులకే పంట పెట్టుబడి సాయం అందించాలి

● ప్రత్యేక మంత్రిత్వశాఖను ఏర్పాటుచేయాలి

● రౌండ్ టేబుల్ సమావేశం డిమాండ్



బుధవారం ఏలూరులో మాట్లాడుతున్న కౌలు రైతుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జమలయ్య

ఏలూరు, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించిన సాగు పెట్టుబడి సాయం వాస్తవ సాగుదారులైన కౌలు రైతులకే ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.జమలయ్య డిమాండ్ చేసారు. ఏలూరు పవర్‌పేటలోని అన్నే భవనంలో బుధవారం "కౌలు రైతుల మ్యానిఫెస్టో" అనే అంశంపై ఆంధ్రప్రదేవ్ కౌలు రైతుల సంఘం ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. సంఘం జిల్లా కన్వీనరు జుజ్జవరపు శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. సమావేశంలో ప్రవేశపెట్టిన కౌలు రైతుల మ్యానిఫెస్టోను ఏకగ్రీవంగా ఆమోదించారు. వివిధ రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు, దళిత, బిసి సంఘాల నాయకులు పాల్గొని మాట్లాడారు. ముఖ్య అతిధిగా విచ్చేసిన పి.జమలయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో 32 లక్షల మంది కౌలు రైతులు ఉన్నారని చెప్పారు. 70 శాతం భూములను వీరే సాగుచేస్తున్నారన్నారు. దళితులు, బిసిలు, అగ్ర వర్ణాల్లోని పేదలే కౌలు రైతులకు ఉన్నారన్నారు. 2011 భూ అధీకృత సాగుదారు చట్టం ఉన్నా ప్రభుత్వాలు చిత్తశుద్ధితో అమలు చేయడంలేదని విమర్శించారు. రానున్న ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు తమ ఎన్నికల మ్యానిఫెస్టోల్లో కౌలు రైతుల డిమాండ్లను చేర్చాలని వాటి అమలుకు కృషిచేయాలని కోరారు. ఇటీవల ప్రకటించిన కేంద్ర,రాష్ట్ర ఓటాన్ అకౌంట్ బడ్జెట్లలో పెట్టుబడి సాయం పథకాలను ప్రభుత్వాలు ప్రకటించాయని వీటిని కౌలు రైతులకు ఏ విధంగా అమలు చేస్తారో స్పష్టమైన విధానం ప్రకటించలేదన్నారు. పిఎం కిసాన్ సమ్మాన్ నిధి పథకం, అన్నదాత సుఖీభవ పథకం అమలు విధివిధానాలను ప్రకటించి వాస్తవ సాగుదారులకే అమలు చేయాలని కోరారు. కేంద్రం ప్రకటించిన 5 ఎకరాల లోపు రైతులకు రూ.6 వేలు, రాష్ట్రం ప్రకటించిన ఎకరాకు రూ.2500 లు పెట్టుబడి సాయం ఏ మూలకు చాలదన్నారు. కౌలు రైతులకు కౌలుతో కలుపుకుని పెట్టుబడి సాయం ఎకరాకు రూ.20 వేలు ఇవ్వాలని డిమాండ్ చేసారు. కౌలు రైతుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ శాఖ ద్వారా ప్రత్యేక ప్రభుత్వం యంత్రాంగాన్ని ఏర్పాటు చేసి 2011 భూ అధీకృత సాగుదారు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని కోరారు. లేనిపక్షంలో ఉద్యమానికి సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు. ఇంకా ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం (బికెయంయు) జిల్లా కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు, ఆలిండియా దళిత రైట్స్ ఫోరమ్ నాయకురాలు ఆర్.మణిసింగ్, బిసి జనసభ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఉక్కుసూరి గోపాలకృష్ణ, ఎస్‌సి,ఎస్‌టి విజిలెన్స్ మూవ్‌మెంట్ నాయకులు మేతర అజయ్‌బాబు, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి పి.వి.రామకృష్ణ, బిసి యువజన సంఘం అధ్యక్షులు మల్లిపూడి రాజు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు గుత్తికొండ వెంకట కృష్ణారావు, జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ మాట్లాడారు. కౌలు రైతులకు ఇచ్చిన రుణాలను పూర్తిగా మాఫీ చేసి తిరిగి రుణాలు ఇవ్వాలని కోరారు. వ్యవసాయ సబ్సిడీలు కౌలు రైతులకు అందించి ఆదుకోవాలని కోరారు. 50 సంవత్సరాలు దాటిన కౌలు రైతులకు నెలకు రూ.5 వేలు పింఛను ఇవ్వాలన్నారు. కౌలు రైతులందరికీ గుర్తింపు కార్డులు అందించి సంక్షేమ పథకాలు అమలు చేయాలన్నారు. కౌలు రైతుల పోరాటాలకు సంఘీభావం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మద్దుల రామకృష్ణ, గవ్వాల కృష్ణమూర్తి, కొల్లు రాంబాబు, కుడిపూడి వెంకట్రావు, వీరవల్లి వీరభద్రం, పల్లపోతు రెడ్డియ్య, బండి రత్తయ్య, చింతపల్లి పాటియ్య, గవ్వల నాగముసేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

బిజెపి ఎమ్మెల్సీల తీరుపై అధికారపక్షం మండిపాటు

వెలగపూడి సచివాలయం, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త: గవర్నర్ ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే కార్యక్రమంలో భాగంగా మండలిలో జరిగిన చర్చ సందర్భంగా బిజెపి ఎమ్మెల్సీల తీరుపై అధికారపక్షం సభ్యులు మండిపడ్డారు .తెలుగు వారై ఉండి రాష్ట్రానికి అన్యాయం జరుగుతున్నా కేంద్రాన్ని ప్రశ్నించలేక పోగా.. మర్ధించుకోవడంపై ఎమ్మెల్సీ రాజేంద్రప్రసాద్ మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి గొప్పగా చెప్పుకుంటున్న సభ్యులు రాఫెల్ కుంభకోణం విషయం మర్చిపోయి మాట్లాడటం సరికాదన్నారు. బిజెపి ఎమ్మెల్సీ నరశింహారావు సిఎం చంద్రబాబుపై చేసిన వాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్టు రాజేంద్రప్రసాద్ అన్నారు. కొత్తగా ఏర్పడిన రాష్ట్రానికి దిక్సుచిగా ఉన్న చంద్రబాబును వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు అభినందిస్తుంటే, వివిధ దేశాల అధ్యక్షులుసైతం ఆదర్శంగా తీసుకుంటుంటే బిజెపి ఎమ్మెల్సీలుమాత్రం విమర్శించడంపై రాష్ట్ర ప్రజలు ఆగ్రహంగా ఉన్నారన్నారు. మహిళా సంక్షేమంకోసం పసుపు కుంకుమ, యువత సంక్షేమంకోసం నిరుద్యోగ భృతి, రైతు సంక్షేమం కోసం రుణమాఫీ, వివిధ రకాల పింఛన్లు అమలు చేస్తుంటే... బిజెపి పథకాలు అమలు చేసున్నారంటూ ప్రచారం చేయడం సరికాదన్నారు.

మాఫీల మాయాజాలంలో రైతులు బలి: ఎమ్మెల్సీ సోము

మాఫీల మాయాజాలంలో రైతులు బలవుతున్నారని బిజెపి ఎమ్మెల్సీ సోము వీర్రాజు ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఎన్నికల హామీలలో భాగంగా ఇచ్చిన రుణ మాఫీ అమలు సక్రమంగా కాలేదని చెప్పిన మాటలకు, చెప్పిన రుణమాఫీకి పొంతనేలేదని మండలిలో విమర్శించారు. ఎందరో అక్కాచెల్లెళ్లకు బంగారం రుణమాఫీ చేస్తున్నట్టు ఆశచూపి మాయచేశారని, ఆ విషయాలు మర్చిపోవడంకోసం ఇప్పుడు కొత్త ఎత్తుగడలతో పథకాలు ప్రవేశపెడితే మహిళలు నమ్మే పరిస్థితి లేదని వివరించారు. కొత్తగా ప్రవేశపెట్టిన పథకాలన్నీ ఎన్నికల ప్రచారంలో భాగమని అమలు చేయడానికి సాధ్యంకాని హామీలిచ్చి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెడుతున్నారని విమర్శించారు.

బిసిలకు 'మాకోసం మీరు.. మీతో మేము' లాంఛనంగా ప్రారంభించిన సిఎం చంద్రబాబు



విజయవాడ, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త ప్రతినిధి: రాజమం డ్రి జయహో బిసి సభలో సిఎం చం ద్రబాబు నాయుడు ప్రకటించిన మాకోసం మీరు.. మీతో మేము పోస్టర్‌ను ఉండవల్లిలోని తన నివాసంలో బుధవారం లాంఛనంగా ఆవిష్కరించారు. అత్యంత వెనుకబడిన తరగతులు సంక్షేమం మరియు అభివృద్ధికోసం రూపొందించిన ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను సిఎం ఆవిష్కరించిన అనంతరం మాట్లాడుతూ బిసి కార్పొరేషన్ 90శాతం సబ్సిడీతో యూనిట్లను మంజూరు చేస్తుందన్నారు. ప్రతియూనిట్ రు.30వేలు నుండి రు.50వేలకు పెంచామన్నారు. 25శాతం రాయితీతో బిసి కార్పొరేషన్ ద్వారా కార్లు కొనుగోలుకు రుణాల మంజూరు చేస్తామని, వ్యక్తిగత రుణాలను ఒక లక్ష నుండి రు.2లక్షల కు పెంచామని, ఎంఎస్‌ఎంఇలలో 25శాతం ప్లాట్స్ కేటాయిస్తామన్నారు. ఈ సందర్భంగా చంద్రన్న పెళ్లి కానుక వంటి అనేక వరాలు ప్రకటించడం పట్ల బిసిలు సిఎంకు కృతజ్ఞతలు తెలిపారు. అత్యంత వెనుకబడిన తరగతల అభివృద్ధి మరియు సంక్షేమ సంస్థ అధ్యక్షుడు కాకి గోవిందరెడ్డి ఆధ్వర్యంలో రూపొందించిన ప్రచార రథాలను సిఎం జెండా ఊపి ప్రారంభించారు. ఈ ప్రచార రథాలు, మంగళవారం నుండి రాష్ట్రంలోని 13 జిల్లాల్లో పర్యటించి మాకోసం మీరు మీతో మేము నినాదంతో ప్రచారం నిర్వహిస్తాయని గోవిందరెడ్డి సిఎంకు తెలిపారు. ఈ కార్యక్రమంలో 13 జిల్లాల కార్యకర్తలు పాల్గొంటారన్నారు. చైతన్య రథాలు నిర్ణీత జిల్లాల్లో ప్రవేశించిన సందర్భంగా ఆ జిల్లా కార్యకర్తలు ప్రచార కార్యక్రమాలో్ల పాల్గొంటారన్నారు. ముఖ్యమంత్రి బిసిల అభివృద్ధికి చేస్తున్న కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్ళతామనా ్నరు. ప్రచార వాహనం లో ఏర్పాటు చేసిన ఎల్ఇడి స్క్రీన్ ద్వారా సంక్షేమ కార్యక్రమాలను ప్రదర్శించి ప్రజల్లో అవగాహన కలి ్పస్తామన్నారు. కార్యక్రమంలో పుట్టి కోటేశ్వరరావు, 13 జిల్లాల ప్రతినిధులు పాల్గొన్నారు.

మండలి ప్రశ్నోత్తరాలలో వాదోపవాదాలు

సిపిఎస్‌పై ప్రభుత్వతీరును దుయ్యబట్టిన పిడిఎఫ్ ఎమ్మెల్సీలు

వెలగపూడి, సచివాలయం, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త: మండలి ప్రశ్నోత్తరాలలో సిపిఎస్‌పై ప్రభుత్వతీరును స్పష్టం చేయాలంటూ పిడిఎఫ్ ఎమ్మెల్సీలు నిలదీయడంతో అధికార, విపక్షాల సభ్యులమధ్య వాదోపవాదాలు నెలకొన్నాయి. మండలి వైస్‌చైర్మన్ రెడ్డి సుబ్రమణ్యం అధక్షతన బుధవారం జరిగిన సమావేశంలో సభ్యులు విటపు బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ లక్షల మంది ప్రభుత్వ ఉద్యోగుల జీవితాలకు సంబంధించిన సిపిఎస్ విధానంపై అధికారపక్షం నిర్లక్ష్యంగా వ్యవహరించడంపై ఆందోళన వ్యక్తం చేశారు. సిపిఎస్ విధాదానంపై ప్రభుత్వ వ్యతిరేకమో, అనుకూలమో స్పష్టంగా తెలియజేయాలని కోరుతున్నప్పటికీ దాటవేతధోరణి అవలంభించడంపై సభ్యులు మండిపడ్డారు. ఇప్పటికే పలురాష్ట్రాల్లో సిపిఎస్‌కు అనుకూలంగా తీర్మానాలు చేసిన విషయాన్ని గుర్తుచేశారు. ఎపి ప్రభుతం ఉద్యోగుల ఆందోళనలు పరిగణలోకితీసుకోవడంలేదని విమర్శించారు. అధికారపక్షం సభ్యులు మాట్లాడుతూ ఇది దేశవ్యాప్తంగా ఉన్న సమస్యని, ఈ విషయం ఇప్పటికే పలుమార్లు రాష్ట్ర ప్రభుత్వం తరపున మంత్రులు గంటా, యనమల కేంద్ర ప్రభుత్వానికి విన్నవించిన విషయాన్ని సభకు వివరించారు. దీంతో సభ్యులు ఇక్కడ తీర్మానం చేయాలని, పిడిఎల్ తరుపున ఎన్నిసార్లు వివరించినా.. ప్రభుత్వం స్పందించక పోవడంతో సభలో దుమారంరేగడంతో ప్రశ్నోత్తరాల సభను వైస్‌చైర్మన్ రెడ్డి సుబ్రమణ్యం వాయిదా వేశారు.

జనసేన పార్టీ అడ్వైజరీ కౌన్సెల్ చైర్మన్‌గా విష్ణురాజు


పవన్ కళ్యాణ్ సమక్షంలో పార్టీలో చేరిక

విజయవాడ, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త ప్రతినిధి: ప్రముఖ విద్యావేత్త, సేవాతత్పరత, రాజకీయ నేపథ్యం వున్న కుటుంబం నుండి వచ్చిన కెవి విష్ణురాజు జనసేన పార్టీ అడ్వైజరి కౌన్సెల్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించాలని జనసేన అధ్యక్షులు పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ విష్ణురాజును కోరగా ఆయన సమ్మతించారని పార్టీ వర్గాలు ప్రకటించాయి. పార్టీ పాలసీల రూపకల్పనలకు, ప్రజాసేవకు ఎంతో ఉపయోగపడుతుందని పవన్ కళ్యాణ్ చెప్పిన మీదట తాను పార్టీకి అడ్వైజరి కౌన్సెల్ చైర్మన్‌గా సేవలందించాలని నిర్ణయించుకున్నానన్నారు. ఏడుగురు సభ్యులుండే ఈ బృందానికి విష్ణురాజు నేతృత్వం వహించనున్నారు. మంగళవారం పవన్ కళ్యాణ్ సమక్షంలో విష్ణురాజు జనసేనలో చేరారు. శ్రీ విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్‌గా, బివి రాజు ఫౌండేషన్ నిర్వహకులుగా, అంజనిపోర్ట్‌లాండ్‌సిమెంట్ సంస్థ చైర్మన్‌గా వున్నారు. ఈ సందర్భంగా విష్ణురాజుకు పార్టీ నేతలు నాదెండ్ల మనోహర్, బి మహేందర్‌రెడ్డి, రత్నంలు సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ భీమవరం పర్యటనకు వెళ్ళినప్పుడు శ్రీవిష్ణు ఇంజనీరింగ్ కాలేజ్‌కెళ్ళగా అక్కడి నిర్వహణ, వాతావారణ తననెంతో ఆకట్టుకున్నాయన్నారు. అందుకే తాను ఆయనను జనసేనకు సేవలందించాలని కోరానన్నారు.

శాసనమండలి చైర్మన్ పదవికి షరీఫ్ నామినేషన్

వెలగపూడి, సచివాలయం, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త: శాసనమండలి చైర్మన్ పదవికి ఒకే ఒక నామినేషన్ దాఖలైంది. టిడిపి తరుపున ఎమ్మెల్సీ ఎం.ఎ.షరీఫ్ నామినేషన్ దాఖలుచేశారు. బుధవారం ఉదయం మంత్రులు యనమల రామకృష్ణుడు, నారా లోకేష్, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, కె.ఎస్.జవహర్‌తోపాటు శాసనమండలి చీఫ్‌విప్ పయ్యావుల కేశవ్‌తో కలిసి నామినేషన్ పత్రాలను అసెంబ్లీ కార్యదర్శి సత్యనారాయణకు అందజేశారు. గురువారం ఉదయం 11.30 గంటలకు శాసనమండలి చైర్మన్ ఎన్నిక ఫలితాలు ప్రకటిస్తామని అసెంబ్లీ కార్యదర్శి సత్యనారాయణ తెలిపారు.

తెలుగు టివి నటి ఝాన్సీ ఆత్మహత్య



హైదరాబాద్ (పంజాగుట్ట), ఫిబ్రవరి 6, ప్రభాతవార్త: పలు తెలుగు టివి సీరియల్స్‌లో నటించిన ఝాన్సీ ఆత్మహత్యకు పాల్పడింది. హైదరాబాద్‌లోని శ్రీనగర్‌కాలనీలో నివాసం ఉంటున్న ఆమె, తన ఇంట్లో ఉరేసుకుని బలవన్మరణానికి పాల్పడింది. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి వచ్చి వివరాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టంకోసం గాంధీ ఆసుపత్రికి తరలించారు. ఓ యువకుడిని ప్రేమించి విఫలమై ఆత్మహత్య చేసుకున్నందుకు కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ ప్రారంభించారు. పవిత్రబంధం సీరియల్‌తో ఝాన్సీ తెలుగు టీవీ ప్రేక్షకులకు పరిచయమైంది. ఆమె మృతిపై పలువురు టీవీ ప్రముఖులు సంతాపం వ్యక్తం చేశారు. ఝాన్సీ ఆత్మహత్య వెనుక ప్రేమ వ్యవహారంతోపాటు, ఆర్థిక లావాదేవీలు కూడా ఉన్నట్టు తెలిసింది. ఆమె మృతదేహం ప్రస్తుతం గాంధీ ఆసుపత్రిలో ఉండగా, గుడివాడలో ఉంటున్న ఆమె కుటుంబసభ్యులు విషయం తెలుసుకుని నగరానికి బయలుదేరారు. మరణించడానికి ముందు ఆమె ఇంటికి ఓ యువకుడు వచ్చాడని, ఆపై వారిద్దరిమధ్య వాగ్వాదం జరిగినట్టు తెలిసింది. ఇప్పుడిప్పుడే కొత్త సీరియల్స్‌లో అవకాశాలు దక్కించుకుంటూ ఎదుగుతున్న క్రమంలో సదరు యువకుడితో ప్రేమలోపడ్డ ఝాన్సీ, అతనికి డబ్బు సాయం చేసినట్లు తెలిసింది. పెళ్లి వరకూ ఇచ్చేసరికి అతను ముఖం చాటేయడం, డబ్బులడిగితే.. ఇవ్వబోనని చెప్పడంతోనే మనఃస్థాపానికి గురై బలవర్మరణానికి పాల్పడినట్టు సమాచారం. ఆత్మహత్యకు ముందు ఆమె తన కుటుంబసభ్యులతోనూ మాట్లాడినట్టు తెలిసింది. ఈ కేసును క్షుణ్ణంగా దర్యాప్తు చేస్తున్నామని, సాయి అపార్ట్‌మెంట్ వాచ్‌మెన్‌ను ప్రశ్నిస్తున్నామని, సిసి టీవీ కెమెరాల ఫుటేజీలను పరిశీలిస్తున్నామని పంజాగుట్ట పోలీసు అధికారి ఒకరు తెలిపారు.

అదుపులో ఝాన్సీ ప్రియుడు

బుల్లితెర నటి ఝాన్సీ ఆత్మహత్య వెనుక ఆమె ప్రియుడు సూర్య అనే యువకుడి ప్రమేయం ఉందని భావిస్తున్న పోలీసులు అతడిని అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నారు. ఆత్మహత్యకు ముందు సూర్యతో వాట్స్ఆప్‌లో ఝాన్సీ చాటింగు చేసిందని, వారిద్దరూ కలుసుకున్నారని, ఆపైనే ఆమె ఉరివేసుకుందని నిర్ధారించిన పోలీసులు సూర్యను విచారిస్తున్నారు. ఘటనా స్థలిలో ఝాన్సీ సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్న పోలీసులు, దాని లాక్‌ను ఓపెన్ చేసేందుకు సైబర్‌క్రైమ్ నిపుణుల సహాయం కోరారు. ఝాన్సీ స్వస్థలం కృష్ణా జిల్లా గుడివాడ సమీపంలోని ముద్దెనపల్లి మండలం వాడాలి కాగా, ఆమె కుటుంబీకులకు సమాచారం అందించామని, వారు వచ్చిన తరువాతం మరిన్ని విషయాలు వెలుగులోకి వస్తాయని భావిస్తున్నామని పోలీసులు తెలిపారు.

సహజ వనరుల విద్యుత్‌రంగంలో ప్రపంచానికే ఎపి ఆదర్శం

24 గంటలపాటు నాణ్యమైన విద్యుత్ సరఫరా: చంద్రబాబు



బుధవారం విజయవాడలో సిఎం చంద్రబాబుకు అవార్డును అందిస్తున్న అధికారులు

విజయవాడ, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి: దేశంలో ఆంధ్రప్రదేశ్‌లో మొదటిసారిగా విద్యుత్ సంస్కరణలు తెచ్చి ఫలితాలను ప్రజలకు చేరువ చేయడంతోపాటు 24 గంటలపాటు విద్యుత్తును అందిస్తున్నామని ఈ విషయంలో ఎపి ప్రపంచానికి ఆదర్శమని ఎపి సిఎం చంద్రబాబు అన్నారు. బుధవారం విజయవాడలో నోవాటెల్ హోటల్లో జరిగిన అంతర్జాతీయ ఇంధన సదస్సు ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతు వచ్చే ఏడాది నుండి అమరావతిలో ఉత్తమ సోలార్ నగరం పురస్కారాన్ని అందిస్తామన్నారు. 800 మంది డెలిగేట్లు, 80 మంది స్పీకర్లు, 40 సంస్థల ప్రతినిధులు, 20 దేశాల నుండి ముఖ్యంగా జపాన్, యుకె, స్పెయిన్, పోలాండ్ తదితర దేశాల డెలిగేట్స్ ఈ కార్యక్రమంలో హాజరయ్యారన్నారు. ఏ దేశమైనా, రాష్ట్రమైనా, ప్రజలైనా అభివృద్ధి చెందాలంటే ఇన్నోవేషన్‌తోనే సాధ్యమన్నారు. ఇప్పుడు మనం నాలుగవ ఇండస్ట్రియల్ రెవల్యూషన్ ఐటిటి సాంకేతి పరిజ్ఞానం ఉపయోగించే కాలంలో వున్నామన్నారు. అందరూ సిలికాన్ వ్యాలి గురించే మాట్లాడతారని అక్కడున్నవరిలో తెలుగువారి తలసరి ఆదాయమే హెచ్చుగా వుందన్నారు. సాఫ్ట్‌స్కిల్స్ అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో చర్యలు తీసుకుంటూ సాంకేతికతను ప్రోత్సహిస్తుందన్నారు. ప్రపంచంలో ఇంగ్లీష్ ఎక్కువ మాట్లాడే ప్రజలు ఏపిలోనే ఎక్కువగా వున్నారని ముఖ్యంగా యువత ఎక్కువగా వున్న దేశం కూడా మనదేనన్నారు. భారత దేశం వివిధ ఉత్పత్తులకు మంచి మార్కెట్‌గా పెద్ద ప్రజాస్వామిక దేశంగా వుందన్నారు. అభివృద్ధి లక్ష్య సాధనలో కొత్త కాన్సెప్ట్ వయాడక్ట్ విధానం ప్రవేశపెట్టామన్నారు. ఆర్టిఫిషియల్ లెర్నింగ్, ఊబరైజేషన్ విధానాలను తీసుకొస్తామన్నారు. ఊబరైజేషన్‌తో పంచాయితీల్లో చెత్త సేకరణ చేసి రైతులకు ఎరువుగా మార్చి తిరిగి అందిస్తున్నామన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేవారికి మంచి అవకాశాలిచ్చి ప్రోత్సాహకాలు ఇస్తున్నామన్నారు. ప్రకృతి వ్యవసాయంలో రాష్ట్రం ప్రపంచంలోనే ముందంజలో వుందన్నారు. ఈ ఉత్పత్తులు వాడితే ప్రజలకు ఆరోగ్యంతోపాటు మేలు కలుగుతుందన్నారు. అభివృద్ధిలో ఐటి పరిశ్రమ చాలాకీలకమని, ఐటితో ఏదైనా సాధ్యమేనన్నారు. ఏపికూడా సమాచార సాంకేతిక రంగాలకు కేంద్రబిందువుగా వుందన్నారు. ఈజ్‌ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో రాష్ట్రం మొదటిస్థానంలో వుందన్నారు. భవిష్యత్తులో ఈ స్థానం నిలబెట్టుకోవడంతోపాటు డిస్టెన్స్ నెంబర్‌వన్‌గా నిలిచే కృషి చేస్తామన్నారు. రాష్ట్రవిభజన సమయంలో 25 మిలియన్ల లోటున్న రాష్ట్రంలో ప్రస్తుతం నాలుగున్నరేళ్ళలోనే మిగులు విద్యుత్ రాష్ట్రంగా రూపొందించామన్నారు. ఏ ప్రజాస్వామ్య దేశంలోనూ లాండ్ పూలింగ్ ద్వారా రాజధానికి ఇంతపెద్దమొత్తంలో భూమిని సమీకరించిన దాఖలాలు లేవన్నారు. విద్యుత్ సరఫరాలో గణనీయంగా నష్టాలు తగ్గించామన్నారు. వచ్చే నాలుగేళ్ళల్లో ప్రభుత్వ వాహనాలను విద్యుత్ వాహనాలుగా మారుస్తామన్నారు. అజయ్‌జైన్, విజయానంద్ ఇద్దరు విద్యుత్‌రంగంలో అపార అనుభవమున్నవారని ప్రశంసించారు. 2019 నాటికి అన్ని గ్రామాల్లో ఎల్ఇడి వీధి దీపాలు అమరుస్తామన్నారు. నూతన సాంకేతిక విధానం ద్వారా స్కానర్ల ద్వారా ఎక్కడ ఏ దీపం వెలగడం లేదో నాకు నిముషాల్లో తెలుస్తుందన్నారు. కార్బన్ న్యూట్రల్ సిటీగా అమరావతిని రూపుదిద్దుతున్నామన్నారు. సోలార్ విద్యుత్ వినియోగంతో రాష్ట్రంలో భవిష్యత్తులో పెద్దఎత్తున ఇళ్ళకు ఏసి సదుపాయం కల్పిస్తామన్నారు. ఇప్పటికే అగ్రిటెక్ సదస్సును 2017 నవంబర్‌లో విశాఖలో, రెండో సదస్సును గుంటూరుజిల్లా మంగళగిరిలో, మూడోది 2019 ఫిబ్రవరి 6న ఏపి ఎనర్జీ ఇన్నోవేషన్‌సమ్మిట్‌ను నిర్వహించామన్నారు. రాష్ట్రంలో సోలార్, గాలి విద్యుత్ ఉత్పత్తి శాతం పెంచేలా అనేక కార్యక్రమాలు చేపట్టామన్నారు. దీనికి సంబంధించి రాష్ట్రంలో పలు సంస్థలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొస్తున్నాయన్నారు. కార్యక్రమంలో మౌలిక సదుపాయల శాఖ ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్, ఏపిఇఆర్‌సి చైర్మన్ జి భవానీ ప్రసాద్, నెడ్‌క్యాప్ విసి మరియు ఎండి కమలాకర్‌బాబులు సిఎం చంద్రబాబుకు మెమొంటో అందించారు. కార్యక్రమంలో వివిధ సంస్థల ప్రతినిధులు, డెలిగేట్లు, తదితర అధికారులుపాల్గొన్నారు.

విదేశీయులకు నాన్‌బెయిలబుల్ వారంట్ ఉచ్చు

- ఫోర్త్ ఎసిఎం న్యాయమూర్తి సంచలన తీర్పు
- తదుపరి విచారణ మార్చి 13కి వాయిదా

విశాఖపట్నం, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త: ఓ కేసుకు సంబంధించి నాల్గవ ఎడిషనల్ ఛీఫ్ మెట్రోపాలిటిన్ న్యాయమూర్తి బుధవారం సంచలన తీర్పునకు తెర తీశారు. కేసుతో సంబంధాలు ఉండి, వారెంట్లు ఇస్తున్నప్పటికీ కోర్టుకు హాజరుకాకుండా తప్పించుకు తిరుగుతున్న విదేశీయులకు నాన్‌బెయిలబుల్ వారెంట్లు జారీ చేశారు. తదుపరి విచారణను మార్చి 13నాటికి వాయిదా వేశారు. దీనికి సంబంధించిన వివరాల్లోకి వెళితే ఆడి సురేష్‌బాబు వెర్సస్ సూర్యశక్తి ఇండియా ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ మధ్య నెలకొని ఉన్న ఓ కేసునకు సంబంధించి సూర్యశక్తి ఇండియా ఫైన్స్ ప్రతినిధులకు న్యాయమూర్తి నాన బెయిలబుల్ వారెంట్లు జారీ చేస్తూ సంచలన తీర్పు నిచ్చారు. ఆడి సురేష్‌బాబు కోర్టును ఆశ్రయించి సూర్యశక్తి ఇండియా ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధులైన ఏ2, ఏ4, ఏ5లు అమెరికాకు చెందిన ఎ టర్ కె స్నీబెర్జర్, ఫ్రైంచ్ జాతీయుడైన మద్దిశెట్టి సత్యనారామానందంతో పాటు ఆం ధ్రా యూనివర్శిటీ విశ్రాంత ప్రొఫెసర్ మట్టా వెంకట కృష్ణయ్యలు కోర్టుకు హాజరుకావడం లేదని సురేష్‌బాబు న్యాయమూర్తికి విన్నవించారు. దీంతో ఆయన సదరు వ్యక్తులకు నాన్‌బెయిలబుల్ వారెంట్లు ఇస్తూ తీర్పు నిచ్చారు. ఈ కేసునకు సంబంధించిన తదుపరి విచారణను మార్చి 13నాటికి వాయిదా వేశారు.

కేంద్ర ప్రభుత్వ సహకారంతోనే రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలు: రాంమాధవ్

సచివాలయం, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వ సహకారంతోనే రాష్ట్రంలో సంక్షేమపథకాలు అమలు జరుగుతున్నాయని బిజెపి ఎంఎల్‌సి రాంమాధవ్ అన్నారు. ఈమేరకు ఆయన బుధవారం మండలి సమావేశాల విరామ సమయంలో మీడియా పాయింట్ వద్ద విలేఖరులతో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం సహకారం లేకుండా ఏపి ప్రభుత్వం చేస్తున్న ఒక్క సంక్షేమ పథకం ఉందా? అని ఆయన ప్రశ్నించారు. అయితే రాష్ట్రప్రభుత్వం కేంద్రాన్ని అన్నివిధాలా వాడుకుందూకూడా బురదచల్లే ప్రయత్నం చేయడం బాధాకరమన్నారు. పేదల ఇళ్ల నిర్మాణాలలో, విద్య, వైద్యం, ఆరోగ్యం, గ్రామీణ, పట్టణ ఆధునీకరణ, రహదారుల నిర్మాణం, గ్రామీణ ఉపాధి హామీ, భీమా పథకాలు, నిరంతర విద్యుత్ అమలువంటి కార్యక్రమాలలో కేంద్ర ప్రభుత్వ సహాయం చాలా ఉందని, ఇదే క్రమంలో గత ప్రభుత్వాలకంటే చాలా భారీస్థాయిలో మోడీ ప్రభుత్వం ఈ రాష్ట్రానికి తోడ్పాటునందిస్తున్న విషయాన్ని రాంమాధవ్ విలేకరులకు వివరించారు. ప్రచారం విషయంలోకూడా రాష్ట్ర ప్రభుత్వం వివక్షత చూపుతున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఈ రోజు ఎపీకి బహుమతుల పంట అంటూ ప్రదర్శనలు ఏర్పాటుచేసుకునే చంద్రబాబు ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించే నైతిక హక్కు లేదన్నారు. గ్రామీణ, పేదల సంక్షేమంకోసం, ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన పథకాలన్నీ తన వ్యక్తిగత పథకాలుగా చెప్పుకుంటూ.. రాష్ట్ర ప్రజలను మభ్యపెడుతున్న సిఎం చంద్రబాబు, టిడిపి ప్రభుత్వతీరును ప్రజలు గమనిస్తున్నారని ఘాటుగా విమర్శించారు.

ప్రత్యేక హోదా ఇవ్వాల్సిందే

ఎపి జెఎసి అమరావతి ఆధ్వర్యంలో ఉద్యోగుల బైక్ ర్యాలీ



బుధవారం విజయవాడలో బైక్ ర్యాలీ చేస్తున్న బొప్పరాజు, ఈశ్వర్, ఫణిపేర్రాజు తదితరులు

అమరావతి, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి: ప్రత్యేకహోదా రాష్ట్రానికి ఇవ్వాల్సిందేనంటూ ఎపిజెఎసి అమరావతి ఆధ్వర్యంలో బుధవారం విజయవాడలో పెద్దఎత్తున రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు బైక్‌ర్యాలీ నిర్వహించారు. ప్రత్యేక హోదా, విభజన హామీల సాధన జెఎసి పిలుపు మేరకు ఎపిజెఎసి అమరావతి అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జరిగిన ఈ ర్యాలీలో పెద్ద ఎత్తున బైక్‌లతో నగర వీధుల్లో నిరసన తెలుపుతూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక హోదా సాధన సమితి కన్వీనర్ చలసాని శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రత్యేక హోదా కోసం రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు బొప్పరాజు ఆధ్వర్యంలో ఉద్యమించడం మంచి పరిణామమన్నారు. బొప్పరాజు మాట్లాడుతూ కేంద్రం విభజన హామీలు అమలు చేయకుండా, ప్రత్యేక హోదా ఇవ్వకుండా మొండిగా ప్రజావ్యతిరేక వైఖరి అవలంబిస్తోందని, ఇప్పటికైనా ప్రత్యేక హోదా ఇవ్వాలని డిమాండ్‌చేశారు. లేకుంటే తాము పోరాటాలు సాగించి ప్రత్యేక హోదా ఇచ్చేలా ఉద్యమిస్తామన్నారు. ఈ రోజు అన్ని జిల్లాల్లోనూ ఎపిజెఎసి అమరావతి ఉద్యోగులు మోటార్‌సైకిల్ ర్యాలీలు నిర్వహించారన్నారు. కార్యక్రమంలో ఎపిజెఎసి అమరావతి సెక్రటరీ జనరల్ ఫణిపేర్రాజు, కోశాధికారి మురళీకృష్ణ నాయుడు, కృష్ణాజిల్లా చైర్మన్ ఈశ్వర్, లేబర్ డిపార్ట్‌మెంట్ ఎన్‌జీఓ రాష్ట్ర అధ్యక్షుడు రాజేష్, ఉమెన్ వింగ్ కన్వీనర్ జయశ్యామల, కాంట్రాక్టు ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జాన్ హెన్రీబాబు తదితరులు పాల్గొన్నారు.

జి.కొండూరు ఎస్ఐకు డబ్బు ఎర చూపిన వ్యక్తిపై కేసు నమోదు


జి.కొండూరు, ఫిబ్రవరి6 (ప్రభాతవార్త) : జి.కొండూరు ఎస్ఐ మహ్మద్ అషంపక్‌కు డబ్బు ఎర చూపిన వ్యక్తిపై బుధవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేసారు. ఎస్ఐ తెల్పిన వివరాల ప్రకారం కంచికచర్ల మండలం పరిటాల గ్రామానికి చెందిన మాగంటి అబ్బాయి బుధవారం ఉదయం 10.15కు జి.కొండూరు పోలీస్‌స్టేషన్‌కు ఫోన్‌చేసి తాను వైకాపా కన్వీనర్ వసంత వెంకట కృష్ణప్రసాద్‌కు సంబంధించిన వ్యక్తిని అని, త్వరలో జరుగబోయే ఎన్నికల్లో తమ పార్టీకి అనుకూలంగా వ్యవహరించమని, దానికి కావలసిన నగదును ఇస్తానని చెప్పి తర్వాత పోలీస్‌స్టేషన్‌కు వచ్చాడు. మాగంటి అబ్బాయి వచ్చి కృష్ణప్రసాద్ మీవద్దకు పంపారని, మైలవరం, జి.కొండూరు, రెడ్డిగూడెం పోలీస్‌స్టేషన్లకు వెళ్ళి నగదును అందజేయనున్నట్లు తెలిపాడు. ఈ డబ్బును తీసుకోవాలని కోరినట్లు ఫిర్యాదుదారుడైన ఎస్ఐ అష్పక్ తెలిపారు. ప్రభుత్వ అధికారిని డబ్బు ఆశచూపి ప్రలోభపెట్టినందుకు మాగంటి అబ్బాయిపై కేసు నమోదుచేసినట్లు తెలిపారు.

ఎపిలో 12మంది ఐఎఎస్‌లు, ముగ్గురు ఐపిఎస్‌ల బదలీ

అమరావతి, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి: కేంద్ర ఎన్నికల కమీషన్ నిబంధనల మేరకు రాష్ట్రంలో త్వరలో జరుగుతున్న ఎన్నికల నేపధ్యంలో 12మంది ఐఎఎస్‌లకు, ముగ్గురు ఐపిఎస్‌లను బదిలీచేస్తూ బుధవారం రాష్ట్రప్రభుత్వం ఆదేశాలు జారీచేసింది. ఈనేపధ్యంలో శ్రీకాకుళం కలెక్టర్‌గా ఎం.రామారావు, కృష్ణాజిల్లా కలెక్టర్‌గా ఇంతియాజ్‌ను బదిలీ చేశారు. రాష్ట్ర ఆదాయానికి కీలకశాఖ అయిన ఎక్సైజ్ కమిషనర్‌గా ఎంకె మీనాకు పూర్తిబాధ్యతలు అప్పగించారు. ప్రస్తుతం ఆయన టూరిజం కార్యదర్శిగా పనిచేస్తున్నారు. గతంలో ఎంకే మీనా ఎక్సైజ్ కమీషనర్‌గా సమర్థవంతంగా పనిచేయడంతో ఆయనకు పూర్తిబాధ్యతలు అప్పగించారు. మీనా టూరిజం కార్యదర్శిగా కొనసాగుతారు. ఎక్సైజ్ కమిషనర్‌గా పనిచేస్తున్న లక్ష్మీనరసింహంకు హ్యాండ్‌లూమ్ కార్యదర్శిగా నియామకం చేశారు. మైన్స్ కార్యదర్శిగా నరేష్ నివాస్‌ను, పశుసంవర్ధకశాఖ కార్యదర్శిగా శ్రీధర్, కృష్ణాజిల్లా కలెక్టర్‌గా పనిచేస్తున్న ధనుంజయరెడ్డిని టూరిజం డైరెక్టర్‌గా, ఇమాన్షు శుక్లా గుంటూరు జాయింట్ కలెక్టర్‌గా, కృష్ణా జాయింట్ కలెక్టర్‌గా కృతికాశుక్లాను కృష్ణా కలెక్టర్‌గా పనిచేస్తున్న లక్ష్మీకాంతంను తిరుమల తిరుపతి దేవస్థానం జాయింట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా నియామకం చేశారు. ఇక ఆముగ్గురు ఐపిఎస్ అధికారుల్లో గుంటూరు రేంజ్ ఐజిగా పనిచేస్తున్న ఆర్కే మీనాను నియామకం చేశారు. ఏపిఎస్పీ బెటాలియన్ ఐజిగా కెవివి గోపాలరావును మంగళగిరి ఏపిఎస్పీ కమాండెంట్‌గా గజరావు గోపాల్‌ను ఇదిలా ఉండగా ముగ్గురు ఐపిఎస్ అధికారుల బదిలీల్లో గుంటూరు రేంజ్ ఐజిగా ఆర్కే మీనా, ఏపిఎస్పీ బెటాలియన్ ఐజిగా కెవివి గోపాలరావు, మంగళగిరి ఏపిఎస్పీ కమాండెంట్‌గా గజరావు గోపాల్‌ను బదిలీ చేస్తూ రాష్ట్రప్రభుత్వం ఆదేశాలు జారీచేశారు. అయితే కేంద్ర ఎన్నికల కమీషన్ నిబంధనల మేరకు రేపోమాపో రాష్ట్రవ్యాప్తంగా ఐపిఎస్, ఐఎఎస్‌లకు భారీ ఎత్తున స్థానచలనం జరగనుంది. అయితే ఏదేమైనా త్వరలో జరుగుతున్న ఎన్నికల నేపధ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తన మార్కు కలిగిన అధికారులను పోస్టింగ్ ఇవ్వడానికి సర్వం సిద్ధంచేసుకున్నట్లు భోగట్టా.

లక్ష ఎకరాలకు మరో అడుగు

రూ.184 కోట్లతో ప్రతిపాదన: మంత్రి కాలువ



అనంతపురం, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త ప్రతినిధి: రాయదుర్గం నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేయాలన్న మంత్రి కాలవ శ్రీనివాసులు లక్ష్య సాధనకు మరో ముందడుగు పడింది. రాయదుర్గం వాసులకు సీఎం ఇచ్చిన హామీ కార్యచరణలో పెట్టేందుకు యంత్రాంగం కసరత్తు పూర్తి చేసింది. పదివేల ఎకరాల్లో సామూహిక బిందు, తుంపర్ల సేద్యానికి డిపిఆర్ సిద్ధంచేసి ఉన్నతాధికారులు ప్రతిపాదించింది. రూ.183.60కోట్ల విలువైన ప్రాజెక్ట్‌కు పాలనా ముద్ర పడగానే.. తదుపరి ప్రక్రియ వేగవంతంచేసే దిశగా అడుగులు పడనున్నాయి. రాయదుర్గం నియోజకవర్గాన్ని అన్నివిధాలా ముందుకు తీసుకెళ్లేందుకు మంత్రి కాలవ శ్రీనివాసులు ప్రణాళిక రూపొందించనున్నారు. రాబోయే ఐదేళ్లలో లక్ష ఎకరాలకు సాగునీరు అందించి తీరాలన్నది అందులో ప్రాధాన్యతాంశం. అందుబాటులో వున్న హెచ్‌ఎల్‌సీతోపాటు హంద్రీనీవా 36కు ప్యాకేజీ, జీడిపల్లి నుంచి బిటిపికి నీటి విడుదల, 34వ ప్యాకేజీ విస్తరణ, ఉంతకల్లు రిజర్వాయర్ నిర్మాణం, చెరువుల అభివృద్ధి, హగరి నదిద్వారా ఈ లక్ష్యాన్ని సాకారం చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఇందులో భాగంగా.. హంద్రీనీవా 36వ ప్యాకేజీ ద్వారా ఇప్పటికే కణేకల్లు మండలం కళేకుర్తి చెరువు వరకు నీటిని తీసుకొచ్చారు. మాల్యం, హనకనహాల్, సొల్లాపురం, కళేకుర్తి రైతులు మోటార్లద్వారా కాలువ నీటిని ఉపయోగించుకుని పంటలు వేసుకున్నారు. బొమ్మనహాళ్ మండలం ఉంతకల్లు వద్ద ఐదు టీఎంసీల సామర్థ్యంతో రిజర్వాయర్ నిర్మాణానికి డిపిఆర్ తయారవుతోంది. జీడిపల్లి జలాశయం నుంచి బిటిపికి నీటిని తీసుకెళ్లే లిఫ్ట్ స్కీం పనులు వేగం పుంజుకున్నాయి. 15 కిలో మీటర్ల మేర కాలువ నిర్మాణం ప్రారంభమైంది. బిటిపి ద్వారా గుమ్మగట్ట, రాయదుర్గం మండలాల్లో చెరువులకు నీరివ్వడంతోపాటు సామూహిక బిందు, తుంపర్ల సేద్యానికి నిర్ధేశించిన ప్రాజెక్ట్ తాజాగా ప్రతిపాదన స్థాయికి వెళ్లింది.

ఎన్‌ఆర్‌ఐ జయరాం హత్య కేసు తెలంగాణకు బదలీ

- ఇక్కడైనా అసలు విషయాలు నిగ్గు తేలేనా?
- ఎసిపి, ఇన్‌స్పెక్టర్ల పాత్రపై ఎలాంటి చర్యలుంటాయో!

హైదరాబాద్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త: తెలుగు రాష్ట్రాల్లో సంచలనం రేపిన ఎన్ఆర్ఐ చిగురుపాటి జయరాం (55) హత్య కేసు ఎట్టకేలకు ఎపి నుంచి తెలంగాణకు బదలీ అయ్యింది. జయరాంను రాకేష్‌రెడ్డి అనే పాత నేరగాడు ఆర్థిక లావాదేవీల కారణంగా నగరంలోని జూబ్లీహిల్స్‌లో హత్యచేసి ఆనక అతని శవాన్ని వాచ్‌మెన్ శ్రీనివాస్ సహకారంతో ఎపిలోని కృష్ణా జిల్లా నందిగామకు కారులో తరలించి రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించడం తెలిసిందే. అయితే అసలు విషయాలను నందిగామ పోలీసులు వెలికితీసి రాకేష్‌రెడ్డి, శ్రీనివాస్‌ను అరెస్టుచేసినా.. ఈ కేసులో హతుడి సతీమణి పద్మశ్రీ అనేక అనుమానాలు వ్యక్తం చేయడం, ఎపి పోలీసులపై తనకు నమ్మకం లేదని, భర్త హత్య కేసును తెలంగాణ పోలీసులే విచారించాలని జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదుచేయడం విధితమే. ఇదే సమయంలో జయరాం హైదరాబాద్‌లో హత్యకు గురవడంతో సాంకేతిక కారణాలరీత్యా ఈ కేసును ఇక్కడి పోలీసులే విచారించాల్సి ఉందని న్యాయనిపుణులుకూడా తేల్చడంతో ఎపి పోలీసులు దిగివచ్చారు. దీనిపై ఎపి డిజిపి ఆర్‌పి ఠాకూర్ బుధవారం తెలంగాణ పోలీసు ఉన్నతాధికారులతో మాట్లాడి జయరాం హత్య కేసును తెలంగాణకు బదలీ చేసేందుకు నిర్ణయించి ఈమేరకు అధికారిక ప్రకటన చేశారు. మరోవైపు జయరాం హత్య కేసులో నందిగామ పోలీసుల విచారణ సవ్యంగా లేదని ఆరోపణలు రావడంతో హైదరాబాద్‌లోనైనా అసలు విషయాలు నిగ్గుతేలేనా? అనేది చూడాల్సివుంది. ఇదే కేసులో నిందితుడు రాకేష్‌రెడ్డితో సంబంధాలున్నాయన్న ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎసిపి మల్లారెడ్డి, ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులుపై ఎలాంటి చర్యలు తీసుకుంటానేది పోలీసుశాఖలో చర్చనీయాంశంగా మారింది. అమెరికాలో సంపన్న వర్గాల్లో ఒకడుగా గుర్తింపు పొందిన జయరాం కేవలం ఆరు కోట్ల రూపాయల లావాదేవీల విషయమై హైదరాబాద్‌కు చెందిన పాత నేరగాడు రాకేష్‌రెడ్డి చేతిలో దారుణ హత్యకు గురై వారం రోజులవుతున్నా.. ఈ కేసుకు సంబంధించిన మిస్టరీ పూర్తిగా వీడలేదు. గత నెల 29న జయరాంను రాకేష్‌రెడ్డి తెలివిగా అమ్మాయిని ఎరవేసి జూబ్లీహిల్స్‌లోని ఒక హోటల్‌కు రప్పించి, ఆనక అక్కడి నుంచి కిడ్నాప్‌చేసి అదే ప్రాంతంలోని తన ఇంటికి తరలించడం తెలిసిందే. తనకు రావాల్సిన డబ్బులు ఇవ్వాల్సిందేనని రాకేష్‌రెడ్డికి పట్టుబడ్డ జయరాంను రెండు రోజులు నిర్బంధించడం విదితమే. అయితే ఇంతాచేస్తే.. జయరాం కేవలం ఆరు లక్షల రూపాయలు మాత్రమే ఇవ్వడంతో ఆగ్రహం చెందిన రాకేష్‌రెడ్డి, జయరాంను తన ఇంట్లోనే పిడిగుద్దులతో హతమార్చి, ఆనక శవాన్ని వాచ్‌మెన్ శ్రీనివాస్ సహాయంతో కారులో నందిగామకు తరలించి రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించాడు. ఈ క్రమంలో రాకేష్‌రెడ్డి తనకు పరిచయం ఉన్న రాచకొండ ఎసిపి మల్లారెడ్డి, హైదరాబాద్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులుకు ఫోన్‌చేసి వారి సూచనల మేరకు జయరాం శవాన్ని కారులో వదిలివేసి, బీరు బాటిళ్లను అందులో ఉంచి.. చూసేవారికి రోడ్డు ప్రమాదంలా కనిపించేలా చేశాడు. గత నెల 31న జయరాం కారులో అనుమానాస్పదంగా చనిపోయి ఉండడాన్ని గమనించిన నందిగామ పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారణ చేయగా.. అనేక విషయాలు వెలుగు చూశాయి. ఇందులో మొదట జయరాం మేనకోడలు శిఖా చౌదరి వ్యవహారం, ఆ తరువాత రాకేష్‌రెడ్డి అరాచకం వెలుగుచూసింది. దీంతో వీరిద్దరినీ విచారించిన నందిగామ పోలీసులు అసలు గుట్టును రట్టు చేశారు. మొదట జయరాంపై విషప్రయోగం జరిగిందని భావించినా.. పోస్టుమార్టంలో అలాంటిదేమీ లేదని తేలడంతో.. చివరగా రాకేష్‌రెడ్డిని తమదైన శైలిలో విచారించడంతో అతను తన నేరాన్ని అంగీకరించాడు. దీంతో రాకేష్‌రెడ్డితోపాటు అతని వద్ద వాచ్‌మెన్‌గా పనిచేస్తున్న శ్రీనివాస్‌ను నందిగామ పోలీసులు మంగళవారం అరెస్టుచేసి రిమాండుకు తరలించారు. అయితే ఈ కేసులో మొదటి నుంచీ తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటున్న జయరాం మేనకోడలు శిఖాచౌదరికి నందిగామ పోలీసులు క్లీన్‌చిట్ ఇవ్వడంపై హతుడి సతీమణి పద్మశ్రీ మండిపడ్డారు. తన భర్త హైదరాబాద్‌లో హత్యకు గురైతే నందిగామ పోలీసులు విచారణ చేయడం ఏమిటని ఆమె ప్రశ్నించారు. తన భర్త హత్యోదంతంలో శిఖా చౌదరితోపాటు ఆమె తల్లి పాత్ర ఉందని తాను మొదటి నుంచీ చెబుతున్నా.. అక్కడి పోలీసులు పట్టించుకోకుండా వారిద్దరూ అమాయకులని ఎలా తేల్చారని ఆమె ప్రశ్నించారు. ఈ విషయంలో ఎపి పోలీసులపై తనకు నమ్మకం లేదని, జయరాం హత్య కేసును తెలంగాణను బదలీ చేయాల్సిందేనని ఆమె డిమాండ్ చేయడంతోపాటు దీనిపై జూబ్లీహిల్స్ పోలీసులకు మంగళవారం రాత్రి ఫిర్యాదు చేశారు. పద్మశ్రీ ఫిర్యాదును స్వీకరించిన పోలీసులు దీనిపై విచారిస్తామని ఆమెకు హామీ ఇచ్చారు. మరోవైపు జయరాం హత్య కేసుకు సంబంధించిన న్యాయనిపుణుల సలహా తీసుకున్న ఎపి పోలీసులు ఈ కేసును తెలంగాణకు బదలీచేయాలని నిర్ణయించి ఈమేరకు ఆదేశాలు జారీచేశారు. దీనిపై ఆదేశాలు వెలువడడంతో నందిగామలో నమోదైన కేసు వివరాలను అక్కడి పోలీసులు నగరంలోని జూబ్లీహిల్స్ పోలీసుస్టేషన్‌కు బదలాయించారు. దీంతో జయరాం హత్య కేసును జూబ్లీహిల్స్ పోలీసులు విచారిస్తారు.

పోలీసు అధికారుల పాత్ర ఏమిటన్నది వెలుగు చూసేనా?

ఇదిలావుండగా జయరాం హత్య కేసు నందిగామ నుంచి జూబ్లీహిల్స్ పోలీసుస్టేషన్‌కు బదలీ అయిన దరిమిలా ఇక్కడైనా ఈ కేసుకు సంబంధించిన అసలు విషయాలు నిగ్గు తేలేనా? అనేది జయరాం కుటుంబీకులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. జయరాం సతీమణి పద్మశ్రీ మాటల్లోనే వింటే.. ఈ హత్య కేసులో శిఖాచౌదరి, ఆమె తల్లి పాత్రపై అనేక అనుమానాలున్నాయి. తనకు ఈ హత్యతో సంబంధం లేదని శిఖాచౌదరి, చెప్పడం, వెనువెంటనే నందిగామ పోలీసులు ఆమెకు క్లీన్‌చిట్ ఇవ్వడంపై పద్మశ్రీ మండిపడుతున్నారు. జయరాం హత్య కేసులో శిఖాచౌదరి పాత్రపై నందిగామ పోలీసులు సరిగ్గా విచారణ చేయలేదని పద్మశ్రీ వాదన. ఇప్పుడు జూబ్లీహిల్స్ పోలీసులైనా ఈ విషయమై అసలు విషయాలు తేలుస్తారో, లేదో చూడాల్సివుంది. ఇదే సమయంలో ఈ హత్య కేసులో కేవలం రాకేష్‌రెడ్డి, అతని వాచ్‌మెన్ మాత్రమే ఉన్నారా.. ఇంకా ఎవరైనా ఉన్నారా? అనేది చూడాల్సి ఉంది. ఇక అన్నింటికన్నా ముఖ్యమైనది ఈ కేసులో అభియోగాలు ఎదుర్కొంటున్న ఎసిపి మల్లారెడ్డి, ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులు పాత్ర ఏమేరకు ఉందనేది తేలాల్సివుంది. వీరిద్దరి సలహా మేరకే నిందితుడు రాకేష్‌రెడ్డి, జయరాం శవాన్ని కారులో నందిగామకు తరలించి రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించాడని కృష్ణా జిల్లా ఎస్‌పి సర్వశ్రేష్ట్ త్రిపాఠి చెప్పడం విధితమే. ఈ క్రమంలో ఎసిపి మల్లారెడ్డి, ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులుపై తప్పనిసరిగా కేసులు నమోదుచేసి అరెస్టు చేయాలని న్యాయనిపుణులు అంటున్నారు. మరీ జయరాం హత్య కేసును తాజాగా విచారణ చేబట్టిన జూబ్లీహిల్స్ పోలీసులు దీనిపై ఏంచేస్తారనేది పోలీసుశాఖలో చర్చనీయాంశంగా మారింది. దీనిపై ఒకటి, రెండు రోజుల్లో స్పష్టతవచ్చే వీలుంది. ఏదేమైనా జయరాం హత్యోదంతంపై విచారణ జూబ్లీహిల్స్ పోలీసులకు కత్తిమీద సాములా ఉందని చెప్పాలి.

సిసి ఫుటేజ్‌లు సోషల్ మీడియాలో హల్‌చల్


జి.కొండూరు, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త: కృష్ణాజిల్లా జి.కొండూరు పోలీస్‌స్టేషన్ మరోసారి రాష్ట్రస్థాయిలో సంచలనాలకు వేదికైంది. రాబోయే ఎన్నికలకు సంబంధించి తమ అభ్యర్థి వసంత వెంకట కృష్ణ ప్రసాద్‌కు అనుకూలంగా వ్యవహరించాలని కోరుతూ కంచికచర్ల మండలం పరిటాల గ్రామానికి చెందిన వైసిపి కార్యకర్త మాగంటి అబ్బాయి జి.కొండూరు ఎస్ఐ ఎమ్‌డి అష్పక్‌కు డబ్బుతో కూడిన కవర్‌ను ఇచ్చేందుకు పోలీస్‌స్టేషన్‌కు వచ్చాడు. అయితే దీనికి సంబంధించిన ఎమ్‌డి అష్పక్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసి కేసు నమోదుచేసారు. శాంతిభద్రతల సమస్య ఎదురైనప్పుడు సర్కిల్ అధికారి స్టేషన్‌లో క్రిందిస్థాయిలో పనిచేసే అధికారులు కేసులు నమోదు చేయాలి. అయితే దీనికి భిన్నంగా ఎస్ఐ ఎమ్‌డి అష్పక్ తానే కేసు నమోదు చేయడం పట్ల పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. అంతేగాక ప్రెస్‌నోట్‌కూడా ఎస్ఐ తయారుచేసి సోషల్‌మీడియాలో పాత్రికేయులకు పంపారు.

ఇడి అధికారుల ముందుకు రాబర్ట్ వాద్రా

ప్రియాంక బాధ్యతల స్వీకరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6: విదేశాల్లో అక్రమాస్తులు కూడబెట్టి మనీలాండరింగ్‌కు పాల్పడ్డారని ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు నమోదుచేసిన కేసులో ఐఎసిసికార్యదర్శి యుపిఈస్ట్ ఇన్‌ఛార్జి ప్రియాంక గాంధీ భర్త రాబర్ట్ వాద్రా బుధవారం ఇడి అధికారులముందుకు వచ్చారు. వాద్రాను అరెస్టుచేయవద్దని, అలాగే విచారణకు హాజరుకావాలన్న సుప్రీంసూచనలమేరకు వాద్రా నేరుగా మధ్యఢిల్లీప్రాంతంలోని జామనగర్‌లో ఉన్న ఇడి కార్యాలయానికి వచ్చారు. టయోటా ల్యాండ్‌క్రూయిజర్ తెల్లకారులో ఎస్‌పిజి సిబ్బందితోపాటుగా వాద్రాను ప్రియాంక గాంధీ ఇడి ఆఫీసువద్ద వదిలిన అనంతరం ఆమె యుపిఈస్ట్ బాధ్యతలను స్వీకరించారు. ఎఐసిసి ప్రధాన కార్యదర్శిగాను, యుపిఈస్ట్ ఇన్‌ఛార్జిగా నియమాకం జరిగిన వెనువెంటనే వాద్రాపై ఈ కేసు నమోదుకావడం రాజకీయంగా ప్రకంపనలు సృష్టించింది. ఏజెన్సీ కార్యాలయం బయటనే వాద్రాను వదిలి అనంతరం ఆమె ఎఐసిసి కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మీడియా అడిగినప్రశ్నలకు ఆమె సమాధానం ఇస్తూ తాను తన కుటుంబంతోనే ఉంటానని, ఏంజరుగుతుందో మీందరికి తెలుసని దేశం మొత్తం చూస్తోందని ఆమె పేర్కొన్నారు. సోనియా అల్లుడు రాబర్ట్ వాద్రాను మొట్టమొదటిసారి ఒక కేంద్ర దర్యాప్తుసంస్థ నేరారోపణలుచేసి మోసపూరిత ఆర్థిక లావాదేవీలు జరిపారన్న కేసులు నమోదుచేసింది. రాబర్ట్ వాద్రా ఇడి కార్యాలయంలోనికి మధ్యాహ్నం 3.47 గంటలప్రాంతంలో వచ్చారు. ఆయనతోపాటుగానే ఆయన న్యాయవాదుల బృందం కూడా ఆయన వెంట వచ్చింది. లోనికివెళ్లేముందు ఆయన రిజిష్టరులో సంతకాలుచేసారు. విదేశీఆస్తులను అక్రమంగా సంపాదించారన్న ఆరోపణలను వాద్రా ఖండించారు. తనపై రాజకీయంగాకక్షపూరితంగా కుట్రలు చేస్తున్నారని పేర్కొన్నారు. కక్షపూరిత రాజకీయాలకోసం తనను వాడుకుంటున్నారని పేర్కొన్నారు. పెట్రోలియం, రక్షణరంగ డీల్స్ ద్వారా యుపిఎ హయాంలో వాద్రా లబ్ధిపొందారని అన్నారు. వాద్రాలండన్‌లో తనకు అక్రమంగాఅందిన సొమ్ము ద్వారానే తొమ్మిది ఆస్తులు కొనుగోలుచేసారని ఇడి ఆరోపించింది. 2008-09 ప్రాంతాల్లో యుపిఎ అధికారంలో ఉన్న కాలంలోనే ఈ కొనుగోళ్లుజరిగాయని అన్నారు. అయితే వాద్రా ఇందుకు సంబంధించి ఎలాంటి చట్టపూర్వక ఆధారాలు చూపించలేకపోయారని ఇడి అభియోగాలు నమోదుచేసింది. ఢిల్లీకోర్టు వాద్రాను విచారణకు సహకరించాలని నిర్దేశించింది. మనీలాండరింగ్‌కేసులో ముందస్తుబెయిల్‌కు దాఖలుచేసిన వాద్రా తదనంతరం విచారణకు సహకరించాలనిఅరెస్టులుచేయవద్దని ఆదేశించింది. లండన్‌నుంచి వచ్చీరావడంతోనే వాద్రా బుధవారం ఇడి అధికారుల ముందు హాజరయ్యారు. లండన్‌కేంద్రంగా విలాసవంతమైన ప్రాంతంలో 12, బ్రైన్‌స్టాన్‌స్క్వేర్‌వద్ద 1.9 మిలియన్ పౌండ్ల ఖరీదైన ఆస్తులు కొనుగోలుచేసారని ఇడి అభియోగాలు నమోదుచేసింది.

బడ్జెట్ అంతా అంకెల గారడీ



సమావేశంలో మాట్లాడుతున్న అనంత వెంకటరామిరెడ్డి

అనంతపురం టౌన్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త : ఎన్నికల ముందు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎన్నాళ్లని ప్రజలకు లేనిపోని హామీలు ఇస్తూ వారిని మభ్య పెడుతున్నారని, బడ్జెట్ అంతా అంకెల గారడీ అని మాజీ ఎంపి, అనంతపురం వైకాపా సమన్వయకర్త అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. బుధవారం నగరంలోని 37వ డివిజన్‌లో రావాలిజగన్- కావాలి జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎంపి అనంతతోపాటు మాజీ మేయర్ రాగేపరశురామ్, అనంతపురం పార్లమెంట్ సమన్వయకర్త పీడీ రంగయ్య, రాష్ట్ర మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి వాసంతి సాహిత్య, అనంతపురం పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు బోయ గిరిజమ్మ, కార్పోరేటర్ కొగటం శ్రీదేవి, చిట్ట జానకిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ ఎంపి మాట్లాడుతూ.. దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను ప్రవేశ పెట్టాల్సిందిపోయి రాజ్యాంగానికి విరుద్ధంగా పూర్తి స్థాయి బడ్జెట్‌ను ప్రవేశ పెట్టారన్నారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశ పెట్టగా విమర్శలు చేసిన అధికార పార్టీ నేతలు అదే పొరపాటికి రాష్ట్రంలో తెరలేపారని విమర్శించారు. ఎన్నికల సమీపిస్తున్న నేపథ్యంలో ఓట్లను దృష్టిలో పెట్టుకుని బడ్జెట్ ప్రవేశ పెట్టినట్లు స్పష్టమవుతోందన్నారు. ఈ బడ్జెట్ వల్ల అనంతపురంకు ఒరిగిందేమీ లేదన్నారు. హంద్రీనీవా ద్వారా 2012 సంవత్సరం నుంచి జిల్లాకు నీరు వస్తున్నా ఒక్క ఎకరా ఆయకట్టుకు నీరందించలేదన్నారు. ఏటా 25 నుంచి 30 టీఎంసీలు నీరు వస్తున్నాయని 3.50లక్షల ఎకరాలకు నీరు ఇవ్వాల్సివున్నా.. ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదన్నారు. బడ్జెట్‌లో కూడా మొండి చేయిచూపారని, ఆధునీకరణ విషయంలో ఇదే పరిస్థితి నెలకొందన్నారు. నాలుగున్నరేళ్ల నిరుద్యోగ భృతి గురించి పట్టించుకోని చంద్రబాబు నిరుద్యోగులకు ఎరవేసేందుకు నిరుద్యోగ భృతి రూ.2వేలు ప్రకటించారన్నారు. రాష్ట్ర అభివృద్ధిని దృష్టిలో పెట్టుకోకుండా కేవలం ఎన్ని కల దృష్ట్యా బడ్జెట్ ప్రవేశ పెట్టారన్నారు. చేనేతలు, రైతులు ఆత్మహత్యలు చేసుకుంటుంటే వారిని ఆదుకుంటామని పథకాలు ప్రవేశ పెట్టి అరకొర నిధులు కేటాయించడం ఏమిటని ప్రశ్నించారు. కొత్తస్కీంల పేరుతో అధికార పార్టీ నేతలు దోపిడీ చేస్తున్నారని, వీటికి త్వరలోనే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్నారు. వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగేపరశురామ్ మాట్లాడుతూ.. వైఎస్ హయాంలో అనంతపురం నగరపాలక సంస్థ పరిధిలోని నడిమివంక, మరువవంక ఛానల్ లింకేజు 40కోట్లు కేటాయించా రన్నారు. నడిమి వంక పనులు పూర్తికాగా మిగిలిన 17 కోట్లతో మరువ వంక పనులు చేయకుండా నిధులను ఇతర నియోజకవర్గాలు తీసుకెళ్లడం ఏమిటని ప్రశ్నించారు. కేవలం నిధులను దోపిడీ చేయడమే లక్ష్యంగా టీడీపీ ప్రజాప్రతినిధులు పనిచేస్తున్నారన్నారు. తాజాగా అమృత్ పథకం కింద 18కోట్లతో పనులు చేస్తామంటున్నారని, ఉన్న నిధులను తరలించి ఇప్పుడు అమృత్ పథకం కింద ప్రవేశపెట్టడమేంటన్నారు. పీఏబీఆర్ నుంచి నగరానికి తాగునీరు సరఫరా అవుతోందని, శివారు ప్రాంతంలో మాత్రం తీవ్ర తాగునీటి ఎద్దడి వుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ వెన్నపూస గోపాల్‌రెడ్డి, జడ్పీటీసీ రవీంద్రారెడ్డి, చేనేత ప్రకృష్ణవేణి, జమీర్, జిల్లావైస్రాయ్ సం ఘం నాయకులు సైపుల్లాబేగ్, నగరాధ్యక్షులు చింతా సోమశేఖరరెడ్డి, అనిల్‌కుమార్‌గౌడ్, కైకాపానేత కొగటం విజయభాస్కర్‌రెడ్డి, ఆలమూరు శ్రీనివాసరెడ్డి, కొర్రపాడు హుస్సేన్‌పీరా, భారతి, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్‌టిఆర్ బతికుంటే వైఎస్సార్సీకే మద్దతు ఇచ్చేవారు

వైఎస్సార్సీ ఎమ్మెల్యే బుగ్గన రాజేంద్రనాథ్

హైదరాబాద్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త : బడ్జెట్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఏవో జిమ్మిక్కులు చేస్తారని, ఆ పార్టీ నేతలే అంటున్నారని వైఎస్సార్సీ ఎమ్మెల్యే బుగ్గన రాజేంద్రనాథ్ అన్నారు. బుధవారం వైఎస్సార్సీ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడ్జెట్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జిమ్మిక్కులు చేశారన్నారు. ఓట్ ఆన్ అకౌంట్ అంటే టిడిపి ఉద్దేశంలో అకౌంట్స్ ఫర్ ఓట్స్‌గానే చూస్తున్నారన్నారు. ఓట్ల కోసమే ఈ బడ్జెట్‌ను ప్రవేశపెట్టారే తప్ప, చిత్త శుద్ధితో కాదన్నారు. ఇచ్చిన 600 హామీల్లో ఎన్ని నెరవేర్చారో చంద్రబాబు చెప్పాలి. దివంగత నేత ఎన్‌టిఆర్ బతికుంటే తమ పార్టీకే మద్దతు తెలిపేవారన్నారు. ఎన్‌టిఆర్ బతికి ఉన్నంత కాలం టిడిపి పద్ధతిగా ఉందని, ఇప్పుడు ఆయన సిద్ధాంతాలకు పూర్తి వ్యతిరేకంగా మారిందని విమర్శించారు. రూ.87,600కోట్ల రైతు రుణమాఫీని రూ. 24వేల కోట్లకు తెచ్చారన్నారు. రైతులు, డ్వాక్రా మహిళలకు రుణమాఫీ పూర్తి కాలేదన్నారు. డ్వాక్రా రుణమాఫీ చేయకుండా పసుపు కుంకమ అంటున్నారన్నారు. నిరుద్యోగ భృతి అంటూ మళ్లీ మోసం చేస్తున్నారన్నారు. పాత అప్పులు కట్టకుండా, కొత్త పథకాలు ప్రకటించడం బూటకం అన్నారు. బ్రహ్మాండమైన బడ్జెట్ అంటూ టిడిపి ప్రచారం చేసుకుంటుందన్నారు. ఓవైపు కేంద్రం సహకరించడం లేదంటారు. మరోవైపు ఆదాయం లేకుండా సంక్షేమానికి బడ్జెట్ ఎలా కేటాయింపులు చేస్తారు. 40 సంవత్సరాలలో రాజకీయ అనుభవంతో బాబు ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. యనమల రామకృష్ణుడు కేవలం రూ.65,869కోట్లు మాత్రమే ఖర్చు చేసే అవకాశం ఉందన్నారు. జీతాలు, పెన్షన్లు, వడ్డీలకు మాత్రమే చెల్లించే అవకాశం ఉందన్నారు. వాగ్దానం చేసే సమయంలో వాస్తవాలు చూసుకుని చెప్పాలి. మేనిఫెస్టోలో పెట్టిన 600 హామీలలో ఒక్కటైనా అమలు చేశారా అంటూ ప్రశ్నించారు. రైతులను సైతం మోసం చేశారన్నారు. ఇచ్చిన హామీలు అమలు చేయకుండా కొత్త పథకాలు ప్రకటించి మరో మోసానికి తెరతీశారు. ఎన్‌టిఆర్ సిద్ధాంతాలను తెలుగుదేశం పార్టీ వాళ్లు పాటించడం లేదు. బ్రహ్మాండమైన బడ్జెట్ అంటూ టిడిపి ప్రచారం చేసుకుంటుందన్నారు.

మంచినీటి సరఫరాకు ప్రాధాన్యత

చైర్మెన్ విస్తృత పరిశీలనలు

శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త : శ్రీకాళహస్తి మున్సిపల్ చైర్మెన్ ముత్యాల పార్థసారది బుధవారం పలు పథకాల అమలు జరుగుతున్న పథకాల్ని పరిశీలించారు. ముఖ్యంగా పట్టణ ప్రజల అవసరాల్ని తీర్చుటకు ఏర్పాటు చేస్తున్న పైప్ లైన్ పనుల్ని ఆయన పరిశీలించారు.గతంలో రాజీవ్ నగర్, కైలాసగిరి కాలనీలలో ప్రజలకు మంచినీటిని అందించుటకు 2.8కిలో మీటర్లు జిఆర్‌పి పైప్ లైన్ ఏర్పాటు చేసి ఉన్నారు.అయితే ఈ పైప్‌లైన్‌తో నిత్యం సమస్యలు ఎదురౌతుండటంతో శాసనసభ్యుడు బొజ్జల గోపా లకృష్ణారెడ్డి సూచనల మేరకు అధికారులు కొత్తగాడిఐ పైప్ లైన్ ఏర్పాటుకు రూ.5.24కోట్లతో ఏర్పాటుకు ఆదేశించారన్నారు.ఈ మేరకు పైప్ లైన్ పనులు జరుగుతున్నాయని ఈ పనుల్లో నాణ్యత ముఖ్యమని చైర్మెన్ అభిప్రాయపడ్డారు.ఈ పైప్ లైన్ పనులు పూర్తి అయితే ఇక భవిష్యత్తులు రాజీవ్ నగర్ కాలనీ న్యూ ఎన్‌టిఆర్ కాలనీలకుమ ంచినీటి సమస్య ఉండదని చైర్మెన్ వివరించారు.

సత్ఫలితాలు సాధించాలి : మున్సిపల్ చైర్మెన్ ముత్యాల పార్థసారధి బుధవారం మున్సిపల భాస్కర్‌పేటలోని మున్సిపల్ ఉన్నతపాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.అక్కడ పదవ తరగతి చదువుతున్న విద్యార్థులతో మమేకమయ్యారు. అక్కడ విద్యార్థులకు ఏమైనా సమస్యలున్నాయా? అని అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు ఈ ఏడాది పరీక్షల్ని ప్రతిష్టా త్మకంగా తీసుకొని ప్రైవేటు పాఠశాలల కన్నా మెరుగైన ఫలితాల సాధనకు కృషి చేయాలని సూచించారు. ప్రతి వి ద్యార్థిలోనూ ప్రతి భ ఉంటుందని అయితే దానిని పదును పెట్టాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నా రు.ఈ సందర్భంగా ఆయన పాఠశాలలో అమలు జరుగుతున్న మధ్యాహ్న భోజన పథకం,సాయంత్రం అల్పాహారంకు సంబంధించి అడిగి తెలుసు కు న్నారు. అక్కడ ఆయనతో పాటు 3వ వార్డు ఇన్‌చార్జి టౌన్‌బ్యాంక్ వైస్ చైర్మెన్ పులిరామచంద్రయ్య, ఎస్‌టి సెల్ అధ్యక్షుడు సుబ్బయ్య పాల్గొన్నారు.

దుర్గమ్మ ఆలయంలో రాహుకేతు పూజలు ప్రారంభం

ఇంద్రకీలాద్రి, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త : దుర్గమ్మ ఆలయంలో రాహుకేతు పూజలు బుధవారం ప్రారంభమయ్యాయి. నటరాజస్వామి ఆలయం వద్ద ఉదయం విఘ్నేశ్వర పూజలతో ప్రారంభించి పంచలోహ శోధన నిమిత్తం యాగం నిర్వహించారు. అనంతరం ఆలయ ఇఓ వి కోటేశ్వరమ్మ, చైర్మన్ గౌరంగబాబు, పాలకమండలి సభ్యులు, ఆలయ ప్రధానార్చకులు దుర్గాప్రసాద్ దంపతులు ఈ పూజల్లో పాల్గొన్నారు. కలెక్టర్ లక్ష్మీకాంతం దంపతులు, నగర సిపి ద్వారకా తిరుమలరావు దంపతులు కార్యక్రమంలో పాల్గొని పూజలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఇఓ వి కోటేశ్వరమ్మ మాట్లాడుతూ ప్రతిరోజూ రాహుకాలంలో ఈ పూజలు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

లండన్ యూనివర్శిటీతో ఎన్‌టిఆర్ పశువైద్యకళాశాల ఎంఒయు

గన్నవరం(కృష్ణా), ఫిబ్రవరి 6, ప్రభాతవార్త : పాలు, పాల ఉత్పత్తులపై పరిశోధన చేపట్టేందుకు ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన లండన్‌లోని రాయల్ పశువైద్య విశ్వవిద్యాలయంతో గన్నవరం ఎన్‌టిఆర్ పశువైద్యకళాశాల అవగాహనా ఒప్పందం కుదుర్చుకునేందుకు రంగం సిద్ధమైంది. రాయల్ యూనివర్శిటీ శాస్త్రవేత్తల సహకారంతో అధునాతన సాంకేతిక పరిజ్ఞానం వినియోగించి పాలలోని బ్యాక్టీరియాను గుర్తించటంతోపాటు, దాని నివారణకు చేపట్టాల్సిన చర్యలపై పరిశోధన చేయనున్నారు. ఇందులో భాగంగా పాలలో వచ్చే సూక్ష్మ క్రిముల నివారణా చర్యలపై రైతులకు అవగాహన కల్పించనున్నారు. 3ఏళ్ళపాలు సాగే ఈపరిశోధన కోసం బిల్‌గేట్స్ ఫౌండేషన్ రూ. 1.08కోట్లు ఆర్థిక సాయం చేయనుంది. ఈమేరకు లండన్ విశ్వవిద్యాలయం నుండి గురువారం ఉదయం 5గురు ప్రతినిధుల బృందం గన్నవరంలోని ఎన్‌టిఆర్ పశువైద్యకళాశాలకు చేరుకుని అవగాహన ఒప్పందంపై సంతాకాలు చేయనున్నారు.

'కన్నా'కు సీఎంను విమర్శించే స్థాయిలేదు

ఎంఎల్‌సి బుద్ధా వెంకన్న

సచివాలయం, ఫిబ్రవరి6 ప్రభాతవార్త : బిజెపి ర్టాష్ర అధ్యక్షులు కన్నాలక్ష్మీనారాయణకు సీఎం చంద్రబాబు నాయుడ్ని విమర్శించే స్థాయిలేదని ఎంఎల్‌సి బుద్ధావెంకన్న విమ్మర్శించారు.అసెంబ్లీ సమావేశాల విరామ సమయంలో ఆయన మీడియా పాయింట్ వద్ద విలేఖరులతో మాట్లాడారు. కన్నాలక్ష్మీనారాయణ 2014 వరకు కాంగ్రెస్ పార్టీలో వివిధ పదవులు అనుభవించి కోట్లు దండుకున్నారని విమర్శించారు.వాటిని కాపాడుకోవడానికి, అక్రమ ఆస్తుల కేసులు లేకుండా చేసుకోవడానికి బిజెపి తీర్థం పుచ్చుకున్న కన్నాలక్ష్మీనారాయణ ఏపీ సీఎం చంద్రబాబును ఏపీ రౌడి అని సంభోదించడం విడ్డూరమని ఎద్దేవా చేశారు. ప్రభుత్వ పథకాలను క్షేత్ర స్థాయిలో అమలు చేసినందుకు గాను పలు శాఖలకు కేంద్ర ప్రభుత్వంతో పాటు అనేక సంస్థలు 650 వరకు అవార్డులు ఇచ్చిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు.అవార్డులు ఇచ్చిన కేంద్రం నేడు సీఎం ను విమర్శించడం దారుణమన్నారు.కన్నా లక్ష్మీనారాయణ అక్రమ ఆస్తులు కలిగి వున్నట్టు ఆధారాలు వున్నాయా?ఉంటే ఎందుకు కన్నా పై చర్యలు తీసుకోవడం లేదని విలేఖరులు ప్రశ్నించగా అలా చర్యలు తీసుకుంటామనే బిజెపిలోకి కన్నా వెళ్ళారని,బుద్ధావెంకన్న సమాదానం ఇచ్చారు.బిజెపి అండ వుంటే దోషులను వదిలిపెడతారా?అని విలేఖరులు అడగ్గా అసెంబ్లీ నుంచి ఫోన్ రావడంతో సమావేశం నుంచి వెళ్ళే ప్రయత్నం చేశారు. ఈ సారి విలేఖరుల సమావేశానికి వచ్చేటపుడు కన్నా లక్ష్మీనారాయణ అక్రమాస్తులు వున్నట్టు ఆధారాతో రావాలని విలేఖరులు కోరగా నవ్వుతూ బుద్ధావెంకన్న పలాయనం చిత్తగించారు.

ఫసల్ బీమాతో రైతుకు ప్రయోజనం

శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త : శ్రీకాళహస్తి మండలంలోని పలు గ్రామాల్లో బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్‌కుమార్ ఎన్నికల ప్రచారాన్ని చేపట్టారు. బుధవారం మండలంలోని సుబ్బానాయుడు కండ్రిగ, వెంకటాపురం, కొత్తపాళెం మిట్ట గ్రామాల్లో విస్తృతంగా పర్యటించారు. గ్రామంలోని ఇంటింటి ప్రచారం చేపట్టిన ఆయన విన్నూత్నంగా పంట పొలాల్లో పనులు చేస్తున్న రైతులు, రైతు కూలీల వద్దకు వెళ్ళి కేంద్ర ప్రభుత్వ పథకాల్ని వివరిస్తున్నారు. ముఖ్యంగా కేంద్రం ఇటీవల రైతులకు ప్రకటించిన పథకాల గురించి చెబుతున్నారు.అందరికి అందుబాటులో ఉంటే తనకు ఒక సారి శాసనసభ్యునిగా గెలిపించాలని కోరుతున్నారు. అంతేకాక గ్రామాల్లో సమస్యల్ని అడిగి తెలుసుకుంటున్నారు.వెంటనే సంబంధిత శాఖ అధికారులతో చర్చిస్తున్నారు. ప్రధాన మంత్రి నాలుగు సంవత్సరాల్లో చేపట్టిన పథకాల్ని వివరిస్తూ ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనకు సంబంధించి కేంద్రం రాష్ట్రాలతో సంబంధం లేకుండా నామమాత్రపు ధరకు రైతులకు సమగ్ర రక్షణ, ఇ -నామ్ ద్వారా రైతులు తమ ఉత్పత్తుల్ని సరైన ధర వచ్చే వరకు దాచుకొనుకు సరకు మీద రుణం పొందుటకు అవకాశం కల్పించారన్నారు.అంతేకాక ప్రతి రైతుకు ఎంతో కొంత ఆర్థిక సహాయం అందించుటకు ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నట్లు వివరిస్తున్నారు.రైతు సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్న ప్రభుత్వానికి మద్దతుగా ప్రతి ఒక్కరు నిలబడాలన్నారు.రైతుల ఆదాయాల్ని రెట్టింపు చేయుటకు నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రచారంలో ఆయనతో పాటు మండల పార్టీ అధ్యక్షుడు నాగరాజు, సర్పంచ్ గుణశేఖర్‌రెడ్డి,శంకర్‌రెడ్డి, గురుశేఖర్‌రెడ్డి, చెంగల్‌రాయరెడ్డి, మండల నాయకులతో పాటు జిల్లా కార్యదర్శి బి.సుబ్రమణ్యం రెడ్డి, పట్టణ అధ్యక్షుడు అరవిందరెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి వజ్రం కిషోర్, అసెంబ్లీ కార్యదర్శి పర్వతాల హరికృష్ణ రాయల్, యువమోర్చా నాయకులు అవుల మోహన్, పాడి చంద్ర, విస్తారక్, సుధీర్, జిల్లా కార్యదర్శి బాలిశెట్టి చంద్రశేఖర , కౌన్సిలర గల్లా పుష్పయాదవ్, దుర్గ, పద్మజ పాల్గొన్నారు.

నాయీబ్రాహ్మణ సమస్యలపై స్పందించండి

నూతన ప్రచార కార్యదర్శి ఎన్నిక

శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 6 ప్రభాతవార్త : శ్రీకాళహస్తి నియోజకవర్గ నాయిబ్రాహ్మణ సంక్షేమ సేవా సంఘం సమావేశం అధ్యక్షులు కందుకూరు సిద్ధయ్య అధ్యక్షతన జరిగింది.సమావేశం కైకాల వారి సత్రంలో ఏర్పాటు చేయబడింది.ఈ సందర్భంగా గత కొంత కాలంగా నాయిబ్రాహ్మణుల్ని తమ ఎన్నికల్లో ఓట్లు వేయటానికే పరిమితమౌతున్నారన్నారు. ముఖ్యంగా నేటి కాలపరిస్థితికి అనుగుణంగా ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. ఎన్నో సమస్యలతో సతమతమౌతున్నారన్నారు. ప్రభుత్వం ఏమో పథకాలు ప్రకటిస్తున్నారని కానీ ఆచరణలో బ్యాంకులకు వెళితే సవాలక్ష నిబంధనలతో సతతమతం చేస్తున్నారన్నారు. బ్యాంకుల తో సంబంధం లేకుండా రుణ సదుపాయాల్ని, ఉపకరణాల్ని సరాసరి అందించాలని కోరారు.ఈ సందర్భంగా సమావేశంలో ప్రచార కార్యదర్శిగా జి.పాండును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సమావేశంలో కార్యదర్శి వై.శ్రీహరి నివేదికను అందించారు.

జలవినాయకుని పదో వార్షికోత్సవం

శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తి పట్టణంలోని కొండమిట్టలో వెలసిన జలవినాయక స్వామి పదవ వార్షికోత్సవం సందర్భంగా బుధవారం ప్రత్యేక పూజలు, అభిషేకాలు జరిపారు.ఇక్కడ పూజలు నిర్వహించటానికి ఆలయాభివృద్ధికి స్థానికులు విశేష కృషి చేశారు. ఇక్కడ షోఢషాభిషేకాలు జరిపారు.ఈ సందర్భంగా మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమాల్లో న్యాయవాదులు రాజేశ్వరరాలు, రమేష్‌బాబు పట్టణంలోని పలు ప్రాంతాల్లో భక్తులు పాల్గొన్నారు.

కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణం




కన్యకాపరమేశ్వరి ఆలయంలో అగ్నిగుండ ప్రవేశం జరుపుతున్న దృశ్యం

శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 6 ప్రభాతవార్త : చిత్తూరుజిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తిలో నిత్యం ధార్మిక కార్యక్రమాలతో విరాలజిల్లుతుంది.ఈ నేప ధ్యంలో బుధవారం పట్టణంలోని బహాదూరుపేటలోని శ్రీవాసవి కన్య కాపరమేశ్వరి ఆలయంలో అమ్మవారి ఆత్మార్పణం కార్యక్రమాల్ని ఘనంగా నిర్వహించారు.కాగా పట్టణ నడిబొడ్డులోని శ్రీకాళహస్తీశ్వరాలయానికి సమీపంలోని కన్యకాపరమేశ్వరి ఆలయంలో విశేష పూజలు నిర్వహించారు. బహాదూరుపేటలో అమ్మవారి ఆత్మార్పణం సందర్భంగా భారీ ఎత్తున అగ్నిగుండ ప్రవేశం నిర్వహించారు.అమ్మవారి ఆత్మా ర్పణం సందర్భంగా ఆర్యవైశ్యులు నివాసముంటున్న ప్రాం తాల్లో భక్తి భావంతో మడితో పూజలు నిర్వహించారు. అగ్నిగుండ ప్రవేశం సం దర్భంగా మొదట అమ్మవారికి కలశ స్థాపన చేసి పూజలు నిర్వహించారు. వందలాది మంది ఆర్యవైశ్య కుటుంబాలు హాజరయ్యారు. తరువాత అమ్మవారిని పల్లకిలో ప్రతిష్టించి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు జరిపారు. అగ్నిగుండం వద్దకు అమ్మవారిని తెచ్చి నైవేద్యం సమర్పించి కొబ్బరి కాయలు కొట్టి విశేష హారతులిచ్చారు.ఆ తరువాత కంకణ ధారణ గావించిన భక్తులు జై వాసవి, జైజై వాసవి అంటూ స్మరించుకుంటూ అగ్ని గుండ ప్రవేశం గావించారు.ఈ సందర్భంగా అమ్మవారి జననంబాల్యం గురించి వివరించారు. ఈ ఉత్సవాలతో రైతులకు మంచి రోజులు రావాలని పంటలు బాగా పండి రైతులు, ప్రజలు సుఖ సంతోషాలతో తుల తూగాలని కోరారు. ఇక్కడ కార్యక్రమాల్ని కార్యదర్శి సుబ్బారావు పర్యవేక్షణలో నిర్వహిం చారు.ఆలయానికి సమీపంలోని అమ్మవారి ఆలయం లో హోమాలు, యాగాలు నిర్వహించారు. ఆలయాధ్యక్షుడు ఆనంద్‌రాజ్‌గుప్తా, పొట్టి చం ద్రగుప్తా, వాకచర్ల గుర్రప్పశెట్టి, లోకేశ్వరరావు, బాలాజి తదితరుల పర్య వేక్షణలో అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవంను ఘనంగా నిర్వహించారు.

రోస్టర్ విధానంపై సమాజ్‌వాది రభస

గురువారానికి ఉభయసభల వాయిదా



పార్లమెంట్ గాంధీ విగ్రహం వద్ద నిరసన తెలుపుతున్న ఈశాన్య రాష్ట్రాల ఎంపిలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6: టీచర్ల నియామకాలకు సంబంధించి రూపొందించిన 13పాయింట్లరోస్టర్‌విధానంపై సమాజ్‌వాదిపార్టీ సభ్యులు ధ్వజమెత్తడంతో రాజ్యసభ ఒకరోజుకు వాయిదాపడగా లోక్‌సభసైతం ఒడిశా సభ్యులు లోదుకిశోర్ స్వెయిన్ మృతికి సంతాపసూచకంగా మౌ నం పాటించి అనంతరం వాయిదాపడింది. అలాగే అస్సాం, ఈశా న్యరాష్ట్రాల ఎంపిలుమొత్తం ఎన్‌ఆర్‌సిపై ధ్వజమెత్తారు. ఆతర్వాత సమాజ్‌వాదిపార్టీ సభ్యులు 13పాయింట్లరోస్టర్ విధానంపై ధ్వజమెత్తడంతో అనివార్యంగా మరుసటిరోజుకు వాయిదాపడింది. కేంద్ర మానవవనరుల మంత్రి ప్రకాష్ జవదేకర్ మాట్లాడుతూ 13పాయిం ట్లరోస్టర్, రిజర్వేషన్ పరంగా వర్సిటీల్లోని భోధనా సిబ్బందికి మొత్తం వర్సిటీని ఒకేసంస్థగా భావించి పరిగణనలోనికి తసీఉకుంటామన్నారు. అయితే అలహాబాద్‌వర్సిటీ పై ఇటతవలే ఒక తీర్పు వచ్చిందని, దీనితో రోస్టర్ విధానాన్ని మార్చాల్సి వచ్చిందన్నారు. ఇందుపై తాము స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేసామని, అయితే తీర్పు మనకు అనుకూలంగా రాలేదన్నారు. ప్రభుత్వంమరోసారి రివ్యూపిటిషన్‌ను దాఖలుచేస్తుందని, సామాజికంగావెనుకబడిన తరగతుల శ్రేయస్సుకే తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నా రు. సమాజ్‌వాదిపార్టీ సభ్యుడు రామ్‌గోపాల్ యాదవ్‌మా ట్లాడుతూ 13 పాయింట్ల రోస్టర్‌తీవ్ర అభ్యంతరకరమని, చర్చను ప్రవేశపెట్టాలని డిమాండ్‌చేసారు. కేంద్ర మంత్ర ఇజవదేకర్‌మాట్లాడుతూ ప్రభుత్వం ఇప్పటికే ఎస్‌పిఎల్ దాఖలు చేసిందని, మరొక రివ్యూపిటిషన్‌కూడా దాఖలుచేస్తుం దన్నారు. అయితే నిరసన వ్యక్తంచేస్తున్న సభ్యులు మంత్రి సమాధానంతో సం తృప్తిచెందలేదు. ఇకసభను మరుసటిరోజుకు వాయిదావేసారు. అలాగే అంతకుముందు సభ డిప్యూటి ఛైర్‌పర్సన్ హరివంశ్ సభలో ఉన్న సమ యంలో ఈశాన్యరాష్ట్రాలకు చెందిన సభ్యులు తీవ్ర నిరసన వ్యక్తంచేసారు. హోంమంత్రి కిరణ్ రిజిజు రాజ్యాంగసవరణ బిల్లునుప్రతిపాదించారు. ఈశాన్యరాష్ట్రంలోని పలు జిల్లా మండళ్లను ఆర్థిక సంఘం పరిధిలోనికి తెచ్చే సవరణను ప్రవేశపెట్టారు. సభలో కాంగ్రెస్ సభ్యుడు రిపున్ బోరా మాట్లాడుతూ హోంమంత్రిత్వశాఖ ఎన్‌ఆర్‌సిపై ప్రకటనచేయాలని, సుప్రీంకోర్టు ఇటీవల హోంమంత్రిత్వశాఖపై వేసిన చురకలకు వివరణ ఇచ్చుకోవాలని పట్టుబట్టారు. కాంగ్రెస్‌పరంగా సభ్యులు హోం మంత్రి రాజీనామాచేయాలని డిమాండ్‌చేసారు. రాజ్యసభసమావేశం తొలుత ప్రారంభం కాగానే సభ్యులు హాజరుకాకపోవడంపై వెంకయ్య స్పష్టమైన ప్రకటనచేస్తూ అనారోగ్యం అంటే సహేతుకమేనని, అలాగే కుటుంబ పనులు, పార్టీ పనులు అంటే సరికాదని పేర్కొన్నారు. జోస్‌కె మణి తాను రాకపోవడానికి పార్టీ పని ఉందని చెప్పడాన్ని ఛైర్మన్ అభ్యంతరం వ్యక్తంచేసారు. సీనియర్ నాయకుడు ములా యంసింగ్‌యాదవ్‌సైతం 13 పాయింట్ల రోస్టర్‌కు వ్యతిరేకంగాజరిగినచర్చలో పాల్గొన్నారు. కొత్త విధానం దళితులు, ఎస్టీలు ఇతర వెనుకబడిన తరగతులకు వ్యతిరేకంగా ఉందని సమాజ్‌వాదిపార్టీ సభ్యులు వాదించారు.

పంచ గ్రామాల సమస్య పరిష్కారం

విశాఖపట్నం, ఫిబ్రవరి6 ప్రభాతవార్త : దశాబ్దకాలంగా ఊరిస్తున్న సింహాచలం ప్రాంతంలోని పంచ గ్రామాల సమస్య ఎట్టకేలకు పరిష్కారం అయిపోయింది. శాసనసభలో ప్రత్యేక బిల్లుగా ప్రవేశపెట్టిన దీనికి ఏకగ్రీవంగా ఆమోదం పొందింది. దీంతో పంచగ్రామాల వాసులు సంతోష సాగరంలో మునిగిపోతున్నారు. పంచగ్రామాల సమస్య అనేది ఇప్పటి కాదు. దశాబ్దాల తరబడి ఇక్కడి ప్రజలు ఈ సమస్యలో కొట్టుమిట్టాడుతున్నారు. సమస్య పరిష్కారం విషయంలో ఎన్నికల సమయంలో రాజకీయ పార్టీలు ఇచ్చే హామీలు అధికారంలోకి వచ్చిన తర్వాత ఒట్టు తీసి గట్టున పెట్టేసే విధంగా తయారైంది. దీంతో ఆయా గ్రామాల వాసులు రాజకీయ నాయకుల మాటలు నమ్మే పరిస్థితి పోయింది. ఈ సమస్య పరిష్కారానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు శాసనసభలో ప్రత్యేక బిల్లుగా ప్రవేశపెట్టినప్పటికీ ఇది ఆమోదం అయి రావాలంటే ఈ ఎన్నికలు దాటి పోవాల్సిందే. అప్పుడు అధికారంలోకి వచ్చేదెవరో.. ఒకవేళ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చినా దీనిపై ఏమేరకు దృష్టి పెడుతుందో అనేది అనుమానమే. వైకాపా అధికారంలోకి వచ్చినా అదే పరిస్థితి. దీంతో సమస్య పరిష్కారం అయ్యేంత వరకూ పంచగ్రామాల ప్రజలు ప్రభుత్వాలపై ఏమాత్రం ఆశలు పెట్టుకోవడం లేదనేది సుస్పష్టం. గత ఎన్నికల సమయంలో ప్రధాన పార్టీలన్నీ జిల్లాలోని సమస్యల పరిష్కారం విషయంలో ఇష్టానుసారంగా హామీలు ఇచ్చేసాయి. అందులో ముఖ్యమైనది సింహాచలం పంచగ్రామాల సమస్య. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత దీనిపై దృష్టి పెట్టింది. వాటి పరిష్కారం విషయంలో దాదాపు ఐదు సంవత్సరాలు పాటు జాప్యం చేయాల్సి వచ్చింది. పంచగ్రామాల్లో భాగమైన అడవివరంలో 7038.63 ఎకరాలు, వేపగుంటలో 1126.92 ఎకరాలు, వెంకటాపురంలో 429.64 ఎకరాలు, పురుషోత్తపురంలో 90.33 ఎకరాలు, చీమలాపల్లిలో 383.70 ఎకరాలు చొప్పున మొత్తం 9,069.22 ఎకరాలు ఈ సమస్యలో కొట్టుమిట్టాడుతున్నాయి. సుమారు 12 వేల మందిని ఈ భూసమస్య పట్టి పీడిస్తోంది. వీరందరి కన్నీళ్లు తుడిచేందుకు నడుం బిగించిన తెలుగుదేశం ప్రభుత్వం మంగళవారం శాసనసభలో ప్రత్యేక బిల్లుగా ప్రవేశపెట్టింది. ఇది పూర్తిగా ఎన్నికల స్టంట్‌గా ప్రతిపక్షాలు భావించినప్పటికీ ప్రభుత్వం మాత్రం యుద్ధప్రాతపదికన చర్యలు తీసుకుంది. బిల్లు పెట్టిన మరుసటి రోజునే దాని ఫలితం వచ్చేలా చర్యలు తీఉకుంది. ఇళ్లు-ఇళ్ల స్థలాల క్రమబద్ధీకరణబిల్లు -2019గా దీనిని శాసనసభలో ప్రవేశపెట్టి విజయం సాధించింది. ఈ బిల్లు ఆమోదం పొందడంతో ఇళ్లు కట్టుకున్న వారి నుంచి దరఖాస్తులను స్వీకరించి, వాటిని పరిశీలించేందుకు కలెక్టరు కె.భాస్కర్, జేసీ సృజన, దేవస్థానం ఈవో రామచంద్రమోహన్ తదితరులంతా సభ్యులుగా ఒక కమిటీ ఏర్పాటై ప్రభుత్వం నిర్ణయించిన మార్కెట్ విలువ మేరకు క్రమబద్ధీకరణ అయేందుకు వీలుగా రుసుమును వసూలు చేస్తారు. 2008లోపు ఆలయ రికార్డుల్లో ఆయా గృహాల వారు ఆక్రమణదారులుగానూ, అనుభవదారులుగానూ ఉండాలి. ఇప్పటికే భూరికార్డులన్నీ కంప్యూటర్‌లో నిక్షిప్తమైపోవడంతో అక్రమాలు చోటు చేసుకునే అవకాశం ఉండదని పలువురు భావిస్తున్నారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/18-20 **Air Surcharge:** Delhi : 40 Ps.